

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17వ వసంతంలోకి దిగ్విజయంగా..



**అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...**
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు : 9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 284 | ఎడిటర్ : బి. వెంకటేశం | శనివారం, జనవరి, 18, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-


## చేవెళ్లలో త్వరలో ఉపఎన్నిక రాబోతుంది

**- కేటీఆర్ జోస్యం..**

- ఉపఎన్నిక వస్తే కాంగ్రెస్ మోసాలను ఎండగట్టాలన్న కేటీఆర్
- కేసీఆర్‌కు ఓటేయడంతో చేవెళ్ల నుంచిస్థానిక ఎమ్మెల్యే గెలిచాడన్న కేటీఆర్
- ఆ తర్వాత రేవంత్ రెడ్డి చంకలో దూరాడని చురక



**హైదరాబాద్,జనవరి,17, తెలంగాణ పత్రిక:** చేవెళ్ల నియోజకవర్గంలో త్వరలో ఉపఎన్నిక రాబోతుందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జోస్యం చెప్పారు. రంగారెడ్డి జిల్లా షాబాద్‌లో ఏర్పాటు చేసిన రైతు ధర్నాలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... చేవెళ్లలోఉప ఎన్నిక రానుందని, ఆ సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం మోసాలను రైతులు,ఆడబిడ్డలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు. చేవెళ్ల నియోజకవర్గం ప్రజలు కేసీఆర్‌కు ఓటేయడంతో ఇక్కడి ఎమ్మెల్యే గెలిచాడని,కానీ ఇప్పుడాఎమ్మెల్యే రేవంత్ రెడ్డి చంకలో దూరాడని మండిపడ్డారు. నియోజకర్గం అభివృద్ధి కోసం అధికార పార్టీలో చేరానని కబుర్లు చెబుతున్నారని విమర్శించారు. మరి ఏడాది పాలనలో ఆరు గ్యారెంటీలు అమలయ్యాయా? రైతుబంధు, రుణమాఫీ, రైతుబీమా అమలయ్యాయా? అని ప్రశ్నించారు.

## సింగపూర్‌లో రేవంత్ రెడ్డి బృందం బిజి బిజి


# స్కిల్ వర్సిటీకి.. ఐటీఈ ప్రోత్సాహం

**న్యూఢిల్లీ,జనవరి,17:** తెలంగాణ రైజింగ్ ప్రధాన ఎజెండాగా సింగపూర్‌లో ముఖ్యమంత్రి రేవంత్ బృందం పర్యటిస్తోంది. ఈ టూర్‌లో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉన్నతాధికారులతో కలిసి సింగపూర్‌లోని ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్‌ను సీఎం రేవంత్ సందర్శించారు. సింగపూర్ ఐటీఈలో సాంకేతిక నైపుణ్యాల అభివృద్ధి సహా 20కి పైగా విభిన్న డొమైన్‌ల పనితీరును ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం పరిశీలించింది. ఆయా రంగాల్లో పనిచేస్తున్న నిపుణులు, సిబ్బందితో రేవంత్ సంభాషించారు. నిరుద్యోగ యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి రాష్ట్రప్రభుత్వం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ.. సింగపూర్ ప్రభుత్వ ఆధీనంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ (ఐటీఈ) సంస్థతో ఎంఓయూ కుదుర్చుకుంది.



## ఈ నెల 31 నుంచి పార్లమెంటు బడ్జెట్

- ఈసారి రెండు విడతలుగా పార్లమెంటు బడ్జెట్ సమావేశాలు
- జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత సమావేశాలు
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్



**న్యూఢిల్లీ,జనవరి,17 :**
మార్చి 10 నుంచి ఏప్రిల్ 4వరకు రెండో విడత సమావేశాలుఈ ఏడాది కేంద్ర బడ్జెట్ సమావేశాలుజనవరి 31 నుంచి నిర్వహించనున్నారు. పార్లమెంటు బడ్జెట్ సమావేశాల ప్రారంభం రోజునే ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగించనున్నారు. బడ్జెట్ సమావేశాలు రెండు విడతలుగా జరగనున్నాయి. జనవరి 31 నుంచి ఫిబ్రవరి 13 వరకు తొలి విడత సమావేశాలు నిర్వహించనున్నారు. కేంద్ర ప్రభుత్వం ఫిబ్రవరి1న 2025-26 వార్షిక బడ్జెట్ ను పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది.ఇక,మార్చి10 నుంచి ఏప్రిల్4వరకు రెండో విడత సమావేశాలు జరగనున్నాయి.

# ఇమ్రాన్ ఖాన్‌కు 14 ఏళ్ల జైలు శిక్ష...

## అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్, ఆయన భార్య బుష్రాకు శిక్ష

### బుష్రాకు ఏడేళ్ల జైలు శిక్ష - ఇమ్రాన్ పై ఇప్పటి వరకు 200కు పైగా కేసులు

**అడియాలా,జనవరి,17:**
పాకిస్థాన్ ప్రధాని ఖాన్‌కు మరో ఎదురుదెబ్బ తగిలింది. అల్ ఖాదిర్ కేసులో ఇమ్రాన్ ఖాన్, ఆయన సతీమణి బుష్రా బీబీలను కోర్టు దోషులుగా తేల్చింది. ఈ కేసులో ఇమ్రాన్ ఖాన్ కు 14 ఏళ్ల జైలు శిక్ష,బుష్రాకు ఏడేళ్ల జైలు శిక్షను కోర్టు విధించింది. ఇమ్రాన్‌కు 10లక్షలు, బుష్రాకు 5లక్షల పాకి స్థానీ రూపాయల జరిమానా విధించింది. అడియా లా జైల్లోకట్టుదిట్టమైన భద్రత మధ్యన్యాయమూర్తి తుది తీర్పును చదివి వినిపించారు. అల్‌ఖాదిర్ ట్ర స్ట కేసు వివరాల్లోకి వెళితే..లండన్‌లో ఉంటున్న పాకిస్థాన్ స్థిరాస్తి వ్యాపారి మాలిక్ రియాజ్ హుసేన్ నుంచి వసూలు చేసిన 19కోట్ల పౌండ్లను బ్రిటన్ ప్రభుత్వం పాకిస్థాన్ కు పంపగా... ఆ సొమ్మును ఇమ్రాన్‌దంపతులు గోల్ మాల్ చేశారనేది వారిపై ఉన్న ఆరోపణ. ఆసొమ్మును జాతీయ ఖజానాలో జమ చేయకుండా... సుప్రీంకోర్టు అంతకు ముందు రియాజ్ హుసేన్ కు విధించిన జరిమానాలో కొంత మొత్తాన్ని ఆ నగదు నుంచి కట్టడించారనేదివీరిపై ఉన్నఅభియోగం. దీనికి బదులుగా ఇమ్రాన్ దంపతులు నెలకొల్పబోతున్న అల్ ఖాదిర్ విశ్వవిద్యాలయానికి 57ఎకరాలను రియాజ్ హుస్సేన్ఇచ్చినట్టు చెపుతున్నారు. ఇమ్రాన్ పై ఇప్పటి వరకు 200కు పైగా కేసులు ఉన్నాయి.



## ఢిల్లీలో కేజ్రీవాల్ భారీ

# అవినీతికి పాల్పడ్డారు

### రేవంత్ రెడ్డి, కేటీఆర్‌కు లైడిటెక్టర్ పరీక్షలు చేస్తే బండారం బయటపడుతుంది..: ధర్మపురి అర్వింద్



- తెలంగాణలో హామీలు, మోసాలపై ప్రజలకు వివరిస్తామన్న అర్వింద్
- ఢిల్లీలో కేజ్రీవాల్ భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపణ
- తెలంగాణ నేతలను ఢిల్లీకి తీసుకువచ్చి అక్రమాలు చేశారని ఆరోపణ

**ఢిల్లీ,జనవరి,17:**
తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్..ఇద్దరికీ లైడిటెక్టర్ పరీక్షలు చేస్తే వారి బండారం బయటపడుతుందని నిజామాబాద్ ఎంపీ ధర్మపురిఅర్వింద్ అన్నారు. ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ... వారిద్దరికీ లైడిటెక్టర్ పరీక్షలు చేయాలని డిమాండ్ చేశారు. ఓటుకు నోటు కేసు సమయంలో నోట్ల కట్టలు తీసుకువెళ్లమని రేవంత్ రెడ్డికి, ఈ-రేసింగ్ కేసులో ఫెమా నిబంధనలు ఉల్లంఘించాలని కేటీఆర్‌కు ఎవరు చెప్పారో తెలియాలన్నారు. తెలంగాణలో హామీలు,మోసాలపై ప్రజలకు తామువివరిస్తామన్నారు. ఢిల్లీలో కేజ్రీవాల్ కూడా భారీ అవినీతికి పాల్పడ్డారని అర్వింద్ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ నేతలను ఢిల్లీకి తీసుకువచ్చి మరీఅక్రమాలు చేశారన్నారు. కాగా,నిన్నఈడీ విచారణ అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ... తాను లైడిటెక్టర్ పరీక్షలకు సిద్ధమని, రేవంత్ రెడ్డి కూడా సిద్ధమా? అని సవాల్ చేశారు. ఈ వ్యాఖ్యలపై ధర్మపురి అర్వింద్ స్పందించారు.



## విజయవాడ దుర్గగుడి వద్ద అధ్వాన పరిస్థితులు...

### భక్తులకు క్షమాపణ చెప్పిన మంత్రి లోకేశ్

- ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత లోపించిందంటూ భక్తుల పోస్టులు - తాగు నీరు కూడా లేదని విమర్శ
- నెట్టింట వైరల్‌గా మారిన వీడియోలు
- మరోసారి ఇలాంటి పొరపాట్లు జరగవని హామీ ఇచ్చిన మంత్రి..

**విజయవాడ,జనవరి,17, తెలంగాణ పత్రిక :**
విజయవాడ దుర్గగుడి వద్ద అధ్వాన పరిస్థితులు ఉన్నాయంటూ పలువురు భక్తులు సోషల్ మీడియాలో వీడియోలు పోస్టు చేశారు.ఆలయ ప్రాంగణంలో పరిశుభ్రత లోపించిందని, తాగు నీరు కూడా లేదని విమర్శించారు. అసలు ఈ ఆలయానికి ఈవోఉన్నారా? అంటూ ప్రశ్నించారు. ఎన్డీఏ ప్రభుత్వంలో ఇలాంటివి చూడాల్సి రావడం దురదృష్టకరం అని పేర్కొన్నారు. దీంతో ఈ వీడియోలు నెట్టింట వైరల్‌గా మారాయి. దాంతో ఈ సమస్యపై ఏపీ విద్య, ఐటీ,ఎల క్ట్రానిక్స్ శాఖల మంత్రి నారాలోకేశ్ స్పందించారు. భక్తులకు క్షమాప ణలు చెప్పారు. త్వరలోనే సమ స్యలను పరిష్కరిస్తామని అన్నారు. మరోసారి ఇలాంటి పొర పాట్లు జరగవని హామీ ఇచ్చారు. ఈ మేరకు మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు.





## బీఆర్ఎస్ కేవలం వడ్డీ మాత్రమే మాఫీ చేసింది: జీవన్ రెడ్డి

### ఈనెల 26 నుంచి రైతు భరోసా అమలవుతుందన్న జీవన్ రెడ్డి

### షెడ్యూల్ ప్రకటించిన తర్వాత కూడా బీఆర్ఎస్ డ్రామాలు ఆడుతోందని విమర్శ

**హైదరాబాద్,జనవరి,17,తెలంగాణ పత్రిక :**
ఈ నెల 26 నుంచి రైతు భరోసా అమలవుతుందనికాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి తెలిపారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత కూడా రైతు దీక్ష అంటూ బీఆర్ఎస్ డ్రామాలు చేస్తోందని చెప్పారు. తాముదీక్ష చేస్తేనే ప్రభుత్వం రైతు భరోసా ఇస్తోందని చెప్పుకునే ప్రయత్నంలోఉందని విమర్శించారు. రైతులకు బోనస్ ఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమని... బీఆర్ఎస్ ప్రభుత్వం కాదని చెప్పారు. వరంగల్ డిక్లరేషన్‌లో ఇచ్చిన మాట ప్రకారం రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేశామని తెలిపారు. బీఆర్ఎస్‌కేవలంవడ్డీ మాత్రమే మాఫీ చేసిందని చెప్పారు. బీజేపీకి అసలు రుణాలు మాఫీ చేసే సంస్కృతే లేదని విమర్శించారు.

## రష్యా తరపున యుద్ధం చేస్తున్న 16 మంది భారతీయులు మిస్సింగ్


### ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో రష్యా తరపున పోరాడుతున్న భారతీయులు ఇప్పటివరకు 12 మంది మృతి - రష్యా సైన్యం నుంచి బయటకు వచ్చిన 96 మంది



**ఢిల్లీ,జనవరి,17:**
ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో రష్యా తరపున పోరాడుతున్న 16 మంది భారతీయులు కనిపించకుండా పోయినట్టు విదేశాంగ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ వెల్లడించారు. ఉక్రెయిన్ తో జరుగుతున్న యుద్ధంలో 126 మంది భారతీయులు పాల్గొన్నట్టు సమాచారం ఉందని తెలిపారు. వీరిలో 96 మంది సైన్యం నుంచి బయటకు వచ్చారని చెప్పారు. వీరిలో కొందరు స్వదేశానికి తిరిగొచ్చారని వెల్లడించారు. ఇప్పటి వరకు యుద్ధంలో పోరాడుతూ 12 మంది మరణించారని తెలిపారు. అక్కడే ఉండిపోయిన వారిని త్వరగా స్వదేశానికి రప్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.

## సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో ఒకరిని అదుపులోకి తీసుకున్న పోలీసులు

- బాంద్రాలోని పోలీస్ స్టేషన్‌లో విచారిస్తున్న పోలీసులు
- దాడికి గల కారణాలను తెలుసుకునే ప్రయత్నం చేస్తున్న పోలీసులు
- 20 బృందాలుగా ఏర్పడి నిందితుడి కోసం గాలించిన పోలీసులు



**బాంద్రా,,జనవరి,17:** బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి కేసులో ముంబై పోలీసులు ఒకరిని అదుపులోకి తీసుకున్నారు. అతనికి ఈ కేసుతో సంబంధం ఉన్నట్లుగా పోలీసులు గుర్తించారు. అతనిని బాంద్రాలోని పోలీస్ స్టేషన్‌కు తీసుకువెళ్లిన పోలీసులు పలు కోణాల్లో ప్రశ్నిస్తున్నారు. దాడిచేయడానికి గల కారణాలను వారు తెలుసుకునే ప్రయత్నం చేస్తున్నారు. గురువారం వేకువజామున రెండున్నర గంటలకు సైఫ్ అలీఖాన్‌పై దాడి జరిగింది. సైఫ్, అతడి కుటుంబ సభ్యులు నిద్రలో ఉండగా ఇంట్లోకి జొరబడిన దుండగుడు చోరీకి ప్రయత్నించాడు. సైఫ్ అలీఖాన్ అడ్డుకునే ప్రయత్నం చేయగా దాడి చేసి పారిపోయాడు.

## ఖమ్మం జిల్లాలో క్రికెట్ ఆడుతూ మైదానంలో కుప్పకూలిన యువకుడు

**కూసుమంచి జిల్లాలో ఘటన**

**ఖమ్మం,జనవరి,17, తెలంగాణ పత్రిక :** ఖమ్మం జిల్లాలో ఓ యువకుడు క్రికెట్ ఆడుతూ కుప్పకూలిపోయాడు. దీంతో అతనిని ఖమ్మం ఆసుపత్రికి తరలించారు. అతడు గుండెపోటుతో మరణించినట్లుగా వైద్యులు ప్రకటించారు. జిల్లాలోని కూసుమంచి మండల కేంద్రంలో ఈ ఘటన చోటు చేసుకుంది. ఇక్కడ క్రికెట్ టోర్నమెంట్ జరుగుతోంది. ఈ టోర్నమెంట్‌లో విజయ్ అనే యువకుడు ఒక్కసారిగా మైదానంలో పడిపోయాడు. దీంతో నిర్వాహకులు అతనిని ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు గుండెపోటు కారణంగా మృతి చెందినట్లు తెలిపారు. దీంతో టోర్నమెంట్ ప్రాంగణంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## వైద్య కళాశాలలో పోస్టుల భర్తీకి దరఖాస్తుల ఆహ్వానం




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 17:నిజామాబాద్ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల కోసం కాంట్రాక్ట్ ప్రతిపాదికన భర్తీ కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్: కేశవ ప్రసాద్ తెలిపారు. కళాశాలలో 8 ప్రొఫెసర్, 18 మంది జూనియర్ రెసిడెంట్, 7 సివిల్ అసిస్టెంట్ సర్జన్ పోస్టులను కాంట్రాక్ట్ ప్రతిపాదికన భర్తీ చేస్తామని తెలిపారు మరిన్ని వివరాలకు కళాశాల వెబ్ సైట్ లో చూడాలని కోరారు. ఈనెల 17 నుంచి 20 వరకు సాయంత్రం 4 గంటల వరకు దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఈనెల 21న ప్రభుత్వ వైద్య కళాశాలలో ఉదయం 11 గంటలకు ఇంటర్వ్యూలకు హాజరు కావాల్సి ఉంటుందని ప్రిన్సిపల్ తెలిపారు.

## బిసిటియు వాల్ క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 17:నిజామాబాద్ జిల్లా కోర్టు భవనం లో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కుంచాల సునీత తన చాంబర్ లో శుక్రవారం బిసి ఉపాధ్యాయ సంఘం వాల్ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థినులకు అందరికీ సానిటరీ నాప్కిన్స్ అందేలా చూడాలన్నారు. తనవంతు బాధ్యతగా 4 పాఠశాల లో అందిస్తానని మిగతా దాతలు కూడా స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు మాడవేడి వినోద్ కుమార్, ప్రధాన కార్యదర్శి రాఘవాపురం గోపాలకృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కొట్టాల రామకృష్ణ, గౌరవ అధ్యక్షులు కైరంకొండ , బిసిటియు మహిళా అధ్యక్షురాలు నునుగొండ విజయలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నర్సయ్య, గౌరవ సలహాదారులు రమణ స్వామి, మాక్లూర్ మండల బిసిటియు అధ్యక్షులు గంగోనే సంజీవ్, రఘువీర్, శివ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ యోగ్యంకాని భూములు గుర్తించాలి

### అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్



ఎల్లారెడ్డిపేట మండలం తెలంగాణ పత్రిక 17 ఎల్లారెడ్డిపేట మండలం లోని సింగారం, ముస్తాబాద్ మండలం మద్దికుంట లో రైతు భరోసా కోసం సర్వే శుక్రవారం కొనసాగుతుండగా, అదనపు కలెక్టర్ భీమ్యా నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. వివిధ పథకాల అమలు కోసం కొనసాగుతున్న సర్వే పై ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడారు. సర్వే పకడ్బందిగా చేయాలని సూచించారు. కార్యక్రమంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం, ఉ ద్యానవన వన అధికారి లత, ఎల్లారెడ్డిపేట, ముస్తాబాద్ తహసీల్దార్లు రాంచంద్రం, సురేష్ ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి, రాజన్న సిరిసిల్ల చే జారి చేయనైనది.

## బి.టి రోడ్డుకు నిధులు విడుదల చేయాలి.

### ఐటిడిఎ పిఒ కు బిజెవైఎం మదన్ వినతి.

(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 17: మండలంలోని కునాయి కుంట తండకు బిటి రోడ్డు నిర్మాణానికి,2017 నుంచి 2021 వరకు పెండింగ్ లో ఉన్న ఎస్టీ కార్పొరేషన్ నిధులు విడుదల చేయాలని కోరుతూ ఐటీడీఏ పీవో చిత్ర మిశ్రా కు బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీటీసీ గుగులోతు మదన్ లాల్ వినతి పత్రం అందజేశారు. శుక్రవారం ఆయన పీవో క్యాంపు కార్యాలయంలో చిత్ర మిశ్రాను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రత్తి రామ్ తండ బొజ్యా,నరేష్ ల నిలిచిపోయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మాణం పూర్తి చేయాలని,ఇ ఎస్ ఎస్ స్కీం సబ్సిడీని వెంటనే విడుదల చేయాలని కోరినట్లు తెలిపారు.



## నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ చేసిన - అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 17: సీసీ రోడ్, డ్రైనేజీ పనులు నాణ్యతతో, త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను అధికారులను ఆదేశించిన -ఎమ్మెల్యే ధన్ పాల్ నిజామాబాద్ 35వ డివిజన్ శివాజీ విగ్రహం జైన్ మందిర్, 36వ డివిజన్ ఛత్రపతి హనుమాన్ మందిర్ వద్ద ,37వ డివిజన్ అంబేద్కర్ కాలనీ ఎస్సీ సంఘం వద్ద లో మరియు 43 వ డివిజన్ లో చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా . అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గారు, మున్సిపల్ నగర మేయర్ నీతు%ద% కిరణ్ గారితో పాల్గొని భూమి పూజ చేయడం జరిగింది... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు 14%వ్ర% ఫైనాన్స్ ద్వారా ప్రతి డివిజన్ కు పదిలక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని అన్నారు అందులో భాగంగా నగరంలో పలు డివిజన్లో అభివృద్ధి కార్యక్రమాలు సీసీ రోడ్, డ్రైనేజీ నిర్మాణ పనులకు నేడు శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. సీసీ రోడ్, డ్రైనేజ్ నిర్మాణ పనులు నాణ్యతతో ఎటువంటి జాప్యం లేకుండా త్వరతగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కాంట్రాక్టర్లను, అధికారులను ఆదేశించడం జరిగింది. నిజామాబాదు అర్బన్ నియోజకవర్గం అభివృద్దే లక్ష్యంగా నియోజకవర్గం



అభివృద్ధి కొరకు ప్రత్యేక నిధులు వంద కోట్లు మంజూరు చేయాలని ఇంచార్జ్ మంత్రి జూపల్లి , ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి తీసుకుపోవడం జరిగిందన్నారు.. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు 35 వ డివిజన్ ఎర్రం సుధీర్ , 36 వ డివిజన్ మాస్టర్ శంకర్ ,37 వ డివిజన్ ఉమా రాణి, ముత్యాలు ,43 వ డివిజన్ ప్రవంతి రెడ్డి , స్థానిక నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పేద కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందించడమే తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం..

### ఆరు గ్యారెంటీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒక్కొక్కటిగా అమలు చేస్తుంది..

### శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జగదీశ్వర్ గౌడ్..



రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న ఇందిరమ్మ ఇళ్ళు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా మరియు రేషన్ కార్డుల పంపిణీ వంటి పథకాల్లో భాగంగా ఈ నెల 16 నుండి 20 వరకు అధికారుల బృందం పర్యటించి అర్హులను గుర్తించే ప్రక్రియ మొదలైందని,ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎలాంటి తారతమ్యాలు లేకుండా అర్హుల ఎంపిక జరిగే విధంగా ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రతి అర్హుడైన పేదవాడికి పథకం అందే విధంగా అధికారులు కృషి చేయాలని ఆశించారు,ఆరు గ్యారెంటీల్లో భాగంగా ఇప్పటికే పలు హామీలను రేవంత్ ప్రభుత్వం అమలు చేసింది, పేదవాడి కలలను నెరవేర్చడమే ప్రభుత్వ లక్ష్యం అని, వారి అభ్యున్నతికి పాటుపడే విధంగా ప్రభుత్వ నిర్ణయాలు ఉంటాయని తెలిపారు,ప్రతి కుటుంబానికి ఉండే సొంతింటి కలను నెరవేర్చే ప్రణాళికలో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో తొలి దశలో సొంత స్థలాలున్న వారికి ప్రాధాన్యమిస్తూ ఎలాంటి అవకతవకలకు తావు లేకుండా వారి ఇంటి వద్ద ఫోటో తీసి ఆప్ లో పొందుపరుస్తూ ఎవరి ఇల్లు వారే నిర్మించుకునే విధంగా ప్రజాప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు, ప్రజాపాలనలో ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారిని గుర్తించి, దరఖాస్తు చేసుకొని వారికోసం దరఖాస్తు చేస్కోడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయడంతో పాటు దరఖాస్తు చేసుకున్న వారు చనిపోతే,వారి కుటుంబ సభ్యులు తిరిగి దరఖాస్తు చేసుకోడానికి అనువుగా ప్రత్యేక ఏర్పాట్లు ఉంటాయని తెలిపారు, జనవరి 26 నుంచి కొత్త రేషన్ కార్డుల అందించే ప్రక్రియ ప్రభుత్వం ఇప్పటికే ప్రకటించడం అందరికీ విదితమే అని,తెలంగాణలో 2 కోట్ల 81 లక్షల మందికి ఇప్పటికే 90 లక్షల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. పాత రేషన్ కార్డులు తొలగించడం లేదని ప్రభుత్వం స్పష్టం చేసిందని,కుల సర్వే ఆధారంగా కొత్త రేషన్ కార్డుల పంపిణీ ఉంటుందని స్పష్టం చేశారు, ఈ మేరకు రేషన్ కార్డులను ఈ నెల26 నుంచి జారీ చేస్తున్నట్లు ప్రకటించిందని,అందుకు సంబంధించిన మార్గదర్శకాలను కూడా ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే,కులగణన సర్వే ఆధారంగా తయారు చేసిన రేషన్ కార్డులు లేని కుటుంబాల జాబితాను జిల్లా కలెక్టర్లతోపాటు జీహెచ్ఎంసీ కమిషనర్‌కు క్షేత్రస్థాయి పరిశీలన కోసం పంపనుందని,మండల స్థాయిలో ఎంపీడీఓతోపాటు యూఎల్‌బీలో మున్సిపల్ కమిషనర్ ఈ మొత్తం ప్రక్రియకు బాధ్యులుగా చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది, ఇక జిల్లా స్థాయిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లేదా జేసీఎస్‌ఓ పర్యవేక్షకులుగా ఉండేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్ గారు..

## కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలు కన్నీరు పెడుతున్నాయి - ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి

నార్సింగి జనవరి 17 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేసారు. మండల పరిధి గ్రామమైన నర్సంపల్లి లో నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం చిన్న తాండా, వల్లూరు లో సీసీ రోడ్ల నిర్మాణం కోసం కొబ్బరి కాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా అధికారుల తీరు పై మండి పడ్డారు. జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు ఏ ఒక్కరు కూడా ఫోన్లో అందుబాటులో ఉండడం లేదని పేర్కొన్నారు. అభివృద్ధి కోసం పాటు పడాల్సిన అధికారులు తమ తీరును మార్చుకోవాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సైతం అధికారులను గ్రామాలలో తిరిగి అభివృద్ధి పై సమీక్ష నిర్వహించాలని సూచించారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పల్లెలు పూర్తిగా ఆగమై పోయాయని, లంబాడి తండాలు అభివృద్ధికి దూరంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలం గడిచినా ఎలాంటి అభివృద్ధి చేయకుండా, కల్లి బొల్లి మాటలతో కాలం దాట వేస్తున్నారని, రాష్ట్ర అభివృద్ధి పట్ల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండి పడ్డారు. గత ప్రభుత్వం ఇచ్చిన ప్రతిపాదన లను సైతం పక్కనపెట్టి, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని విమర్శించారు. మూడు కోట్ల రూపాయలు రోడ్ల కోసం ప్రతిపాదన పంపగా వాటన్నిటిని రద్దు చేసిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గతంలో ప్రతిపాదించిన, మంజూరు చేసిన రోడ్ల కోసం నిధులను వెంటనే మంజూరు చేసి పనులను



ప్రారంభించాలని కోరారు. అభివృద్ధి మరిచిన ప్రభుత్వం పై ప్రజలు తిరగబడే రోజులు త్వరలోనే వస్తాయని, బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన ఉద్యమించడం కోసం సిద్ధంగా ఉందని హెచ్చరించారు. అనంతరం ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సభ్యులను కలిసి పరామర్శించి ఆర్థిక సహాయం అందించారు. రాజకీయాలకు అతీతంగా శ్రీనివాస్ గౌడ్ కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని, అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ చిందం సబిత రవీందర్, మాజీ జడ్పిటిసి బాబాపురం కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుజాత శంకర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, పార్టీ పెద్ద తాండా అధ్యక్షుడు బాషా నాయక్, వల్లూరు గ్రామ అధ్యక్షుడు అబ్దుల్ వహీద్, మాజీ సర్పంచ్ చత్రియ నాయక్, నాయకులు గొండా స్వామి యాదవ్, భూపతి రాజు, ఫరీద్, ఓం ప్రకాష్ యాదవ్ పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి - ఎస్ఐ అహ్మద్ మొహిఉద్దీన్



నార్సింగి జనవరి 17 తెలంగాణ పత్రిక :మెదక్ జిల్లా నార్సింగి మండలం వల్లూరుగ్రామంలో జిల్లా ఎస్పి డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకురోడ్డు భద్రతా వారోత్సవాలు ఎస్సై అహ్మద్ మొహిఉద్దీన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రజలు వాహనాలు నడిపే సమయంలో పాటించవలసిన నియమ నిబంధనలు, వాహన చట్టంపై అవగాహన కల్పించడం జరిగిందని అన్నారు.కొద్ది పాటి నిర్లక్ష్యం వల్ల కుటుంబాలు రోడ్డున పడతాయన్న విషయాన్ని ప్రజలు గ్రహించాలని కోరారు.మద్యం సేవించి,హెల్మెట్ ధరించకుండా వాహనం నడిపితేచట్టపరమైన చర్యలు తప్పవని, మద్యం సేవించి, హెల్మెట్ లేకుండా వాహనాన్ని నడిపితే కలిగే నష్టాలను వివరించారు వాహనం టైర్లు, బ్రేక్ లు లైట్లను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలని,అవసరమైన వాటిని మరమ్మత్తులు చేయించుకోవాలని సూచించారు. రోడ్డు పై ఇతర వాహన డ్రైవర్ల చర్యలను అంచనా వేసి చురుకుగా ప్రతి స్పందించడానికి ఏకాగ్రతతో ఉండాలని అన్నారు. డ్రైవింగ్ లో చిన్న పొరపాటు పెద్ద నష్టాన్ని కలిగిస్తుందన్న విషయాన్ని గుర్తుంచు కోవాలని ఎస్ఐ చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రజలు,యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికులకు సన్మానం..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 17:ఆర్మూర్ పట్టణం లో విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఇందూర్ జిల్లా ఆర్మూర్ నగరం ఆధ్వర్యంలో సామాజిక సమరసత లో భాగంగా పారిశుద్ధ కార్మికులకు సన్మానం చేయడం జరిగింది. అలాగే భగవద్గీత పుస్తకాలను ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో ఇందూర్ జిల్లా కార్యదర్శి గాజుల దయానంద్ , జిల్లా విశేష సంపర్కప్రముఖ్ అల్లాపూర్ అక్షయ్ , ప్రచార ప్రముఖ్ నిఖిల్ , నగర అధ్యక్షులు గంగాచరణ్ , నగర భగవద్గీత ప్రముఖ్ గంగాధర్ గౌడ్ బజరంగ్ దళ్ సంయోజక్ కత్తి శ్రీను, సహ కార్యదర్శి అజయ్ , సహ సంయోజక్ అభి , సురక్ష ప్రముఖ్ ప్రవీణ్ , సేవ ప్రముఖ్ ప్రేమ్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి కొరకు ప్రశ్నిస్తే ఇంటిపై దాడులా?



గంగాధర జనవరి 17 (తెలంగాణ పత్రిక) :మాజీ ఎమ్మెల్యే రవి శంకర్ ఇంటి పైన జరిగిన దాడిని ఖండిస్తూ శుక్రవారం బిఆర్ఎస్ మండలశాఖ దళిత నాయకుల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చొప్పదండి నియోజకవర్గ శాసన సభ్యులు మేడిపల్లి సత్యం అనుచరులు మాజీ ఎంఎల్ఏ రవి శంకర్ ఇంటి పైన దాడి చేయడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు. ఇలా బి ఆర్ ఎస్ నాయకులు పై దాడులు చేయడం అప్రజాస్వామికం అని పనులు చేయమని ప్రజలు గెలిపిస్తే అభివృద్ధి పనులు చేయకుండా బి ఆర్ ఎస్ నాయకులపై దాడి చేయించడం కాదని గ్రామాల అభివృద్ధి, ప్రజలకు సేవ చేయడం మంచిది అని చెప్పారు. మీరు చెప్పిన హామీలు ఎప్పుడు అమలు చేస్తారు అని ప్రశ్నిస్తే బి ఆర్ ఎస్ నాయకులపై దాడులు చేస్తారా ? ప్రజలు అన్ని గమనిస్తున్నారు మీకు తప్పు కుండా బుద్ధి చెప్తారు అని తెలిపారు. మా దళితుల పక్షాన దళిత బంధు అమలు చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడి తీసుకు రావాలి కానీ ఇలాంటి రెచ్చ గొట్టే వ్యాఖ్యలు చేయడం మంచిది కాదు అని మళ్ళీ ఇలాంటివి పునరావృతం అవుతే ఊరుకునేది లేదని హెచ్చరించారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో శివదీక్షలు ప్రారంభం



వేములవాడ, జనవరి 17 తెలంగాణ దినపత్రిక:వేములవాడ పట్టణంలోని రాజన్న ఆలయంలో శుక్రవారం భక్తులు శివదీక్షను స్వీకరిస్తున్నారు. శివదీక్షను స్వీకరించిన తర్వాత రాజరాజేశ్వర స్వామిని దర్శించుకున్నారు. మండల దీక్షలు ప్రారంభమయ్యాయని, ప్రతి ఏటా శివదీక్ష పరుల సంఖ్య పెరుగుతుందని అర్చక స్వాములు తెలిపారు. నందగిరి భాను శర్మ, శంకరయ్య శర్మ, గురుస్వాములు వాసాలమరి గోపి, తుమ్మల భీమన్న, మచ్చ కిషన్, మ్యాన శ్రీనివాస్, రాపెల్లి శ్రీధర్ ఉన్నారు.

## నేటి నుండి టైప్ రైటింగ్ పరీక్షలు

ఎల్లారెడ్డిపేట మండలం ,తెలంగాణ పత్రిక, 17,రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే టైప్ రైటింగ్ పరీక్షలు రాజన్న సిరిసిల్ల జిల్లాలోని అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో రెండు రోజులు బ్యాచ్ ల వారిగా పరీక్షలు జరుగుతాయని ఆదర్శ టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్ అన్నారు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆదర్శ టైప్ రైటింగ్ ఇనిస్టిట్యూట్ లో శుక్రవారం మాట్లాడుతూ అగ్రహారం పాలిటెక్నిక్ కళాశాలలో పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్, లెక్చరర్ల పర్యవేక్షణలో పరీక్షలు జరుగుతాయన్నారు. శనివారం ఇంగ్లీష్, తెలుగు రెండు బ్యాచులు లోయర్ గ్రేడ్, రెండు బ్యాచులు హయ్యర్ గ్రేడ్ పరీక్షలను బ్యాచ్ లవారిగా ఉదయం ఎనిమిది గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరుగుతా యన్నారు.ఆదేవిధంగా ఆదివారం కూడా లోయర్ గ్రేడ్, హయ్యర్ గ్రేడ్ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్ తో పాటు స్కేల్, పెన్ను, ఒరిజినల్ ఆధార్ కార్డు తీసుకొని పరీక్ష కేంద్రానికి గంట ముందు హాజరుకావాలని ఆదర్శ టైప్ రైటింగ్ ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ మజీద్ తెలిపారు.



# సంపాదకీయం

## సిరియా పరిణామాలను ఎలా అర్థం చేసుకోవాలి?

గత కొన్ని నెలలుగా అంతర్జాతీయంగా జరిగిన పరిణామాలన్నింటిలోకి అత్యంత అనూహ్యమైన ఘటన డమాస్కస్ పతనం. పదేళ్ళ కిందట %-% కతార్, టర్కీ, సౌదీ అరేబియా, అమెరికాల ధన, ఆయుధ సహాయమందుకున్న తిరుగుబాటు దళాలు సిరియా సరిహద్దుల నుండి లోనికి చొరబడినపుడు బషర్ అల్-అసద్ ప్రభుత్వం కూలడం ఖాయమని ఆనాడు విశ్లేషకులనుకున్నారు. అత్యంత శక్తివంతమైన దేశాల దన్నుతో ఏర్పడ్డ ఆ తిరుగుబాటు శ్రేణుల్లోకి చేరిన వ్యక్తులు కింది ఐదు కోవలకు చెందుతారు. అల్-అసద్ ప్రభుత్వ ఆర్థిక సరళీకరణ విధానాల వల్ల దెబ్బతిని ఆగ్రహంతో ఉన్న పలు వర్గాలు %-% ముఖ్యంగా, బలమైన పరిశ్రమలున్న టర్కీ నుండి దిగుమతయిన ఉత్పత్తులతో పోటీ పడలేక కుప్పకూలిన చిన్న పరిశ్రమల కార్మికులు. దీర్ఘకాలిక కరువు వల్ల వ్యవసాయం దెబ్బతిని, ప్రభుత్వ సహాయమూ దొరకక, పనుల కోసం పొట్ట చేత పట్టుకుని ఇడ్లిబ్, అలెప్పో నగరాలకు వలస వచ్చిన ఉత్తర సిరియా ప్రాంతపు రైతాంగం. హాఫెజ్ అల్-అసద్ మరణం తరువాత రాజకీయ సంస్కరణలు కోరుతూ సిరియాలోని పలు నగరాలలో 2000-01లో జరిగిన చర్చా గోష్టుల (ముంతదయాత్) నుండి పుట్టి డమాస్కస్ వసంతం (డమాస్కస్ స్ప్రింగ్) గా పేరొందిన ఉద్యమంలో, పెద్ద ఎత్తున పాల్గొని దాని వైఫల్యంతో అసంతృప్తి చెందిన లౌకికవాద మధ్యతరగతి వర్గాలు. గాఢమైన మత విశ్వాసాలున్న మధ్య తరగతి వర్గానికి ప్రాతినిధ్యం వహించే 'ముస్లిం సోదర కూటమి' (ముస్లిం బ్రదర్‌హుడ్). దాదాపు అరబ్ దేశలాన్నింటిలో ఉన్న ఈ కూటమిని, 1982లో అప్పటి సిరియా ప్రభుత్వం ఉక్కుపాదంతో అణిచివేసింది. 2010-11 కాలంలో అరబ్ వసంతం పేరిట ఈజిప్ట్, ట్యునీసియాలలో జరిగిన ఆందోళనలలో ఆయా దేశాల సోదర కూటములు పోషించిన ముఖ్య పాత్ర, సిరియా సోదర కూటమి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నింపింది. ఇరాక్‌లో అల్-ఖైదా శిక్షణతో రాటుదేలి, డమాస్కస్ బురుజులపై జిహాదీ నల్ల జెండాని ఎగరేయడానికి ఉవ్విళ్లూరుతున్న ఇస్లామిక్ సాయుధ శ్రేణులు. 2011లో విఫలమైనప్పటికీ, ఇవే శక్తులలోని కొన్ని వర్గాలు డిసెంబర్ 7న అసద్ ప్రభుత్వాన్ని పడదోసి డమాస్కస్ స్వాధీన పరుచుకున్నాయి. గత పదేళ్లుగా అసద్ ప్రభుత్వం నిలబడడానికి ప్రధాన కారణం ఇరాన్, రష్యాల అండ. వీరితోబాటుగా పొరుగున ఉన్న ఇరాక్, లెబనాన్ లోని హిజ్బుల్లాల మద్దతు కూడా అసద్ ప్రభుత్వానికి సాయపడింది. తిరుగుబాటు దళాలు డమాస్కస్ నగరానికి దగ్గరగా వస్తుండగా, తన భార్యాబిడ్డలతో మాస్కోకి పలాయనం చేసి, ఇపుడు అక్కడ కంటి వైద్యునిగా కొనసాగనున్నాడు. తన సైన్యాలు, గట్టి దెబ్బ తిన్నా, పోరు నుండి వైదొలగవనీ, తనకు మద్దతు ఇచ్చిన జనాలను ధైర్యంగా ఉండాలనీ, ఇటువంటి ఒక్క ఊరడింపు మాటా, ప్రకటనా లేకుండా సిరియా విడిచిపెట్టాడు అసద్. మాస్కో చేరుకున్న కొన్నాళ్ళకి టెలిగ్రామ్ మాధ్యమం ద్వారా ఈసురోమనే ఓ చిన్న సందేశం విడుదల చేశాడు. 2014లో రష్యా, ఇరాన్‌ల సాయంతో సిరియా సైన్యం తిరుగుబాటు దళాలను వెనక్కి నెట్టింది. ఇలా ఓటమి పొంది చెల్లాచెదురైన పలు దళాలు, టర్కీ సరిహద్దులకు దగ్గరలో ఉన్న ఇడ్లిబ్ పట్టణంలో తిరిగి జతగూడాయి. అప్పటివరకు అల్- ఖైదాలో భాగంగా ఉన్న అతి పెద్ద తిరుగబాటు దళం, 2016లో అల్- ఖైదాతో తెగతెంపులు చేసుకుని ఇడ్లిబ్‌లో హెచ్.టి.ఎస్ (హయాత్ తహ్రీర్ అల్-షామ్ లేదా అల్-షామ్ విముక్తి కూటమి) పేరిట అవతరించి, ఇడ్లిబ్ నగర పాలనను తన అధీనంలోకి తెచ్చుకుంది. అదే హెచ్.టి.ఎస్ ఇప్పుడు డమాస్కస్‌పై జెండా ఎగరేసింది. అల్ ఖైదాకి ఒక శాఖగా పుట్టిన హెచ్.టి.ఎస్, అల్-ఖైదా నుండి వ్యవస్థాగతంగా విడిపోయినా, భావజాలంలో మారలేదు. సిరియాని ఒక ఖిలాఫత్ (ఖలీఫా కింది ఇస్లాం పాలన)గా తీర్చిదిద్దడం వారి ఆశయం. తాము మతభ్రష్టులుగా ముద్ర వేసిన అలావీలు, ఆర్మీనిన్లు, కుర్దులు, షియాలు ఇతర మైనార్టీలపై ఇరాక్, ఉత్తర సిరియాలలో పలు చోట్ల తాను సాగించిన ఊచకోతలకి పేరుగాంచినవాడు హెచ్.టి.ఎస్ అధినేత అబూ మహమ్మద్ అల్-జోలానీ. అల్-ఖైదా అవతారం విడిచి గడ్డం కత్తిరించి, ఖాకీ బట్టలు వేసి విలేకరులతో ఆచితూచి మాట్లాడుతూ, కూడగట్టిన అపఖ్యాతి చెరుపుకోడానికి అల్-జోలాని ఇపుడు చేస్తున్న ప్రయత్నాలు అన్నీ ఇన్నీ కావు. అంతర్జాతీయ మీడియా ద్వారా, ఇతనికంటిన అల్-ఖైదా నెత్తుటి మరకలు తుడిచి, ఒక సిరియా ప్రజాస్వామ్యవాదిగా వల్లె వేసే ప్రయత్నం కనిపిస్తోంది. సిరియా దేశస్తులైన ఇద్దరు మిత్రులతో డిసెంబర్ 12న నేను మాట్లాడినప్పుడు, మైనార్టీ సముదాయాలకు చెందిన ఆ ఇద్దరూ ప్రాణ భయం వెల్లడించారు. ఇప్పుడున్న పండగ వాతావరణం సద్దుమణిగి, మున్ముందు మైనార్టీలపై మారణకాండగా మారబోతోందని వారికి తెలుసు. వారెరుగున్న అలావి, షియా కుంటుంబాలపై ఇప్పటికే ఓ మాదిరి దాడులు మొదలయ్యాయి. 2003లో సద్దాం ప్రభుత్వం కూలిన వెంటనే ఇరాక్‌లో నెలకొన్నట్లు అనిపించిన ప్రశాంతత, తరువాత కొన్ని వారాల్లో మొదలైన అంతర్యుద్ధంగా మారిందని మరో మిత్రుడు గుర్తుచేశాడు. సిరియాలో కూడా, అనుకోని తీరులో కుప్పకూలిన పాత ప్రభుత్వ బలగాలు తేరుకుని తిరగబడతాయా అన్నది ఓ ప్రశ్న. అధికారంలోకి వచ్చిన ఈ కొత్త శక్తుల కింద సిరియా సమాజంలో ఏం జరగనుందో చెప్పడం కష్టం. ముఖ్యంగా యుద్ధ కాలంలో పక్క దేశాలకు చెదిరిపోయిన 70 లక్షల మంది సిరియన్లలో కొందరు వెనక్కి రాబోతున్నారు. వీరు తమ కష్టాలకు కారకులుగా ఎంచినవారిపై కక్ష సాధింపు దాడులకు పాల్పడే అవకాశం ఎక్కువ. ఇది శాంతితో ముగిసే యుద్ధం కాదు. ఈ సంక్షోభంలో నలుగుతున్న సిరియన్ ప్రజల పరిస్థితి అర్థం చేసుకుంటూనే, ఈ పరిణామాల ప్రభావం పొరుగు దేశాలపైన, అంతర్జాతీయంగానూ ఎలా ఉండనుందో అంచనాకు రావడం కూడా అవసరం. ఇజ్రాయిల్ నుండి, సహెల్ ప్రాంత దేశాల వరకు దీనిప్రభావం ఎలా ఉంటుందో చూద్దాం. ఇజ్రాయిల్. అంతర్యుద్ధంలో తలమునకలై వున్న సిరియా బలహీనతను సందుగా తీసుకున్న ఇజ్రాయిల్, గత పదేళ్లుగా సిరియాలోని సైనక స్థావరాలపై ఎడతెరపిలేని బాంబు దాడులు చేసి, సిరియా అధికార సైన్యాలనూ, వారి మిత్ర దళాల (ముఖ్యంగా ఇరాన్, హిజ్బుల్లాల) యుద్ధ సామర్థ్యాలను బలహీనం చేసింది. గత ఏడాదిగా పాలస్తీనాలో జరుపుతున్న మారణకాండను తీవ్రం చేస్తూనే, మరో పక్క సిరియాలోని ఇరాన్, హిజ్బుల్లా దళాల సరఫరాలపై బాంబు దాడులను ముమ్మరం చేసింది. దానితో ఆగకుండా, హిజ్బుల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ హసన్ నస్రల్లాను చంపి, హిజ్బుల్లా పునాదులున్న దక్షిణ లెబనాన్‌పై ఆక్రమణ దాడి చేసింది. మరో వైపు, ఇడ్లిబ్ నుండి డమాస్కస్ మీద దాడికి వస్తున్న హెచ్.టి.ఎస్ సైన్యాలకు ఇజ్రాయిలీ వైమానిక రక్షణ కల్పిస్తూ, సిరియా ప్రభుత్వ సైన్యాలపై, వారి స్థానాలపై దాడులు చేసి సిరియా అరబ్ సైన్యాన్ని (అసద్ ప్రభుత్వ సైన్యం) నిర్వీర్యం చేసింది. డమాస్కస్ హెచ్.టి.ఎస్ బలగాలు స్వాధీనమవడంతో, ఇజ్రాయిల్, 1973 నుండి తమ ఆక్రమణలో ఉన్న గొలాన్ మిట్టలలోని (గోలాన్ హైట్స్) తన సైన్యాన్ని (డివిజన్-210) బలోపేతం చేసి, అక్కడ ఐక్య రాజ్య సమితి ఏర్పరిచిన బఫర్ జోన్‌పై దాడి చేసి ఆక్రమించింది.

## బిఆర్ఎస్ ఎమ్మెల్యే పై మండిపడ్డ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

నార్సింగి జనవరి 17 తెలంగాణ పత్రిక :దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తీరు మార్చుకోవాలని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు హాజరయిన ఎమ్మెల్యే నర్సంపల్లి నూతన గ్రామ పంచాయతీ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వల్లూరు లో సీసీ రోడ్ల నిర్మాణానికి సైతం కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే శంకుస్థాపనకు వ్యతిరేకంగా కొబ్బరి కాయలు కొట్టారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో టీపీసీసీ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి యాదగిరి యాదవ్, మెదక్ జిల్లా ఎస్సి సెల్ అధ్యక్షుడు గోవర్ధన్, తెలంగాణ జన సమితి జిల్లా నాయకుడు బాలరాజు గౌడ్, పార్టీ మండల నాయకుడు అంచనూరి రాజేష్ లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ ప్రస్తుత దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి గత సంవత్సరం మెదక్ ఎంపీ గా ఉన్న కాలంలో జనవరి 23, 2024 లోనే నర్సంపల్లి గ్రామ పంచాయితీ భవనానికి శంకుస్థాపన చేశారని గుర్తు చేశారు. గతం లో ప్రారంభోత్సవం చేసిన భవనాన్ని మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి పునః ప్రారంభించడం ఏంటని ప్రశ్నించారు. ఎమ్మెల్యే కు చేతనైతే తన స్వంత నిధులు తెచ్చి మండల అభివృద్ధి కోసం పాటు పడాలని, దుబ్బాక నియోజకవర్గ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి అభ్యది మేరకు "మన్రేగా" నిధులను జిల్లా మంత్రి కొండా సురేఖ మంజూరు చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే నిధులను తాను తీసుకు వచ్చినట్లు ప్రారంభించడం ఎంత వరకు సమంజసం అని అన్నారు. ఇటీవల మంత్రి దామోదర రాజనర్సింహా మండలానికి 108 వాహనాన్ని మంజూరు చేస్తే, దానిని కూడా ఆయన ప్రారంభించారని,



సొమ్ము ఒకరిది షోకు ఒకరిది అన్న చందసంగా ఎమ్మెల్యే వ్యవహరిస్తున్నారని, స్థాయికి తగ్గట్టుగా వ్యవహరించాలని హితవు పలికారు. ఎమ్మెల్యే మండల పర్యటన సమాచారం కనీసం మండల అధికారులకు కూడా ఇవ్వడం లేదని, మాజీ ప్రజా ప్రతినిధులను వెంట పెట్టుకుని శంకుస్థాపనలు చేయడం పట్ల ఆయన్ తీరు తమకు అర్థం కావడంలేదన్నారు. మళ్ళీ ఎన్నికలలో గెలవాలంటే తప్పుదోవ పట్టిస్తున్న మాజీ ప్రజా ప్రతినిధులను వీడి అధికారులను, ప్రోటోకాల్ ఉన్న నాయకులను కలుపుకుని పోవాలని, లేదా గత ఎన్నికలలో ఒడి పోయిన దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు లా ఒడిపోయే పరిస్థితి వస్తుందని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, మాజీ ఉప సర్పంచ్ రుక్మద్దీన్, మండల యూత్ అధ్యక్షుడు బాచి స్వామి, ఎస్టీ సెల్ అధ్యక్షుడు శంకర్ నాయక్, బీసీ సెల్ అధ్యక్షుడు రాజేశ్వర్ గౌడ్, ఏంఎస్ఎస్ఓ నాయకుడు చందూ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రోజు మద్యం గంజాయి తాగి తల్లిదండ్రులను వేధిస్తున్న కొడుకు...వేధింపులు తట్టుకోలేక కొడుకును నరికి చంపిన తండ్రి

### తూప్రాన్ సిఐ రంగా కృష్ణ





వెల్దుర్తి మండలం జనవరి17 తెలంగాణ పత్రికమెదక్ జిల్లా మనోహరాబాద్ మండలం లింగారెడ్డిపేట్ గ్రామానికి చెందిన మాదాసు దుర్గయ్య వృత్తి టైలర్ బట్టలు కొడుతూ జీవనం సాగిస్తున్నాడు. తనకు ఇద్దరు కుమారులు రెండవ కొడుకు మాదాసు శ్రీకాంత్ 29 రోజు తాగి వచ్చి తల్లిదండ్రులను వేధిస్తున్నాడని, రోజు జులాయి గా తిరిగి వచ్చి మద్యం, గంజాయి త్రాగుతూ ఉండేవాడని తల్లిదండ్రులు మందలిస్తే మిమ్మల్ని చంపుతానని అనే వాడని, నిన్న సాయంత్రం 4 గంటల నుండి రాత్రి వరకు తండ్రి తో గొడవ పడ్డాడని, ప్రతీ సారి తల్లిదండ్రులను డబ్బులు ఇవ్వమని గొడవ పడేవాడని వారు ఇచ్చే డబ్బులతో జల్సాలు చేస్తూ జులయిగా తిరిగే వాడని స్థానికులు చెబుతున్నారు. ఈ విధంగా సుమారు 5 సంవత్సరాలుగా కుటుంబాన్ని వేధిస్తున్నాడని తెలిపారు. త్రాగి వచ్చి తన అన్న మాదాసు నవీన్ తో కూడా గొడవ పడుతూ కొట్టే వాడని అంటున్నారు. అన్నకు పెళ్లి సంబంధం చూస్తే పెళ్లి చేసుకోవద్దని బెదిరించే వాడని, నేను చేసుకొని నువ్వు కూడా పెళ్లి చూసుకోవద్దని గొడవ పడే వాడని తెలిపారు. నిన్న రాత్రి గురువారం డబ్బులు ఇవ్వమని గొడవ పడ్డాడని తెలిపారు. ఇటీవలే 10వేలు ఇచ్చారని మళ్ళీ 5 వేలు ఇవ్వాలని వేదించడంతో విసుగు చెందిన తండ్రీ మాదాసు దుర్గయ్య తన కొడుకు మాదాసు శ్రీకాంత్ 29 ను నిన్న రాత్రి 12 గంటల సమయంలో నిద్ర పోతుండగా కత్తి తో నరికి చంపి హతమార్చాడు.అనంతరం తండ్రి పోలీసులకులొంగిపోయారుపోలీసులకు ఈ విషయం తెలిపారు అంతకున్ని రిమాండ్ చేసి ఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని తూప్రాన్ సీఐ రంగకృష్ణ తెలిపారు ఈ కార్యక్రమంలో మనోరాబాద్ ఎస్సై సుభాష్ గౌడ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు

## గత పాలకుల నిర్లక్ష్యం వల్లే నా భూమి కబ్జాకు గురైంది - 2002 లో కొన్న భూమి కబ్జా కు గురైంది

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 17 గత పాలకుల నిర్లక్ష్యం వల్లే నా భూమి కబ్జాకు గురైంది -2002 లో కొన్న భూమి కబ్జా కు గురైంది. భూకబ్జా దారుల నుండి తన భూమిని తనకు ఇప్పించి న్యాయం చేయాలనీ నిజామాబాద్ నగరవాసి అదే ప్రవీణ్ వేడుకొన్నారు. శుక్రవారం నగరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ తన భూమికి సంబందించిన లింక్ డాక్యుమెంట్లు ఉన్నాయని, కొందరు నకిలీ పట్టాలు సృష్టించి, అట్రాసిటీ కేసులు పెడుతమంటూ భయబ్రాంతులకు గురి చేస్తున్నారన్నారు. రాజకీయంగా ఎదిగిన వ్యక్తులు ఏ పార్టీ అధికారంలో అంటే ఆ పార్టీ కి కొమ్ముకాస్తూ కబ్జాలకు పాల్పడుతున్నారని అన్నారు.ఎం అర్ ఓ కార్యాలయంలో, మున్సిపల్ లో కొంత మంది అధికారులు అమ్ముడు పోవడం వల్లనే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయన్నారు. కొందరు కాంగ్రెస్ పార్టీ నాయకులు నకిలీ పట్టాలు సృష్టించి ప్లాట్ కబ్జా చేశారని . అమర్ సింగ్ అనే వ్యక్తి వీర్ రాజ్ పేరిట నకిలీ పట్టా సృష్టించి 2018 లో కబ్జా చేశారని, ఇంజక్షన్ ఆర్డర్ రావడం వల్ల ఇన్ని రోజులు నేను బయట పెట్టలేక పోయానన్నారు.. కొందరు కలసి మూటలుగా ఏర్పడి కబ్జా లు




చేస్తున్నారని . బీసీ కమిషన్ వచ్చినపుడు వారికి బీసీ అట్రాసిటీ పెట్టాలని వినతి పత్రం సమర్పించామని అన్నారు. ఎం అర్ ఓ కార్యాల యంలో సమా చార హక్కు చట్టం కింద అడిగితే పత్రాలు కాలిపోయినట్లు ఇస్తున్నారని అన్నారు.ఈ విషయమై 2023 లో సీపీ కి పిర్యాదు చేశామన్నారు. కేసు ఉండగానే మున్సిపల్ అధికారులు లంచాలు తీసుకొని ఇల్లుకు పర్మిషన్ ఇచ్చారన్నారు.వీర్ రాజ్ ఇప్పుడు బ్రతికి లేదని ఆయన కుమారునితో కలిసి తాను రూరల్ సీఐ కు పిర్యాదు చేశామని తమకు ఆ సంబంధం లేదని చెప్పడన్నారు. కబ్జాదారుల చెర నుండి నా భూమిని నాకు ఇప్పించి న్యాయం చేయాలని పత్రిక ముఖంగా కోరుతున్నానన్నారు

## లక్ష్మీనృసింహ స్వామిని దర్శించుకున్న శోభారాణి




జగిత్యాల జిల్లా :తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 02ు17ు2025: మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, బతికేపల్లి మాజీ సర్పంచ్ తాటిపర్తి శోభారాణి శుక్రవారం ధర్మపురి శ్రీ లక్ష్మీనృసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటగా యమధర్మరాజును దర్శించుకున్న అనంతరం లక్ష్మి నృసింహ స్వామి,వెంకటేశ్వర స్వామి, ఉగ్ర నరసింహ స్వామిని దర్శించుకోగా ఆలయ అర్చకులు గోత్ర నామాధులతో అర్చన చేసి ఆశీర్వాదించారు. సంకష్ట చతుర్థశిని పురస్కరించుకొని హేరంభ గణపతిని దర్శించుకుని పిదప శివాలయంలో పూజలు చేశారు. ఆలయంలోని ఆశీర్వచన మండపంలో శోభారాణిని వేద బ్రహ్మోత్తములు స్వామి వారి ప్రసాదం అందించి ఆశీర్వధించారు. మహిళా కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా నియామకమైన పిదప తమ ఇలావేల్పు ధర్మపురి లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకోవడం సంతోషంగా ఉందని, ఆ దేవుడి ఆశీస్సులు మా కుటుంబంపై ఏళ్లవేళలా ఉండాలని శోభారాణి కోరుకున్నారు. ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి కృపా కటాక్షంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తూ మంచి పేరు వచ్చేలా చూడాలని మొక్కుకున్నామని శోభారాణి తెలిపారు. ఆమె వెంట కుటుంబ సభ్యులు జగిత్యాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ ఎన్నం కిషన్ రెడ్డి, స్వరాజ్యం, అంజలి తదితరులున్నారు.

## కాంగ్రెస్ రౌడీ షీటర్ గుండాలాలపై చర్యలు తీసుకోవాలి

### - మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

గంగాధర జనవరి 17 (తెలంగాణ పత్రిక) :చొప్పదండి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ఇంటిపై దాడి చేసిన యూత్ కాంగ్రెస్ రౌడీ షీటర్ గూండాల పై చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని కరీంనగర్ రూరల్ ఎసిపికి ఫిర్యాధు చేసినట్టు చొప్పదండి మాజీ ఎమ్మెల్యే తేలిపారు. నా ఇంటి పై యూత్ కాంగ్రెస్ నాయకులు రౌడీ షీటర్లు గూండాలు కలిసి నేను ఇంట్లో లేని సమయంలో సాయంత్రం వేలలో నా ఇంటికి వచ్చి వచ్చి నానా బూతులు తిడుతూ రారా బైటికి లంజాకొడకా అంటూ తీవ్ర అసభ్య పదజాలంతో తిట్టినారు బి.ఆర్.ఎస్ నాయకులు కార్యకర్తలు తలుచుకుంటే నియోజకవర్గంలో కాంగ్రెస్ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం గ్రామల్లో తిరగలేరు అని హెచ్చరించారు మునుముందు ఇట్లాటి కవ్వింపు చర్యలకు కాంగ్రెస్ నాయకులు పాలుపడినట్టు అయితే బి.ఆర్.ఎస్




నాయకులు కార్యకర్తలు ప్రతిదాడులు చెయ్యడానికి సిద్దంగా ఉన్నారని తెలిపారు. రాష్టం లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గారెంటీ పథకాలను ఆమలు చేసేదాకా ప్రజలకోసం నిరంతరము పోరాటం చేస్తాము అని మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ తెలిపారు. ప్రజల కోసం కొట్లాడుతున్న బి.ఆర్.ఎస్ నాయకులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లర మల్లర మాటలు మాట్లాడితే ఊరుకోము అని హెచ్చరించారు.

## పోలీస్ పరేడ్ గ్రౌండ్లో హెల్త్ క్యాంప్



గిత్యాల జిల్లా: తెలంగాణ దినపత్రిక ప్రతినిధి 17ు02ు2025పోలీస్ వార్షిక స్పోర్ట్ మీట్ సందర్భంగా శుక్రవారం జగిత్యాల పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో వైద్య శిభిరం నిర్వహించారు.స్పోర్ట్ మీట్ ముగింపు రోజు క్రీడాల్లో పాల్గొన్న పోలీసులకు గాయలైతే చికిత్స చేయడానికి గాను వైద్య సిబ్బందిని నియమించగా వారు ఉదయం నుండి సాయంత్రం వరకు మాదేషి శిరీషా తదితరులు విధులు నిర్వర్తించారు.

## వేములవాడ రాజన్న ఆలయంలో భక్తుల రద్దీ.



వేములవాడ, జనవరి 17తెలంగాణ దినపత్రిక:దక్షిణ కాశీగా పేరుగాంచిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. సంకటహార చతుర్థి పురస్కరించుకొని భక్తులు అధికసంఖ్యలో పొటెత్తారు. ధర్మ దర్శనంలో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. ముందుగా ధర్మగుండంలో పుణ్యస్నానాలు ఆచరించిన తర్వాత భక్తులు స్వామివారికి ఇష్టమైన కోడెమొక్కులతో పాటు ఇతర మొక్కులు చెల్లించుకున్నారు.

## పిఆర్టియు తెలంగాణ క్యాలెండర్ ను ఆవిష్కరించిన కామారెడ్డి జిల్లా విద్యాధికారి




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16:పి ఆర్ టి యు తెలంగాణ కామారెడ్డి జిల్లా పక్షాన జిల్లా విద్యాధికారి ఎస్.రాజు కు నాయకులు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ జిల్లా విద్యాధికారి చేతుల మీదుగా ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు తెలంగాణ కామారెడ్డి జిల్లా అధ్యక్షుడు అంబీర్ మనోహర్ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జనపాల లక్ష్మీరాజం, రాష్ట్ర, జిల్లా బాధ్యులు గిరి, ఆనంద్, శ్రీధర్ రావు, సురేందర్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 17 :తంగళ్ళపల్లి మండలం చీర్లవంచ గ్రామంలో శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జలగం ప్రవీణ్(టోని)ఆధ్వర్యంలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చీర్లవంచ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుండి మంజూరైన పది లక్షల రూపాయలతో గ్రామ అభివృద్ధి కోసం సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని,రాష్ట్రంలో పల్లెల అభివృద్ధి లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిధులు మంజూరు చేశారని ఇకముందు కూడా గ్రామాలలో అభివృద్ధి కోసం మరిన్ని నిధులు రావడానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. నిధులు మంజూరు చేయడానికి కృషిచేసిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, సిరిసిల్ల నియోజకవర్గం ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగ్ గౌడ్, డైరెక్టర్ గంగుకొండయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు గంగు మహేష్, నాయకులు నలువాల జలంధర్ రెడ్డి, గ్రామ శాఖ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మర్యాదపూర్వక పలకరింపు

మల్లాపూర్:జనవరి 17 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండలం రాఘవ పేట గ్రామానికి చెందిన సుద్దు అమృత సురేందర్ యూత్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన సందర్భంగా మెట్టుపల్లి ఆర్డీవో శ్రీనివాస్ , ఎమ్మార్వో వీరసింగ్ ఎంపీడీవో శశికుమార్ రెడ్డి మరియు ఎస్సై కొస రాజు నీ మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.



# అభివృద్ధి కి దుష్టశక్తుల అడ్డంకి !

# రోడ్డు విస్తరణ ఆపుతున్న రాజకీయ శక్తులు

**- గతంలో 50 అడుగులు తీసిన వైనం !-కొందరు ప్రయోజనాల కోసం వెడల్పు తగ్గింపు ?- పట్టణ అభివృద్ధికి ద్రోహం చేస్తున్న వ్యాపారస్తులు- నిబంధనలు విడుదల చేయని ఆర్ అండ్ బి శాఖ- నేషనల్ హైవే అథారిటీ కొలతల లెక్క తేల్చని సిబ్బంది- 33 అడుగులు అంటూ పట్టణంలో ప్రచారం- అన్నపరెడ్డిపల్లి జాతీయ రహదారి విస్తరణ పనుల్లో ఆలసత్వం-జిల్లా కలెక్టర్ ను కలిసిన పట్టణవాసులు**








అన్నపురెడ్డిపల్లి జనవరి 17 (తెలంగాణ పత్రిక) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం లోని దమ్మపేట ములకలపల్లి చంద్రుగొండ అన్నపరెడ్డిపల్లి వంటి మండలాల్లో గత బిఆర్ఎస్ ప్రభుత్వం పట్టణ అభివృద్ధి లో భాగంగా రోడ్లు విస్తరణ మరియు డ్రైనేజీ పనులకు నిధుల కోసం ప్రయత్నంలో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వ కోట్ల రూపాయలను విడుదల చేసిన సంగతి అందరికీ తెలిసిందే ఇటువంటి పనులలో ఎలాంటి అవకతవతలు జరగకూడదని పనుల్లో నిర్లక్ష్యం వహించకూడదని అధికారులు ఎలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోరాదని ప్రజాప్రతినిధులు అధికారులకు ఆదేశాలు ఇచ్చినప్పటికీ మండలాలలోని కొందరు ప్రయోజనాల కోసం పట్టణ అభివృద్ధికి ఆటంకం కలిగించే విధంగా నడుచుకోవడం తో పట్టణంలో ఉన్న యువకులు నిరాహార దీక్షలు రాస్తారోకోలు అలాగే జిల్లా అధికారులను సైతం కలుస్తున్న గతంలో దర్శనమిస్తున్నాయి అశ్వరావుపేట నియోజకవర్గం లోని అన్నపురెడ్డిపల్లి పట్టణ అభివృద్ధి కోసం రింగురోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులు కోసం గతంలో 50 అడుగుల విస్తరణ కలిగిన ప్రదేశాన్ని గుర్తించడం జరిగింది దీనివల్ల రహదారి ఇరువైపులా ఉన్న కొందరు వ్యాపారస్తులు వారి వ్యాపారానికి అనుగుణంగా ఉండేందుకు ఆర్ అండ్ బి రోడ్డును సైతం కబ్జాలు చేసి వ్యాపార విస్తరణను కొనసాగిస్తున్నారు దీంట్లో భాగంగా గత బిఆర్ఎస్ ప్రభుత్వం 50 అడుగుల విస్తానని తెంచినప్పటికీ ప్రభుత్వం మారటం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి ఉండటంతో కొందరు వ్యాపారస్తులు కొందరు ప్రజాప్రతినిధులను కలిసి కేవలం 33 అడుగులు మాత్రమే రోడ్డు విస్తరణ చేయాలని కంకణం కట్టుకొని కొందరికి కానుక సమర్పించడంతో ప్రజాప్రతినిధులు బానిసై రోడ్డు విస్తరణను తగ్గించారని గత కొన్ని రోజుల క్రితం అన్నపురెడ్డిపల్లి పట్టణ సమీపంలో రాష్ట్ర రోకో నిర్వహించిన ఘటన లేకపోలేదు అయినప్పటికీ ఆర్ అండ్ బి శాఖ అధికార యంత్రాంగం వారికి వత్తాసు పలుకుతూ 33 అడుగులు తీయాలని నిర్ణయించుకోవడంతో పట్టణానికి చెందిన కొందరు యువకులు జిల్లా కలెక్టర్ జితేష్ వి పటేల్ నీ శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఇట్టి విషయంపై జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు యువకులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు నిజానికి పట్టణ అభివృద్ధి కోసం అందరూ పనిచేసే విధంగా ఉండాలే తప్ప కొందరు ప్రయోజనాల కొరకు రోడ్డు విస్తరణ తగ్గించే విధంగా రాజకీయ కుట్రలు చేయకూడదని పట్టణ యువకులు అధికారులు తీరును తప్పుపడుతున్నారు ఎన్నో సంవత్సరాలుగా అన్నపరెడ్డిపల్లి అభివృద్ధికి నోచుకోలేని పరిస్థితిలో ఉందని కొందరు ప్రజాప్రతినిధులు సహకారంతో అభివృద్ధి దిశగా పరుగులు పెట్టే సమయం ఆసన్నమైనప్పుడు ఎందుకు కొన్ని దుష్ట శక్తులు అడ్డుపడుతున్నాయో తెలియని పరిస్థితిలో ఉందని ఇప్పటికైనా పట్టణాభివృద్ధి కోసం యువతి తో పాటు వ్యాపారస్తులు కూడా కలిసికట్టుగా పనిచేస్తే విస్తరణ పనులు ఏ ఆటంకం లేకుండా కొనసాగుతాయని పట్టణం యువకులు కోరుకుంటున్నారు

## ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో

## జనవరి 20నర్యాలీ, మహాధర్నా జయప్రదం చేయండి

### ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్




వెంకటాపురం తెలంగాణ పత్రిక:ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఆలుబాక గ్రామ పంచాయితీ లో ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ ములుగు జిల్లా కన్వీనర్ పర్శిక సతీష్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన ఐదవ ఏజెన్సీ ప్రాంతంలో చట్టాలు కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాలకు పాలకులకు ఉన్నప్పటికీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాలలో చట్టాలను నిర్వీర్యం చేస్తూ ఏజెన్సీలో గిరిజనేతరులకు అన్ని విధాలుగా హక్కులు కల్పిస్తుందని మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతానికి విపరీతంగా 1970 సంవత్సరం తర్వాత మైదాన ప్రాంతం నుండి ఏజెన్సీ ప్రాంతాలకు వలసలు వస్తున్న గిరిజనేతులపై చట్టం ప్రకారం ఎందుకు చర్యలు తీసుకోకుండా అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు ఎవరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1.ఐదవ షెడ్యూల్డ్ ఏరియాలోని 1/59, 1/70 చట్టానికి విరుద్ధంగా 1970 సం,తర్వాత గిరిజనేతరులకు ఇచ్చిన పట్టా పుస్తకాలు రద్దు చేయాలి.2 షెడ్యూల్ ఏరియాలో జీ.ఓ ఎంఎస్.నెం.3 పై మినీ అసెంబ్లీ అయినటువంటి ట్రైబల్ అడ్వైయిజరి కమిటీలో మరియు అసెంబ్లీ తీర్మానం చేసి చట్టంగా మార్చాలి.3.ఏజెన్సీ ప్రాంతంలో స్పెషల్ డిఎస్సి నోటిఫికేషన్ విడుదల చేయాలి.4. ఏజెన్సీ ప్రాంతంలోనికి గిరిజనేతరుల వలసలను అరికట్టాలి. 5.ఐదవ షెడ్యూల్ భూభాగంలో పీసా అనుమతులేని ప్రభుత్వ భూ అక్రమన బహుళ అంతస్థుల నిర్మాణం అరికట్టాలి. 6.పోడు వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్న ఆదివాసి రైతులకు పట్టాలి ఇవ్వాలి

7.నీటి సౌకర్యం లేని ఆదివాసి భూములకు పంట బోర్లు, త్రి ఫేస్ కరెంటు సౌకర్యంకల్పించాలి. 8. గిరిజన సొసైటీ లకు క్యూబిక్ మీటర్ కు 220 రూపాయలు నుంచి 450 రూపాయలకు పెంచాలి. 9.గిరిజన సొసైటీలకు ఇసుక బిల్లులు సకాలంలో చెల్లించాలి. 10.ఏజెన్సీ ప్రాంతంలో గవర్నమెంట్ డిపార్ట్ మెంట్ లో ఉన్న 100% ఉద్యోగాలను ఆదివాసి యువతి యువకులతో భర్తీ చేయాలి. అనే డిమాండ్స్ తోఆదివాసి సమస్యల పరిష్కారానికై 20 జనవరి 2025 న ఏటూరు నాగారం మండల కేంద్రము లో కొమరం భీమ్ విగ్రహం నుండి ఏటూరు నాగారం ఐటీడీఏ వరకు ర్యాలీ, మహా ధర్నా జయప్రదం చేసి ఆదివాసి సమాజం భవిష్యత్తుకై ఉద్యమిద్దాం!మన హక్కులు మన చట్టాలను రక్షించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల అధ్యక్షులు తుర్సకృష్ణ బాబు, ఉపాధ్యక్షులు తాటి రాంబాబు, తుర్స చంటి, ముత్తయ్య, మీడియం అర్జున్, సంధ కన్నయ్య, మడకం ప్రసాద్, కుంజ నాగేశ్వరరావు, మడి సమ్మయ్య, ఆదివాసి ప్రజలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చింతకుంట చేతుల మీదుగా

## కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### ఆడబిడ్డలకు పెద్ద అన్నగా కాంగ్రెస్ పార్టీ



ఎలిగేడు, జనవరి17, ( తెలంగాణ పత్రిక)- ఎలిగేడు మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు చేతుల మీదుగా 30 మంది లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ ఈనెల 26 నుండి రైతు భరోసా పేరుతో రైతుల ఖాతాలో ఎకరాన రూ.6000/- రూపాయలు చొప్పున పెట్టుబడి సాయంగా రైతుల ఖాతాలో జమ చేయడం జరుగుతుందని, అలాగే సన్న రకం వడ్లకు రైతుకు క్వింటలకు రూ. 500/- రూపాయల బోనస్ కూడా ఇవ్వడం జరిగిందని, ఎలిగేడు మండలంలో రైతులకు రుణమాఫీ 78% మంది రైతులకు మాఫీ చేయడం జరిగిందని, అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కూలీలకు కూడా రూ.12000/- వేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని. ఎన్నికల సమయంలో ఇచ్చిన మాట ప్రకారం మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తా అని ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం జరిగిందని 15 రోజులలో పోలీస్ స్టేషన్ ప్రారంభోత్సవం జరుపుకుంటామని తెలియజేశారు. గ్రామాలలో చాలా రోజుల నుండి రేషన్ కార్డ్ కొరకు ప్రజలు ఎదురు చూస్తున్నారని ఈనెల 21వ తేదీ నుండి అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందేలా ఒకటికి రెండుసార్లు పరిశీలించడం జరుగుతుందని. అలాగే రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి ఫిబ్రవరి నెల నుండి సన్న బియ్యం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పాల్గొన్న వారు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సామ రాజేశ్వర్ రెడ్డి, సంతోష్ రావు, వెంకటేశ్వరరావు, నరహరి సుధాకర్ రెడ్డి, పరశురాములు గౌడ్, బోర్ల సత్యానారాయణ, కోటలాలయ్య, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుల సర్వే పకడ్బందీగా నిర్వహించాలి

### స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్




తెలంగాణ పత్రిక,నల్గొండ జనవరి 17:కొత్త రేషన్ కార్డుల జారీకే నిర్వహిస్తున్న సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి మరియు నల్గొండ జిల్లా స్పెషల్ ఆఫీసర్ అనిత రామచంద్రన్ అన్నారు.శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, కనగల్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వేను తనిఖీ చేశారు.సర్వే బృందం చేస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలిస్తూ రేషన్ కార్డులకై వచ్చిన దరఖాస్తులను, జాబితాను పరిశీలించి అర్హులను మాత్రమే రేషన్ కార్డులకు ఎంపిక చేయాలని అన్నారు. అర్హత ఉన్న పేర్లను అక్కడికక్కడే నిర్ధారించాలని ఆమె సూచించారు. రేషన్ కార్డుల సర్వే సందర్భంగా పూర్తి వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నిర్ధారించాలని చెప్పారు .అనంతరం ఆమె అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్న పిల్లలకు ఇస్తున్న పౌష్టికాహారం, గుడ్లు , ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక అంగన్వాడి కేంద్రం రిజిస్టర్లు అన్నింటిని తనిఖీ చేసి ఎంతమంది గర్భిణీ స్త్రీలు ఉన్నారని, చిన్నపిల్లలు ఎంతమంది ఉన్నారని అడిగారు. పిల్లల బరువు ఎప్పటికప్పుడు నమోదు చేయాలని, తక్కువ బరువు ఉన్న పిల్లల వివరాలను తప్పకుండా నమోదు చేయాలని, పౌష్టికాహార పంపిణీలో ఎలాంటి నిర్లక్ష్యం వహించొద్దని అంగన్వాడీ కేంద్రం టీచర్ ,ఆయాలకు సూచించారు. తహసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠితో జిల్లాకు సంబంధించి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు , ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తహసిల్దార్ పద్మ ,తదితరులు ఉన్నారు.

## భక్తిశ్రద్ధలతో మారుమోగిన పెద్దయెల్కిచర్ల శివాలయం

### శివభక్తులకు రుద్రాక్ష మాలలు అందజేసిన గురుస్వామి కమ్మరి భూపాలాచారి





తెలంగాణ పత్రిక / రంగా రెడ్డి జిల్లా బ్యూరో పెద్దయెల్కిచర్ల శివాలయంలో ఉమ్మడి కొందుర్గు, పరిగి, కుల్కచర్ల, ఫరూఖ్‌నగర్ మండలాలకు చెందిన అనేక మంది శివభక్తులు పాల్గొని శివపంచాక్షరి నామస్మరణతో ఆలయాన్ని మారుమోగించారు. గురుస్వామి శ్రీశ్రీ కమ్మరి భూపాలాచారి గారు భక్తులకు రుద్రాక్ష మాలలు ధరింపజేసి, దీక్షా నియమాలను వివరించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ, “అన్ని జన్మల కన్నా మానవజన్మ ఉత్తమమైనది. భగవంతుని సాక్షాత్కారం చేసుకోవడానికి ఇది ఎంతో అనుకూలమైనది” అని పేర్కొన్నారు. భగవంతుని ఆరాధన ద్వారా ఆత్మశుద్ధిని సాధించాలనీ, దీక్షా నియమాలను కచ్చితంగా పాటిస్తూ భక్తి మార్గంలో నడవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల శివభక్తులు పాల్గొని, గురుస్వామి గారి దివ్య ఆశీస్సులు పొందారు. భక్తుల సమూహం శివపరిశుద్ధి కోసం నిష్టతో నడుచుకోవాలని సంకల్పం చేశారు. ఈ కార్యక్రమం భక్తుల హృదయాల్లో ఆధ్యాత్మికతను నింపడంతో పాటు శివాయమా నామస్మరణతో శివాలయాన్ని ప్రతిధ్వనింపజేసింది.

## సీతారామ ఆలయంలో ఆర్ఎంసి వేయించిన ఏనుగు సుదర్శన్ రెడ్డి,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 17 (తెలంగాణ పత్రిక)శుక్రవారం మేడ్చల్ జిల్లా బిజేపి కంటెస్టెంట్ ఎం ఎల్ ఏరాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి బోడుప్పల్ శ్రీ సాయి నగర్ కాలనీ శ్రీ సీతా రామాంజనేయ స్వామి దేవాలయం కొరకు వై యస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ? 1 లక్ష ఆర్ఎంసి కాంక్రీట్ వేయించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బోడుప్పల్ నూతన ఈస్ట్ జోన్ బిజేపి అధ్యక్షులు ఏర్పుల మహేష్ జిల్లా ఉపాధ్యక్షులు రాసాల నర్సింగ్ రావు ,జిల్లా కార్యవర్గ సభ్యులు తుప్పత్ ఆనంద్ , బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పవన్ , గంట శరత్ చంద్ర రెడ్డి మునిపాల పురుషోత్తం కాలనీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి చంద్రశేఖర్ , సంతోష్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఉప్పల్ డిగ్రీ కళాశాలలో

## జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాలు






మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 17 ( తెలంగాణ పత్రిక)ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ఉప్పల్ రెండు రోజుల నుండి అన్ని ఇతర డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులచే ప్రారంభమయ్యే రహదారి భద్రత మాస ప్రారంభ వేడుకలకు ఎన్ వై కే ఎస్ డి వై ఓ ఐజయ్య ప్రిన్సిపాల్ డాక్టర్ కెవిజయ్ కుమార్.ట్రాఫిక్ నియమాలు నిబంధనల పై దృష్టి సారించారు.డ్రంకెన్ డ్రైవింగ్, మొబైల్ డ్రైవింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్, డి యల్ , మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడ్ విద్యార్థులు వాహనాల్లో ప్రయాణీకులు, వాహనాల మధ్య దూరం,జీబ్రా లైన్లు, నో ఎంట్రీ మొదలైన విషయాల గురించి అవగాహన కల్పించడం జరిగింది, ప్రిన్సిపాల్ డాక్టర్ కె విజయ్ కుమార్, ఎన్ వై కే ఆర్ఐజయ్య , మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రవీందర్ రెడ్డి ఉప్పల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఉప్పల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లక్ష్మీ మాధవి, కళాశాల ఆచార్యులు విద్యార్థులు పాల్గొన్నారు

# పెదవీడు, చౌటపల్లి గ్రామాలలో జరుగుతున్న సర్వేను ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా కలెక్టర్

మఠంపల్లి,జనవరి 17,(తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, నూతన ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు లబ్ధిదారుల ఎంపికకు జరుగుతున్న సర్వే ను సూర్యాపేట జిల్లా కలెక్టర్ శుక్రవారం ఆకస్మికంగా సందర్శించారు. దీనిలో భాగంగా హుజుర్ నగర్ నియోజకవర్గ పరిధిలో గల మఠంపల్లి మండలం పెదవీడు, చౌటపల్లి గ్రామాలలో రైతు భరోసా పథకంలో భాగంగా రైతులకు సంబంధించిన పట్టా భూములు, అసైన్డ్ స్థలాలను పరిశీలించారు. పెదవీడులోని 252, 253, 540 సర్వే నెంబర్లలో ఉన్న మైనింగ్ లీజ్ ఏరియా, అలాగే విశ్వంబరా సిమెంట్ భూములను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. 252, 253 లలో ఉన్న రైతులు వ్యవసాయం చేసుకుంటున్న భూములను అలాగే వ్యవసాయం చేయని భూములను కలెక్టర్ పరిశీలించారు. చౌటపల్లి లోని 875 సర్వే నెంబర్లు లావుణి పట్టా భూములను కలెక్టర్ పరిశీలించారు. సర్వేనెంబర్ 540 వ్యవసాయ, వ్యవసాయేతర భూములను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి లబ్ధిదారుల వివరాలను జాగ్రత్తగా పరిశీలించి అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా చూడాలని కలెక్టర్ పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేట్లుగా బాధ్యతగా, పారదర్శకంగా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సర్వేనెంబర్ 252, 253, 540 సర్వే నెంబర్లలో కొంత సాగు చేయని భూమిని గుర్తించినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు. సాగు చేయని భూములు కూడా రైతుబంధు పొందినట్లుగా క్షేత్ర స్థాయి పరిశీలనలో పరిశీలించడమైనదని సర్వే పూర్తి అయిన తదుపరి తగు చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్రీనివాసులు, తహసీల్దార్ మంగ, డిప్యూటీ ల్యాండ్ సర్వేయర్ వంశీ, ఏ డి ఏ రవికుమార్ ,ఏఈఓ రమ్య, మండల సర్వేయర్ సమీర్, అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతెలుపు రేషన్ కార్డు అమలు పై ఇంటింటి సర్వే





మందమర్రి టౌన్ జనవరి 17 (తెలంగాణ పత్రిక):తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తెలుపు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్ల అమలులో భాగంగా ఈరోజు మందమర్రి పట్టణంలోని గాంధీ నగర్ మరియు ఒర్రెగడ్డ 18 వ వార్డులో ఇంటింటి సర్వే చేపట్టారు. మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వర్లు సర్వేలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలను గుర్తించి తెలుపు రేషన్ కార్డులు మరియు ఇందిరమ్మ ఇండ్లను అమలు చేయడంలో భాగంగా ఇంటింటి సర్వే చేపట్టినట్లు తెలిపారు..మెప్మాటి ఎంసి రఘురామ్, వార్డు అధికారి నిహారిక రెడ్డి, కాంగ్రెస్ పార్టీ వార్డు బూత్ ఇంచార్జి యువ నాయకులు జావిద్ ఖాన్ వేముల శ్రీనివాస్, సమయ్యా, మైనార్టీ సీనియర్ నాయకులుఎండీ, ఇషాక్, అలువాల వెంకటేష్, వంశీ పాల్గొన్నారు

## వెయ్యి గొంతులు- లక్షల డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



నర్సంపేట జనవరి 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి) మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఎస్ సి వర్గీకరణ ను అమలు చెయ్యాలని ఫిబ్రవరి 7న హైదరాబాదులో జరగబోయే వెయ్యి గొంతులు- లక్షల డప్పుల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి గ్రామపంచాయతీలో సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. వివిధ గ్రామాల డప్పు కళాకారులు %డ% మాదిగ జాతి బిడ్డలు పాల్గొనడం జరిగింది. ఈ సమావేశంలో ఇంటికో డప్పు - ఊరుకో డప్పు అనే నినాదంతో రావాలని తీర్మానం చేయడం జరిగింది.

## పరమేశ్వర్‌రెడ్డిని కలిసిన మల్లాపూర్ కురుమ సంఘం నాయకులు,



మేడ్చల్ జిల్లా (ప్రతినిధి / ఉప్పల్ జనవరి 17 ( తెలంగాణ పత్రిక)మల్లాపూర్ కురుమ సంఘం నాయకులు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి మందుముల పరమేశ్వర్‌రెడ్డి ని మర్యాద పూర్వకంగా కలిశారు. శుక్రవారం కురుమ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో పరమేశ్వర్‌రెడ్డి ఇంటికి వచ్చారు. ఈ సందర్భంగా నాయకులు పరమేశ్వర్‌రెడ్డి కి తలపాగ చుట్టి కురుమల సాంప్రదాయాన్ని చాటుకున్నారు. కార్యక్రమంలో మాలాపూర్ కురుమ సంఘము నాయకులు బెల్లం గట్టయ్య బెల్లం బక్కయ్య ,పర్వతాలు ,చిగుర్ల శ్రీనివాస్ ,బర్మ చంద్రశేఖర్ వీరేష్ , వీరాస్వామి ,శ్రీశైలం ,నర్సింహ పాల్గొన్నారు

# పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆళ్లపల్లి పర్యటన

## ఆళ్లపల్లి మండల కాంగ్రెస్ కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్

తెలంగాణ పత్రిక:జనవరి 17: ఆళ్లపల్లి మండలం:మండల పరిధిలోని రైతు వేదిక లో 18 వ తారీఖున జరగబోయే కార్యక్రమంలోఎమ్మెల్యే పాయం చేతుల మీదుగా కళ్యాణ లక్ష్మి చెక్కులు,సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం జరుగుతుంది.కాంగ్రెస్ కో ప్రచార కమిటీ అధ్యక్షులు వాసం శ్రీకాంత్ మాట్లాడుతూ రేపు పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు వస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల నాయ కులు కార్యకర్తలు ప్రజలు ఆళ్లపల్లి రైతు వేదికలో జరగబోయే కార్యక్రమానికి అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని చెప్పారు. కళ్యాణ లక్ష్మి చెక్కులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు వచ్చినవారికి పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే పాయం చేతుల మీదగా లబ్ధిదా రులకు అందించడం జరుగుతుందని తెలిపారు ఈనెల 26వ తారీకు నుండి రైతు భరోసా పథకం కింద 12000 సాగు లో ఉన్న భూములకి రైతు కు ఎకౌంట్లో జమ అవుతాయని తెలిపారు ఇల్లు లేని బీదవారికి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించడం జరుగుతుందని తెలిపారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చుకుంటూ వస్తుందని అన్నారు



## "రియాన్ అన్నప్రాసన వేడుకలో పాల్గొన్న బోదేపూడి రాజా!!



(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 17):-ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం కోయచిలక గ్రామంలో ఈరోజు జరిగిన శిఖ లోకేష్, శ్రావణి దంపతుల పుత్రుడు రియాన్ అన్న ప్రాసన వేడుక లో పాల్గొన్న బోదేపూడి రాజా మరియు తన మిత్ర బృందం పాల్గొన్నారు వారిలో చింతమల గురుమూర్తి, కరాటే వేణు, సాయి పాల్గొన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను వేడుకలో పాల్గొన్న అనేకమంది బంధు మిత్రులందరినీ వారి యొక్క యోగక్షేమాలని అడిగి తెలుసుకున్నారు

# గుడిమల్కాపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా తెల్లారి మల్లేష్ ముదిరాజ్ ప్రమాణస్వీకారం


### వారికి శుభాకాంక్షలుతెలిపిన కార్యక్రమంలో శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్





తెలంగాణ పత్రిక / రంగారెడ్డి జిల్లా బ్యూరో:రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం మహాశిభ నాయకులు మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తెల్లారి మల్లేష్ ముదిరాజ్, గుడిమల్కాపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా ఎన్నికై నేడు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ టౌన్ మున్సిపాలిటీ ముదిరాజ్ సంఘం అధ్యక్షులు బొబ్బిలి మనోజ్ ముదిరాజ్ పాల్గొని తన ఆనందాన్ని వ్యక్తం చేయడంతో పాటు మల్లేష్ కి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా, తెల్లారి మల్లేష్ ముదిరాజ్ నేతృత్వంలో మరింత అభివృద్ధి జరుగుతుందనే ఆశాభావం వ్యక్తం చేయబడింది. ముదిరాజ్ సంఘం అభివృద్ధికి, సమాజానికి ఆయన సేవలు మరింత విస్తరించాలని ప్రముఖులు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు, ముదిరాజ్ సంఘం సభ్యులు, ప్రజానీకం హాజరై మద్దతు తెలిపారు.మల్లేష్ ముదిరాజ్ శుభాకాంక్షలు తెలుపుతూ, తదుపరి విజయాలకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తున్నాం.

## జలమండలి ఎండి అశోక్ రెడ్డి ని కలిసిన కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్,



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 17 ( తెలంగాణ పత్రిక) శుక్రవారం ఖైరతాబాద్ లోని హెచ్ ఎమ్ డబ్ల్యు ఎస్ ఎస్ బి ఎండి అశోక్ రెడ్డి ని చర్లపల్లి డివిజన్ లోని డెక్కన్ కాలనీ, నేతాజీ నగర్, గణేష్ నగర్, లక్ష్మీ నగర్, వెంకట్ రెడ్డి నగర్, వి ఎన్ రెడ్డి నగర్, బి ఎన్ రెడ్డి, నాగార్జున నగర్, సోనియా గాంధీ నగర్, బజి కాలనీ, హనుమాన్ కాలనీ, చక్రీపురం, పలు కాలనీ లోని ఎమర్జెన్సీ యూజీడి లైన్స్ శాంక్షన్ కొరుతూ చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ వినతి పత్రాన్ని అందజేశారుఅలాగే అశోక్ రెడ్డి గారితో ప్రివెంటింగ్ డీసిల్టింగ్ వర్క్ వలన యు జి డి పైపులోని మట్టి పూడికలను ముందుగానే తొలగించి ప్రజలకు ఇబ్బంది కలకుండా చేస్తున్నందుకు మరియు ప్రజా ప్రతినిధులకు భారం తగ్గించినందుకు కార్పొరేటర్ హర్షం వ్యక్తం చేశారు

## జహీరాబాద్ మాజీ ఎంపీ బిబి పాటిల్ ఆదేశాల మేరకు ఆర్థిక సాయం అందివేత



తెలంగాణ పత్రిక రాయికోడ్ జనవరి 17: రాయికోడ్ మండల కేంద్రంలోని జహీరాబాద్ మాజీ ఎంపీ బిబి పాటిల్ ఆదేశాల మేరకు వికలాంగుడుగా ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకొని ఆందోల్ నియోజకవర్గం బిజెపి నాయకులు జహీరాబాద్ ఎంపీ పాటిల్ ఆదేశాల మేరకు బాధితుడైన శ్రీనివాస్ ముదిరాజ్,పెరాలసిస్ తో బాధపడుతున్న గురించి తెలుసుకొని ఈరోజు శుక్రవారం రోజున నల్లకి వేల రూపాయలు ఆర్థిక సాయం చేయడం జరిగింది. అలాగే ఆందోల్ కాంగ్రెస్ నాయకులు రాయికోడ్ మండల్ నాయకులు తమ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆందోల్ నియోజకవర్గం ఇంచార్జ్ జగదీష్ పాటిల్ బిజెపి పార్టీ సీనియర్ నాయకులు బసవరాజ్ పటేల్ నల్లంపల్లి మాజీ సర్పంచ్ విట్టల్ రెడ్డి జిల్లా నాయకులు రవి, సందీప్ గౌడ్, సీనియర్ నాయకులు శంకర్ శ్రీశైలం మండల అధ్యక్షులు నాగరాజు, రాజు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలపై గ్రామ సభలు నిర్వహించాలి -రైతు భరోసా సర్వేకు జిల్లాలో 140 బృందాలను ఏర్పాటు

## -జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 17:రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కై నిర్వహించనున్న గ్రామసభలను ఓపికతో ,పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర మహిళ, శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి,నల్లగొండ జిల్లా ప్రత్యేక అధికారి అనితా రామచంద్రన్ జిల్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, మండల స్థాయి సూపర్వైజరీ అధికారులు, జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు.రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నాలుగు పథకాలకు సంబంధించి విధివిధానాలను గ్రామ సభలో ప్రజలకు వివరించి జాబితాను చదివి వినిపించి అర్హులను మాత్రమే ఆయా పథకాలకు ఎంపిక చేయాలని ఆమె తెలిపారు. గ్రామ సభలను ప్రజలు అందుబాటులో ఉన్నప్పుడే నిర్వహించాలని,ప్రజలు పనులకు వెళ్ళినప్పుడు నిర్వహించవద్దని చెప్పారు. గ్రామ సభల నిర్వహించే విషయాన్ని ముందుగానే గ్రామాలలో ప్రజలకు తెలియజేసి గ్రామసభలు పకడ్బందీగా నిర్వహించాలన్నారు .ఆయా పథకాల లబ్ధిదారుల జాబితాను గ్రామ సభలో ఓపికతో వివరించాలని, గ్రామ సభల నిర్వహణలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని , ఆయా పథకాలకు సంబంధించి జాబితాలో ఎవరైనా అనర్హులు ఉన్నట్లయితే గుర్తించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన ప్రకారం కొన్ని పథకాల కింద లబ్ధిదారుల సంఖ్య ఎక్కువ ఉన్నప్పటికీ మొదటి విడతన ప్రాధాన్యత క్రమంలో లబ్ధిదారులకు ఆయా పథకాలు లబ్ధిని అందజేయడం జరుగుతుందని ,ఈ విషయాన్ని స్పష్టంగా తెలియజేయాలని ఆమె అన్నారు. నల్గొండ జిల్లాలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల సర్వే బాగా నిర్వహిస్తుండడం పట్ల ఆమె అధికారులను అభినందించారు.జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ రైతు భరోసా సర్వేకు జిల్లాలో 140 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందని ,ఈ నెల 16 నుండి రైతు భరోసా క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహిస్తున్నామని, ఇప్పటివరకు 138 రెవెన్యూ గ్రామాలలో సర్వేను పూర్తి చేయడం జరిగిందని , ఎప్పటికప్పుడు అర్హత జాబితా డేటా నమోదు చేస్తున్నామని తెలిపారు. అలాగే రేషన్ కార్డులకు సంబంధించి వచ్చిన అర్హత జాబితాను, దరఖాస్తులను ఆయా మండలాల వారిగా సిబ్బంది ద్వారా క్షేత్ర స్థాయి పరిశీలన చేయిస్తున్నామని ,ఇప్పటివరకు 70% సర్వేను పూర్తి చేసినట్లు ఆమె వెల్లడించారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసాలో భాగంగా రాష్ట్రస్థాయి నుండి వచ్చే జాబితాకు ఆధార్ కార్డు, జాబ్ కార్డు అనుసంధానం చేసి లబ్ధిదారులను గుర్తించడం జరుగుతుందని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల కింద అర్హత ఉన్న జాబితాను 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలో ప్రజలకు వివరించి గ్రామ సభల ఆమోదం పొందిన తర్వాత ఇంచార్జ్ మంత్రివర్యులతో అనుమతి తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ వెల్లడించారు.మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ , అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, జిల్లా అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు.



## రేషన్ కార్డు దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రారంభం పర్యవేక్షించిన కార్పొరేటర్ శాంతి సాహిత్యం శేఖర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 17 (తెలంగాణ పత్రిక):నాచారంలో జరుగుతున్న రేషన్ కార్డు దరఖాస్తుదారుల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని సరస్వతి నగర్ కాలనీలో కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ నాచారం డివిజన్లో దరఖాస్తు చేసుకున్న సుమారు 689 మంది దరఖాస్తుదారుల ఇంటి వద్దకే వచ్చి అధికారులు వెరిఫికేషన్ చేస్తారని తెలియజేశారు. ఇందుకోసం ముగ్గురు అధికారులను ఏర్పాటు చేసినట్లుగా తెలియజేశారు ఎవరు కూడా వెరిఫికేషన్ కొరకు అధికారులకు గాని వేరే ఇతర వ్యక్తులకు గాని డబ్బులు అడిగినా లేదా ఎవరైనా డిమాండ్ చేసిన కార్పొరేటర్ కు ఫిర్యాదు చేయాలని ఎవ్వరు కూడా డబ్బులు ఇవ్వవద్దని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాక్ ఇంజనీర్ సంతోష్ మరియు బారాసార్ రాష్ట్ర నాయకులు సాయి జన్ శేకర్ తదితరులు పాల్గొన్నారు.



## వరి ధాన్యం దొంగలు

# అరెస్ట్ రిమాండ్‌కు తరలింపు

### - 40 క్వింటాళ్ల వరి ధాన్యం 40 వేల రూపాయలు రికవరీ -రెండు టాటా ఏసీ గూడ్స్ వాహనాలు సీజ్ - పట్టుకున్న వారిని అభినందించిన సీఐ శ్రీనివాస్ గౌడ్





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 17 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలో సీఐ శ్రీనివాస్ గౌడ్ పత్రికా సమావేశంలో మాట్లాడుతూ ఇటీవల వరి ధాన్యాన్ని దొంగలించిన వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు తెలిపారు వారి నుండి 40 క్వింటాళ్ల వరి ధాన్యంతో పాటు 40వేల రూపాయల నగదు మరియు రెండు టాటా ఏసీ వాహనాలు స్వాధీనం చేసుకున్నామని సీఐ తెలిపారు మండలంలోని మల్లారెడ్డిపేట నర్మాల గ్రామాలలో ఇటీవల రైతుల ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ఉన్న వద్ద 40 క్వింటాలను దొంగిలించారు గురువారం రోజున మల్లారెడ్డిపేట కమాన్ వద్ద పోలీసులు తనిఖీలు నిర్వహిస్తుండగా భీమ్ ఘల్ మరియు మాచారెడ్డి మండలం ఘన్ పురం గ్రామాలకు చెందిన రాజేశ్వర్ మరియు పరుశరాములు అనే ఇద్దరు వ్యక్తులు వరి ధాన్యాన్ని తరలిస్తుండగా పోలీసులకు పట్టుపడ్డారు ఈ ఇద్దరు వ్యక్తులు రోజంతా ఉల్లిగడ్డల వ్యాపారాలు చేస్తూ రాత్రి వేళలో వరి ధాన్యం దొంగలిస్తూ పట్టుపడ్డారు వీర్నపల్లి మండలంలో ఇటీవల వరి ధాన్యాన్ని దొంగతనం చేసిన గంభీరావుపేట మండలం దమ్మన్నపేట గ్రామానికి చెందిన స్వామి అనే వ్యక్తి నుండి ఏడు బస్తాల వరి ధాన్యంతో పాటు స్టార్టర్ స్వాధీనం చేసుకున్నట్లు సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు వరి ధాన్యం దొంగలను చాకచక్యంగా పట్టుకున్న ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తోపాటు శ్రీనివాస్ శ్రీనాథ్ లను సీఐ శ్రీనివాస్ గౌడ్ ప్రత్యేకంగా అభినందించారు ఈ పత్రక సమావేశంలో ఎస్ఐ ఎల్ శ్రీకాంత్ తో పాటు పోలీస్ సిబ్బంది ఉన్నారు

## ఈనెల 24న జగిత్యాలకు మంద కృష్ణమాదిగరాక

### వెయ్యి గొంతుల లక్ష డప్పులమహా ప్రదర్శన విజయవంతనికై సన్నాహక ప్రదర్శన సభ

కొడిమ్యాల జనవరి 17. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రం లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బండారి నరేష్ మాదిగ జేఏసీ మండల అధ్యక్షులు పర్లపల్లి ప్రసాద్ ఆధ్వర్యంలో ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు ముఖ్య అతిథులుగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు దుమల గంగారాం మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షు లు సురుగు శ్రీను (జగన్) మాదిగ హాజరై మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో వేల గొంతులు లక్ష దప్పులతో హైదరాబాద్ మహానగరంలో ఫిబ్రవరి 7న భారీ ప్రదర్శన ఉంటుంది ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఈనెల 27.న జగిత్యాల జిల్లా కేంద్రంలో సన్నాహక ప్రదర్శన సభ ఉంటుందని కావునజగిత్యాల జిల్లా నుండి జిల్లా లోని ప్రతి గ్రామం నుండి డప్పు కళాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని పిలుపునిచ్చారు.ఎంఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు బోనగిరి కిషన్,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రచార కార్యదర్శి కొల్లూరు సురేందర్



జేఏసీ మండల ప్రధాన కార్యదర్శి సురుగు శ్రీనివాస్, ఉపాధ్యక్షులు, దోమకొండ నర్సయ్య అంబేద్కర్ సంఘం,రాష్ట్ర నాయకులు కొత్తురి స్వామి,నేరెళ్ళ మహేష్, పర్లపల్లి ప్రభుదాస్ కోలాపు రం రమేష్,ఎలాగుర్తి రవి, ఎమ్మార్పీఎస్ ,బెక్కం శ్రీనివాస్ బీమన్న, వెంకట, స్వామి,బాబు, అఖిల్, చిర్ర,బాబు,ఎడపల్లి,అభిలాష్,సతీష్,తరుపతి పాల్గొన్నారు.

## మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు బండబావి స్థలాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి.



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జనవరి 17 ( తెలంగాణ పత్రిక ): మీర్ పేట హౌసింగ్ బోర్డు కాలనీ డివిజన్ ఓల్డ్ మీర్పేట్ ఎన్టీఆర్ నగర్లో మున్సిపల్ అధికారులతో కలిసి మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ ఏర్పాటు విషయమై బండబావి స్థలాన్ని సందర్శించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్లు జెరిపోతుల ప్రభుదాస్, పన్నాల దేవేందర్ రెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇంత విశాలమైన స్థలం ఉందని, ఈ స్థలం అభివృద్ధి దృష్ట్యా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులతో చర్చించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ప్రభుదాస్ గతంలో రోనాల్డ్ రాస్ గారి బృందం సందర్శించిందని గుర్తు చేశారు. మల్లాపూర్ బండబావి ప్రాంతంలో మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ విషయంలో సహకారం అందించాలని కోరారు. మల్టీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు సంబందించిన లెటర్స్ అన్ని జోనల్ కమిషనర్ కి ఎస్ఈ కి అందించామని ఈ విషయంలో సహకారం అందిస్తే స్థానిక ప్రజలకు ఎంతో ఉపయోగంగా ఉంటుందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్ రెడ్డి, ప్రాజెక్ట్స్ నుండి డీఈ రవీందర్, డీఈ ఉమా మహేశ్వరి, మెయింటెనెన్స్ నుండి డీఈ రూప, ఏఈ లింగారావు, ఏఈ భారత్, వర్క్ ఇనస్పెక్టర్ చారి స్థానిక నాయకులు కటార్ల భాస్కర్, నరసింహ గౌడ్, భానురి రాకేష్, వేణు గౌడ్, శ్రీనివాస్ యాదవ్, వెంకటచారి, రామకృష్ణ, వాసు చారి, రంగు ప్రసాద్, రాజు, శ్రీనివాస్, శ్యామ్, విజయ్, అంజి, నిసార్ అహ్మద్ గోరి, సంజయ్, కృష్ణ, ప్రవీణ్, శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు

## వెలుగుపల్లి శివాలయంలో క్యాలెండర్ ఆవిష్కరించిన దేవాదాయ శాఖ కమిటీ సభ్యులు

తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి : షేక్ జానీ. తెలంగాణ పత్రిక : జనవరి 17. తుంగతుర్తి మండలం వెలుగు పల్లి గ్రామ శివాలయంలో నూతన క్యాలెండర్ ఆవిష్కరించారు. వెలుగుపల్లి గ్రామ శ్రీ భవాని విశ్వేశ్వర స్వామి దేవాలయ కమిటీ, శ్రీ భవాని విశ్వేశ్వర స్వామి సేవా సమితి వ్యవస్థాపక సభ్యుల సమక్షంలో ఈ క్యాలెండర్ ఆవిష్కరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు , కమిటీ అధ్యక్షులు మాట్లాడుతూ. ఈ నూతన క్యాలెండర్ లో వెలుగు పల్లి గ్రామ ముఖద్వారం, గ్రామపంచాయతీ కార్యాలయం, ప్రయాణికుల ప్రాంగణం, వెలుగు పల్లి బొడ్రాయి, ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల , సరస్వతి దేవి విగ్రహం, రుద్రమ్మ చెరువు, రుద్రమ్మ గుట్ట, మల్లన్న దేవాలయం లను ఈ క్యాలెండర్ లో ప్రత్యేక ఆకర్షణగా ముద్రించడం జరిగిందని అన్నారు. ఇంత గొప్ప కార్యక్రమానికి సహకరించిన దాతలకుకమిటీ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా ఈ కమిటీ దేవాలయ అభ్యున్నతికి అహర్నిశలు



కష్టపడి సహకరిస్తామని గుర్తు చేశారు. దేవాలయ కమిటీ అధ్యక్షులు పాటి రామచంద్ర రడ్డి, కార్యదర్శి గోరంట్ల రాములు, కార్యవర్గ సభ్యులు, శ్రీ భవాని విశ్వేశ్వర స్వామి సేవ సమితి వ్యవస్థాపక సభ్యులు ఈగ దయాకర్, పాటిహౌ రంగారెడ్డి, ఏనుగే మల్లారెడ్డి , పాటి నారాయణరెడ్డి , వాసం అభిలాష్, మల్లె పాక రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు దుబ్బాక, సిద్దిపేట నియోజక వర్గాలలో మంత్రి కొండ సురేఖ పర్యటన

సిద్దిపేట, జనవరి 17 (తెలంగాణ పత్రిక):రాష్ట్ర పర్యావరణ అటవీ శాఖ దేవాదాయ శాఖల మంత్రి, ఉమ్మడి మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి కొండ సురేఖ శనివారం మెదక్, సిద్దిపేట జిల్లాల్లో పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొంటారు. శనివారం ఉదయం 10 గంటలకు మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారు. ఉదయం11.15 గంటలకు చేగుంట మండలం గొల్లపల్లిలో 33 కె వి విద్యుత్ సబ్ స్టేషన్ ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 12 గంటలకు దౌల్తాబాద్ మండల కేంద్రంలో మోడల్ స్కూల్ విద్యార్థుల వసతి గృహం, మోడల్ ఇందిరమ్మ గృహానికి శంఖు స్థాపన చేస్తారు. మధ్యాహ్నం 1.00లకు భూంపల్లి మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. మధ్యాహ్నం 1.30 గంటలకు దుబ్బాకలో చిల్డ్రన్ పార్క్ ప్రారంభించి, ఎఫ్ ఎస్ టి పి లాంచ్ చేస్తారు. మధ్యాహ్నం 2.35 గంటలకు మిరుదొడ్డిలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో జరిగే సమావేశంలో కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేస్తారు. మధ్యాహ్నం 3.30 గంటలకు తొగుట మండలం ఎల్లారెడ్డిపేటలో మల్లన్న సాగర్ నుంచి నీటిని విడుదల చేస్తారు. నాలుగు గంటలకుసిద్దిపేట అర్బన్ మండలం ఎన్సాన్ పల్లిలో సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తారు. సాయంత్రం 4.35 గంటలకు రంగనాయక సాగర్ చేరుకొని అక్కడి నుండి సాగు నీటిని విడుదల చేస్తారని చెప్పారు. సాయంత్రం 5.30 గంటలకు నంగునూరు మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ ఇళ్ల నిర్మాణానికి, సిసి రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం హైదరాబాద్ తిరిగి వెళ్తారు.

# మైనర్ డ్రైవింగ్ చట్టప్రకారం నేరం ప్రమాదకరం

### - విద్యార్థి దశలో ట్రాఫిక్ నిబంధనలు నేర్చుకోవడం ఎంతో ముఖ్యం - హెల్మెట్ ధరించే మోటార్ సైకిల్ వాహనాలు నడపాలి- ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుంది-గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి




గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 17, (తెలంగాణ పత్రిక):మైనర్ డ్రైవింగ్ చట్ట ప్రకారం నేరమే కాకుండా ప్రమాదకరమని, విద్యార్థి దశలోనే ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు నేర్చుకోవడం ఎంతో ముఖ్యమని, ప్రతి వాహనదారుడు హెల్మెట్ ధరించే మోటార్ సైకిల్ వాహనాలు నడపాలని, ట్రాఫిక్, రోడ్డు నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం తక్కువగా ఉంటుందని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా వర్గల్ మహాత్మా గాంధీ జ్యోతిరావుపూలే రెసిడెన్షియల్ స్కూల్లో ఎన్సిసి క్యాంపులో విద్యార్థినీ విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల గురించి రోడ్డు నిబంధనల గురించి ఆయన అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ మురళి మాట్లాడుతూ విద్యార్థి దశలో ట్రాఫిక్ నిబంధనలు నేర్చుకోవడం చాలా ముఖ్యమని, రోడ్డు ప్రమాదాలకు ముఖ్య కారణం హెల్మెట్ లేకపోవడం, అతివేగం, నిద్రలేమి తనముతో వాహనాలు డ్రైవ్ చేయడమేనని అన్నారు. ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన లేకుండా వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం మాత్రమే కాకుండా ప్రమాదాల బారిన పడడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనాలు కొనుగోలు చేసిన సందర్భంలోనే తప్పకుండా హెల్మెట్ కూడా కొనాలని హెల్మెట్ లేకుండా ఎట్టి పరిస్థితుల్లో వాహనాలు నడపరాదని సూచించారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితి నుండి తప్పించుకోవచ్చని సూచించారు. 18 సంవత్సరాల తరువాత వాహనం నడిపే ప్రతి ఒక్కరు లైసెన్స్ తీసుకోవాలని కోరారు. ట్రాఫిక్ నిబంధన అతిక్రమించిన వారిపై కేసులు నమోదు చేయబడడం వలన ఉద్యోగ నియామకాల సమయంలో ఇబ్బంది ఎదురవుతుందని సూచించారు. పెద్దలు లేనప్పుడు మైనర్ బాల బాలికలు వాహనాలు నడపవద్దని అలా నడిపినప్పుడు మైనర్ తో పాటు వాహనం యజమానిపై కేసు నమోదు చేయబడుతుందని హెచ్చరించారు. కావున వాహనదారులు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. మద్యపానం సేవించి నడపడం వలన ప్రమాదం తీవ్రత ఎక్కువ ఉంటుందని మద్యపానం చేసిన తర్వాత వాహనాలు నడపరాదని తెలిపారు. ట్రాఫిక్ నియమాలు పాటించకుండా వాహనాలు నడపడం వలన వాహనం నడిపే వ్యక్తితో పాటు సాధారణ ప్రజలు కూడా ప్రమాదం బారిన పడతారని తెలిపారు. ప్రమాదాల కారణంగా కుటుంబ పెద్దలు మరణించినప్పుడు కుటుంబమంతా విచ్ఛిన్నం అవుతుందని, వారి పిల్లల భవిష్యత్తు నాశనం అవుతుందని తెలియజేశారు. డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడిన వారిపై తప్పకుండా కేసులు నమోదు చేయబడుతాయని, తద్వారా వారి లైసెన్స్ రద్దు చేయబడడం, భవిష్యత్ లో ప్రభుత్వ ఉద్యోగానికి అనర్హత పొందడం జరుగుతుందని, జాగ్రత్తగా ఉండాలని కోరారు. రాంగ్ సైడ్ డ్రైవింగ్, త్రిపుల్ రైడింగ్ వంటివికూడా ప్రమాదాలకి దారి తీస్తాయని సూచించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఫైర్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, ఎన్సిసి కల్నల్ ఆనంద్ రావు, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై సిద్దిపేట

# టాస్క్ ఫోర్స్, గజ్వేల్ పోలీసుల దాడి

గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 17, (తెలంగాణ పత్రిక): గజ్వేల్ పట్టణంలోని ఎరుకల కాలనీలో కొంతమంది వ్యక్తులు కలసి పేకాట ఆడుతున్నారని నమ్మదగిన సమాచారంపై సిద్దిపేట టాస్క్ ఫోర్స్ పోలీసులు, గజ్వేల్ పోలీసులు వెళ్లి రైడ్ చేశారు. ఈ సందర్భంగా పేకాట ఆడుతున్న ముగ్గురిని అదుపులోకి తీసుకున్నారు. మరో ఇద్దరు వ్యక్తులు పారిపోయారు. అదుపులోకి తీసుకున్న ముగ్గురి వద్ద నుండి రూ.15,000 వేల రూపాయలను, మూడు మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు.గజ్వేల్ పోలీసులు కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించారు. గజ్వేల్ పట్టణంలోని ఎరుకల కాలనీకి చెందిన పేకాట ఆడిన వనం వెంకటేష్, కందేలా సాయిలు, వనం పాపయ్య లను అదుపు లోకి తీసుకోగా, పోలా మల్లేష్, పేరు తెలియని వ్యక్తి పారిపోయారు. ఈ సందర్భంగా టాస్క్ ఫోర్స్ అధికారులు, గజ్వేల్ పోలీసులు మాట్లాడుతూ గ్రామాలలో, పట్టణాలలో, ఫామ్ హౌస్ లలో, ఇళ్ళల్లో పేకాట, బహిరంగ ప్రదేశంలో జూదం మరే ఇతర చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు ఎవరైనా



నిర్వహిస్తున్నట్లు తెలిస్తే లేదా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్నటు సమాచారం ఉంటే వెంటనే సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అది కారుల నెంబర్లు 8712667445, 8712667446, 871266 7447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని పేర్కొన్నారు.

## సంగారెడ్డిలో సిపిఎం రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయండి

### -అమ్ముల బాలనర్సయ్య, జిల్లా కమిటీ సభ్యులు-వాల్ పోస్టర్ ఆవిష్కరించిన నాయకులు




కొండపాక, జనవరి17, (తెలంగాణ పత్రిక):ఈ నెల 25 నుండి 28 వరకు సంగారెడ్డిలో జరగనున్న సిపిఎం పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని 25న జరిగే భారీ బహిరంగ సభకు సిపిఎం పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, బీడీ కార్మికులు, అసంఘటిత రంగ, సంగటిత రంగ కార్మికులు, కనీస వేతనాలకు నోచుకోని కాంట్రాక్టు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని, బహిరంగ సభను, మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అమ్ముల బాలనర్సయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు మహాసభల జయప్రధానికి శుభసూచికంగా సిపిఎం జెండాను దుద్దెడ, వెలికట్ట, అంకిరెడ్డిపల్లి, కొండపాక, రవీంద్ర నగర్ గ్రామాలలో జెండాలు ఆవిష్కరించారు.అమ్ముల బాలనర్సయ్య మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో కార్మికులు, రైతులు, వ్యవసాయ కూలీలు, మహి ళలు, విద్యార్థులు, మధ్యతరగతి ప్రజలు, పేదలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎన్నికల్లో అనేక వాగ్దానాలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై రాబోయే రోజుల్లో పోరాటాలు ఉధృత పరిచేందుకు భవిష్యత్తు పోరాటాలను రూపకల్పన చేసుకునేందుకు దోహదపడతాయని ఈ మహాసభల జయప్రదానికి అందరూ సహకరించి రాష్ట్ర భవిష్యత్తును, ప్రజల కష్టాలను దూరం చేసే విధంగా మతోన్మాద బీజేపీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా కార్పోరేటు విధానానికి వ్యతిరేకంగా ప్రభుత్వ సెక్టార్ను ప్రోత్సహించేలా రాబోయే రోజుల్లో ప్రజా పోరాటాల ద్వారా సమసమాజ స్థాపనకై ఎర్రజెండా ముందుకు సాగుతుందని సంగారెడ్డి పట్టణంలో 25న జరిగే భారీ బహిరంగ సభను, మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.మండల కమిటీ సభ్యులు జగపతి, నాగరాజు, మూడోజు కనక చారి, దాసోజు రవీంద్ర చారి, కొమురయ్య, కొమురవెల్లి కనకయ్య, నర్ర ప్రతాపరెడ్డి, మిద్దె స్వామి, అమ్ముల కనకయ్య, నరసయ్య, సాయి మల్లు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ గుంటి పిచ్చయ్యకు ధీర ఎన్టీఆర్ స్మారక రంగస్థల జాతీయ పురస్కారం

మఠంపల్లి జనవరి 17, (తెలంగాణ పత్రిక):హైదరాబాద్ కేంద్రంలోని శ్రీ త్యాగరాయ గానసభ మెయిన్ హాల్ నందు అర్చనా కల్చరల్ అసోసియేషన్ నటులు శ్రీ ఎన్టీ రామారావు స్మృతిలో శ్రీ అర్చన వెంకటేశ్వర రావు నిర్వాహణలో కనులు మాటలాడునని... ఘంటసాల వెంకటేశ్వ రరావు విభావరి సంగీత కార్యక్రమంలో మఠంపల్లి మండల కేంద్రమునకు చెందిన డాక్టర్ గుంటి పిచ్చయ్య వివిధ ప్రదర్శనలకు కళా రంగ విశిష్ట సేవలకు గుర్తుగా రంగస్థల ధీర ఎన్టీఆర్ స్మారక పురస్కారాన్ని అందజేశారు ఈ కార్యక్రమంలో బిజిఎం యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ వి. సతీష్ గారు సభాధ్యక్షులు శ్రీ కె. ప్రకాష్ రావు రీజనల్ మేనేజర్ యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆత్మీయ అతిథి ఎన్. రవికుమార్ శ్రీమతి జ్యోతి హర్షిత చింతపాటి మూర్తి పి.ఎస్ .శేఖర్ డాక్టర్ పెట్లు కొండలరావు తదితరులు పాల్గొన్నారు ఎన్టీఆర్ స్మారక రంగస్థల ధీర అవార్డు రావడం



పట్ల నాటక సమాజాల సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షులు తడకమళ్ళ రామచంద్రరావు జిల్లా అధ్యక్షులు పుల్లయ్య రంగస్థల కళాకారుల అధ్యక్షులు దొంతగాని సత్యనారాయణ తదితరులు అభిమానులు అభినందనలు తెలిపారు. డాక్టర్ గుంటి పిచ్చయ్య మాట్లాడుతూ ప్రముఖ స్వర్గీయ డాక్టర్ నందమూరి తారక రామారావు వర్ధంతి వారోత్సవాల్లో నేను ఈ బహుమతి పొందడం అభినందనీయమని తెలియజేశారు.

# తెలంగాణ ఉద్యమకారులు ఛలో మానుకోట ఆత్మగౌరవ పాదయాత్రను విజయవంతం చేద్దాం

## -తెలంగాణ ఉద్యమ నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



నర్సంపేట జనవరి 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి)వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గం నల్లబెల్లి మండల కేంద్రంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నెల 19న ఛలో మానుకోట సమావేశంలో పాల్గొన్న తెలంగాణ ఉద్యమ నాయకులు, బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ నెల 19న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్యమకారుల పాదయాత్రతో పాటు ఆత్మ గౌరవ సభకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కదం తొక్కి పోరాడిన ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికల సమయంలో ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి ఉద్యమకారున్ని గుర్తించి వారికి 250 గజాల ఇంటి స్థలంతో పాటు మరెన్నో ఇస్తామని చెప్పిన హామీలను ప్రభుత్వం ఏర్పాడి సంవత్సర కాలం పూర్తయిన నేటికీ మాట నిలబెట్టుకోక పోవడం సరికాదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యమ కారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమకారులందరితో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా కార్యదర్శి గాదెగోని బిక్షపతి గౌడ్, ఉద్యమ కారులు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబారావు, నర్సంపేట నియోజకవర్గ అధ్యక్షులు బొట్ల పవన్ , నియోజకవర్గ ఉపాధ్యక్షులు గూబ రాజు, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి బట్టు సాంబయ్య, నల్లబెల్లి మండల అధ్యక్షులు తంగేళ్ల భాస్కర్, మండల ఉపాధ్యక్షులు కొత్తగట్టు ప్రభాకర్, మండల కార్యదర్శి కొయ్యల కుమార్, మండల కోశాధికారి ఓదెల రవి, మండల సహాయ కార్యదర్శి పరికి కొర్నేల్, మండల నాయకులు నల్లబెల్లి మేఘం లతో పాటు ఉద్యమకారులు పాల్గొన్నారు.

# రైతు భరోసా,రేషన్ కార్డు ల జారీ కోసం నిర్వహిస్తున్న సర్వే పారదర్శకంగా నిర్వహించాలి





## -రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా (తెలంగాణ పత్రిక) జనవరి 17రైతు భరోసా,రేషన్ కార్డు ల జారీ కోసం నిర్వహిస్తున్న సర్వే పారదర్శకంగా నిర్వహించాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు.శుక్రవారం రోజు నారాయణపూర్ మండలం లోని గుడిమల్కాపూర్ గ్రామం,రాచకొండ గ్రామం లో రైతు భరోసా,రేషన్ కార్డు ల జారీ కోసం నియమించిన బృంద సభ్యుల తో సమావేశం నిర్వహించడం జరిగింది.సర్వే బృందాల పనితీరును సమీక్షించి, జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు.ఫీల్డ్ వెరిఫికేషన్ లో అర్హులైన వారు ఎవ్వరు కూడా తప్పి పోవద్దని రిమార్కులు సరిగా చూసి రాయాలన్నారు.సర్వే లో తప్పులు లేకుండా బాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు.తప్పిదాలకు తావు లేకుండా లబ్ధిదారుల జాబితా రూపొందించాలన్నారు. అనంతరం ఆయా గ్రామాల్లో జరుగుతున్న సర్వే ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.దారిద్రరేఖకు దిగువన ఉన్నవారికి ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు.పూర్తిగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలన్నారు.ఈ కార్యక్రమం లో ఎంపీడీవోలు, మండల తహసీల్దార్ లు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తం





## -జిల్లా కలెక్టర్ హనుమంత రావు

యదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 17 రైతు భరోసా,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,కొత్త రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు వంటి ప్రభుత్వ పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం కోసం క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నామని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.శుక్రవారం వారం రోజు యాదగిరిగుట్ట మున్సిపాలిటీలోని యాదగిరి పల్లి, తుర్కపల్లి మండలంలోని వెలుపులపల్లి,బొమ్మలరామారం మండలం లోని ప్యారారం గ్రామం,బీబీనగర్ మండలం మరియు గ్రామ పంచాయతీ, భువనగిరి మండలం లోని అనంతారం గ్రామంలో లలో రైతు భరోసా,రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఆయా సర్వే నంబర్లు లలో గల రైతులకు సంబంధించిన పట్టా భూములను, అసైన్డ్ స్థలాలను పరిశీలించి అధికారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు.సర్వే లో భాగంగా వ్యవసాయ భూమి దగ్గరికి వెళ్లి రైతు దగ్గర నుండి వివరాలు సేకరించారు.కలెక్టర్ రైతు తో మాట్లడుతూ ఎంత వ్యవసాయ భూమి ఉందని,దానిలో ఎంత మేరకు ఇల్లు, ప్లాట్లు చేయడం జరిగిందని ఆరా తీశారు.ఇందులో వ్యవసాయ యోగ్యమైన భూమికి మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని తెలిపారు. అర్హుల ఎంపిక ఎంత ముఖ్యమో అనర్హుల ఏరి వేత కూడా అంతే ముఖ్యం అన్నారు. ప్రభుత్వ మార్గదర్శకాలకూ అనుగుణంగారైతు భరోసా పథకానికి సంబంధించిన వ్యవసాయ యోగ్యమైన భూములకు మాత్రమే రైతు భరోసా వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు.భూభారతి (ధరణి ) పోర్టల్ లో నమోదైన వ్యవసాయ భూములకే రైతు భరోసా చెల్లిస్తుందని, లేఅవుట్లు చేసిన భూములు,రాళ్లు,రప్పలు, నాలా కన్వర్షన్, చేసిన భూములు,సాగుకు అనువుగా లేని భూములను నిశితం గుర్తించి రైతు భరోసా తొలగించాలని సంబంధిత అధికారులకు సూచించారు.రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి వివరాల ప్రకారం పలు లబ్ధిదారుల ఇళ్ల కు వెళ్లి వారి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఇంటి సభ్యులతో మాట్లాడారు ఇంట్లో ఎంతమంది కుటుంబ సభ్యులు వుంటారని , ఏమి వృత్తి చేస్తారు, ఇల్లు ఎవరి పేరు మీద ఉందని,ఏమి అయినా పొలం వుందా అని వివరాలు సేకరించారు. రికార్డులను పరిశీలించారు.ఫీల్డ్ వెరిఫికేషన్ లో తప్పిదాలకు తావు లేకుండా పూర్తి పారదర్శకంగా లబ్ధిదారుల జాబితాను రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. దారిద్ర రేఖకు దిగువన ఉన్న వారికీ ఈ పథకం వర్తిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో యాదగిరిగుట్ట మండల తహసీల్దార్ దేశ్య , వ్యవసాయ అధికారి సుధా రాణి, తుర్కపల్లి ఎంపీడీవో ఝాన్సీ భాయ్,శ్రీ ఉమా, బొమ్మలరామారం తహసీల్దార్ శ్రీనివాస్,బీబీనగర్ తహసీల్దార్,భువనగిరి ఎంపీడీవో శ్రీనివాస్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మాల పోచమ్మ ఆలయానికి గ్రానైట్ రాయిని అందించిన కామారెడ్డి ఎమ్మెల్యే



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16.ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కామారెడ్డి బిజెపి శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణారెడ్డి కామారెడ్డి నియోజకవర్గంలోని బిబిపేట మండలం, ఉప్పరిపల్లి గ్రామం మాల పోచమ్మ ఆలయానికి శు క్రవారం గ్రానైట్ రాయి నీ అందించారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి మాలపోచమ్మ కులస్తులు కామారెడ్డి బీజేపీ శాసనసభ్యులు కాటిపల్లి వెంకటరమణరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా బిజెపి కామారెడ్డి అసెంబ్లీ కన్వీనర్ కుంట లక్ష్మారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బట్టుపల్లి రంజిత్ గౌడ్, బిజెపి జిల్లా ఓబీసీ మోర్చ ప్రధాన కార్యదర్శి నక్క రవీందర్ , బీజేవైఎం మండల అధ్యక్షులు పోసు శివ కుమార్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి అల్లం ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు సంతోష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పిడుగు శ్రీనివాస్, భూతు అధ్యక్షులు బైండ్ల బాలునర్సు కార్యకర్తలు తేజ, మన్నే వేణు, ఉప్పర్ పల్లి మాలపోచమ్మ కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ రెడ్డి ఓ అబద్దాలకోరు...

## -బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు.



హుజురాబాద్ జనవరి 17 (తెలంగాణ పత్రిక)తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ అబద్ధాల కోరు అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఎర్రబెల్లి సంపత్ రావు ఆరోపించారు. 6 గ్యారెంటీల పేట 420 హామీలు ఇచ్చి తెలంగాణలో ఆదికారింలోకి వచ్చిన తర్వాత రేవంత్ రెడ్డి తెలంగాణ ప్రజలను మోసం చేశాడని సంపత్ రావు తీవ్రంగా దుయ్యబట్టాడు. ఢిల్లీ ఎన్నికల ప్రచారంలో నిన్న రేవంత్ రెడ్డి అక్కడి ప్రజలకు అనేక రకాల అమలు కానీ హామీలు ఇచ్చి వాటి అమలు బాధ్యత తనదేనని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో విఫలమైన రేవంత్ రెడ్డి అక్కడి ప్రజలకు ఏ రకంగా గ్యారంటీ ఇస్తాడని సంపత్ రావు ప్రశ్నించాడు. తెలంగాణ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ చేసిన మోసాలు ఢిల్లీ ప్రజలకు తెలుసని, రేవంత్ రెడ్డి హామీలను నమ్మే పరిస్థితిలో ఢిల్లీ ప్రజలు లేరని సంపత్ రావు అన్నారు. గతంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ ను లిక్కర్ కుంభకోణంలో అరెస్టు చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ అతనికి అండగా నిలబడి, రాజకీయ కక్షలో భాగంగా కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేజ్రీవాల్ ను అక్రమంగా అరెస్ట్ చేశారని గగ్గోలు పెట్టిన రేవంత్ రెడ్డి,(కాంగ్రెస్ పార్టీ) నిన్న ఢిల్లీలో ప్రెస్ మీట్ పెట్టి మరి లిక్కర్ స్కాం సూత్రధారి కేజ్రీవాల్ అని చెప్పడం జరిగిందని సంపత్ రావు గుర్తు చేశాడు. ఇప్పటికైనా కేజ్రీవాల్ విషయంలో కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి నిజం తెలుసుకున్నందుకు సంతోషమన్నారు. ఓట్లు, సీట్ల కోసం కాంగ్రెస్ పార్టీ ఎంతకైనా దిగజారుతుంది అనడానికి నిన్న రేవంత్ రెడ్డి ఢిల్లీలో మాట్లాడిన మాటలు నిదర్శనమని సంపత్ రావు ఆరోపించారు. మొన్న జరిగిన మహారాష్ట్ర,హరియన ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి అక్కడి ప్రజలకు అనేక రకాల హామీలు ఇచ్చారని, కానీ అక్కడి ప్రజలు కాంగ్రెస్ పార్టీకి, రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టారని సంపత్ రావు గుర్తు చేశాడు. రేపు జరగబోయే ఎన్నికల్లో కూడా ఢిల్లీ ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని సంపత్ రావు అన్నారు. ఢిల్లీలో రాబోయేది బిజెపి ప్రభుత్వమేనని సంపత్ రావు జోస్యం చెప్పారు.

# ట్రాఫిక్ పోలీసులకు భారికేడ్ల అందజేసిన:మెడికవర్ ఆసుపత్రి




నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 17 నిజామాబాద్ నగరంలోని ఎల్లమ్మ గుట్ట మెడికవర్ ఆసుపత్రి వారి సౌజన్యంతో శుక్రవారం ప్రజల సౌకర్యార్థం ట్రాఫిక్ నియంత్రణ కోసం, ప్రధాన కూడళ్ల వద్ద ఏర్పాటు చేసే భారికేడ్లేను ట్రాఫిక్ ఏసీపీకి అందజేశారు.నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ లోని ట్రాఫిక్ పోలీసులకు 50 భారికేడ్లను మెడికవర్ ఔట్ పేషంట్ ప్రాంగణములో ఆసుపత్రి యాజమాన్యం తరపున ఆసుపత్రి హెడ్ స్వామి,ట్రాఫిక్ ఏసిపి నారాయణ కి అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రసాద్ ఎస్సైలు ట్రాఫిక్ సిబ్బంది,మార్కెటింగ్ హెడ్ వినయ్ కుమార్ ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ నీటిపారుదల శాఖ ఫోరం ములుగు జిల్లా ఎన్నికలు.అధ్యక్షులుగా టీ.ప్రదీప్, కార్యదర్శిగా బి.శ్రీధర్ రావు.



ఏటూరునాగారం(ములుగు) జనవరి17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:టీఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు ఆధ్వర్యంలో తెలంగాణ నీటిపారుదల శాఖ ఫోరం ఎన్నికలు టిఎన్జీవోస్ భవన్ ములుగు నందు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా మేడి చైతన్య, జిల్లా కార్యదర్శి వ్యవహరించారు. ఫోరమ్ అధ్యక్షులుగా టీ. ప్రదీప్ కార్యదర్శిగా బి. శ్రీధర్ రావులి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. ఎ .రామ్ గోపాల్, అసోసియేట్ ప్రెసిడెంట్గా, బి. అశోక్, ట్రెజరర్ , వైస్ ప్రెసిడెంట్ జి నాగార్జున, ఎస్.అనిల్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ ఉమెన్ పి శ్రీవాణి, జాయింట్ సెక్రెటరీస్ జి రఘు ప్రసాద్, డ్రీ. ప్రసాద్, జి. జైసింతా, ఆర్గనైజింగ్ సెక్రటరీస్ ఏ. కవిత, కే. హేమంత్ కుమార్, పబ్లిసిటీ సెక్రటరీ పి. హరికృష్ణ కోనర్, కల్చరల్ సెక్రెటరీగా కె .ముత్తయ్య స్పోర్ట్స్ సెక్రెటరీగా పి. యశ్వంత్ కుమార్, ఈ.సీ మెంబర్లుగా ఎన్ హరి సింగ్, నరేష్, శంకర్ రెడ్డిఏకగ్రీవంగాఎన్నుకోబడ్డారు.జిల్లా అధ్యక్షులు పోలురాజు ఎన్నుకోబడిన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఫోరం సభ్యులతో కలిసి టీఎన్జీవో భవన్లో సభ్యులందరితో మాట్లాడుతూ ఫోరం యొక్క సమస్యలన్నీ తమ దృష్టికి తీసుకురావాలని, కేంద్ర కమిటీ సహకారంతో అన్ని త్వరగా పరిష్కారమయ్యేలాగా సహకరిస్తానని తెలిపారు.


# విద్యుదాఘాతంతో బాలుడికి తీవ్రగాయాలు



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 17 గాలిపటం కోసం విద్యుత్వైర్లను తాకిన బాలుడికి షాక్ కొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన నగరంలోని వినాయక్ నగర్లో శుక్రవారం జరిగింది. నాలుగో టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వినాయక్నగర్లోని మహబూబ్ కాలనీలో బంగ్లాపై ఉన్న విద్యుత్ వైర్లకు ఉన్న గాలిపటం తీసేందుకు బాలుడు షేక్ జీశాంత్ ప్రయత్నించాడు. దీంతో సర్వీస్ వైర్ చేతికి తగిలి విద్యుత్ షాక్ కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే స్పందించిన పోలీసులు బాలుడిని చికిత్స నిమిత్తం జీజీహెచ్కు తరలించారు. బాలుడి తండ్రి షేక్ షబ్బీర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో భరోసా

## -ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



గంగాధర తెలంగాణపత్రిక జనవరి17:గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యేఅనారోగ్యంతో బాధపడుతూ, ప్రమాదాల్లో గాయపడి ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పేద మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థిక భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు.గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 90 లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ. 28,50,306/- ఆర్థిక సహాయం మంజూరు అయింది.శుక్రవారం గంగాధర మండలం మధురానగర్ లోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.సీఎంఆర్ఎఫ్ తో తమను ఆదుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగాధర మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు రజిత శ్రీనివాస్ రెడ్డి,గంగాధర సింగిల్ విండో వైస్ ఛైర్మన్ వేముల భాస్కర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తోట కరుణాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, దుబ్బాసి బుచ్చయ్య,రామిడి రాజిరెడ్డి , కంకణాల రాజగోపాల్ రెడ్డి ,బుర్గు గంగన్న, దోర్నాల శ్రీనివాసరెడ్డి, తాళ్ల శ్రీనివాస్ ,కర్ర విద్యా సాగర్ రెడ్డి, సత్తు కనుకయ్య, రాచమల్ల భాస్కర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కరుణాకర్ ,మధు, రుద్ర మల్లేశం, మహేష్, శంకర్, కొల ప్రభాకర్, గంగాధర సుదర్శన్,మ్యాక వినోద్, రెండ్ల ,శ్రీధర్,ఆనంద్,ప్రభాకర్,వేముల అంజి , రోహిత్రెడ్డి,కుమార్,అనిల్తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాల నుండి విద్యార్థులను కాపాడాలి





## -అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి.

ఏటూరునాగారం(ములుగు) జనవరి17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:మత్తు పదార్థాల వినియోగం బారిన పడకుండా విద్యార్థులను కాపాడాలని అదనపు కలెక్టర్ రెవిన్యూ సి. హెచ్. మహేందర్ జి. ఎక్సైజ్, పోలీసు అధికారులకు సూచించారు.
శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై ఎక్సైజ్, పోలీస్ సహా వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో కళాశాలలు, వివిధ వసతి గృహాలను సందర్శించాలని అన్నారు. అక్కడ అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి విద్యార్థులు పెడదోవ పట్టకుండా చూడాలని పేర్కొన్నారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్ వాడకం పూర్తిగా నిరోధించాలని సూచించారు. ఎక్కడైనా, ఎవరైనా డ్రగ్స్ వినియోగించినట్లు తేలితే వారికి డి అడిక్షన్ సెంటర్ లో కౌన్సిలింగ్ ఇప్పించాలని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ లు, ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల ప్రవర్తనను పరిశీలించాలని సూచించారు. ఏవైనా అనుమానాలు ఉంటే ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిసిఆర్బీ డి ఎస్ పి కిషోర్, ఆంటీ నార్కోటిక్ డి ఎస్ పి సైదులు, కలెక్టరేట్ కార్యాలయ సూపర్ ఇండెంట్ మహేష్ బాబు, డి ఈ ఓ పాణిని, డిఐఓ, సంబంధిత అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# కొడిమ్యాల మండల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్





## - సర్పంచ్ కప్ విజేతలకు బహుమతుల ప్రధానం

కొడిమ్యాల జనవరి 17. తెలంగాణ పత్రిక.కొడిమ్యాల మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ ఏలేటి మమత నరసింహారెడ్డి ఆధ్వర్యంలో సర్పంచ్ కప్ కొడిమ్యాల్ మండల్ లెవెల్ క్రికెట్ టోర్నమెంట్ జిల్లా పరిషత్ హైస్కూల్ మైదానంలో గతవారం రోజుల నుండి ఈ క్రికెట్ టోర్నమెంట్ లో. 22 మ్యాచులు పాల్గొనగా ఫైనల్ కు కొడిమ్యాల జట్టు,పూడూరు జట్టు చేరుకోగా, శుక్రవారం జరిగిన ఫైనల్ మ్యాచుల్లో విన్నర్ గా కొడిమ్యాల జట్టు, రణరపుగా పూడూర్ జట్టు, నిలిచాయి. విన్నర్ కు 20,000 నగదు, రన్నర్ కు 10000 నగదు, ముఖ్య అతిథిగా పాల్గొన్న అల్ఫోర్స్ అధినేత ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి చేతుల మీదుగా విజేతగా నిలిచిన జట్లకు షీల్డ్ కప్పులు నగదు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరేందర్ రెడ్డి మాట్లాడుతూ ఈ రోజుల్లో యువత టైం దొరుకుతే సెల్ ఫోన్లతో కాలక్షేపం చేస్తున్న యువత ఉన్నారని, కానీ గత వారం రోజుల నుంచి ఎట్లాంటి ఇబ్బందులు గొడవలు కాకుండా ఇపర్, ఆర్గనైజింగ్ నిర్ణయం తుది నిర్ణయం అని జరిగిందని.కొడిమ్యాల మండల్ నుంచి మంచి ఒక టీం తయారైతే ఆ టీముకు టీ షర్టు షూస్ లు హెల్మెట్లు బ్యాట్లు టీంకు అవసరమయ్యే అన్ని నేనే స్పాన్సర్ చేస్తానని తెలియజేశాడు.యువత ఆటల వైపు దృష్టి పెట్టి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అన్నారు.ఏలేటి నరసింహారెడ్డి మాట్లాడుతూ, కొడిమ్యాల హై స్కూల్ గ్రౌండ్ గొప్పతనం గురించి వివరించి చెప్పడం జరిగింది.ఈ గ్రౌండ్ నుంచి క్రీడలు ఆడిన చాలామంది క్రీడాకారులు, గవర్నమెంట్ ఉద్యోగాలు స్పోర్ట్స్ కోటాల సాధించి, పోలీస్, వివిధ శాఖల్లో, ఉన్నత స్థాయిలో ఉన్నారని, ఈరోజు జరుగుతున్న ఖోఖో ప్రపంచ కప్ కి రిఫరీగా విధులు నిర్వహిస్తున్న అనంతుల రవీంధర్ ఈ గ్రౌండ్ లో నుంచి వెళ్లారని సంతోషం వ్యక్తం చేశాడు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ అధినేత ఊట్కూరి నరేందర్ రెడ్డి పాల్గొని విజేతలకు బహుమతి ప్రధానం చేశారు,మాజీ సర్పంచ్ ఏలేటి మమత నరసింహారెడ్డి విస్డం హై స్కూల్ నిర్వాహకులు దీకొండ అశోక్. బిజెపి జిల్లా నాయకులు రేకులపల్లి రవీందర్ రెడ్డి బిజెపి మండల శాఖ అధ్యక్షులు బండ నరసింహారెడ్డి గుర్రం నరసయ్య. నజీర్. రాచకొండ చందు ఎండి సల్మాన్ హనుమండ్ల అజయ్ సూరజ్ సుమంత్ అఖిల్ సీనియర్ క్రీడాకారులు రాపర్తి లక్ష్మణ్ శేఖర్ క్రికెట్ క్రీడాకారులు మరియు వివిధ టీమ్ క్రీడాకారులు సీనియర్ క్రీడాకారులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని విజయవంతం చేద్దాం

## -గౌడన్న లకు ఇదే మా ఆహ్వానం
## -కప్పల రవికుమార్ గౌడ్(పరిటాల)
## -యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు



యాదాద్రి భువనగిరి జిల్లా (తెలంగాణ పత్రిక) జనవరి 17యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ పక్కన ఫంక్షన్ హాల్ నందు ఈనెల 24వ తేదీన శుక్రవారం రోజున సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జరుగుతుంది కావున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడ సోదరులు అన్ని సంఘాలకు సంబంధించిన గౌడ సోదరులు లక్షలాదిగా తరలిరావాలని యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) పత్రికా ప్రకటనలు తెలిపినారు.ఈ కార్యక్రమానికి యాదాద్రి జిల్లా అధ్యక్షులు నల్గొండ జిల్లా అధ్యక్షులు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జనగం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మహిళా అధ్యక్షులు విచ్చేయుచున్నారు యూత్ అధ్యక్షులు పూర్తి రాష్ట్రస్థాయి కమిటీ సభ్యులు సమావేశానికి హాజరు అవుతున్నారు.మనందరం కార్మికుల కోసం ఈ పోరాటం చేస్తున్నాము ఎన్ని సంఘాలు ఉన్నా కార్మికుల కోసం ముందుండి పోరాటం చేసే సంఘానికి మద్దతు ఇవ్వాలని అన్ని సంఘాలు చేసేది కూడా కులం కోసం మాత్రమే అందరూ ఒకరికి ఒకరు సహకరించుకోవాలి.అదే విధంగా అన్ని జిల్లాల అన్ని మండలాల కమిటీలు వేసుకొని కార్యవర్గాన్ని ముందుకు నడపాలని ఈ మీటింగ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) అధ్యక్షతన జరుగుతున్నది.ప్రధాన కార్యదర్శి గుండాల యాదయ్య గౌడ్ ఉపాధ్యక్షులు గంగాపురం యాదయ్య గౌడ్ మొరిగాని శ్రీను గౌడ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం లో నడుస్తుంది.యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల మల్లేష్ గౌడ్ వీరి ఆధ్వర్యంలో అధ్యక్షతన జరుగుతున్న కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా జనగాం రవీందర్ గౌడ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మారగోని రమేష్ గౌడ్ అధ్యక్షులు నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్ గౌడ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాసుల సత్యనారాయణ గౌడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెంకన్న గౌడ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నాగరాజ్ గౌడ్ మహిళా అధ్యక్షురాలు సూర్యాపేట జిల్లా గిలకత్తుల నాగమణి గౌడ్ ప్రధాన కార్యదర్శి నవ్య గౌరవ అధ్యక్షురాలు

# నేడు విద్యుత్తు బంద్...



తెలంగాణ పత్రిక ఖమ్మం వైరా ( జనవరి 17)వైరా అసిస్టెంట్ ఇంజనీర్పి,సుందర్ కుమార్ పత్రిక ప్రకటనలో వైరా సబ్ స్టేషన్, ఉన్న 11కెవి లక్ష్మీపురం, ఫీడర్ లో మరమ్మతుల కారణంగా లక్ష్మీపురం, గండగులపాడు, స్టేజి పినపాక, %ఖ+% సిరిపురం, పుసలపాడు, ముసలమడుగు, కొండాకొడిమ, ఖానాపురం పరిసర ప్రాంతంలో ఉదయం 09.00నుండి 11.00వరుకు విద్యుత్తు సరఫరా లో అంతరాయం కలుగును. కావున గృహ, వాణిజ్య రైతులు మరియు ఇతర విద్యుత్ వినియోగదారులు, అందరు కూడా విద్యుత్ శాఖ వారికి సహకరిచగలరు మనవి

# పల్లె గంగారెడ్డికి సన్మానం



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 17పసుపు బోర్డు ఛైర్మన్ గా నియమితులైన పల్లె గంగారెడ్డిని ఆర్మూర్ హెచ్డీఎఫ్సీ బ్యాంక్ ఉద్యోగులు గురువారం ఘనంగా సన్మానించారు. బ్యాంక్ మేనేజర్ గంగాధర్ ఆధ్వర్యంలో ఆయనను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పూలమాలతో సత్కరించారు.

# ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్...



తెలంగాణ పత్రిక జనవరి 17 రోజునశుక్రవారం రోజున ఎల్లారెడ్డిపేట్ పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసి స్టేషన్ పరిసరాలను, స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివారలు,స్టేషన్ రికార్డ్ లు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని,ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని,ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు.బ్లూ కోల్ట్ ,పెట్రో కార్ సిబ్బంది 100 డయల్ కాల్స్ కి తక్షణమే స్పందిస్తూ వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు.పెట్రోలింగ్ సమయంలో పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్లను ప్రతి రోజు తనిఖీ చేయాలని,స్టేషన్ పరిధిలో సీసీటీవీల ఏర్పాటుపై దృష్టి సారించి సీసీ కెమెరాల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు.గామాలలో మరియు మండలాల్లో భూమి సమస్యల పైన ఎవరైనా అధికారం చెలాయించి బెదిరింపులకు మరియు భయభయంతులకు గురి చేస్తే రౌడీషీటర్ చేయడం జరుగుతుందనివిజిబుల్ పోలీసింగ్ లో భాగంగా అధికారులు,విలేజ్ పోలీస్ అధికారులు తరచు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలతో మమేకం అవుతు ప్రజలకు చట్టాల మీద,డయల్100,షీ టీమ్స్, సైబర్ నేరాలు,ట్రాఫిక్ నియమాలు తదితర అంశాల మీద అవగాహన కల్పించాలని అన్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిబ్బంది అందరి కృషి చేయాలని సిబ్బంది, అధికారులు అందరూ విధులు సక్రమంగా విధులు నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. పోలీసుల గురించి ప్రజల అభిప్రాయాలను సేకరించడం కోసం తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రారంభించిన క్యూఆర్ కోడ్ ఆఫ్ సిటిజెన్ ని జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లలో ఏర్పాటు చేయడం జరిగిందని,ఇట్టి క్యూఆర్ కోడ్ నిస్కాన్ చేసి పిటిషన్, ఎఫ్ఐఆర్, ఇ–చలాన్ మరియు పాస్పోర్ట్ ధృవీకరణ మరియు పోలీస్ స్టేషన్ కి వెళ్ళినప్పుడు పోలీసు అధికారుల, సిబ్బంది ప్రతిస్పందన మరియు ప్రవర్తనపై ప్రజలు,బాదితులు సద్వినియోగం చేసుకోని పోలీస్ సేవలపై సలహాలు సూచనలు ఇవ్వాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సి.ఐ శ్రీనివాస్, ఎస్.ఐ రమాకాంత్, సిబ్బంది ఉన్నారు.

# అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలి.

## -జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మి కాంతారావు



తెలంగాణ పత్రిక జుక్కల ప్రతినిధి :కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పిట్లం మండల కేంద్రంలో ఎమ్మార్వో,ఎంపీడీఓలతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజా ప్రభుత్వం ఈ నెల 26 నుండి రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలో జమ చేయబోతుంది,అదేవిధంగా కొత్త రేషన్ కార్డులు కూడా పంపిణీ చేయబోతున్న సందర్భంగా వాటికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.అర్హులందరికీ ఈ పథకాలు అందేలా చూడాలని,పథకాల అమలులో ఎటువంటి నిర్లక్ష్యం,జాప్యం జరగకూడదని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో పిట్లం తహసిల్దార్ వేణుగోపాల్,ఎంపీడీవో కమలాకర్,ఎంపీఓ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన లిసంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్



రాయికోడ్ తెలంగాణ పత్రిక జనవరి 17 రాయికోడ్ మార్కెట్ కార్యాలయంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర రాజనర్సింహ ఆదేశాల మేరకు 15 లక్షల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు ఈ కార్యక్రమంలో సంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య ,రాయికోడ్ తాజా మాజీ సర్పంచ్ కేదార్నాథ్ పటేల్,రాయికోడ్ మండల యూత్ కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షుడు ప్రభాకర్ ,రాయికోడ్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యేసయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ విఠల్, సీనియర్ నాయకులు జ్ఞానేశ్వర్ సతీష్ కులకర్ణి వెంకటేశం షాపూర్ తాజా మాజీ సర్పంచ్ మారుతీరావు శివకుమార్ దుర్గేష్ కిరణ్ నాయకులు పాల్గొన్నారు

# నేడు పీఎంజే జ్యూవెల్స్ షోరూం ప్రారంభం




నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 17నిజామాబాద్నగరంలో మరొక ప్రముఖ అభరణాల సంస్థ కాలుపెట్టింది. సూపర్ స్టార్ మహేష్ బాబు తనయ సితార అంబాసిడర్ గా వ్యవహరిస్తున్న పీఎంజే జువెల్స్ నిజామాబాద్ లో తన శాఖను తెరవనుంది. నగరంలోని హైదరాబాద్ లో గల ప్రముఖ ఆభరణాల సంస్థ పీఎంజే జ్యూవెల్స్ షోరూంను ఈనెల 18న(శనివారం) ప్రారంభం కానుంది. ఈ కార్యక్రమానికి అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభిస్తారు. పీఎంజే జ్యూయలరీస్ తెలంగాణ హెడ్ మహేశ్వరం మదన్ కుమార్, స్టోర్ హెడ్ వడ్ నాల కమల్ హాజరవుతారు.

# మరోమారు ఎన్కౌంటర్.. 12మంది మావోయిస్టులు మృతి



జనవరి17,ఉమ్మడి ఖమ్మం ఛత్తీస్గఢ్ రాష్ట్రం అట్టుడుకుతోంది ఎదురుకాల్పులతో మరోమారు ఎరుపెక్కింది..... బుధవారం పోలీసులకు మావోయిస్టులకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 12 మంది మావోయిస్టులు మృతి చెందారు.....వివరాల్లోకి వెళితే ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా పూజారి కెంకేర్,మారేడుబాక ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అవుతున్నారన్న పక్క సమాచారం అందుకున్న పోలీసు బలగాలు.మావోయిస్టులను చుట్టుముట్టారు.... పోలీసు బలగాలు రాకను పసిగట్టిన మావోయిస్టులు కాల్పులకు తెరలేపడంతో పోలీసు బలగాలు సైతం ఎదురు కాల్పులు జరిపారు.... తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో మొదలైన కాల్పులు దాదాపు బుధవారం సాయంత్రం వరకు కొనసాగినట్లు తెలుస్తోంది... అనంతరం పోలీసు బలగాలు ఆ ప్రాంతాన్ని జల్లెడ పెట్టడంతో 12 మంది మావోయిస్టుల మృత దేహాలు లభ్యమైనట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి.మావోయిస్టు పార్టీ పీఎల్జీఏ బెటాలియన్ నంబర్ 1కి,సెంట్రల్ రీజినల్ కమిటీకి మధ్య ఎదురుకాల్పులు చోటు చేసుకున్నట్లు పేర్కొన్నాయి..దక్షిణ బస్తర్ అడవుల్లో పెద్ద ఎత్తున మావోయిస్టులు ఉన్నారనే సమాచారంతో బీజాపూర్, దంతెవాడ, సుక్మా జిల్లాలకు చెందిన డీఆర్జీ జవాన్లు, కోబ్రా బెటాలియన్, సీఆర్పీఎఫ్ జవాన్లతో సంయుక్తంగా మావోయిస్టుల వ్యతిరేక ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపారు.దాదాపు 1500 మందికి పైగా సైనికులు ఈ ఆపరేషన్లో పాల్గొన్నట్లు వెల్లడించారు... గురువారం ఉదయం 6 గంటలకు మొదలైన ఎదురు కాల్పులు సాయంత్రం 6 గంటల వరకు కొనసాగినట్లు పేర్కొన్నాయి.సంయుక్త ఆపరేషన్ చేపట్టిన పోలీసు బలగాలు 12 మంది మావోయిస్టులను హతమార్చారు.సంఘటన స్థలంలో పెద్ద ఎత్తున ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు.అయితే మృతుల వివరాలు పోలీసు అధికారులు వెల్లడించాల్సి ఉంది....

# సాగుకు యోగ్యంగా లేని భూములను గుర్తించి నివేదికలు సమర్పించాలి





### -జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 17.శుక్రవారం సదాశివ నగర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో అధికారులతో కొద్ది సేపు రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల సర్వే, ఇందిరమ్మ ఇండ్ల సర్వే లపై చర్చించారు. 100 శాతం సర్వే చేయాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 955 లోని 19 గుంటల ఐదుగురు రైతులకు సంబంధించిన భూమిని కలెక్టర్ పరిశీలించారు. ఇళ్ల మధ్యలో ఉన్న భూమి గతంలో గాని ప్రస్తుతం గాని సాగుకు యోగ్యంగా లేని భూమికి గతంలో రైతు భరోసా మంజూరు చేశారని అధికారులు తెలిపారు. ప్రస్తుతం వ్యవసాయానికి యోగ్యంగా లేదని అధికారులు ధ్రువపరిచారు. ప్రజాపాలనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న కుటుంబం యొక్క వివరాలను సర్వే చేసిన తీరును కలెక్టర్ పరిశీలించారు. సర్వే పక్కాగా నిర్వహించాలని, అర్హత కలిగిన కుటుంబాలకు లబ్ధి కలిగేలా సర్వే చేపట్టాలని తెలిపారు. అనంతరం సదాశివ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఆసుపత్రిలో వచ్చే రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల పై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న ఔషదాలు ర్యాక్ లో ఏర్పాటుచేయాలని తెలిపారు. ఆసుపత్రికి వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడి, వైద్య సేవలు ఎలా ఉన్నాయి అని అడిగారు. ఆసుపత్రిలోని వాక్సినేషన్, స్టోర్ రూం, లేబర్ రూం, వార్డ్స్, లను కలెక్టర్ పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ లను పరిశీలించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్, జడ్పీ సీఈవో చందర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్ బాబు, తహసీల్దార్ గంగాసాగర్, ఎంపీడీఓ సంతోష్, మెడికల్ ఆఫీసర్ ఆస్మా అఫ్షీమ్, వ్యవసాయ, రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# సి హెచ్ సి లో ప్రసవాలపై ప్రత్యేక అవగాహన సమావేశం





జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ మురళీధర్ ఆధ్వర్యంలోపెద్ద గూడూరు /కొత్తగూడ/ గంగారం:– జనవరి 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):– మహబూబాబాద్ జిల్లా, స్థానిక గూడూరు మండల కేంద్రంలోని, జిల్లా వైద్య పరిషత్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవాలపై, కొత్తగూడ, గంగారం, కోమట్ల గూడెం, సామాజిక ఆరోగ్య కేంద్రం గూడూరు వైద్యాధికారుల తో, సూపర్వైజర్లతో, సామాజిక ఆరోగ్య కేంద్రం స్టాఫ్ తో ప్రత్యేక సమావేశం, జిల్లా ఆరోగ్య అధికారి డాక్టర్ మురళీధర్ నిర్వహించారు. అందులో భాగంగా అందరూ ప్రతి గర్భిణి స్త్రీని, గూడూరు సామాజిక ఆరోగ్య కేంద్రంకు తీసుకువచ్చి, ప్రసవం అయ్యేటట్లుగా సమిష్టిగా కృషి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ మురళీధర్ కోరారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా గర్భిణీ లను సామాజిక ఆరోగ్య కేంద్రం కి వచ్చేటట్లుగా, అందరు వైద్య సిబ్బంది మోటివేషన్ చేయాలని సూచించారు. ఈ సమావేశములో ఎం సి హెచ్. ప్రోగ్రామ్ ఆఫీసర్ లు సారంగపాణి, శ్రావణ్ కుమార్, విజయ్ కుమార్, సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అయోధ్యాపురం డాక్టర్ యమున , శివప్రసాద్ , డాక్టర్ రాంబాబు, డాక్టర్ ప్రత్యూష, డాక్టర్ మురళి, డాక్టర్ నవత, సునీత సూపర్వైజర్, స్టాఫ్, సామాజిక ఆరోగ్య కేంద్రం గూడూరు సిబ్బంది పాల్గొన్నారు.

# క్షేత్రస్థాయి సర్వే పకడ్బందీగా నిర్వహించాలి..

### -జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు.

సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 17

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ప్రధాన పథకాలు, రైతు భరోసా,ఇందిరమ్మ ఇండ్లు,ఆహార భద్రత (రేషన్ కార్డులు),ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల కింద అర్హులైన వారికి లబ్ధి చేకూర్చేందుకు క్షేత్ర స్థాయిలో నిర్వహించబడుతున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని. సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు అన్నారు.శుక్రవారం ఆమె చౌటకూర్ మండలంలోని సుల్తాన్పూర్, సరాఫ్ పల్లి. గ్రామాలను సందర్శించి, సర్వే బృందాల పనితీరును తనిఖీ చేశారు. సర్వే కోసం నియమించిన బృందం లోని సిబ్బంది అందరు వచ్చారా లేదా అని పరిశీలించారు.సర్వే కోసం నియమించిన బృంద%శీ% అధికారులతో కలెక్టర్ మాట్లాడుతూ సర్వే లో తప్పులు లేకుండా భాధ్యతతో పారదర్శకంగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ప్రతి లబ్ధిదారుని వివరాలను జాగ్రత్తగా పరిశీలించి, అవసరమైన డేటాను సక్రమంగా నమోదు చేయాలంటూ అధికారులను ఆదేశించారు . ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియలో సరైన డేటాను సేకరించాలని అన్నారు. ఎటువంటి తప్పిదాలు జరగకుండా ఖచ్చితత్వంతో ఈ ప్రక్రియను నిర్వహించాలని ఆమె స్పష్టం చేశారు. సుల్తాన్పూర్ ,సరాఫ్ పల్లి గ్రామాలలో కలెక్టర్ స్వయంగా పలువురు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి,వారి పరిస్థితులను సమీక్షించారు. లబ్ధిదారుల ఆర్థిక పరిస్థితి, వారికి ఉన్న వ్యవసాయ భూమి, కుటుంబం సభ్యుల వివరాలు,పథకాలకు అర్హత వంటి అంశాలను ఆమె సర్వే బృందాలతో కలిసి పరిశీలించారు. సర్వే ప్రక్రియలో ప్రజలను స్థానిక నాయకులను భాగస్వాములుగా చేసి, ప్రజలతో నేరుగా మమేకమవడం ద్వారా తగిన సమాచారం సేకరించాలని , ప్రజలకు



ప్రభుత్వ పథకాలు చేరేలా చూడటమే మీ కర్తవ్యం అని కలెక్టర్ బృందాలకు సూచించారు. రైతు భరోసా పథకం ద్వారా చిన్న రైతులకు, పేద రైతులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది. ఈ పథకం ద్వారా లక్షలాది మంది రైతులకు లబ్ధి చేకూర్చే ప్రయత్నంలో భాగంగా, అర్హులైన రైతులను గుర్తించేందుకు సర్వే బృందాలు క్షేత్రస్థాయిలో పరిశీలనలు చేపట్టాయి. ఇందిరమ్మ ఇళ్లు పథకంలో గృహిణులకు నివాసాలను అందజేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సంక్షేమాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటోందని పేర్కొన్నారు . సర్వే బృందాల పనితీరును సమీక్షించిన కలెక్టర్, జాప్యం లేకుండా త్వరితగతిన సర్వే ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. సర్వే పూర్తిగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చేరేలా చూడాలి. సర్వే ప్రక్రియలో జాగ్రత్తగా వ్యవహరించండి అని ఆమె సర్వే సిబ్బందికి సూచించారు. , సర్వే బృందాలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్న కలెక్టర్, తగిన సూచనలు చేశారు .కలెక్టర్ వెంట అందోల్ ఆర్డీఓ పాండు , తహసీల్దార్ కిరణ్ కుమార్ సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# ఐఎంఐ అధ్యక్షుడికి ఘన సన్మా నం

మల్లాపూర్:జనవరి 17 2025 ( తెలంగాణ పత్రిక)ఇండియన్ మెడికల్ అసోసియేషన్ మెట్పల్లి అధ్యక్షులు జయ గంగ సాగర్ కు శుక్రవారం ఆయన హాస్పిటల్ లో ఘన సన్మానం చేశారు. ఆయన చేసిన సేవలు గాను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు అన్ని విధాల వైద్య పరంగా సహాయ సహకారాలు అందజేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో, రుద్ర రాంప్రసాద్ జోగినిపల్లి లింగారెడ్డి, ఈపాద వెంకటాద్రి నవకాంత్ తదితరులు ఉన్నారు.



# అభివృద్ధిపై మాట్లాడే హక్కు బి ఆర్ ఎస్ పార్టీకి లేదు

### -పీసీసీ సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట జనవరి 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి)అభివృద్ధిపై మాట్లాడే హక్కు బి ఆర్ ఎస్ పార్టీకి, బి ఆర్ ఎస్ నాయకులకు లేదని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు. శుక్రవారం నాడు పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ మాట్లాడుతూ... మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రజల విశ్వాసాన్ని కోల్పోయారని అభివృద్ధి నిధులపై మాట్లాడే అర్హత ఇప్పుడు లేదని 5 సంవత్సరాలు ప్రజలు నిన్ను ఆదరిస్తే కోట్ల రూపాయల నిధులు తెచ్చి అభివృద్ధి చేసిన అని చెబుతున్న నువ్వు అభివృద్ధి ఎక్కడిది అక్కడే అస్తవ్యస్తంగానే వదిలిపెట్టి పోయావన్నారు, రోడ్లుగాని, కమిటీ హాల్ గాని, మోడల్ మార్కెట్ గాని, నాన్ వెజ్ మార్కెట్ గాని, పాకాల ఆడిటోరియం గాని, ఇవన్నీ తెచ్చి ప్రజల ధనాన్ని నిధులను దుర్వినియోగం చేసి మధ్యలో వదిలేసి వెళ్లిన చరిత్ర కదా అన్ని అన్నారు.నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి వాటన్నిటిని కూడా నిక్కచ్చిగా పూర్తి చేయడం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని అభివృద్ధి నిధులు మేమే తెచ్చామని ప్రగర్భాలు పలకవలసిన అవసరం లేదని ఎవ్వరు అధికారంలో ఉంటే వారికి నిధులు మంజూరు కావడం జరుగుతుందని వారే అభివృద్ధి చేయడం జరుగుతుంది కానీ మాజీ ఎమ్మెల్యే నిధులతోనే ప్రస్తుత ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అభివృద్ధి చేస్తున్నారని చోటా మోటా నాయకులు పత్రిక సమావేశాలు పెట్టి విమర్శించే అర్హత వాళ్లకు లేదని రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసమే ఈ విమర్శలు చేస్తున్నారని ఎమ్మెల్యే దొంతిని విమర్శించే నైతిక హక్కు అర్హత పత్రిక సమావేశాలు పెట్టే నాయకులకు లేదన్నారు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అండదండలతో అధికారికంగా ఎదిగి స్వార్థం రాజకీయల కోసం పార్టీలు మారిన మీరు ఎమ్మెల్యే దొంతిని విమర్శించే హక్కు ఉందా అని ప్రశ్నించారు ,మీరు భగీరథ పేరుతో ధ్వంసం చేసిన సీసీ రోడ్లను, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో రూపాయలు 40కోట్లతో పట్టణంలో అన్ని వార్డులల్లో సీసీ రోడ్లను పూర్తిస్థాయిలో పూర్తి చేస్తున్నామని అన్నారు ఇకపై పత్రిక సమావేశాలు పెట్టి నైతిక విలువలు మర్చిపోయి మాట్లాడే చోటా మోటా నాయకుల పద్ధతిని మార్చుకోకపోతే ప్రజా క్షేత్రంలో గుణపాఠం తప్పదని హెచ్చరించారు.

# పేద విద్యార్థికి లాప్ టాప్ బహుకరించిన దొంతి అవియుక్త్ రెడ్డి ...

### -లాప్ టాప్ విలువ 55990 రూపాయలు

నర్సంపేట జనవరి 17( తెలంగాణ పత్రికప్రతినిధి)చెన్నారావుపేట మండలం బాపునగర్ గ్రామానికి చెందిన మంతెన ప్రభుదాస్ కుమారుడు మంతెన సన్నీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని తాడేపల్లిగూడెం నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీలో సివిల్ ఇంజనిరింగ్ రెండవ సంవత్సరం చదువుతుండగా సన్నీ ఆర్థిక పరిస్థితి బాగా లేనందున చదువుకోవడానికి ఇబ్బందులు పడుతున్న విషయాన్నీ స్థానిక నర్సంపేట శాసనసభ్యులు పేద ప్రజల పెన్నిధి దొంతి మాధవరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన ఏమ్మెల్యే తన కుమారుడు యువ నాయకుడు దొంతి అవియుక్త్ రెడ్డి సహకారంతో ఏసర్ కంపెనీకి చెందిన 55990 రూపాయల విలువ గల లాప్ టాప్ ను పేద విద్యార్థి మంతెన సన్నీకి బహుకరించగా మంతెన సన్నీ దొంతి అవియుక్త్ రెడ్డి కి రుణపడి ఉంటానని కృతజ్ఞతలు తెలిపారు.



# అశ్వారావుపేట మండలంలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జారె





దమ్మపేట (తెలంగాణ పత్రిక ప్రతినిధి)17.01.2025 – శుక్రవారం ఈనెల 26 నుంచి ప్రభుత్వం అందించే ఇందిరమ్మ ఆత్మీయభరోసా రైతుభరోసా ఆహారభద్రత కార్డులు ఇందిరమ్మఇండ్లు గురించి ప్రజలకు వివరించారు 60 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన గ్రామపంచాయతీ భవనాలు ప్రారంభించారు10 లక్షల వ్యయంతో నిర్మించబోయే బ్రిడ్జి నిర్మాణం5 లక్షలతో నిర్మించే కల్వర్టు నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించారు కొత్తకావడిగుండ్ల గ్రామంలో స్థానికుల ఆధ్వర్యంలో నిర్వహించే వాలీబాల్ టోర్నమెంటును ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు క్రీడాకారుల పరిచయ కార్యక్రమం అనంతరం టోర్నమెంట్ ను ఉద్దేశించి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల యువత చెడు వ్యసనాలు మత్తు పదార్థాలు మద్యపానం వంటి దురలవాట్లకు దూరంగా ఉండాలన్నారు క్రీడలవల్ల శారీరక మానసిక ఉల్లాసంతో పాటు ఉత్తమ ప్రతిభ కనబరిచే వారికి స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగ అవకాశాలు ఉంటాయన్నారు తల్లిదండ్రులు వారి పిల్లలు చెడుమార్గాల వైపువెళ్లకుండా పర్యవేక్షిస్తూ చక్కగా చదువుకునేలా ప్రోత్సహించాలన్నారు.ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండని మైనర్లకు మోటార్ సైకిళ్ళు కొనిచ్చేముందు తల్లిదండ్రులు ఆలోచన చేయాలన్నారు రోడ్డు ప్రమాదం సంభవిస్తే అనుకోని అనార్థాలు జరుగుతాయని జాగ్రత్త వహించాలని విజ్ఞప్తి చేశారు.. పర్యటనలో భాగంగా పలు గ్రామాలను సందర్శించి ఇందిరమ్మ ఇంటింటి సర్వేపై ప్రజలకు అవగాహన కల్పించారు ఈ నెల 26 నుంచి ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకం భూమిలేని కుటుంబాలకు సంవత్సరానికి 12,000 /-, రైతు భరోసా పథకం వ్యవసాయ భూములకు పెట్టుబడి సహాయం కింద ఎకరానికి సంవత్సరానికి 12,000 /- ఆహారభద్రత కార్డులుఅర్హత కలిగిన ప్రతిఒక్కరికీ నూతనంగా రేషన్ కార్డుల మంజూరు ఇందిరమ్మ ఇండ్లుఅర్హులైన ప్రతి ఒక్కరికీ రాబోయే 4 సంవత్సరాలలో విడతల వారీగా ఇండ్ల నిర్మాణం ఒక్కొక్క కుటుంబానికి 5లక్షలతో పక్కా ఇళ్లు ఇచ్చే పథకాలు ప్రజలకు అందిస్తున్న తరుణంలో నాయకులు, కార్యకర్తలు,పార్టీఅభిమానులు ప్రజలమధ్యన ఉంటూ కాంగ్రెస్ .కోయరంగాపురం గ్రామంలో 10 లక్షలతో నూతనంగా నిర్మించబోయే బ్రిడ్జ్ పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.అనంతారం గ్రామంలో 5 లక్షలతో నిర్మించే కల్వర్ట్ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. వేదాంతపురం, కేశప్పగూడెం గుర్రాలచెరువు మూడు గ్రామపంచాయతీలకు %వీచీ=జు+టా% నిధులు 60 లక్షలతో నిర్మించిన నూతన పంచాయతీ భవనాలను ప్రారంభోత్సవం చేశారు.మండలంలో అనారోగ్యంతో ఇబ్బంది పాడేవారికి ఇటీవల మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.

# సంక్రాంతి పండుగకు అత్తారింటికి వచ్చిన అల్లుడు మిస్సింగ్.

### -ఇంట్లో నుంచి వెళ్లి 42 గంటలు అవుతుంది
### -ఆందోళనకు గురవుతున్న యువకుడి భార్య, బంధువులు
### -గత నెల 26న వివాహం
### -పాలకుర్తి పోలీస్ స్టేషన్లో భార్య జయంతి ఫిర్యాదు



పాలకుర్తి,జనవరి 17(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలోని అత్తారింటికి హైదరాబాదు నుండి సంక్రాంతి పండుగకు వచ్చిన అల్లుడు మిస్సింగ్ అయ్యాడు. ఇంట్లో నుండి వెళ్లి 42 గంటలు దాటుతున్న ఆచూకీ దొరకపోవడంతో అతని భార్య, బంధువులు ఆందోళనకుగురవుతున్నారు.హైదరాబాదులోని కొత్తపేటకు చెందిన నాలుకల రవికుమార్ కు పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామానికి చెందిన జయంతితో గత నెల 26న వివాహం జరిగింది. సంక్రాంతి పండుగ పురస్కరించుకొని భార్య జయంతి 10 రోజుల క్రితమే బొమ్మెర గ్రామానికి రాగా, ఆమె భర్త రవికుమార్ కనుమ పండుగ (బుధవారం) రోజున అత్తారింటికి మధ్యాహ్నం వచ్చాడు. అదే రోజు రవి కుమార్ భార్య జయంతితో కలిసి బొమ్మెర గ్రామ శివారులోని ఎల్లమ్మ గడ్డ తండాలో జరిగే ఆలేటి ఎల్లవ్వ జాతరకు సాయంత్రం 4:30గంటల ప్రాంతంలో వెళ్లి ఇంటికి తిరిగి సాయంత్రం 6:30 గంటలకు వచ్చారు. రాత్రి 7:30 గంటల సమయంలో స్నేహితులు ఫోన్ చేస్తున్నారని, వారిని కలిసి మాట్లాడి వస్తానని అత్తారింట్లో భార్య జయంతికి చెప్పి ఇంట్లో నుండి వెళ్ళాడు. అతని భార్య 8:30 గంటల ప్రాంతంలో ఫోన్ చేయగా అతని ఫోన్ స్విచ్ ఆఫ్ అయింది. అత్త, మామ, భార్య,రవి కుమార్ బంధువులకు, స్నేహితులకు ఫోన్ చేసిన ఆచూకీ దొరకలేదు. భార్య జయంతి ఆందోళనకు గురై గురువారం మధ్యాహ్నం పాలకుర్తి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు. జయంతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని పాలకుర్తి సిఐ మహేందర్ రెడ్డి, ఎస్సై దూలం పవన్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు. రవికుమార్ ఫోన్ నెంబర్ స్విచ్ ఆఫ్ కావడంతో పోలీసుల దర్యాప్తుకు ఆటంకం ఏర్పడింది. అతను కాల్ లిస్ట్ తీసుకుని ఆ రోజు ఎవరెవరితో మాట్లాడారో వివరాలు రాబడుతూ, కేసును అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# నిజామాబాద్ బైపాస్ బ్రిడ్జిపై కారు బోల్తా



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 17 నిజామాబాద్ నగరంలోని కంఠేశ్వర్ బైపాస్ మార్గంలో శుక్రవారం ఉదయం కారు బోల్తా పడింది. మాధవ నగర్ నుంచి కంఠేశ్వర్ వైపు వస్తుండగా గూపన్‌పల్లి బ్రిడ్జిపై సైడ్ వాల్ ను ఢీకొని కారు ఒక్కసారిగా బోల్తా కొట్టింది. కారులోని వ్యక్తి క్షేమంగా బయట పడ్డాడు.

## ఈనెల 19న గంగారం బాలికల ఆశ్రమ పాఠశాల లో మెగా మెడికల్ క్యాంప్



**- మెడికల్ క్యాంపు పోస్టర్ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ.**

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 17 మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్, నెత్రుత్వంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 9:00 లకు గంగారం మండలం బాలికల ఆశ్రమ పాఠశాల నందు గిరిజన ప్రాంతాల ప్రజలకు అత్యుత్తమ మెరుగైన వైద్య సేవలు అందించుటకై నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంప్ కు సంబంధించిన పోస్టర్ ను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ,19.01.2025. ఆదివారం రోజున గంగారం మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలయందు మెగా మెడికల్ క్యాంప్ ఏర్పర్చి అనుభవగ్యాలైన గుండె, కంటి, చెవి ముక్కు, చర్మ వైద్యనిపుణులచే వైద్యం మందులు అందించడం జరిగితుంది.అన్నారు.గంగారంకొత్తగూడ, గూడూరు పరిసర ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరు అని కోరారు.ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి, గూడూరు సీఐ బాబురావు, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్య, బయ్యారం సీఐ రవి, మరిపెడ సీఐ రాజకుమార్ అధికారులు పాల్గొన్నారు.

## బాలుడ్ని బైక్‌తో ఢీకొట్టి దురుసుగా ప్రవర్తించిన కానిస్టేబుల్...



**- హన్మకొండలో బాలుడిని బైక్‌తో ఢీకొట్టిన కానిస్టేబుల్**
**- స్థానికులు ప్రశ్నించడంతో కేసు పెట్టుకోవాలంటూ దురుసు ప్రవర్తన**
**- విషయం తెలిసి, వరంగల్ కమిషనర్‌కు ఫోన్ చేసిన మంత్రి**

కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలంటూ కొండా సురేఖ ఆదేశాలు ప్రమాదానికి కారణం కావడంతో పాటు కేసు పెట్టుకోవాలంటూ దురుసుగా ప్రవర్తించిన కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలంటూ మంత్రి కొండా సురేఖ ఈరోజు వరంగల్ పోలీస్ కమిషనర్‌కు ఫోన్ చేసి ఆదేశించారు. హన్మకొండలోని కుమార్‌పల్లిలో ఓ బాలుడు రోడ్డును దాటుతుండగా ఓ కానిస్టేబుల్ ద్విచక్రవాహనంతో ఢీకొట్టాడు. బాలుడు ప్రమాదానికి గురయ్యాడు. స్థానికులు కానిస్టేబుల్‌ను ప్రశ్నించారు. అయితే, కావాలని చేయలేదని, కావాలంటే కేసు పెట్టుకోవాలంటూ ఆ కానిస్టేబుల్ దురుసుగా ప్రవర్తించాడని స్థానికులు ఆరోపించారు. ఈ విషయం మంత్రి కొండా సురేఖ వద్దకు వెళ్లింది. కానిస్టేబుల్‌పై మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. మానవత్వం లేకుండా దురుసుగా ప్రవర్తించడంపై మండిపడ్డారు. వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝాకు ఫోన్ చేసి కానిస్టేబుల్‌పై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బాలుడికి మెరుగైన చికిత్సను అందించాలన్నారు.

# కేంద్ర ప్రభుత్వ మతోన్మాద విధానాలను తిప్పి కొట్టండి

**-సిపిఎం పార్టీ నాల్గవ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ**
**-సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు యండి అబ్బాస్**



పాలకుర్తి,జనవరి17(తెలంగాణ పత్రిక):కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని రద్దుచేసి మనువాద సిద్ధాంతాన్ని అమలు చేయాలన్న లక్ష్యంతో మతాల పేరుతోహిందుత్వ ఎజెండాతో పరిపాలన చేయాలని చూస్తుందని సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎమ్ డి .అబ్బాస్ దుయ్య బట్టారు. తెలంగాణ రాష్ట్రంలో జనవరి 25 నుండి 28 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో జరుగు సిపిఎం రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు.శుక్రవారం పాలకుర్తి నియోజకవర్గంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ స్మారక భవనంలో సిపిఎం జిల్లా కమిటీ సమావేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు యిర్రి అహల్య అధ్యక్షత వహించగా వారు పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో మోడీ సర్కార్ నూతన ఆర్థిక విధానాలను నయా ఉదార వాద విధానాలను చాలా వేగవంతం అమలు చేస్తుందన్నారు. కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతూ అంబానీ, ఆదానిలకు మోడీ సర్కార్ మారిందనరు. ప్రజలపై భారాలు మోపుతూ పెట్రోల్, డీజిల్ ,గ్యాస్ రోజువారిగా వాడుకునే సరుకుల ధరలు విపరీతంగా పెంచి ప్రజలు బతకలేని దుర్భర స్థితిలోకి నెట్టివేస్తుంది అన్నారు. వికసిత్ భారత్ అంటూ అందమైన పదాలు చెబుతూ ప్రజలను సమస్యలను ఊబిలోకి ముంచేస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పోరేట్లకు దోచి పెడుతూ అవినీతి ఆశ్రిత పక్షపాతంతో దేశాన్ని పాలకులు కబలిస్తున్న అన్నారు. తెలంగాణలో ప్రజల మధ్య మతపరమైన విభేదాలు పెంచేందుకు బిజెపి, ఆర్ఎస్ఎస్. లు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయని విమర్శించారు . ప్రజలు ధరల పెరుగుదల, నిరుద్యోగం, ఉపాధి సమస్యలతో సతమవుతమవుతుంటే ప్రజల అసంతృప్తి తమకు వ్యతిరేకంగా మారకుండా మతోన్మాదాన్ని, కులోన్మాదాన్ని రెచ్చగొడుతుంది అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్యం చేస్తుందని, అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాల్లో ఒకటి, రెండు అమలు చేసి మిగితా సమస్యల గురించి మీనమేషాలు లెక్కిస్తూ రైతులు కార్మికులు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించడంలో తాత్సారం చేస్తుందన్నారు. ఆర్థిక విధానాల్లో మాత్రం బిజెపి కాంగ్రెస్ పార్టీలకు తేడా కనబడటం లేదని నిరసన వ్యక్తం చేశారు .విద్యార్థి, యువజన, మహిళ, వృత్తిదారులు, వ్యవసాయ కూలీలు, రైతులు, అసంఘటిత రంగ కార్మికుల, మధ్యతరగతి ఉద్యోగుల, మైనార్టీలు అన్ని రంగాల ప్రజా సమస్యలపై నిరంతరం ప్రజా ఉద్యమాలకు సారథ్యం వహించి నిఖార్సు అయిన సంఘము గా పోరాడుతున్న పార్టీ సిపిఎం అని తెలిపారు. ఈనెల 25 నుండి 28 తేదీలలో సంగారెడ్డి పట్టణంలో సిపిఎం నాల్గవ రాష్ట్ర మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇస్తున్న వ్యతిరేక విధానాలపై పలు తీర్మానాలు చేసి భవిష్యత్ పోరాటాలకు రూపకల్పన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సింగారపు రమేష్, రాపర్తి సోమయ్య, సాంబరాజు యాదగిరి, బోట్ల శేఖర్, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, మునిగేల రమేష్, బీ. చందు నాయక్, చిట్యాల సోమన్న, సుంచు విజేందర్, బోడ నరేందర్, ఉపేందర్, బెల్లంకొండ వెంకటేష్, కొడపాక యాకయ్య, ఎండి. షబానా, బిట్ల గణేష్, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, మండల నాయకులు సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, ఏదునూరి మదర్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర మహాసభల సందర్భంగా ఎరుపెక్కిన సంగారెడ్డి పట్టణం

**-ప్రజల సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా అధికా రంలోకి రావాల్సిందే**
**-రాష్ట్ర మహాసభల సందర్భంగా 25న భారీ బహిరంగ సభకు ముఖ్య అతిథిగా పోలిట్ బ్యూరో సభ్యురాలు బృందాకార రాక**
**సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు**



జి సాయిలుసంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 17 సిపిఎం పార్టీ తెలంగాణ రాష్ట్ర మహాసభల సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ పిలుపు మేరకు న్యూ బస్టాండ్ దగ్గర సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరణకు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి సాయిలు. ముఖ్యఅతిథిగా హాజరై సిపిఎం పార్టీ జెండా ఆవిష్కరించారు ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు జి. సాయిలు. మాట్లాడుతూ ఒకే దేశం ఒకే ఎన్నికల బిల్లును అమోదింపజేసేందుకు 189వ రాజ్యాంగ సవరణకు బీజేపీ శ్రీకారం చుట్టిందని ఆయన విమర్శించారు. ఉభయ సభల్లో బిల్లు ఆమోదం పొందదనే ఉద్దేశంతో సెలెక్ట్ కమిటీకి పంపిందని గుర్తు చేశారు. ఇప్పటికే దేశంలోని చిన్నాచితక పార్టీలను నయానా, బయానా బెదిరిస్తూ, బుజ్జగిస్తూ బిల్లునుఅమోదింపజేసుకునేందుకు కుట్రలు పన్నుతోందన్నారు. దేశంలోని లౌకిక పార్టీలన్ని ఒక్కతాటిపైకి వచ్చి పార్లమెంట్‌లో వన్‌నేషన్%ౌ% వన్ ఎలక్షన్ బిల్లు ఆమోదం పొందకుండా అడ్డుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఏప్రిల్ నుంచి నాలుగు లేబర్‌కోడ్‌ల మార్గదర్శకాలు అమల్లోకి రానున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఫలితంగా కార్మికులు సమ్మె, చర్చల హక్కులను కోల్పోతారని చెప్పారు. ఈ మార్గదర్శకాలు యాజమాన్యాలకు చుట్టాలు కాగా, కార్మికుల మెడపై కత్తుల్లాంటివని వ్యాఖ్యానించారు. ఇండియాబ్లాక్‌లో భాగస్వామిగా ఉన్న కాంగ్రెస్ లేబర్‌కోడ్‌ల మార్గదర్శకాలను తాను అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో అమలు జరగకుండా అడ్డుకోవాలని సూచించారు. రాష్ట్రంలో రేవంత్ ప్రభుత్వం అందుకు సానుకూలంగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈనెల 26 నుంచి అమలు చేయనున్న రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు మొదలైన సంక్షేమ పథకాల్లో నిజమైన పేదలనే లబ్దిదారులుగా ఎంపిక చేయాలని కోరారు. జాబ్ కార్డులు, రేషన్ కార్డులను ప్రాతిపదికగా తీసుకుంటే, అవి లేని వారికి అన్యాయం జరుగుతుందని అన్నారు.సిపిఎం పార్టీ సంగారెడ్డి ఏరియా కార్యదర్శి ఎం యాదగిరి. మాట్లాడుతూ గ్రామ సభల్లో అర్హులను గుర్తించి ఎంపిక చేయాలని సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని కాకుండా శాశ్వత ప్రాతిపదికన ప్రజలకు మేలు జరిగేలా పథకాలను అమలు చేయాలని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏడో గ్యారంటీ అయిన ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ అనే అంశాలు కాంగ్రెస్ ఏడాది పాలనలో కానరావడం లేదని ఎద్దేవా చేశారు. ఫార్మా సిటీ, ఫోర్త్ సిటీ పేరిట వేల ఎకరాల భూ సేకరణ సరికాదని అన్నారు. అలాగే హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూలగొట్టడాన్ని ఆయన తప్పు పట్టారు. రాష్ట్ర ప్రభుత్వంలో తాము భాగస్వాములం కాదనీ, మిత్రపక్షం అంతకన్నా కాదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటే ఎవరినైనా ప్రశ్నిస్తామని తమ్మినేని స్పష్టం చేశారు. గత సర్కార్ బాటలోనే రాష్ట్రంలో కాంగ్రెస్ పయనిస్తోందని విమర్శిం చారు. ఈనెల 25 నుంచి సంగారెడ్డిలో జరగనున్న పార్టీ రాష్ట్ర మహాసభలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని వెల్లడించారు. బీజేపీ మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా కలిసొచ్చే పార్టీలతో ఐక్య పోరాటాలకు శ్రీకారం చుడుతామని అన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లు రాష్ట్రంలో బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడటం లేదని విమర్శించారు. రెండు పార్టీలు మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కలిసి రావాలని కోరారు. సీపీఐ(ఎం) రాష్ట్ర నాలుగో మహా సభ నిర్ణయాలు రాష్ట్ర ప్రజలకు దిశానిర్దేశం చేసే విధంగా ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మహేష్ కుమార్ లక్ష్మీనారాయణ మధుకర్ రాజు జయరాజ్ రాజు మల్లేశం ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు

# మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ...

**- ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**


చందుర్తి జనవరి 17చందుర్తి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు బాపులే, సావిత్రిబాపులే, గౌతమ బుద్ధుడు విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ హాజరై ప్రారంభించారు..అనంతరం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి భూమి పూజ నిర్వహించారు.. మొదట మండల కేంద్రంలోని డా బి ఆర్ అంబేద్కర్,అమరవీరుల స్థూపనికి, చాకలి ఐలమ్మ,రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు.. అనంతరం గ్రామంలో డప్పు చప్పుళ్ళతో, కోలాటాలో తో ర్యాలీగా బయలుదేరి మహనీయుల విగ్రహాలను ఆవిష్కరించారు..

**ప్రభుత్వ విప్ కామెంట్స్...**

మహనీయుల విగ్రాలను చూస్తూ మందు తరాల వారు ఆదర్శంగా తీసుకుని ముందుకు పోవాలి.. 1827 లో పుట్టిన జ్యోతి రావు పులే ఆనాడే సమాజంలో జరుగుతున్న కుల వివక్షత పై రాజీలేని పోరాటం చేశారు.. చదువుకున్న ప్రాముఖ్యతను గుర్తించి అనాడు అన్నగారిన వర్గాల ప్రజలు చదువుకోడానికి ఎంతో కృషి చేశారు.. తన భార్య అయిన సావిత్రి బాపులే కు చదువు చెప్పి మహిళలు కూడా చదువు అవసరమే అని పేర్కొన్నారు.. ఆ మహనీయుల విగ్రహాలను మన ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవడం గర్వకారణం.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే, సావిత్రి బాపులే వంటి మహనీయులు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారు..గౌతమ్ బుద్ధుడు రాజుగా ఉండి అవన్నీ వదిలేసి సమాజ శ్రేయస్సు కోసం పాటుపడ్డారు..లౌకిక దేశంలో కుల మతాలకతీతంగా ముందుకు పోతున్నాం.. ఆ మహనీయుల చరిత్రను భావితరాల వారికి అందజేయాలి.. నేను చందుర్తి మండల కేంద్రంలో ఒక పండగ వాతావరణం లో మండల పరిధిలోని అన్ని వర్గాల వారిని కలుపుకొని ఆ మహనీయుల విద్యాల ఆవిష్కరించుకోవడం గర్వకరణం..రాహుల్ గాంధీ పాదయాత్ర చేసిన సందర్భంలో సమాజంలోని అసమానతలు రూపుమాపడానికి చేపట్టాలని నిర్ణయించుకున్నారు.. అందుకు అనుగుణంగా అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నప్పుడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న%శీ% ప్రభాకర్ కులగనన బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేశారు.. ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం రాష్ట్రంలో కుల గణన పూర్తి చేశాం..గత ప్రభుత్వం ఆధార బాధరాగా సర్వే చేసి రిపోర్టు బయోట పెట్టలేదు.. గత ప్రభుత్వం గతంలో ఉన్న 34% బీసీ రిజర్వేషన్లను 23% తీసుకువచ్చింది.. వారు బీసీలపై మొసలి కన్నీరు కార్చారు.. రాబోయే ఎన్నికల్లో రిజర్వేషన్ల శాతాన్ని పెంచి ఎన్నికల నిర్వహిస్తాం.. మైనార్టీలకు ఐదు శాతం రిజర్వేషన్లు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం కల్పించింది.. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చింది.. బిఆర్ఎస్ బిజెపి ప్రభుత్వాలు పేద ప్రజలకు ఉపయోగపడే ఒక్క పథకాన్ని కూడా తీసుకురాలేదు.. శ్రీకృష్ణదేవరాయల పుట్టినరోజు సందర్భంగా నేడు విగ్రహావిష్కరణ చేయడం చాలా సంతోషం బిసి బిడ్డగా మీరు నన్ను ఎమ్మెల్యేగా గెలిస్తే రేవంత్ రెడ్డి ప్రభుత్వ విప్ చేశారు.. ఆనాడు ప్రతిపక్షంలో పోరాటం చేసిన సమస్యల పరిష్కారానికి గురి చేస్తున్నాము.. చందుర్తి మోత్కరావుపేట రోడ్డు నిర్మాణానికి గత ప్రభుత్వ మనుమతులు తెలియక పోయాయి.. గెలిచిన సంవత్సరంలోపే అనుమతులు తీసుకువచ్చా.. త్వరలోనే మొదటి దశ పనులు ప్రారంభమవుతాయి... మొన్నటి రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 1000 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు... రాష్ట్ర ప్రభుత్వం విద్య వైద్యానికి ప్రత్యేక ప్రాధాన్యత కల్పిస్తుంది.. అందులో భాగంగా స్కిల్ యూనివర్సిటీ, స్పోర్ట్స్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తున్నాం.. ఆనాడు మల్యాల గ్రామానికి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువచ్చి 1737 కోట్లతో సాగునీటి ప్రాజెక్టులకు అంకురార్పణ చేశాం.. మధ్యతరగతి భావాజాలాలు ఉన్నవాడు చేతిలో పదవి ఉంటే మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది.. మన ప్రాంతన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో



తీసుకెళ్తా.. 10 సంవత్సరాలుగా పేద ప్రజలు కళ్ళు కాయలు కాచేలా ఎదురు చూస్తున్న నూతన కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను జనవరి 26 నుండి మంజూరు చేయబోతున్నాం.. ముంపు గ్రామాల ప్రజలకు 238



కోట్లతో 4696 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగింది...ఎలాంటి షరతులు లేకుండా రైతు భరోసా రైతులకు ఇవ్వడం జరుగుతుంది. ఆరోగ్య పరంగా పేదలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.. నియోజకవర్గంలో ఇప్పటి వరకు ఎల్ఓసిలో, ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 13కోట్ల వరకు ఇవ్వడం జరిగింది.. రాష్ట్రంలో సుమారు 860 కోట్లు ఇవ్వడం జరిగింది.. గత ప్రభుత్వం ప్రగతి భవన్ లోకి గద్దర్ లాంటి వారిని రానివ్వలేదు.. ప్రజా ప్రభుత్వంలో ప్రగతి భవన్ కంచెలు తీసేసి దానికి జ్యోతిరావు పూలే ప్రజా భవనగా పేరు మార్చం.. ఈ నెల 26 నుండి రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పంపిణీ చేయడం జరుగుతుంది..

# మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్‌కు కాంగ్రెస్ యువజన నాయకుల కౌంటర్

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 17) రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుల ప్రెస్ మీట్ లో భాగంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం, పట్ల మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ అనుచిత వాక్యాలు చేసినందున రాజన్న సిరిసిల్ల జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు డా. కౌడగాని వెంకటేష్ ఆధ్వర్యంలో బోయినిపల్లి మండల కేంద్రంలోని ఆర్ఎంపీ పీఎంపీ భవన్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. లిఈ సందర్భంగా కౌడగాని వెంకటేష్ మాట్లాడుతూ సుంకె రవిశంకర్ తను పదవిలో ఉండగా ప్రతి పనికి ఐదు నుంచి పది శాతం కమీషన్లు తీసుకున్నారని, ఎంపీటీసీ జడ్పిటిసి మరియు మార్కెట్ కమిటీ వంటి పదవులను పైసలకు అమ్ముకున్నారని, అలాగే మా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ను అవమాన పర్చేలా వాఖ్యలు చేస్తే బోయినిపల్లి మండలం లో తీరగనీయమని హెచ్చరించారు. లిమార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి మాట్లాడుతూ సుంకె రవి శంకర్ తన పద్ధతి మార్చుకోవాలని, సత్యం అన్న ఎంఎల్ఏ పదవి చేపట్టిన ఒక్క సంవత్సరంలోనే బోయినిపల్లి మోడల్ స్కూల్ కి 25 లక్షలతో రోడ్డు నిర్మాణం కోసం సాంక్షన్ చేశారని, అలాగే ఒక్క పైసా కమీషన్ తీసుకోకుండా నియోజకవర్గంలోని అయిదు మార్కెట్ కమిటీలు ఒక్క పైసా తీసుకోకుండా ఇచ్చారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. లియూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఏనుగుల అనిల్ కుమార్ మాట్లాడుతూ ఇంతకు ముందు ప్రభుత్వంలో జరిగిన అవినీతి ఆరోపణలు మరియు సుంకె రవిశంకర్ చేసిన అవినీతి మరియు కమీషన్ల విషయం ప్రజలకి అర్థం అయి మేడిపల్లి సత్యం అన్నను ముప్పయి ఏడు వేల ఓట్ల మెజారిటీ తో గెలిపించారని తెలియచేశారు. లిఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కౌడగాని వెంకటేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ %ౘ% యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నిమ్మ వినోద్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఏనుగుల అనిల్ కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెరుపుల మహేష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ నాయకులు పెంట్యాల శ్రీనివాస్ రెడ్డి, రామంచ శేఖర్, యాస అనిల్, గడ్డి కమలాకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## సహ చట్టం 2005 నూతన సంవత్సర కాలమాని ఆవిష్కరించిన ముఖ్య ప్రణాళిక అధికారి...



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16.సహ చట్టం 2005 నూతన సంవత్సర కాలమాని 2025 నీ కామారెడ్డి జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీ ఆర్.రాజారాం శుక్రవారం ఆవిష్కరించారు. కామారెడ్డి జిల్లాలోని కలెక్టర్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టం - 2005 యొక్క 2025 నూతన సంవత్సర కాలమానిని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం 2005 కామారెడ్డి జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయంలో 100 శాతం అమలవుతుందన్నారు. సమాచార హక్కు చట్టం 2005 ప్రజలలో తీసుకెళ్లి అవగాహన కార్యక్రమాలు చేస్తూ ప్రజలను జాగృతం చేస్తున్న సమాచార హక్కు చట్ట పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఎంఎ సలీం, రాష్ట్ర అధ్యక్షులు ఎం రాజన్న, ప్రతినిధులు అందరినీ ఆయన అభినందించారు. ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఉందని తెలియజేస్తూ వారికి కావలసిన సమాచారాన్ని సంబంధిత కార్యాలయాల ద్వారా నేరుగా తీసుకోవచ్చునని తెలియజేశారు. ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో ప్రజా సమాచార అధికారి, సహాయ సమాచార అధికారి అప్లిట్ అధికారులు అందుబాటులో ఉంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర డైరెక్టర్ ఎంఎ సలీం, రాష్ట్ర అధ్యక్షులు ఎం రాజన్న, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు శివపూజ లింబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం వి భాస్కర్, జోనల్ అధ్యక్షులు సిర్నాపల్లి ప్రదీప్ కుమార్, అడ్వకేట్ ఇక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు ఖ్యాతిని విశ్వవ్యాప్తం చేసిన మహనీయుడు ఎన్టీఆర్



- మాజీ ఎంపీ నామ
- ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలి
- మాజీ ఎంపీ నామ డిమాండ్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఖమ్మం జిల్లా జనవరి 17) విశ్వ విఖ్యాత నటసార్వభౌమ, దివంగత మాజీ సీఎం తెలుగు ప్రజల ఆరాధ్య నటులు పద్మశ్రీ నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా కళ రంగం, ప్రజలకు, రాజకీయ రంగానికి ఆయన చేసిన సేవలు స్మరించుకుంటూ బిఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వర రావు ఒక ప్రకటన విడుదల చేసారు. తెలుగు చలనచిత్ర రంగానికి, ప్రజా జీవితానికి, రాజకీయ రంగానికి చేసిన కృషితో పాటు విశ్వమంతటా తెలుగు ప్రజల ప్రతిష్టను పెంచిన ఎన్టీఆర్ కు భారత రత్న ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని నామ డిమాండ్ చేసారు. ఈ విషయమై 17వ లోక్ సభ లో తాను పార్లమెంట్ లో ప్రస్తావించడం జరిగిందని ఎన్టీఆర్ కు భారత రత్న ఇస్తే ప్రపంచ వ్యాప్తంగా తెలుగు వారిని గౌరవించినట్లు అవుతుందని నామ తెలిపారు. తనకు ఎన్టీఆర్ అంటే అమితమైన అభిమానం గౌరవం ఉందని నాడు ఎంపీ గా ఎన్నిక కాక ముందు నుండే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక మండలాల్లో ఎన్టీఆర్ %ౘ% నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ సంయుక్తంగా అనేక సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. గతంలో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యునిగా, టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అనేక గ్రామాల్లో ఎన్టీఆర్ విగ్రహాలు ఏర్పాటులో తాను పాలుపంచుకోవడంతో పాటు, జిల్లా ప్రజల ఆశీర్వాదంతో మొదటి సారి 15వ లోక్ సభకు ఎన్నిక అయినప్పుడు నాడు పార్లమెంట్ లో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని చేసిన పోరాటంలో సఫలీకృతం అయ్యాను అని నామ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సమాజమే దేవాలయం..ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో ఎన్టీఆర్ హయంలో రూ.2కే కిలో బియ్యం పథకం, జనతా వస్త్రాల పంపిణీ, అన్న క్యాంటీన్లు, 5 లక్షల ఇండ్ల నిర్మాణం పథకం, పటేల్ పట్వారీ విధానం రద్దు, పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం తదితర కార్యక్రమాలు పేదల అభిమానాన్నిచూరగొనడంతో పాటు వారికి ఆర్థికంగా, సామాజికంగా ఎంతో భరోసానిచ్చారని పేర్కొన్నారు.

# డబుల్ రోడ్డు కోసం మహా పాదయాత్ర...

- తహసిల్దార్ కు వినతి పత్రం
- శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ గౌటే గణేష్ ఆధ్వర్యంలో

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 17 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం కొత్తపల్లి మరియు రాజుపేట ప్రజలు శివసేన పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ గౌటే గణేష్ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున డబుల్ రోడ్డు కోసం కొత్తపల్లి నుండి గంభీరావుపేట తహసిల్దార్ కార్యాలయం వరకు మహా పాదయాత్ర కార్యక్రమం నిర్వహించారు గణేష్ మాట్లాడుతూ కొత్తపెల్లి గ్రామానికి పోయే రోడ్డు చాలా గుంతలు గుంతలుగా మారడంతో రావడానికి పోవడానికి ఇబ్బంది కలుగుతుంది శాసనసభ్యులు మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావుకు చాలాసార్లు ఈ రోడ్డు విషయం చెప్పడం జరిగింది కొత్తపల్లి ఎల్లమ్మ నుండి శిలాజినగర్ బార్డర్ వరకు మూడు కిలోమీటర్ల రోడ్డు కోసం చాలా ధర్నాలు రాస్తారోకలు నిరాహార దీక్షలు భిక్షాటనలు రోడ్డుపై వరి నాట్లు వేసి నిరసన వ్యక్తం చేసాం రోడ్డు మార్గం సరిగా లేక గర్భిణీలకు విద్యార్థులకు ఇబ్బందికరంగా మారింది కేటీఆర్ కు చాలాసార్లు విన్నవించుకున్న ఫలితం మాత్రం దక్కలేదు గతంలో అఖిలపక్షం ఆధ్వర్యంలో గ్రామస్తులు అందరం కలిసి తాత్కాలికంగా గుంతలను పూడ్చుకున్నాము గతంలో గ్రామంలోని అందరం కలిసి సంతకాలు సేకరించి జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించడం జరిగింది మా కొత్తపెల్లి గ్రామం మేజర్ పంచాయతీ మా గ్రామ పంచాయతీకి చుట్టుపక్కల ఉన్న రాజుపేట శ్రీగాధ కోలమద్ది శివాజినగర్ లంబాడి తండాలు తుర్కఖాషి తండాలు గ్రామ ప్రజల వ్యాపార నిమిత్తం కొత్తపెల్లికి వస్తు పోతుంటారు కానీ రోడ్డు సదుపాయం సరిగా లేనందున చుట్టుపక్కల గ్రామాల వారు వ్యాపారం కోసం రావడం లేదు ప్రస్తుత ఎమ్మెల్యే మాజీ మంత్రి కేటీఆర్ గత పది సంవత్సరాల తర్వాత ఎలక్షన్ సమయంలో 5.40.00.000ల రూపాయలు మంజూరు అయ్యాయని చెప్పి శిలాఫలకం వేసినారు కానీ ఇప్పటివరకు పూర్తి కాలేదు ఇప్పటికైనా మాకు డబుల్ రోడ్డు పనులను ప్రారంభించి పూర్తి అయ్యేలా కృషి చేయాలని కోరారు





రాజుపేట మాజీ సర్పంచ్ ఆలె సత్యం ఇండియా ప్రజాబంధు పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు దోసల చంద్రం బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కృష్ణకాంత్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు పెద్దూరి వర్ష గౌడ్ శ్రావణ్ యాదవ్ రాజు గౌడ్ ప్రధాన కార్యదర్శి మహేష్ అవినాష్ మధు యాదవ్ మాల మహానాడు జిల్లా అధికార ప్రతినిధి పిట్ల రఘు నాందేడ్ అనిల్ కుమార్ బీఎస్పీ నాయకులు దాసరి సాగర్ బి పోశెట్టి సముద్రాల రమేష్ ప్రవీణ్ బట్టు ప్రవీణ్ వెంకట్ కృష్ణయ్య ఆర్కోట్ స్వామి రమేష్ శ్రీకాంత్ నవీన్ తోపాటు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మకు చీర, పూలు, గాజులు పెట్టి గాడిదపై ఊరేగింపు...

- హుజురాబాద్ లో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ గాడిదపై ఊరేగింపు.
- కౌశిక్ రెడ్డి రౌడీ రాజకీయాలు మానుకోవాలి.

హుజురాబాద్ జనవరి 17 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లాహుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ మంత్రులు, ఎమ్మెల్యేలను విమర్శించడానికి నిరసిస్తూ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు చల్లూరి రాహుల్ ఆధ్వర్యంలో కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మకు పూలు, గాజులు పెట్టి గాడిదపై ఊరేగించి అంబేద్కర్ చౌరస్తా వద్ద కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. నోటికి వచ్చినట్లు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ని మంత్రులను దూషించడం మానుకోవాలని తన నోటి దురుసుతో సంచనల కొరకు మీడియాలో కనబడాలని తాపత్రయం మానుకోవాలని హెచ్చరించారు. ఇంకోసారి సీఎం, మంత్రుల జోలికి కౌశిక్ రెడ్డి వస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. హుజురాబాదులో కౌశిక్ రెడ్డిని అడుగడుగున అడ్డుకొని భౌతిక దాడులకు దిగాల్సి వస్తుందని చల్లూరి రాహుల్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ కమిటీ నాయకులు,కాంగ్రెస్ పార్టీ.మండల,కమిటీలు,కాంగ్రెస్ మహిళ నాయకురాల్లు,పట్టణ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# కార్మికుల సంక్షేమాన్ని ఎల్ఐసికి అప్పజెప్పడం దారుణం

### బిఎన్ఆర్ కెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిన్నారపు మహేందర్

కార్మికుల సంక్షేమాన్ని ఎల్ ఐ సి కి అప్పజెప్పడం దారుణమని టి బి ఎన్ ఆర్ కె ఎస్ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి గిన్నరపు మహేందర్ శుక్రవారం జరిగిన భవన నిర్మాణ కార్మికుల ఆయన మాట్లాడుతూ అసంఘటిత కార్మికులు అంతస్తుల కొద్ది అందమైన భవనాలు నిర్మిస్తూ ఆ నిర్మాణాల ద్వారా వస్తున్న 1శాతం సెస్సు ద్వారా జమవుతున్న వేల కోట్ల రూపాయలు నిధి కార్మికుల కుటుంబాలకు ఆసరాగా నిలబడుతున్నదని ఆ విధంగా ఏర్పడిన నిధి నుండి కార్మికుల కుటుంబాల సంక్షేమం కోసం కార్మికుడు ఏదైనా ప్రమాదవశాత్తు చనిపోయిన, అంగవైకల్యం ఏర్పడిన, ఆ కుటుంబానికి అండగా ఉండాలన్న ఉద్దేశంతో ఆ కుటుంబానికి అందజేసే విధంగా కార్మిక చట్టాలను రూపొందించుకోవడం జరిగిందనీ కార్మిక శాఖ నుండి కార్మికులకు రావాల్సిన సంక్షేమ పథకాలకు చెందిన లబ్ధి నేరుగా లబ్ధిదారుల ఖాతాకి బదిలీ చేయడం ద్వారా ఈ పథకాలను పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగేదనీ కానీ గత పది సంవత్సరాల కాలంలో కార్మిక శాఖలోని నిధులను ఇతర శాఖలకు మళ్లించడం ద్వారా సంక్షేమ పథకాల లబ్ధికి చేసుకున్న దరఖాస్తులకు నగదు జమ చేయడం కోసం నిధులు లేకపోవడం వల్ల తీవ్ర జాప్యం ఎదుర్కోవడం జరుగుతుందని ఉన్న కొద్దిపాటి నిధులను కొందరు దరఖాస్తుదారులకు మంజూరు చేయడం.వారు నిజమైన కార్మికులు కాకపోవడం, దళారుల ద్వారా దరఖాస్తు చేయబడిన దరఖాస్తులకు మాత్రమే సంక్షేమ పథకాల నిధులు జమ కావడం జరిగిందని నిజమైన కార్మికులకు సంక్షేమం లభించడం లేదని కరోనా సమయములో జాతీయ అంతర్జాతీయ ప్రాంతీయ మీడియాలు అసంఘటిత కార్మికుల పై ఎన్నో కథనాలు, వార్తలను వ్యాసాలను ప్రముఖంగా మొదటి పేజీలో అచ్చు వేయడం జరిగిందనీ అటువంటి సందర్భంలో కూడా కార్మిక శాఖలో వేలకోట్ల రూపాయల నిధులు ఉన్నా ఈ లాక్ డౌన్ కాలంలో నిజమైన కార్మికుల కుటుంబాలకు నెలకు 1000 రూపాయల ను కనీస సౌకర్యాల కోసం మంజూరు చేయాలని, జాతీయ కార్మిక సంఘాలు పలురూప రూపకాల్లో పోరాటాలు చేయడం జరిగిందనీ కార్మిక శాఖ అధికారులు కార్మికుల సంక్షేమం కోసం ఏ విధమైన మార్గదర్శకాలను జారీ చేయకపోవడం కార్మిక శాఖలో ఉన్న వేల కోట్ల రూపాయల నిధులను అప్పటి ప్రభుత్వాలు దారి మళ్లించి రేషన్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి కుటుంబానికి 1000 రూపాయల చొప్పున ఉప్పు పుట్నాలు పంచినట్లు పంచి పలు విమర్శలు కూడా ఎదుర్కొన్నాయనీ పొద్దంతా ఎండనకా వాననక నిర్మాణాల వద్ద పనిచేసే కార్మికులకు ఇప్పటివరకు కూడా కార్మిక సంక్షేమ మండలి నందు పేర్లు నమోదు కాకపోవడం వారికి లేబర్ కార్డులు లేకపోవడం ఏసీలలో కూర్చొని ఫైనాన్సు నడిపే వారికి వ్యాపారస్తులకు డీలర్లకు కార్మిక రంగానికి ఏమాత్రం సంబంధం లేని వారికి మాత్రం లేబర్ కార్డులు ఉండడం వారికి సంక్షేమ శాఖ నుండి లబ్ధి నేరుగా అందడం అధికారుల అండదండలతో దళారీల పనితనానికి నిదర్శనమని ఇంత జరుగుతున్నా తమకేమీ పట్టనట్టు సంక్షేమ బోర్డు డైరెక్టర్ అధికారులు కార్మికుల సంక్షేమాన్ని ఎల్ఐసికి అప్పజెప్పడం అత్యంత దారుణమని సొంత గూటిని చక్కదిద్దుకోవటం చేతకాక పరాయి వాళ్లకు అప్పజెప్పినట్టుగా ఈ విధమైన నిర్ణయాలు నిరక్షరాస్యులైన పేద కుటుంబాల కార్మికుల జీవితాలు బుగ్గిపాలు చేయడమేనని ఏది ఏమైనా కార్మికుల సంక్షేమమే తమ బాధ్యతగా అధికారులు గుర్తించిన నాడే ఏ ఆధారం లేని ఆసంగటిత కార్మికుల కుటుంబాల్లో వెలుగులు నింపిన వారవుతారనీ అన్నారు.



## ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించి వాహనాలు నడపాలి

### గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 17, (తెలంగాణ పత్రిక):ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని, రోడ్డు భద్రతా నిబంధనలు పాటించి వాహనాలను నడిపి క్షేమంగా గమ్యస్థానాలను చేరుకోవాలని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఎస్సై కరుణాకర్ రెడ్డి సిబ్బందితో కలిసి వర్గల్ మండల కేంద్రంలో గ్రా మ ప్రజలకు, గ్రామ యువకులకు, వాహనదారులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి మాట్లాడుతూ సిద్దిపేట పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ ఆదేశాల మేరకు జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాల సందర్భంగా వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ప్రతి వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్, రోడ్డు నిబంధనలను పాటించా లని సూచించారు. త్రిబుల్ రైడింగ్ చేయవద్దని, మైనర్ డ్రైవింగ్ ప్రమాదకర మని, వాహణం నడిపేటప్పుడు వాహణంకు సంబంధించిన డాక్యుమెంట్స్, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు అవసరం

- -:ప్రజలను ఓటర్లుగా మాత్రమే చూస్తున్న పాలకులు
- -:జీవితాల్లో మౌలిక మార్పులుతెచ్చే నిర్ణయాలు శూన్యం
- -:మహాసభల్లో సమరశీల పోరాట కర్తవ్యాల రూపకల్పన
- - సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య




సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 17:రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు రావాల్సిన అవసరముందని, ఆ దిశగా సంగారెడ్డిలో జరగ్నబోయే సీపీఐఎం రాష్ట్ర 4వ మహాసభల్లో సమరశీల పోరాట కర్తవ్యాలను రూపొందించనున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎస్.వీరయ్య అన్నారు. శుక్రవారం కేవల్ కిషన్ భవన్‌లో నిర్వహించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు, జ్యోతితో కలిసి ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వీరయ్య మాట్లాడుతూ బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్లు, బీజేపీ పదేళ్లు, కాంగ్రెస్ 13 నెలల పాలలు పాలించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలను ఓటర్లుగా మాత్రమే చూశాయని ఏనాడూ వారిని ప్రజలుగా గ్నుర్తించలేదన్నారు. ప్రజల జీవితాల్లో పెను మార్పులు తీసుకొచ్చేందుకు దోహదపడే ఏ ఒక్క మంచి నిర్ణయం, పథకాలు అమలు చేయలేదన్నారు. రాష్ట్రంలో ఉన్న కోటీ 30 లక్షల మంది కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. పైగా కేంద్రంలోని ప్రధాన మంత్రి మోడీ మాత్రం రోజుకు రూ.178 రూపాయల వేతనం సరిపోతుందంటూ జీవో జారీ చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఏలాంటి ఆర్థిక భారం పడకపోయినా కార్పొరేట్లు, పెట్టుబడిదారుల లాభాల కోసం కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయడానికి ఇష్టపడట్లేదన్నారు. ఎన్నికల ముందు కౌలు రైతులకు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు పైసా సాయం చేయలేదన్నారు. కౌలు రైతులకు కనీసం గ్నుర్తింపు కార్డుల్ని కూడా ఇవ్వట్లేదన్నారు. గ్రామీణ పేదలకు వంద రోజుల పని దినాలు గ్యారంటీ చూపడంలోనూ వైఫల్యముందన్నారు. ధరలు ఆకాశనంటినా ప్రభుత్వాలకు పట్టించులేదన్నారు. రాష్ట్రంలో లక్ష కుటుంబాలు సొంతిళు లేక గ్నుడిసెలేసుకుని పోరాడితే వారికి స్థలం, ఇండ్లు ఇవ్వాల్సిన ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అంటూ రాష్ట్ర ప్రభుత్వం, ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇండ్లంటూ కేంద్ర ప్రభుత్వం ప్రచారం చేయడం తప్ప ఏ ఒక్క పేదకు ఇళ్లు కట్టించిన పాపాన పోలేదన్నారు. విద్య, వైద్యం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లడం వల్ల పేద, మద్యతరగ్నతి ప్రజలకు అవి అందని ద్రాక్షలా మారాయన్నారు. రాష్ట్రంలో వివిద శాఖల్లో 3 లక్షల వరకు ఉద్యోగాల ఖాళీలున్నాయని, జాబ్ క్యాలెండర్ మొక్కుబడిగా తప్ప చిత్తశుద్ది లేదన్నారు. ఈ పార్ములా కేసును విచారించి చర్యలు తీసుకోవాల్సింది పోయి ఆ కేసు చుట్టే రాజకీయాలను తిప్పడం వల్ల ప్రజా సమస్యలు చర్చకు రాకుండా చేస్తున్నారన్నారు. లిక్కర్ కేసులో బీఆర్ఎస్‌ను ఓడిరచామని, ఢల్లీలోనూ కేజ్రీవాల్‌ను ఓడిస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం విడ్డూరంగా ఉందన్నారు. కేంద్రంలోని బీజేపీ అవినీతిపై మాట కూడా మాట్లాడకపోవడం దేనిని సూచిస్తుందని ప్రశ్నించారు. రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు తీసుకురావాల్సిన అవసరముందన్నారు. గ్నతంలో సీపీఐఎం చేపట్టిన భూపోరాటాలు, సబ్‌ప్లాన్ సాధన ఉద్యమం, విద్యత్ పోరాటాల వంటి సమరశీల పోరాటాలు నిర్వహించేందుకు అవసరమైన మౌళిక సమస్యలపై రాష్ట్ర మహాసభల్లో చర్చించి భవిష్యత్ కర్తవ్యాలను రూపొందించనున్నట్లు ఆయన తెలిపారు. మహాసభలకు విస్తృత ఏర్పాట్లు:

చుక్కరాములుసంగారెడ్డిలో తొలిసారి నిర్వహించనున్న సీపీఐఎం రాష్ట్ర మహాసభల జయప్రదం కోసం విస్తృత ఏర్పాట్లు జరుగ్నుతున్నాయని ఆహ్వాన సంఘం చైర్మన్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు చుక్క రాములు అన్నారు. వెయ్యి మంది ప్రతినిధులు, ఆహ్వానితులు, విఐపీల కోసం వసతి, భోజనాలు, బస వంటి ఏర్పాట్లు జరుగ్నుతున్నాయన్నారు. పార్టీ శ్రేణులు, వాలంటీర్లు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారని పేర్కొన్నారు. 25న జరిగే బహిరంగ్న సభకు సీపీఐఎం పొలిట్‌బ్యూరో సభ్యులు ప్రకాశ్‌కరత్, బృందాకరత్, బీవీరాఘవులు, విజయరాఘవన్‌తో పాటు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీసభ్యులు చెరుపల్లి సీతారాములు, నాగ్నయ్య, బి.వెంకట్, సాయిబాబు వంటి కీలక నాయకత్వం పాల్గొంటుందన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు, ఎం.అడివయ్య పాల్గొన్నారు.

## కస్తూరి రాజుబాయి స్మారక క్రికెట్ టౌర్నీ విజేత' "బాబాపూర్ జట్టు"



నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక ) జిల్లా ప్రతినిధి జనవరి 17భీంగల్ మండల్ పురనిపెట్ గ్రామంలో గత వారం రోజుల నుండి నిర్వహిస్తున్న కీర్తిశేషులు 'కస్తూరి రాజుబాయి స్మారక క్రికెట్ టోర్నమెంట్' ఫైనల్ లో బాబాపూర్,పురనిపెట్ జట్లు తలపడగా విన్నర్ గా బాబాపూర్ జట్టు,రన్నర్ ఆఫ్ గా పురనిపెట్ నిలిచాయి. మొదట బ్యాటింగ్ చేసిన బాబాపూర్ జట్టు నిర్దేశించిన 52 పరుగుల,6 ఓవర్లలో టార్గెట్ ని పురనిపెట్ జట్టు ఒక్క పరుగు వెనుకబడి విజయ అవకాశాన్ని కోల్పోయారు. అనంతరం విజేతలకు ట్రోఫీ ప్రైజ్ మనీ10000/- రూ అందజేశారు.రన్నర్ ఆఫ్ గా నిలిచిన పురనిపెట్ జట్టుకు ట్రోఫీ 7000/- రూ ప్రైజ్ మనీ మేనేజ్మెంట్, గ్రామస్తులు అందజేశారు, క్రీడాకారులకు అభినందనలు తెలిపారు.



## దేవరకొండ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 17:క్యాజువాలిటీ, డయాలసిస్, ఎం సి హెచ్ విభాగాల తనిఖీ, రిజిస్టర్లు, మందుల స్టాక్ పరిశీలన రోగులతో ముఖాముఖి మాట్లాడి వైద్య సౌకర్యాలపై ఆరానల్గొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి శుక్రవారం దేవరకొండ ఏరియా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని మాత శిశు సంరక్షణ విభాగాన్ని ,క్యాజువాలిటీని, డయాలసిస్ విభాగాలను తనిఖీ చేసి అక్కడ సౌకర్యాలు, రోగుల వివరాలను సూపరింటెండెంట్ బి. మంగ్య నాయక్ ద్వారా అడిగి తెలుసుకున్నారు. అంతేకాక ఆసుపత్రికి వస్తున్న రోగుల వివరాలను, అవుట్ పేషెంట్, ఇన్ పేషెంట్ రిజిస్టర్లను తనిఖీ చేసి పరిశీలించారు. ఆసుపత్రికి చికిత్స నిమిత్తం వచ్చిన రోగులతో ముఖాముఖి మాట్లాడి సమయానికి వైద్యులు ఆసుపత్రికి వస్తున్నారా? ఎవరైనా మిమ్మల్ని వైద్యం కోసం డబ్బులు అడుగుతున్నారా? వైద్య చికిత్సలు ఎలా అందిస్తున్నారు ?అని ఆరా తీశారు.ఆసుపత్రి సూపరింటీండెంట్, వైద్యులతో మాట్లాడుతూ ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉన్నాయా ? ఏమైనా సమస్యలు ఉన్నాయా ? అని అడగగా,నీటి సమస్య ఉందని, సూపరింటిండెంట్ జిల్లా కలెక్టర్ దృష్టికి తెచ్చారు. దీంతోపాటు, రాత్రి సమయాల్లో కొంతమంది మద్యం తాగి ఆసుపత్రికి వస్తున్నారని అందువల్ల ఆస్పత్రి ఆవరణలో పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేయగా, పోలీసు అధికారులతో మాట్లాడి పోలీస్ అవుట్ పోస్ట్ ఏర్పాటు చేస్తామని కలెక్టర్ తెలిపారు అంతేకాక ఆసుపత్రిలో నెలకొన్న నీటి సమస్యను తక్షణమే తీర్చాలని దేవరకొండ మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ఆస్పత్రిలో ప్రసవాల సంఖ్య ఎలా ఉందని? డాక్టర్ల పనితీరు తదితర విషయాలను అడిగి కనుక్కున్నారు. దేవరకొండ ప్రాంతంలో మొత్తం గిరిజనులు ఎక్కువగా ఉంటారని, వారందరికీ మంచి వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా దేవరకొండ పరిధిలో మాత, శిశు మరణాల సంఖ్య ఎక్కువగా ఉందని వీటిని తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె డాక్టర్లను ఆదేశించారు. ఆసుపత్రిలోకి పశువులు, జంతువుల వంటివి రాకుండా గేటు వద్ద పశువుల ట్రాప్ ఏర్పాటు చేస్తామని చెప్పారు.అనంతరం జిల్లా కలెక్టర్ దేవరకొండ మున్సిపల్ పరిధిలోని తాటికల్ రోడ్ లో నిర్వహిస్తున్న రేషన్ కార్డుల సర్వే ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా సర్వే ఎలా చేస్తున్నారని సర్వే బృందాలతో అడిగి తెలుసుకున్నారు .రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిన మేరకు నూతన రేషన్ కార్డులకు అర్హత ఉన్న వాటిని ఎంపిక చేయాలని, ప్రత్యేకించి అర్హత జాబితా తయారులో ఆదాయం, ఇతర అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొని అర్హులైన వారిని మాత్రమే ఎంపిక చేసే విధంగా చూడాలని ఆమె ఆదేశాలు జారీ చేశారు.దేవరకొండ ఆర్డీఓ రమణారెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరింటిండెంట్ భీ. మంగత్య నాయక్ ,తహసిల్దార్, తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం సంక్షేమం కలిగించక పోతే ఉద్యమం తథ్యం...

### బిపిటియంయం జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి.



సంగారెడ్డి జిల్లా ప్రతినిధి తెలంగాణ పత్రిక జనవరి 17బియంయస్ అనుబంధ తెలంగాణ ఆటో%ఉ%ట్యాక్సీ డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మొగులయ్య ఆధ్వర్యంలో జోగిపేట బస్ స్టాండ్ వద్ద ఆటో డ్రైవర్ల సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన బిపిటియంయం జాతీయ ప్రధాన కార్యదర్శి రవిశంకర్ అల్లూరి బియంయస్ జండా ఆవిష్కరణ చేసారు. ముఖ్య అతిథి విచ్చేసిన రవిశంకర్ మాట్లాడుతూ ఉచిత బస్సు ప్రయాణం వలన తెలంగాణ లో ఆటో డ్రైవర్ల బతుకులు ఆగం అయ్యాయని , అనేక మంది ఆటో డ్రైవర్లు ఆర్థిక బాధలు తట్టుకోలేక ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన చెందారు. డ్రైవర్లు ధైర్యంగా ఉండాలని మంచి రోజులు తప్పకుండా వస్తాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లను ఆదుకోవడానికి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి వారి కుటుంబాలకు వైద్య సౌకర్యం కల్పించాలని అన్నారు.పిల్లలకు కార్పొరేట్ స్కూల్ లో ఉచిత విద్య కల్పించాలని కోరిన రవిశంకర్ ఆటో డ్రైవర్లకు డబల్ బెడ్ రూం మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బ్యాంకుల ద్వారా ముద్ర లోన్ సౌకర్యం కలుగచేసి ప్రైవేట్ ఫైనాన్సర్ల బారి నుండి కాపాడాలని అన్నారు. బియంయస్ ద్వారా ఆటో డ్రైవర్లకు 15 లక్షల బీమా సౌకర్యం కలుగచేయడానికి త్వరలో బీమా శిబిరం ఏర్పాటు చేస్తామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల సంక్షేమాన్ని విస్మరిస్తే ఉద్యమం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ మజ్దూర్ మహా సంఘ్ ప్రతినిధులు యం.డి హబీబ్, శ్రీధర్ రెడ్డి బియంయస్ జిల్లా అధ్యక్షులు నరసింహ రెడ్డి, కార్యదర్శి పి.మోహన్ రెడ్డి మరియు బియంయస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల శంకర్, జోగిపేట ఆటో యూనియన్ నాయకులు బాబుల్, జాఫర్, తాజ్ భాయ్, ఆబెద్, విజయ్, సత్యనారాయణ,రవీందర్, వాహెద్, గోవర్ధన్, రవి తదితరులు పాల్గొన్నారు.

## సింగపూర్ శుక్రవారం సభలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

- లింగ నిర్ధారణ పరీక్షలు నిబంధనలకు విరుద్ధం..
- అబార్షన్ లు చేస్తే కఠిన చర్యలు కలెక్టర్ పమేలా సత్పతి..





హుజురాబాద్ జనవరి 17 (తెలంగాణ పత్రిక)మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సింగాపూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో సభ నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎవరైనా లింగ నిర్ధారణ పరీక్షలు, నిబంధనలకు విరుద్ధమైన అబార్షన్లు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి అని తెలిపారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో పూర్వ ప్రాథమిక విద్యను బోధిస్తున్నా మని.. చిన్నారులను కేంద్రాలకు పంపించాలని తల్లులకు సూచించారు. తమతో పాటు కుటుంబసభ్యుల ఆరోగ్యంపై దృష్టి సారించాలని మహిళలకు సూచించారు.గర్భిణీగా నిర్ధారణ అయినప్పటి నుంచి మొదటి వెయ్యి రోజులు కీలకమని.. ఈ సమయంలో తీసుకున్న పౌష్టికాహారంతో పుట్టిన చిన్నారుల్లో సరైన మానసిక, శారీరక ఎదుగుదల ఉంటుందన్నారు.గర్భిణీ విధిగా నాలుగు ఏఎంసీ చెకప్ లు, ఐదు నెలలు దాటిన తర్వాత టిఫా స్కాన్ చేయించుకోవాలన్నారు.చెల్పూర్ సెక్టార్ పరిధిలో కొంత మంది చిన్నారులు పోషకాహార లోపంతో ఉన్నారని, వారి ఎత్తు, బరువు వివరాలు ఎప్పటికప్పుడు నమోదు చేస్తూ తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇవ్వాలని ఐసిడిఎస్, ఆరోగ్యశాఖ అధికారులకు సూచించారు.అంగన్వాడీ కేంద్రాల్లో అందించే ఆహారం ఇళ్లకు తీసుకెళ్లకుండా అక్కడే తినాలని లబ్ధిదారులకు విజ్ఞప్తి చేశారు.పిల్లలకు షుగర్ ఉన్న ప్రాసెస్డ్ ఫుడ్ పెట్టి.. వారిని బలహీనంగా మార్చవద్దని అన్నారు.శుక్రవారం సభకు మహిళలు వస్తే అన్ని విషయాలపై అవగాహన కలుగుతుందన్నారు.ఆరోగ్య మహిళ కింద రూ. 40 వేల విలువైన 54 రకాల వైద్య పరీక్షలను ఉచితంగా అందిస్తున్నామని.. మహిళలు విధిగా ఆరు నెలలకోసారి సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి పరీక్షలు చేసుకోవాలని సూచించారు. క్యాన్సర్ వంటి వ్యాధులను ప్రాథమిక దశలో గుర్తిస్తే నయం చేయవచ్చన్నారు.జిల్లా సంక్షేమ అధికారి సబిత మాట్లాడుతూ..ఇంద్రధనస్సులో ఏడు రంగుల మాదిరి మన ప్లేట్లో ఏడు రకాల ఆహార పదార్థాలు ఉండేలా చూసుకోవాలన్నారు.ఈ సందర్భంగా పోషకాహార పదార్థాలు ప్రదర్శించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసి పలువురికి వైద్య పరీక్షలు చేసి మందులు అందించారు. అనంతరం గర్భిణులకు సీమంతం, చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో కలెక్టర్,డీడబ్ల్యూఓ మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఆర్డీవో రమేష్ బాబు, డీఎంహెచ్ఓ వెంకటరమణ, తహసీల్దార్ కనకయ్య, ఎంపీడీవో సునీత తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో డప్పుల దండోరా

### - ఫిబ్రవరి 7న వేయి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శన..



హుజురాబాద్ జనవరి 17 (తెలంగాణ పత్రిక)ఎస్సీవర్గీకరణ అమలుపరచా లని జమ్మికుంటలో డప్పుల దండోరా నిర్వహించారు.ఫిబ్రవరి7న హైదరాబాద్ లో జరిగే వెయ్యి గొంతులు లక్ష డప్పుల ప్రదర్శనలో మద్దతుగా పాల్గొంటామని తెలంగాణ ఉద్యమకారుడు పృథ్వీరాజ్ తెలిపారు.జమ్మికుంట పట్టణంలో జరిగిన కార్యక్రమం డప్పు కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షులు అంబాల ప్రభాకర్ మాదిగ అధ్యక్షత న జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నలిగంటి శరత్ మాదిగ మాట్లాడుతూ " అంబేద్కర్ ఆశయాల సాధనలో భాగంగానే ఎస్సీ వర్గీకరణ కోసం పోరాటం చేస్తున్నామని అన్నారు. ఎస్సీ వర్గీకరణ జరిగితే ఏ కులానికి అన్యాయం జరగదు,జనాభా ప్రాతిపదికన ఎస్సీలలో ఉన్న అన్ని కులాలకు రిజర్వేషన్లు లభించి న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ పోరాటం న్యాయమైంది కనుకనే సమాజం మొత్తం మద్దతుఇచ్చిందని అన్నారు.కానీ మాలలు తమకున్న రాజకీయ పలుకుబడితో ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవడానికి,నేడుబలంగాప్రయత్నిస్తున్నారని అన్నారు. ఆ అడ్డంకులను ఎదుర్కోవడానికి వెయ్యి గొంతులు లక్ష డప్పులతో మండే మాదిగల గుండె చప్పుళ్ళను వినిపించడానికి శ్రీకారం చుట్టామని అన్నారు. మరొక్కసారి అన్ని సామాజిక వర్గాలలో ఉన్న కళా నేతలంతా ఎస్సీ వర్గీకరణ ఉద్యమానికి మద్దతుగా నిలబడాలని అన్నారు.ఫిబ్రవరి 7 న జరుగు వెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.ఈ సందర్భంలో కళానేతలు మాట్లాడుతూ " ఎస్సీ వర్గీకరణ న్యాయం కాబట్టే మొదటి నుండి (ఎం ఆర్ పి ఎస్ )కు మద్దతు తెలుపుతున్నా మని అన్నారు.తెలంగాణ ఉద్యమాన్ని విజయవంతం చేయడానికి ఎంతటి బలమైన పాత్రని కళానేతలు పోషించారో అదే విధంగా ఎస్సీ వర్గీకరణ పోరాటాన్ని విజయానికి చేర్చడానికి కూడా అదే పాత్రను పోషిస్తామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ అమలు కోసం మరొక్కసారి గజ్జె కట్టి గళం విప్పి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు.ఎస్సీ వర్గీకరణ కోసం నూతన పాటలను రూపొందించి ప్రజల్ని మరింత చైతన్యం చేస్తామని అన్నారువెయ్యి గొంతులు లక్ష డప్పులు కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని కళాకారులంతా పాల్గొంటామని తెలిపారు.

## అర్హులందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలి..బీజేపీ

నంగునూరు, జనవరి 17 (తెలంగాణ పత్రిక):అర్హులందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని బీజేపీ నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు చౌడుచెర్ల వెంకటరామిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నంగునూరులో విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ మండలంలో ఇటీవల విడుదల చేసినటువంటి కొత్త రేషన్ కార్డుల జాబితాలో అర్హులైనప్పటికీ చాలా మంది పేర్లు రాకపోవడంతో ఆందోళన చెందుతున్నారని చెప్పారు. రైతు భరోసాను ఎకరానికి రూ. 15వేలు, రైతులందరికీ రూ. 2లక్షల రుణమాఫీ చేయాలని కోరారు. బీజేపీ కిసాన్ మోర్చా సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు పరకాల తిరుపతి రెడ్డి, నంగునూరు మండల శాఖ అధ్యక్షుడు జీడిపల్లి రజినీకర్ రెడ్డి , బీ జే పీ నాయకులు వల్లపురెడ్డి రజినీకర్ రెడ్డి, సతీష్ గౌడ్, గంధం పరమేశ్వర రెడ్డి , వి.రాంరెడ్డి, బూర్గు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

# మార్కెట్ కమిటీ కామారెడ్డి సాధారణ సమావేశం



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16. కామారెడ్డి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి కార్యాలయంలో శుక్రవారం తొలిసారి సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో నూతనంగా మార్కెట్ కమిటీ చైర్పర్సన్ గా ఎన్నికైన లక్ష్మిని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి సన్మానించారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి నూతనంగా పాలకవర్గం ఏర్పాటు చేసినందుకు ప్రభుత్వమునకు కృతజ్ఞతలు తెలియపర్చుతూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. అనంతరం మార్కెట్ యార్డ్ యందు పలు అభివృద్ధి పనులు చేపట్టుట కొరకు తగు ప్రతిపాదాలనలను ప్రభుత్వమునకు పంపుటకు మార్కెట్ తగు ఆదాయమును సమకూర్చుటకు తగిన చర్యలు తీసుకునుటకు పాలకవర్గం చర్చించారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ ధర్మగోని లక్ష్మి, వైస్ చైర్పర్సన్ మీనుకురి బ్రహ్మానందరెడ్డి, కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ, సభ్యులు, కార్యదర్శి నర్సింలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 12వ వార్డులో నల్ల నీరు రాక



**- పంచాయతీ కార్యదర్శిని ప్రశ్నించిన మహిళలు**

కొడిమ్యాల జనవరి 17. తెలంగాణ పత్రిక..కొడిమ్యాల మండల కేంద్రంలోని 12వ వార్డులోని ప్రజలు నల్ల నీరు రాక మహిళలు చాల ఇబ్బందులు పడుతున్నారు గత మూడు రోజులుగా గ్రామపంచాయతీ వారు ఇచ్చే( కొళాయి)నల్లా నీరు రావడం లేవని 12వ వార్డులోని మహిళలు గ్రామస్తులు శుక్రవారం రోజున గ్రామపంచాయతీ కార్యాలయంలో అధికారులను కలిసి ఇట్టి విషయమై గ్రామపంచాయతీ కార్యదర్శి వంశీదర్ సానుకూలంగా స్పందించి సమస్యను పరిష్కరిస్తామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి వంశీధర్ 12వ వార్డు మహిళలు నాయకులు బల్ల పోచమల్లు బిజెపి యువ నాయకులు భోగ రాకేష్ కు పాల్గొన్నారు.

# కొత్త రేషన్ కార్డుల సర్వే...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 17ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని వార్డుల్లో రేషన్ కార్డుల సర్వేను శుక్రవారం నిర్వహించారు. ప్రజాపాలనలో రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసిన లబ్ధిదారుల సర్వే చేపట్టారు.ఆర్మూర్ పట్టణంలోని వార్డులో రేషన్ కార్డు సర్వేను మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. ఆయన వెంట మున్సిపాలి సిబ్బంది ఉన్నారు.

# యువతిపై ఐదుగురు యువకుల దాడి...



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 17 నందిపేట్ మండలం కేంద్రంలో ని ఓ యువతిని ఐదుగురు యువకులు వెంటాడి, వేధించింది, దాడి చేసిన ఘటన బుధవారం రాత్రి జరిగింది. బాధిత యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్ ఐ చిరంజీవి స్పందించి ఐదుగురు నిందితులపై కేసు నమోదు చేస్తున్నట్లు తెలిపారు. డి సాయిరాం, బుర్ర విగ్నేష్, కరాడి సృజన్, సలి గంటి సాయికుమార్, కొండూరు రాహుల్ అనే యువకులు వేధింపులకు పాల్పడి, దాడి చేసినట్లు వెల్లడించారు. వీరంతా వన్నెల్ (కె) సిద్దాపూర్ గ్రామస్తులు అని తెలిపారు.

# హెల్మెట్ ధరించడం సురక్షితం...

**- ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ.**



ఏటూరు నాగారం జనవరి17 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం సురక్షితం, రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నప్పుడు హెల్మెట్ ధరించడం ద్వారా తలకు బలమైన గాయాలు కాకుండా తమ నిండు ప్రాణాలను కాపాడుకోగలుగుతారని. హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం ఎంతో శ్రేయస్కరమని రోడ్డు భద్రత తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణించడం ద్వారా తమ కుటుంబ సభ్యులకు కడుపుకోత మిగిల్చకుండా సురక్షితంగా క్షేమంగా కుటుంబ సభ్యులతో కలిసి జీవనం గడుపుతారని మద్యం సేవించి వాహనాలు నడపకుండా ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల నివారణకు యువత ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు నష్టాలు, ప్రజలకు వాహనదారులకు యువతకు అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాలు నివారణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు.రోడ్డు ప్రమాదాల ను నివారించడంలో ప్రతి ఒక్క వాహనదారులు ట్రాఫిక్ నియమ నిబంధనలు తప్పకుండా పాటించాలని ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ అన్నారు.మండల కేంద్రంలో గురువారం బస్టాండ్ ఆవరణలో వాహనదారులకు ప్రయాణికులకు జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాల కార్యక్రమంలో భాగంగా ద్విచక్ర వాహనదారులు. ఆటో డ్రైవర్లు ర్యాలీ నీ ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ ఐపిఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ట్రాఫిక్ నిబంధనలు పాటించండి హెల్మెట్ ధరించండి. తమ ప్రాణాలను కాపాడుకోండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీని వై జంక్షన్ వరకు ర్యాలీ నిర్వహించారు.అనంతరం స్థానిక ఏటూరు నాగారం ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఏటూరు నాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, సిఐ అనుముల శ్రీనివాస్,ఎస్ఐ తాజుద్దీన్.ఆర్టీఏ రాష్ట్ర డైరెక్టర్ వసంత శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్సవడ్ల వెంకన్న, మండల అధ్యక్షుడు చిట మట రఘు,లు మాట్లాడుతూ. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ప్రమాదాల భారీ నుండి తమను తాము రక్షించుకోవాలని సూచించారు. ప్రమాదకరమైన డ్రైవింగ్ ఎవరు కూడా చేయకూడదని. వాహనాలను ఓవర్టేక్ చేయకుండా నిదానమే ప్రధానం, నిబంధనలు పాటించాలన్నారు. ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్కువగా యువత రోడ్డు ప్రమాదాల బారిన పడి 60 వేలకు పైగా మృత్యువాత పడి రోడ్డు ప్రమాదాలలో భారతదేశం అగ్రస్థానంలో ఉందన్నారు. యువత నిత్యం మద్యం కు. డ్రగ్స్ కు బానిసై ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా, హెల్మెట్ ధరించకుండా. అతివేగంగా ప్రమాదకరంగా. డ్రైవింగ్ చేయడం ద్వారా నే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని. తెలిపారు. స్థానికంగా గతంలో ఈ మధ్యకాలంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను ఉదాహరణగా వివరిస్తూ ప్రమాద గల కారణాలను కళ్ళకు కట్టినట్టు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు ఆటో లు హెల్మెట్ ధరించకుండా . మద్యం సేవించి. పెట్రోల్ బంకులలో పెట్రోల్ కు వెళ్ళినప్పుడు. అట్టివారికి పెట్రోల్ పోయకుండా నిరాకరించాలని. కఠినమైన చర్యలు తీసుకోవాలని పలువురు గ్రామ పెద్దలు పోలీస్ అధికారులకు సూచించారు. రోడ్డుకు ఇరువైపులా పలువు వ్యాపారస్తులు రోడ్డును ఆక్రమించుకొని ఫ్లెక్సీలు వాల్ పోస్టర్లు రోడ్లపై చిన్నచిన్న బడ్డీ కోట్లు ఏర్పాటు చేయడం ద్వారా. రోడ్డు కనిపించకుండా పోయి ప్రమాదాలకు కారణమవుతున్నాయని. వాటి తొలగింపునకు చర్యలు తీసుకోవాలని అధికారులనూ కోరారు.మెకానిక్ దారులు. బైక్ షోరూం వారు. వాహనాలకు రేడియం స్టిక్కర్లు. మిర్రర్లు ఏర్పాటు చేసుకోవాలని. సూచనలు జారీ చేయాలని. కొన్ని వాహనాలకు సైడ్ మిర్రర్లు లేకపోవడం ద్వారా వెనుక నుండి సైడ్ వచ్చే పెద్ద వాహనాలు కనిపించక వాహనదారుల తప్పిద%శీ% వల్ల కూడా ప్రమాదాలు జరుగుతూనే తెలిపారు.163జాతీయ రహదారి పై వేరే దేశానికి చెందిన ఓ యువకుడు సైకిల్ యాత్ర చేసుకుంటూ సైకిల్ పై హెల్మెట్ ధరించి ప్రయాణం చేయడం చూసిన స్థానిక ఎస్సై తాజుద్దీన్ ఆ సైకిల్ యాత్రికుని పిలిచి వేదిక పైకి గౌరవంగా ఆహ్వానించి. సైకిల్ పై ప్రయాణించే ముందు కూడా తలకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే ఉపయోగాలు నష్టాలు. ఆ యాత్రికుడు ద్విచక్ర వాహనదారులకు ఆటో డ్రైవర్లకు. స్పష్టంగా వివరించాడు. ఇట్టి యాత్రికుని అధికారులు వాహనదారులు



ఈసందర్భంగాఅభినందించారు. అనంతరం ఏ ఎస్పీ శివం ఉపాధ్యాయ చేతుల మీదుగా పలువురు వాహనా దారులకు రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా ఏర్పాటుచేసిన అవగాహన సదస్సు లో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్లు ఉచితంగా పంపిణీ చేశారు. హెల్మెట్ ధరించి ప్రయాణం చేస్తామని. ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని ద్విచక్ర వాహనదారులు ఆటో డ్రైవర్లు యువత ప్రమాణం చేశారు. రోడ్డు నివారణ చర్యలు. హెల్మెట్ ప్రాముఖ్యతపై ఏటూర్ నాగారంకు చెందిన ప్రముఖ నటుడు మిమిక్రీ ఆర్టిస్ట్ డాన్స్ మాస్టర్ ఉపాధ్యాయులు కోడి వెంకట్ సార్ గతంలో రోడ్డు ప్రమాదాలు నివారణ ప్రాణాల విలువపై ఒక ఆల్బమ్ చిత్రీకరించారు. ఈ సందర్భంగా అధికారులు వాహనదారులు ఆయనను అభినందించారు.ఈ కార్యక్రమంలో సివిల్ సిఆర్పిఎఫ్ పోలీసులు ద్విచక్ర వాహనదారులు, ఆటో డ్రైవర్లు, ప్రజా ప్రతినిధులు యువత తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల మహా నేత మంద కృష్ణ మాదిగ...

నర్సంపేట జనవరి 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి) భారతదేశంలో ఉన్నన్ని కులాలు ప్రపంచంలో మరి ఏ ఇతర దేశాలలో లేవు . మన దేశం హిందూ దేశం సాంప్రదాయాలు సాంస్కృతిక పద్ధతులు కొన్ని వందల సంవత్సరాల నుండి వస్తున్నాయి . నిచ్చెన మెట్ల సనాతన ధర్మంలో దళితులు కులవృత్తులను నమ్ముకుని జీవిస్తున్నారు . జీవించడానికి తగినంత భూమి లేక భూస్వాముల వద్ద పాలేరుగా ఎట్టి చాకిరి చేసిన కులం మాదిగ కులం ప్రధానమైనది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో మాదిగ కులంలో వరంగల్ జిల్లా కేంద్రంలోని శాయంపేట లో 7 జులై. 1965 వ తేదీన మంద కృష్ణ మాదిగ జన్మించారు. నిత్యం నల్లటి కండువా భుజాన వేసుకొని సాదాసీదాగా కనిపిస్తారు . బుద్ధుడు. మహాత్మ జ్యోతిరావు పూలే. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల యొక్క జీవిత విషయాలను వారు సమాజంలో జరుగుతున్న రుగ్మతలను రూపుమాపడానికి కృషి చేశారు . వారి యొక్క జీవితాలను ఆదర్శంగా తీసుకుని కుల వివక్షత . దళిత సామాజిక వర్గంలో షెడ్యూల్ కులాలకు భారత రాజ్యాంగ నిర్మాత . భారతరత్న . డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రిజర్వేషన్ ద్వారా ఇచ్చిన 15 శాతం రిజర్వేషన్ అమలు చేయడం జరుగుతుంది.మాదిగలు తరతరాలుగా సామాజిక వివక్షతకు గురి అవుతున్నారు . ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని 23 వేలకు పైగా గ్రామపంచాయతీలలో ప్రత్యేకంగా తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 12 . 769 గ్రామపంచాయతీలలో పారిశుద్ధ్య కార్మికులుగా స్వచ్ఛభారత్ ను సమర్థవంతంగా అమలు చేయడంలో భాగంగా నూటికి 90 శాతం మంది మాదిగలు గ్రామపంచాయతీ సిబ్బంది కూలీలుగా చాలీచాలని వేతనాలతో తక్కువ వేతనాలతో జీవితంలో దినదిన గండంగా గడుపుతున్న మాదిగ పారిశుద్ధ్య కార్మికుల యొక్క సమస్యలను రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేయడానికి కృషి చేస్తున్నారు . 1985 వ సంవత్సరంలో జరిగిన కారంచేడు మరియు 1991 వ సంవత్సరంలో జరిగిన చుండూరు సంఘటనలు మందకృష్ణ మాదిగ యొక్క మదిలో మెదిలాయి . గతంలో మారోజు వీరన్న నాయకత్వంలో పనిచేసిన అనుభవం తో తన జన్మదినోత్సవం జులై 7 1994 వ తేదీన దండోరా పేరుతో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని ప్రకాశం జిల్లా ఈదుమూడి గ్రామంలో 20 మందితో మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ( ఏం ఆర్ పి ఎస్) ను స్థాపించడం జరిగింది . మహాజన సోషలిస్టు పార్టీ అనే రాజకీయ పార్టీని కూడా స్థాపించాడు. శాసనసభ్యునిగా ఖమ్మం జిల్లా మధిర నియోజకవర్గం నుండి 2004 లో పోటీచేసి 25 .635 ఓట్లు సాధించడం జరిగింది . అదే నియోజకవర్గంలో నుండి2009 లో పోటీ చేసి 21 . 779 ఓట్లు సాధించారు . 2 సార్లు మధిర నియోజకవర్గం నుండి పోటీ చేసి విజయం సాధించలేకపోయారు . 2014 లో వరంగల్ జిల్లా వర్ధన్నపేట నియోజకవర్గం నుండి తాను స్థాపించిన మహా జన సోషలిస్ట్ పార్టీ ( ఏం ఎస్ పి) శాసనసభ్యులుగా పోటీ చేసి 20 . 425 ఓట్లు సాధించారు విజయం సాధించలేదు . వికలాంగుల సమస్యలను పరిష్కరించడం కోసం 2005 లో వికలాంగుల హక్కుల పోరాట సమితి. ( వి హెచ్ పి ఎస్) సంఘం స్థాపించి వికలాంగుల యొక్క సమస్యలను రాష్ట్ర ప్రభుత్వంకు తెలియజేయడానికి కృషి చేశారు. 500 రూపాయలు ఉన్న వికలాంగుల పెన్షన్ ను 1500 రూపాయలకు పెంచడానికి వికలాంగుల తరఫున పోరాటం చేశారు . ఖమ్మం జిల్లా మధిర ప్రాంతానికి చెందిన నసీమ్ ముస్లిం బాలిక గుండె జబ్బుతో బాధపడుతున్న పరిస్థితిని ప్రత్యక్షంగా గమనించి నాటి ముఖ్యమంత్రివర్యులు వైయస్ రాజశేఖర్ రెడ్డి గారికి తెలియజేయడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన 25 వేల రూపాయల ఆర్థిక సహాయం సరిపోకపోవడంతో గుండె జబ్బుల పిల్లలకు ఉచిత వైద్యం ప్రభుత్వం పూర్తి ఖర్చులతో చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది . ఇట్టి విషయాన్ని నాటి ముఖ్యమంత్రి 2009 లో అసెంబ్లీలో మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ సూచించిన సూచన మేరకు రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ పథకమును ప్రారంభించాం అని అసెంబ్లీలో తెలియజేయడం జరిగింది. ఆ తర్వాత వృద్ధులు వితంతువుల సమస్యల పరిష్కారం కోసం వారికి పెన్షన్ పెంచడం కోసం రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది . 2009 లో తెలంగాణ రాష్ట్ర సాధనే ఏకైక లక్ష్యంగా కల్వకుంట్ల చంద్రశేఖర రావు అమర నిరాహార దీక్షను ఖమ్మం లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీతో మందకృష్ణ మాదిగ స్వయంగా నిమ్మరసం ఇచ్చి కెసిఆర్ చేపట్టిన అమరం నిరాహార దీక్షను విరమింప చేయడం జరిగింది . 2000 సంవత్సరంలో అమలు జరిగిన ఎస్సీ ఏ బి సి డి వర్గీకరణ 2004 లో సుప్రీంకోర్టు కొట్టు వేయడం జరిగింది అప్పుడు 22 వేల ప్రభుత్వ ఉద్యోగాలు మాదిగలకు లభించాయి . ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి గాను కేంద్రంలోనూ రాష్ట్రంలోనూ అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు అయినా టిడిపి. కాంగ్రెస్ . బిజెపి పార్టీలకు విన్నవించడంలో సన్నిహితంగా ఉండి మాదిగల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం జరిగింది . మందకృష్ణ మాదిగ అంటే 2 తెలుగు రాష్ట్రాలలో మాదిగలు ఉన్న ప్రతి గూడెంలో తెలిసిన వ్యక్తిగా మాదిగల గుండెలలో చిరస్థాయిగా నిలిచారు . 2011 జనాభా లెక్కల ప్రకారం ఉమ్మడి రాష్ట్రంలో ఎస్సీ జనాభా 1.38.78.078. ఉంటే అందులో మాదిగల జనాభా 67.02.609 మంది . మాలలు 55.70.244 మంది ఉన్నారు . మాదిగల కుల వృత్తి చెప్పులు కుట్టడం అది రైల్వే స్టేషన్ మరియు బస్ స్టేషన్ అతి సమీపంలో అతి చిన్న విస్తీర్ణం గల స్థలంలో మాదిగలు చెప్పులు కుట్టుకుంటూ జీవనం సాగిస్తున్నారు. .2024 ఆగస్టు 1 వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ ఏ బి సి డి తీర్పు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు చేయాలని తీర్పు చెప్పడం జరిగింది . అందుకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు యనమల రేవంత్ రెడ్డి దేశంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేసే రాష్ట్రం లో తెలంగాణ రాష్ట్రం ముందు వరసలో ఉంటుందని తెలియజేశారు . కానీ ఇచ్చిన మాట నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉంది . 1996 జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ మరియు 2008 లో మీర కుమర్ మాదిగలకు అనుకూలంగా తీర్పు చెప్పడం జరిగింది. దక్షిణ ఆఫ్రికాలో ప్రముఖ ఉద్యమ నేత నెల్సన్ మండేలా 28 సంవత్సరాల పాటు జైలు జీవితం అనుభవించి ప్రజలకు హక్కులను సంపాదించారు. అదే మందకృష్ణ మాదిగ 30 సంవత్సరాల నుండి పోరాటం చేస్తున్నారు . తాను స్థాపించిన ఎమ్మార్పీఎస్ ఉద్యమం ద్వారా ఉద్యమంలో ఎదిగిన వారు వివిధ రాజకీయ పార్టీలలో గల్లీ నుండి ఢిల్లీ వరకు ప్రజా ప్రతినిధులుగా ఎన్నిక అయినారు . కానీ మందకృష్ణ మాదిగ నమ్మిన సిద్ధాంతం కోసం ఎలాంటి రాజకీయ పార్టీలకు తలవంచలేదు .భారత రాజ్యాంగం కల్పించిన ఎస్సీ రిజర్వేషన్ 15 శాతం అమలు విధానంలో ఎస్సీలలో ఉన్న 59 ఉప కులాలకు జనాభా నిష్పత్తి ప్రకారం సమానమైన అవకాశాలు విద్యా ఉద్యోగ రాజకీయ రంగాలలో దక్కాలని గత 30 సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేస్తున్న మందకృష్ణ మాదిగ 59 ఉప కులాలలో ఏబిసిడి వర్గీకరణ జరిగితే ఏ. గ్రూపులో 12 ఉప కులాలు. బి .గ్రూపులో 18 ఉప కులాలు . సి .గ్రూపులో 25 ఉప కులాలు . డి .గ్రూపులో 4 ఉప కులాలకు న్యాయం జరుగుతుందని మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో గల్లి నుండి ఢిల్లీ వరకు గత సంవత్సరాలుగా అలుపెరుగని పోరాటం చేయడం జరుగుతుంది . ఇలా వర్గీకరణ చేయకపోవడం వలన మాల మాదిగ ఉప కులాలకు మాత్రమే లబ్ధి జరుగుతుంది . మిగతా 57 ఉప కులాలు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా వెనుకబడి పోతున్నాయని మందకృష్ణ మాదిగ అందరి కోసం ఉప కులాల అందరి కోసం సమన్యాయం జరగడం కోసం అది కూడా భారత పార్లమెంటులో చట్టం చేసి రాష్ట్రపతి ఆమోదం పొందాలని అప్పుడే న్యాయం జరుగుతుందని భావిస్తున్నారు . 2009 వ సంవత్సరంలో తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కెసిఆర్ చేసిన అమరణ నిరాహార దీక్ష కు ఖమ్మంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీతో తన చేతుల మీదుగా నిమ్మరసం ఇచ్చి నిరాహార దీక్షను విరమింపజేశారు . రాజ్యాంగ నిర్మాత భారతరత్న చిన్న రాష్ట్రాల ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 లో చిన్న రాష్ట్రాల ఏర్పాటు గురించి స్పష్టంగా రాయడం జరిగింది . ఆ నిబంధన ప్రకారం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా 2 జూన్ 2014 న ఏర్పడడానికి గాను పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి రాష్ట్రపతి ఆమోదఆమోద ముద్రతో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడినట్లుగానే ఎస్సీ వర్గీకరణ కూడా పార్లమెంటు నిబంధనల ప్రకారం జరగాలని 1 ఆగస్టు 2024 వ తేదీన సుప్రీంకోర్టు ఇచ్చిన సూచనతో పాటుగా పార్లమెంటు నిబంధనల ప్రకారం జరగాలని సుప్రీంకోర్టు తీర్పు వెలువడిన వెంటనే మాదిగలను చైతన్యవంతం చేస్తూ 7 ఫిబ్రవరి 2025 వ తేదీన హైదరాబాద్ మహానగరంలో వెయ్యి గొంతులు లక్ష డబ్బులు అనే కార్యక్రమం చేపట్టడం జరుగుతుంది . దళిత మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ చెప్పినట్లుగా హక్కుల కోసం బిక్షమెత్తకండి పోరాడి సాధించుకోండి అనే సూక్తితో ముందుకు సాగుతున్నారు . భారత స్వాతంత్ర ఉద్యమం మరియు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటులో వివిధ రకాల ఉద్యమాల ద్వారా నిరసనల ద్వారా వివిధ రూపాలలో సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో భాగంగా మాదిగలలో మహానేతగా సామాజిక ఉద్యమకారుడిగా సమాజంలో జరుగుతున్న అనేక వివక్షతలను ఎదిరించి అంబేద్కర్ స్ఫూర్తితో బోధించు సమీకరించు పోరాడు అనే సూక్తితో ముందుకు సాగడం జరుగుతుంది . భారత రాజ్యాంగం ప్రకారం రావలసిన హక్కుల గురించి నాడు అంబేద్కర్ నేడు మందకృష్ణ మాదిగ దళితుల పక్షాన మహా నాయకుడిగా గల్లి నుండి ఢిల్లీ వరకు అనేక సమస్యలపై వాటిని సాధించడానికి తన జీవితాన్ని అంకితం చేయడం జరిగింది .

**- డాక్టర్ . ఈదునూరి . వెంకటేశ్వర్లు, ఏం ఏ. బి ఈ డి. పి హెచ్ డి. రాష్ట్ర కన్వీనర్ ,మాదిగ విద్యావంతుల వేదిక , సెల్ నెంబర్ . 9966336457**



## జగిత్యాల పట్టణంలో పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్



జనవరి 17(తెలంగాణ పత్రిక)జగిత్యాల పట్టణం జగిత్యాల పట్టణ 5,20,21,37 వ వార్డులలో 80 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు ఆయా వార్డులలో భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్,కమిషనర్ చిరంజీవి, స్థానిక కౌన్సిలర్ లు గుగ్గిళ్ళ హరీష్,అల్లే గంగాసాగర్ ,అనుమల్ల కృష్ణ హరి,%రాజు% అనిల్,కౌన్సిలర్ లు,కో ఆప్షన్ సభ్యులు,వార్డు నాయకులు కార్యకర్తలు, వార్డు ప్రజలు,తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగుడికి అండగా నిలిచిన ఎమ్మెల్యే తనయుడు దొంతి అవియుక్త్ రెడ్డి



### - ఆర్థిక సహాయం అందజేత

నర్సంపేట జనవరి 17( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణానికి చెందిన రాజేందర్ అనే వికలాంగ యువకుడు యూనివర్సిటీ కళాశాలలో పీజీ విద్యాభ్యాసం చేస్తూ ఆర్థిక ఇబ్బందులు కుంటుంబ సమస్యలతో బాధపడుతున్న వికలాంగుడు రాజేందర్, పేద ప్రజల నాయకుడు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ని హన్మకొండలోని తన నివాసంలో ఈరోజు శుక్రవారం కలిసి ఆర్థిక ఇబ్బందులను వివరించగా స్పందించిన ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి హక్కున చేర్చుకొని నేనున్నానని తన కుమారుడు యంగ్ లీడర్ దొంతి అవియుక్త్ రెడ్డి చే 12 వేల రూపాయలు ఆర్థిక సాయాన్ని అందించడం జరిగింది..

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు కళాకారుల కవాతు



### - మండల డప్పు బృందం అధ్యక్షునిగా కళా శేఖర్...

మందకృష్ణ మాదిగపిలుపు మేరకుఎస్సీ వర్గీకరణ లక్ష్యంగాఫిబ్రవరి 07 నాడుహైదరాబాదులోని ట్యాంక్ బండ మీద జరిగే లక్ష డప్పులు వేయి గొంతుల కళాకారుల కవాతు కళా ప్రదర్శన విజయవంతం చేయాలని రాజాపూర్ మండలం లోని వివిధ గ్రామాల డప్పు కళాకారులతో కలిసి మండల కమిటీ ఎన్నుకోవడం జరిగింది.ఫిబ్రవరి7 న జరిగే కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అన్ని గ్రామాల నుంచి తరలిరావాలని రాజాపూర్ మండల డప్పు కళాకారుల అధ్యక్షులు కళాశేఖర్ పిలుపునిచ్చారు. డప్పు సంఘం జిల్లా అధ్యక్షులు రొట్టె శేఖర్ జిల్లా ప్రధాన కార్యదర్శి వాడ్యాల కొమ్ము కృష్ణ సమక్షములో మండల కమిటిని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులునరగె యాదయ్య,రామని రమేష్ మండల అధ్యక్షులు నరిగె కళాశేఖర్,ఉపాధ్యక్షులు కిష్టారం బాల్ లింగం,మిద్దె గోపాల్, ప్రధాన కార్యదర్శి అంతారం శేఖర్సహాయ కార్యదర్శులుగా బైండ్ల చెన్నకేశవులు,తప్పేట శివ,ఉసిల్ల బాలకృష్ణ, కోశాధికారి లొట్టి పెద్ద వెంకటయ్య, ప్రచార కార్యదర్శి లుగా రామని బాలస్వామి,ఎర్రయాదగిరి,సోషల్ మీడియా ప్రతినిధి కావలి రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం ఇసుక రవాణా జరగాలి..

### - జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ



సిరిసిల్ల, జనవరి17,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల జిల్లాలో ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మాత్రమే ఇసుక రవాణా జరిగే విధంగా అధికారులు పకడ్బందీ పర్యవేక్షణ ఉంచాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ఇసుక రవాణ పై అధికారులతో జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, రాజన్న సిరిసిల్ల జిల్లాలో మానేరు నది పై మొత్తం 6 ఇసుక రీచ్లకు అవకాశం ఉందని అన్నారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్ వద్ద 2 రీచ్, ఎల్లారెడ్డిపేట మండలం పదిర వద్ద 1, సిరిసిల్ల మండలం సర్దాపూర్ వద్ద 1, తంగలపల్లి మండలం చింతపల్లి వద్ద 1, మందపల్లి వద్ద 1 ఉన్నాయని అన్నారు. కాళేశ్వరం ప్యాకేజీ 17 కేనాల్ లైనింగ్ పనులను పరిశీలించి సమర్పించిన



నివేదిక వివరాలను పరిశీలించి 35 వేల క్యూబిక్ మీటర్ల ఇసుక ను సిరిసిల్ల మండలం పెద్దాపూర్ గ్రామం, తంగళ్ళపల్లి మండలం ఓబులాపూర్ గ్రామంలోనే చెక్ డాం ముంపు ప్రాంతం నుంచి తరలించేందుకు అనుమతి అందించాలని కలెక్టర్ తెలిపారు. సిరిసిల్ల జిల్లాలో నూతనంగా నిర్మించే ప్రభుత్వ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్ల, పెండింగ్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణానికి ఎక్కడ ఇసుక కొరత రాకుండా అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ముస్తాబాద్ మండలం కొండాపూర్ గ్రామం వద్ద ఇసుక రీచ్ ఏర్పాటు పై ఇసుక కమిటీ సభ్యులు, సంబంధిత అధికారులు సంయుక్తంగా పరిశీలించి రెండు మూడు రోజుల్లో నివేదిక అందించాలని, అధికారులు నిబంధనల ప్రకారం నివేదిక అందించాలని కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సిరిసిల్ల ఆర్డీవో వెంకట ఉపేందర్ రెడ్డి, మైనింగ్ అధికారి క్రాంతి కుమార్, డీ.ఆర్డీ.ఓ శేషాద్రి, జిల్లా ఇరిగేషన్ అధికారి అమరేందర్ రెడ్డి, సర్వే ఏడీ వినయ్ కుమార్, మిషన్ భగీరథ ఈఈ జానకి, సిరిసిల్ల తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా పోరాటం..

### - సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా అధ్యక్షులు దూడల రమేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్

యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి ( తెలంగాణ పత్రిక) జనవరి 17గీత కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ సంఘం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తుందని ఆ సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దూడల రమేష్ గౌడ్,ప్రధాన కార్యదర్శి బైరి విశ్వనాథం గౌడ్ అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్టలో ఆ సంఘం మండల స్థాయి సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గీత కార్మికులకు ప్రభుత్వం తక్షణమే సేఫ్టీమోకులను అందించాలని అన్నారు. అదేవిధంగా వృత్తి నిర్వహణలో భాగంగా ప్రమాదవశాత్తు మృతి చెందిన వారికి ఎక్స్గ్రేషియా తక్షణమే అందించాలని వారు డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు నిండిన గీతా కార్మికులకు అందరికీ పెన్షన్ సౌకర్యం కల్పించాలని కోరారు. అదే రకంగా ప్రతి గీత కార్మికుడి ఉపాధి భద్రత కల్పించాలని గీతా కార్మికులకు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని అన్నారు. గీత కార్మికుల సంక్షేమం కోసం వారి సమస్యల పరిష్కారం కోసం తాము నిరంతరం పోరాట నిర్వహిస్తామని అన్నారు. గీత కార్మికులంతా ఐక్యంగా ఏకతాటిపైకి రావాలని హక్కులు సాధించుకునేందుకు సమస్యలు పరిష్కరించుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. సర్వాయి పాపన్న మోకు దెబ్బ జిల్లా సంఘం నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం ఫిబ్రవరిలో నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఫిబ్రవరిలో మండల జిల్లా కమిటీల నూతన బాధ్యులచే ప్రమాణ స్వీకారం చేయించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు . ఫిబ్రవరిలో సంఘం సమావేశాన్ని యాదగిరిగుట్టలో పెద్ద ఎత్తున నిర్వహించనున్నామని దీనికి రాష్ట్ర అధ్యక్షులతోపాటు రాష్ట్ర జిల్లా నాయకులు పెద్ద ఎత్తున హాజరవుతారని ప్రకటించారు. కార్యక్రమంలో మోకు దెబ్బ ఆలేరు



మండల అధ్యక్షుడు పోతుగంటి సంపత్ కుమార్ గౌడ్, సంఘం సీనియర్ నాయకులు మచ్చ నరసింహ గౌడ్,తోట సత్యం గౌడ్,లక్ష్మణ్ గౌడ్,వెంకటేష్ గౌడ్,హనుమంత్ గౌడ్,లక్ష్మణ్ గౌడ్,యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తాను

### - నూతన అధ్యక్షుడు చారగొండ్ల ప్రసాద్
### -మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షునికి నియామక పత్రం అందజేత

పాలకుర్తి,జనవరి 17(తెలంగాణ పత్రిక):జనగామ జిల్లా ఆర్యవైశ్య మహాసభ పాలకుర్తి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన చారగొండ్ల ప్రసాద్ కి శుక్రవారం రోజున జిల్లా ఆర్యవైశ్య మహాసభ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ గంగిశెట్టి ప్రమోద్ కుమార్ ప్రసాద్ కి నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన పాలకుర్తి మండల అధ్యక్షులు చారగొండ్ల ప్రసాద్ మాట్లాడుతూ... పాలకుర్తి మండల ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని, ఈ పదవితో నాకు ఇంకా బాధ్యత పెరిగిందని ఆయన తెలియజేశారు. త్వరలోనే మండల నాయకుల సహకారంతో మండలంలోని అన్ని గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తానని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రీజియన్ చైర్మన్ పడకంటి రవీందర్, జిల్లా యూత్



అధ్యక్షుడు గజ్జి సంతోష్ కుమార్, జిల్లా కార్యదర్శులు బోనగిరి కృష్ణమూర్తి, నంగునూరి రవీందర్, తాజా మాజీ అధ్యక్షులు చిదర జగదీశ్, ప్రధాన కార్యదర్శి నాగమళ్ళ సోమేశ్వర్, కోశాధికారి దొడ్డ వెంకటేశ్వర్లు, జిల్లా మరియు మండల నాయకులు అల్లాడి వెంకటేశ్వర్లు, బోనగిరివిద్య సాగర్, తమ్మి రాంబాబు, వనమాల శ్రీనివాస్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి చేయూత...



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 17 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని బరిగేలగూడెం కు చెందిన గ్యార పద్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు భర్త నరేష్ దినసరి కూలీ సంవత్సరం క్రితం రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలు కావడంతో అప్పుల కుప్పలలో కురుకుపోయాడు రెక్క ఆడితే కానీ డొక్కాడని నిరుపేద కుటుంబం వారిది పద్మ నరేష్ దంపతులకు ఇద్దరి కుమారులు పెద్ద కుమారుడు (8) మూగవాడు చిన్న కుమారుడు(5) నెలలు గుండె రంధ్రం తో బాధపడుతున్నాడు వీరి కుటుంబాన్ని చూసి చలించిపోయిన స్నేహితులు క్వింటాల్ బియ్యం అందించగా తన వంతు సహాయంగా స్నేహితుడు సిరిపురం శంకర్ వెయ్యి రూపాయలు అందించారు దాతలు వారి కుటుంబం ఆదుకోవాలని భర్త నరేష్ తో పాటు స్థానికులు కోరుకుంటున్నారు సహాయం చేసిన వారిలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు సిరిపురం రవి తెలంగాణ పత్రిక మండల రిపోర్టర్ సిరిపురం అంజయ్య తాపీ మేస్త్రి మాజీ క్యాషియర్ సిరిపురం శంకర్ మేస్త్రీలు గుడికాడి కుమార్ ఈరవెని బాలయ్య తోపాటు గంగుల సత్యం ఉన్నారు

## అర్హుల గుర్తింపు సర్వే పకడ్బందీగా చేయాలి జిల్లా కలెక్టర్

ఇల్లంతకుంట – జనవరి 17 (తెలంగాణ పత్రిక) రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 26వ తేదీ నుంచి అమలు చేయనున్న పథకాలకు అర్హుల గుర్తింపు కోసం సర్వేను పకడ్బందీగా చేయాలని అధికారులను కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. ఇల్లంతకుంట మండల కేంద్రంలో పాటు జంగారెడ్డి పల్లె, అనంతారంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకున్న వారి ఇండ్లకు స్వయంగా వెళ్లి పరిశీలించి వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రైతు భరోసా పథకం పంపిణీ కోసం కొనసాగుతున్న సర్వేను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ నెల 26వ తేదీ నుంచి రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు పథకాలు, నూతన రేషన్ కార్డుల జారీ చేసేందుకు ఇప్పటికే కార్యాచరణ, ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. ఆయా పథకాలు సంబంధించి గ్రామాల్లో సర్వేను పొరపాట్లు జరగకుండా బాధ్యతాయుతంగా పకడ్బందీగా చేయాలని అర్హులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండలకేంద్రంలోని పి.హెచ్.సి ని కలెక్టర్



తనిఖీ చేశారు. అక్కడ అందుతున్న వైద్య సేవలను పరిశీలించారు. నూతన దవాఖాన నిర్మించే దాకా ప్రజలకు ఇబ్బంది కలగకుండా వైద్య సేవలను స్థానిక పల్లె దవాఖానలో అందించాలని వైద్యాధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి, జిల్లా సహకార అధికారి రామకృష్ణ, జిల్లా వైద్యాధికారి డాక్టర్ రజిత,ఎంపీడీఓ శశి కళ, తహసిల్దార్ ఫరూఖీద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ పనులు నాసిరకంగా ఉన్నాయి..



మల్లాపూర్ జనవరి 17 2025 (తెలంగాణ పత్రిక) మల్లాపూర్ మండల కేంద్రంలో యాదవ సంఘానికి మంజూరైన పదిలక్షల తో మొదలైన ఆలయ పనులు నాసిరకంగా ఉన్నాయని యాదవ సంఘం సభ్యులు కలిసి మల్లన్న ఆలయం దగ్గర నిరసన తెలిపారు. దీనికి సంబంధించి సదర్ కాంట్రాక్టర్,ఏఈ,డిఈ సమాధానం చెప్పాలని అప్పటివరకు ఈ నిర్మాణం చేపట్టే లేదని అన్నారు. ఆలయ నిర్మాణంలో ఎలాంటి నాణ్యత లేకుండా పనులు జరుగుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,చైర్మన్. కోశాధికారి మరియు సంఘం సభ్యులు పలువురు మహిళలు పాల్గొన్నారు..

## ఆయుష్మాన్ భారత్ పథకంలో భారీ అవినీతి...

కేంద్రంలో ప్రభుత్వం మారి దర్యాప్తు చేపడితే ఆయుష్మాన్ భారత్ పథకంలో జరిగిన భారీ అవినీతి గురించి ప్రజలకు తెలుస్తుందని ఢిల్లీ మాజీ సీఎం, ఆమ్ ఆద్మీ పార్టీ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సంచలన ఆరోపణలు చేశారు. ఈరోజు ఆయన మాట్లాడుతూ... ఆయుష్మాన్ భారత్ అతిపెద్ద కుంభకోణమన్నారు. ఇది నకిలీ స్కీమ్ అని సుప్రీంకోర్టు ధృవీకరించడం తనకు సంతోషాన్ని ఇచ్చిందన్నారు. ఢిల్లీలోని ఆమ్ ఆద్మీ పార్టీ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య పథకాన్ని అమలు చేయడం లేదు. ఈ నేపథ్యంలో పీఎం ఆయుష్మాన్ భారత్ హెల్త్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మిషన్ (పీఎం-అభీమ్)ను ఢిల్లీలో అమలు చేయడానికి జనవరి 5లోగా కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖతో ఒప్పందంపై సంతకం చేయాలని గత డిసెంబర్ 24న ఆమ్ ఆద్మీ ప్రభుత్వాన్ని ఢిల్లీ హైకోర్టు ఆదేశించింది. దీనిని ఆమ్ ఆద్మీ ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌తో కూడిన ధర్మాసనం ఈరోజు ఈ పిటిషన్‌పై విచారణ జరిపింది.

## సాగుకు యోగ్యమైన భూములను గుర్తించాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ రెవిన్యూ వి. విక్టర్**



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 16.రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు అర్హులకు అందే విధంగా సర్వే నిర్వహించాలని అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. శుక్రవారం లింగం పేట్ మండలం శెట్పల్లి సంగారెడ్డి, నాగిరెడ్డిపేట్ మండలం ధర్మారెడ్డి, ఎల్లారెడ్డి మండలం లక్ష్మీపూర్ గ్రామాల్లో జరుగుతున్న సర్వే తీరును ఆయన పరిశీలించారు. ఆయన వెంట ఎల్లారెడ్డి ప్రభాకర్, సంబంధిత తహసీల్దార్లు, ఎంపీడీఓ లు పాల్గొన్నారు.

## కొత్తగూడా, గంగారం మండలాలలో మెగా హెల్త్ క్యాంప్


పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం :- జనవరి 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, కొత్తగూడా గంగారం మండలాలలో, మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్ ఐపీఎస్. నేత్రుత్వంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 9:00 లకు గంగారం మండలం బాలికల ఆశ్రమ పాఠశాల నందు, గిరిజన ప్రాంతాల ప్రజలకు అత్యోత్తమ మెరుగైన వైద్య సేవలు అందించుటకై నిర్వహించనున్న, మెగా మెడికల్ క్యాంప్ సంబంధిచిన పోస్టర్ ను ఈరోజు మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...19.01.2025. ఆదివారం రోజున గంగారం మం దలంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలయందు, మెగా మెడికల్ క్యాంప్ ఏర్పర్చి అనుభవగ్యులైన గుండె, కంటి, చెవి ముక్కు, చర్మ వైద్యనిపుణుల చే, వైద్యం, మందులు అందిస్తామని అన్నారు.గంగారం, కొత్తగూడ, గూడూరు పరిసర ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి, గూడూరు సీఐ బాబురావు, టౌన్ సీఐ దేవేంద, రూరల్ సీఐ సర్వయ్య, బయ్యారం సీఐ రవి, మరిపెడ సీఐ రాజకుమార్ అధికారులు పాల్గొన్నారు.

## న్యూసెన్స్ చేసిన వ్యక్తికి జైలుశిక్ష..



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 17 :నగరంలో మద్యం సేవించి న్యూసెన్స్ చేసిన వ్యక్తికి జైలు శిక్ష విధిస్తూ న్యాయస్థానం తీర్పునిచ్చింది. ఆరో టౌన్ ఎస్సై మహేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. 13న అర్సపల్లి వద్ద ఇమ్రాన్ బిన్ సయీద్ మద్యం మత్తులో న్యూసెన్స్ చేయగా అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం మార్నింగ్ కోర్టు మెజిస్ట్రేట్ అతడికి ఒకరోజు జైలు%జ%శిక్ష విధిస్తూ తీర్పు ఇచ్చినట్లు పోలీసులు తెలిపారు.

## పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శిగా అనిల్..



( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 17: పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శిగా మండలంలోని బంజర గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు ఇరుగు అనిల్ ను ఎన్నుకున్నారు.మండల కేంద్రంలో శుక్రవారం జరిగిన విలీన సమావేశంలో తనను ఎన్నుకున్నట్లు అనిల్ విలేకరులకు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు విప్లవ ప్రజాసంఘాలు విలీనమై చరిత్ర సృష్టించాయని ఇక ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం మరింత ఉధృతం చేస్తామన్నారు. తన ఎంపికకు సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలి: ఆది శ్రీనివాస్

వేములవాడ జనవరి 17 తెలంగాణ దినపత్రికఅభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రభుత్వం విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ కాలనీ మున్సిపల్ కమ్యూనిటీ హాల్ను ఆయన ప్రారంభించారు.ఎమ్మెల్యే మాట్లాడారు. ఒకవైపు అభివృద్ధి మరోవైపు సంక్షేమంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ రామతీర్థం మాధవి, కౌన్సిలర్లు పాల్గొన్నారు.



## శ్రీ మల్లికార్జున స్వామి ఆలయంలో

# కేతమ్మ - మేడలమ్మ నాగవెల్లి పట్నం

### ప్రజలు సుఖ సంతోషాలతో, పాడిపంటలతో సమృద్ధిగా ఉండాలని దేవతామూర్తులను వేడుకున్న - పెద్దపెల్లి ఎమ్మెల్యే





ఎలిగేడు, జనవరి16, (తెలంగాణ పత్రిక)- ఎలిగేడు మండలం లాలపల్లి గ్రామంలోని మల్లికార్జున స్వామి ఆలయంలో జరుగుతున్న బ్రహ్మోత్సవాలలో శుక్రవారం మల్లికార్జున స్వామి కేతమ్మ మేడలమ్మ నాగవెల్లి పట్నం ఒగ్గు పూజారులు వైభవంగా నిర్వహించారు. దీనికి పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ గత 50 ఏళ్ల నుండి మల్లికార్జున స్వామి పట్నాలు ఉత్సవాలు నిర్వహించడం సంతోషదాయమన్నారు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండి పాడిపంటలు సమృద్ధిగా పండాలని సుఖశాంతులతో ఉండాలని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కొప్పెర రాజేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మామిడి ఢిల్లీశ్వరిరెడ్డి, కార్యవర్గ సభ్యులు చిగుర్ల రాములు కోమటిరెడ్డి, బుచ్చ హనుమంత రెడ్డి, తీపిరెడ్డి మల్లారెడ్డి, ఏలేటి మల్లారెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు సామా రాజేశ్వరి రెడ్డి, మాజీ సర్పంచ్ సింగిరెడ్డి ఎల్లవ్వరాజేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ గోపు విజయభాస్కర్ రెడ్డి, కళ్ళం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు దుగ్యాల సంతోష్ రావు, బూర్ల వెంకట సత్యం, బాలసాని పరుశురాముడు గౌడ్, హర్షణ పల్లి వెంకటేశ్వరరావు, పెద్ది కుమార్, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ నడిపి వ్యక్తి మరణానికి కారణమైన నేరస్తునికి, మోటార్ సైకిల్ యజమానికి రూ.12,000 రూపాయల జరిమాన

– గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 17, (తెలంగాణ పత్రిక): అతివేగంగా, అజాగ్రత్తగా మోటార్ సైకిల్ నడిపి ఒక వ్యక్తి మరణానికి కారణమైన నేరస్తునికి, మోటార్ సైకిల్ యజమానికి ఇరువురికి కలిసి రూ. 12 వేల రూపాయల జరిమానా విధించినట్లు గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను శుక్రవారం ఎస్ఐ వెల్లడించారు. పచ్చకురా నవీన్ అలియాస్ ఆకుల నవీన్(19) తండ్రి సుధాకర్, నివాసం నాచారం, మండలం వర్గల్, జంపాకట్టే రాజు(29) తండ్రి రాములు (మోటార్ సైకిల్ యజమాని), నివాసం వర్గల్ కు చెందిన నేరస్తులకు జరిమానా విధించినట్లు తెలిపారు. కేసు వివరాలను ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలియపరుస్తూ తేదీ: 07-07-2019 రోజున మంగని నరసయ్య నాచారం టెంపుల్లో స్వీపర్ పని ముగించుకొని ఇంటికి వెళ్ళుచుండగా పై నేరస్తుడు నవీన్ మోటార్ సైకిల్ ను అతివేగంగా అజాగ్రత్తగా నడిపి మంగలి నర్సయ్యకు టక్కర్ ఇవ్వగా బలమైన రక్త గాయాలైనాయని, గజ్వేల్ ఆసుపత్రిలో ప్రదమ చికిత్స చేసి తదుపరి చికిత్స గురించి రష్ హాస్పిటల్ హైదరాబాదులో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ నరసయ్య చనిపోయారని కుమారుడు దరఖాస్తు ఇవ్వగా అప్పటి ఎస్సై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించి పై ఇద్దరి నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ డిమాండ్ కు పంపించడం జరిగిందని పేర్కొన్నారు. కేసు పరిశోధన పూర్తి చేసి కోర్టులో చార్జిషీట్ దాఖలు చేశారని తెలిపారు. ఆరోజు నుండి ఈరోజు వరకు గజ్వేల్ అడిషనల్ జెఎఫ్సిఎం కోర్టులో కేసు విచారణ కొనసాగిందని, ఇరువురి వాదనలు విన్న గజ్వేల్ అడిషనల్ జెఎఫ్సిఎం మెజిస్ట్రేట్ ప్రియాంక పై నేరస్తులపై నేరం రుజువైనందున నవీన్ నేరస్తునికి 11 వేల రూపాయల జరిమానా, వాహన యజమాని రాజుకు వెయ్యి రూపాయల జరిమానా మొత్తం 12 వేల రూపాయల జరిమానా విధించారని తెలిపారు. నేరస్తులకు శిక్ష పడడంలో అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ విజయ సుధా, కోర్టు కానిస్టేబుల్ లక్ష్మీనారాయణ, కోర్టు లైజనింగ్ శ్రీనివాస్ రెడ్డి నేరస్తునికి శిక్ష పడడంలో కీలక పాత్ర పోషించినట్లు ఎస్ఐ వివరించారు.

## మొగిలిపాకలో,శ్రీ అభయ ఆంజనేయ గుడి కమిటీ ఎన్నిక - ధర్మకర్తల మండలి ప్రమాణ స్వీకారం .- కాంగ్రెస్ పార్టీ సీనియర్ జిల్లా నాయకులు, మామిడి సత్తిరెడ్డి సమక్షంలో.



తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 17.యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో. శ్రీ అభయ ఆంజనేయ గుడి కమిటీ చైర్మన్గా ముద్దసాని లక్ష్మారెడ్డి నీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ధర్మకర్తలుగా ముద్దసాని జయసింహారెడ్డి, ముద్దసాని మంజుల, జడిగే వెంకన్న మొగిలి పాక పరశురాములను ధర్మకర్తలుగా ప్రమాణ స్వీకారం చేయించినారు. ముఖ్య అతిధులుగా మత్స్యగిరి గుట్ట చైర్మన్ నరేష్ రెడ్డి, దేవాదాయ శాఖ అధికారి పాల్గొన్నారు. గుడి చైర్మన్ మాట్లాడుతూ , శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయం దేవాలయము గుడిని అన్ని విధాలుగా పాలకమండలి ద్వారా గ్రామ పెద్దల ద్వారా విరాళ దాతల ద్వారా గుడికి కావలసిన సదుపాయాలు, వాటర్ సౌకర్యము, గుడి మండపము, గుడి చుట్టూ ప్రహరీ గోడ గేటు, ఏర్పాటు చేస్తామని, అన్నారు. మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ, స్థానిక ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి సహకారము, ఎంపీ సహకారము మంత్రి గారి సహకారము తీసుకుంటామని గుడికి కావలసిన మౌలిక వసతులు, అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని మాట్లాడినారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పబ్బు ఎల్లయ్య గౌడ్ మరియు మండల నాయకులు, యుగేందర్ రెడ్డి వెంకట పాపి రెడ్డి వంగాల అశోకు గౌడు, రామచంద్ర రెడ్డి రాజశేఖర్ రెడ్డి సహదేవ్ ముద్దసాని మచ్చేందర్ రెడ్డి సిద్దయ్య విశాఖ రెడ్డి అంజిరెడ్డి జక్కల ముత్యాలు గంట బిక్షం నరేందర్ చారి జైపాల్ రెడ్డి నవీన్ రెడ్డి ఆనంద చారి మొగిలి పాక పాపయ్య మొగిలిపాక స్వామి పాల్గొన్నారు.

## వేములవాడ: అదనపు భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే



వేములవాడ,జనవరి 17తెలంగాణ దినపత్రిక:వేములవాడ పట్టణంలో శ్రీ పార్వతి రాజరాజేశ్వర శివ దీక్ష సేవా సమితి ట్రస్ట్ అదనపు భవనాన్ని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పెరుగుతున్న భక్తుల సౌకర్యార్థం అదనపు భవనం నిర్మించడం చాలా సంతోషకరమైన విషయమన్నారు. శివ దీక్ష సేవాసమితి ట్రస్ట్ అదనపు భవన నిర్మాణానికి సహకరించిన దాతలకు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆశీస్సులు ఉంటాయన్నారు.

## నిజామాబాద్ పార్లమెంట్ సభ్యుడు ఎంపీ ధర్మపురి అరవింద్ కేంద్ర ఆర్థిక శాఖ మంత్రిని కలిశారు..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 17కేంద్ర ఆర్థిక శాఖామంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఈరోజు వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యాను. ఈ సందర్భంగా నిజామాబాద్ పార్లమెంటు నియోజకవర్గంలో ఇటీవలి పరిణామాలను వివరించాను. కొత్తగా ప్రారంభించబడిన జాతీయ పసుపు బోర్డు పట్ల రాష్ట్రంలో జరుగుతున్న ఆనందోత్సాహాలను వారికి వివరించాను.

## జంగ్ సైరాన్ దీక్ష కార్యక్రమంలో పాల్గొన్న శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు





రాజేంద్ర నగర్ ప్రతినిధి, జనవరి 17, తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా షాబాద్ లో నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో భాగంగా రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మండలం నుండి బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు.శంషాబాద్ మండలం పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు ఆధ్వర్యంలో రైతు వ్యతిరేక కాంగ్రెస్ సర్కారుపై జంగ్ సైరన్ కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మల్కారం %ూూజూ% చైర్మన్ బుర్కుంట సతీష్, శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రెసిడెంట్ మంచర్ల మోహన్ రావు, ఆర్ బి నగర్ కౌన్సిలర్ కొనమల్ల శ్రీనివాస్, చౌదరిగుడా సీనియర్ నాయకులు కొమ్ము గోపాల్, వివిధ గ్రామాల నుండి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులకు అందాలి

## వివరాల సేకరణ, నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలి-మంత్రి డి.సీతక్క.





నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక జనవరి 17:- శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంక్షేమ పథకాల అమలుపై ఉమ్మడి జిల్లా స్థాయి ప్రణాళిక కార్యాచరణ సమావేశంలో జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, అభిలాష అభినవ్, రాజార్షి షా, కుమార్ దీపక్, వెంకటేష్ దోత్రే, ఎమ్మెల్సీ దండే విట్టల్, శాసనసభ్యులు ఏలేటి మహేశ్వర్ రెడ్డి, వెడ్మ బొజ్జు పటేల్, రామారావ్ పటేల్, పాయల్ శంకర్, అధికారులతో సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన మంత్రికి జిల్లా కలెక్టర్ పూల మొక్కతో స్వాగతం పలికారు. అనంతరం మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. సమావేశంలో పాల్గొని మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాలను పగడ్బందీగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. సంక్షేమ పథకాలు అర్హులకే అందేలా కార్యాచరణ సిద్ధం చేయాలని సూచించారు. జనవరి 26 నుంచి ప్రారంభించనున్న పథకాలను రెవెన్యూ, పంచాయతీ రాజ్, వ్యవసాయ, సంబంధిత శాఖల అధికారులంతా సమన్వయంతో పనిచేసి, లబ్దిదారులను పకడ్బందీగా ఎంపిక చేయాలన్నారు. అర్హులైన వారందరికీ పథకాలు అందజేసే భాద్యత అధికారులదేనన్నారు. రైతుభరోసా పథకానికి సంబంధించి సాగుకు యోగ్యంకాని భూములను గుర్తించాలని ఆదేశించారు. గ్రామాల్లో గ్రామ సభలు, పట్టణాల్లో వార్డు సభలను నిర్వహించి గుర్తించిన అర్హుల వివరాల ను వెల్లడించాలన్నారు. ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని సూచించారు. అలాగే ఉమ్మడి జిల్లాలో నిరుపేదలందరికీ మెరుగైన విద్య, వైద్యం, త్రాగునీరు, విద్యుత్, రోడ్డు సౌకర్యం, తదితర వసతులు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇటీవలే నిర్మల్ ఉత్సవాలను విజయంతంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ కు, అధికారులకు మంత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో నూతన పథకాల అమలుకోసం అర్హులను గుర్తించే ప్రక్రియ ప్రారంభించామన్నారు. పథకాల అమలుపై అధికారులకు దిశా నిర్దేశం చేయడం జరిగిందని తెలిపారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా చేపడతామని, జిల్లాలో నూతన రేషన్ కార్డుల కోసం 17491 దరఖాస్తులు వచ్చాయని, సర్వే ద్వారా ఇప్పటివరకు 2924 మంది అర్హులను గుర్తించనట్లు తెలిపారు. దీనికి సంబందించి సర్వే కొనసాగుతుందని తెలి పారు. ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా పథకాల లబ్దిదారుల వివరాలు గ్రామ, వార్డు సభలను నిర్వహించి గ్రామ సభల ఆమోదంతో సమగ్ర జాబితాను సిద్దం చేస్తామని తెలిపారు. ఆ తర్వాత నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి మట్లాడుతూ, కొత్త రేషన్ కార్డుల మంజూరూ, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల వంటి పథకాలు అర్హులైన నిరుపేదలందరికీ అందేలా అధికార యంత్రాంగం చర్యలు తీసుకోవాలని కోరారు. క్షేత్ర స్థాయిలో లబ్దిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా ఉండాలన్నారు. ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మా బొజ్జు పటేల్ మాట్లాడుతూ, సంక్షేమ పథకాల అమలులో ఏజెన్సీ ప్రాంతాల నిరుపేదలకు న్యాయం జరగాలని కోరారు. క్షేత్రస్థాయి సర్వేలో నిరుపేదలను గుర్తించి వారికి పథకాలను అమలు చేయాలన్నారు. అంతకుముందు రోడ్డు భద్రత మాసోత్సవాల పోస్టర్లను మంత్రి సీతక్క, కలెక్టర్లు, అధికారులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ దండే విఠల్, ఆదిలాబాద్, మంచిర్యాల, ఆసిఫాబాద్ జిల్లాల కలెక్టర్లు రాజర్షి షా, కుమార్ దీపక్, వెంకటేష్ ధోత్రే, జిల్లా ఎస్పీ జానకి షర్మిల, నిర్మల్, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, కుష్బూ గుప్తా ( ఐటిడిఒ పిఒ), శ్యామలా దేవి, దీపక్ తివారి, శాసనసభ్యులు రామారావ్ పటేల్, పాయల శంకర్, అనిల్ జాదవ్ లు, మున్సిపల్ చైర్మెన్లు గంధ్రత్ ఈశ్వర్, మేడిపల్లి సత్యం, గ్రంథాలయ చైర్మెన్ సయ్యద్ అర్జుమంద్ అలి, మార్కెట్ కమిటీ చైర్మెన్లు ప్రజాప్రతినిధులు, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను ఆహ్వానించిన రాజన్న ఆలయ ఈఓ



వేములవాడ జనవరి 17 తెలంగాణ దినపత్రికవేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారి ఆలయంలో నాద్బ్రహ్మాలయ బ్రహ్మ సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి ఆరాధన మహోత్సవాల 72వ వార్షికోత్సవం ఈనెల 18వ తేదీ ప్రారంభం కానుంది. దీంతో సంక్రాంతి పర్వదినం నేపథ్యంలో ఆలయ ఈఓ కె. వినోద్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కి ఆహ్వాన పత్రిక, లడ్డు ప్రసాదాన్ని వారి ఇంటికి వెళ్లి అందజేశారు. అర్చకులు, వేద పండితులు వారిని ఆశీర్వదించారు.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్ట రిత్య చర్యలు తప్పవు.:ఎస్ఐ పోచయ్య



తెలంగాణ పత్రిక రేగోడు:మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టరిత్య చర్యలు తప్పవని ఎస్ఐ పోచయ్య అన్నారు. శుక్రవారం సాయంత్రం రేగోడ్ లో రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపకూడదని తెలిపారు. టూవీలర్ వాహనదారులు వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ పెట్టుకోవాలన్నారు, ఫోర్ వీలర్ వాహనదారులు కచ్చితంగా సీట్ బెల్ట్ పెట్టుకుని వాహనాలు నడపాలని ఆయన సూచించారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్ తో పాటు వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువ పత్రాలు దగ్గర ఉంచుకోవాలని తెలిపారు. మైనర్లకు వాహనాలు ఇస్తే వాహన యజమాని పై కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు.

## 99 మంది గ్రామపంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్:జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి



తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 17:జిల్లాలో 99 మంది గ్రామపంచాయతీ కార్యదర్శుల సర్వీస్ బ్రేక్ చేసిన జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మీడియాలో వస్తున్న వార్తలపై జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి వివరణ నల్గొండ జిల్లాలో సుమారు 99 మంది గ్రామపంచాయతీ కార్యదర్శులు ఎలాంటి ముందస్తు అనుమతి లేకుండా నెలల తరబడి విధులకు గైర్ హాజరు కావడం జరిగిందివీరిలో కాంట్రాక్టు, అవుట్సోర్సింగ్, రెగ్యులర్ కార్యదర్శులు ఉన్నారు.ముందస్తు అనుమతి లేకుండా దీర్ఘకాలం విధులకు గైర్హాజరైనందుకు వారిపై క్రమశిక్షణ చర్యలో భాగంగా సస్పెన్షన్ కు గురయ్యేవారు.కానీ మానవతా దృక్పథంతో వారిని సస్పెండ్ చేయకుండా సర్వీస్ బ్రేక్ తో విధులలోకి తీసుకోవడం జరిగింది.దీనివలన 99 మంది పంచాయతీ కార్యదర్శులకు మేలు జరిగిందే తప్ప, ఎలాంటి నష్టం జరగలేదని స్పష్టం చేశారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సుల పై మూడవ రోజు రవాణా శాఖ అధికారుల దాడులు.



రంగారెడ్డి జిల్లా శంషాబాద్ టోల్ ప్లాజా వద్ద జిల్లా రవాణా శాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు.నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న 12 బస్సుల పై కేసులు నమోదు చేసారు.రంగారెడ్డి జిల్లా ఉప రవాణా శాఖ అధికారి సదానందం ఆదేశాల మేరకు తెల్లవారుజామున 4 గంటల నుండి దాడులు కొనసాగాయి . ప్రయాణీకుల ప్రాణాల తో చెలగాటం ఆడుతున్న ప్రైవేటు ట్రావెల్స్ యజమానుల తీరు మార్చుకోవాలని హెచ్చరించారు.ఫైర్ సేఫ్టీ కిట్, ఫస్ట్ అయిడ్ బాక్స్ , ఎమర్జెన్సీ డోర్ బ్రేక్ హామర్ లేకుండా బస్సులను నడిపితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. డబుల్ డ్రైవర్ లేకుండా బస్సులను నడుపుతున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సులను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు.ప్రయాణీకుల తో పాటు అధిక లగేజ్ తరలిస్తున్న బస్సుల పై అధికారులు సీరియస్ గా వ్యవహరిస్తున్నారు.



## హనుమాన్ ఆలయ షెడ్డు నిర్మాణానికి రెహమాన్ ఫౌండేషన్ సాయం

**- రెహమాన్ ఫౌండేషన్ సేవలు అమూల్యమైనవి : జాటోత్ దవిత్ కుమార్, షేక్ ఖాసిం, షేక్ షేరు**

**- గ్రామస్తులకు ఇచ్చిన మాట ప్రకారం ఆలయ ప్రాంగణంలో షెడ్డు నిర్మాణం పనులు పూర్తి**



కొమురంభీమ్ ఆసిఫాబాద్ లింగాపూర్, తెలంగాణ పత్రిక : కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా, లింగాపూర్ మండల కేంద్రంలోని హనుమాన్ ఆలయ ఆవరణంలో రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ స్వచ్ఛంద సంస్థ ద్వారా 10/30%ఎ% షెడ్డు నిర్మాణం పని పూర్తి చేసి తన ఉదారతను చాటుకున్నారు. షెడ్డు నిర్మాణం పనులు పూర్తైన సందర్భంగా గురువారం రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ, గ్రామ నాయక్ రాథోడ్ కిరణ్ నాయక్, ఆడే లక్ష్మా నాయక్, జాధవ్ గణపత్ నాయక్, చేతుల మీదుగా ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. ఆలయ ఆవరణం భారీ వర్షపు నీటి తాకిడితో శిథిలం జెతుందనే విషయాన్ని రెహమాన్ ఫౌండేషన్ సేవకులు జాటోత్ దవిత్ కుమార్, షేక్ ఖాసిం ద్వారా ఫౌండేషన్ చైర్మన్ దృష్టికి తీసుకెళ్లగా లిరా. 50000/- వేల రూపాయల షెడ్డు నిర్మాణం %ఎ% భక్తుల సౌకర్యార్థం నీటి ట్యాంక్ వసతిని కల్పించి సకాలంలో పని పూర్తిచేసిప్పి తన ధాతృత్వాన్ని చాటుకున్నారు. ఆలయ ప్రాంగణంలో భక్త జనులు సేద తీరడానికి మరియు ఇతర ఆధ్యాత్మిక శుభ కార్యాలకు ఇబ్బంది కలుగుతుందని గ్రామస్తుల కోరికమేరకు సామాజిక సేవలో భాగంగా ఈ షెడ్డు నిర్మించి ఇవ్వడాన్నారు. చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ ఆలోచనలకు అనుగుణంగానే షెడ్డు నిర్మాణం పనులు కూడా శరవేగంగా జరిగాయని ఫౌండేషన్ సామాజిక సేవకులు జాటోత్ దవిత్ కుమార్, షేక్ ఖాసిం, షేక్ షేరు తెలిపారు,ఈ విషయంపై లింగాపూర్ గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ %ఎ% ఫౌండేషన్ సేవకులకు మర్యాదపూర్వకంగా శాలువతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు,ఒకే మాట – ఒకే బాట అంటూ రెహమాన్ ఫౌండేషన్ సభ్యులు తమ సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజల మధ్య ఉంటున్నారన్నారు. సామాజిక సేవకులకు మద్దతుగా నిలుస్తే మరింత ఉత్సాహంతో మరెన్ని అభివృద్ధి పనులు చేసి చూపిస్తామని రెహమాన్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ షేక్ అబ్దుల్ రెహమాన్ జిలానీ తన సందేశాన్ని తెలిపారు.

## జిల్లా అడిషనల్ కలెక్టర్ అధ్యక్షతన బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలపై అధికారులతో సమన్వయ సమావేశం..



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (తెలంగాణ పత్రిక) జనవరి 17జిల్లా అడిషనల్ కలెక్టర్ (లోకల్ బాడీస్ గంగాధర్) అధ్యక్షతన శుక్రవారం నాడు సమీకృత జిల్లా కార్యాలయంలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలపై అన్ని శాఖల జిల్లా అధికారుల తో సమన్వయ సమావేశం ఏర్పాటు చేయనైనది. ఈ సమావేశం నీ ఉద్దేశించి బేటి బచావో బేటి పడావో కార్యక్రమాలను ముఖ్యంగా ఎక్కే తండాలను ఉద్దేశించి 18 సంవత్సరాల లోపల కలిగిన కిషోర్ బాలికలను మరియు ఇంటర్మీడియట్ చదువుకుని పిల్లలు కొత్తగా పెళ్లి అయిన మహిళలు బేటి పచ్చావ బేటి పడావో గురించి వారికి అర్థమయ్యే విధంగా కార్యక్రమాలను మారుమూల ప్రాంతాల్లో కూడా విస్తరించేలాగా కార్యక్రమాలు నిర్వహించాలి చెప్పడం జరిగింది,తదుపరి ప్రతి జనవరి మాసం లో నిర్వహించే ఆపరేషన్ స్మైల్ అన్ని శాఖ ల అధికారులతో సమన్వయ సమావేశం కూడా నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశాన్ని ఉద్దేశించి జిల్లా అదనపు కలెక్టర్ (ఎల్ బి ) మాట్లాడుతూ..చిన్న వయసులో పనులలో చేరి బడికి వెళ్ళకుండా ఉన్న పిల్లలందరిని గుర్తించి బడులలో చేర్పించాలని సూచించడం జరిగింది.అన్ని శాఖ ల అధికారులు తీసుకోవాల్సిన ఏర్పడి ఆపదలో, పనులలో ఉన్న బాలలందర్నీ గుర్తించి వారి అవసరాలు గమనించి కనీస సౌకర్యాలు సమకూర్చాలని సూచించడం జరిగింది. ఈ సమావేశానికి జిల్లా బాలల సంక్షేమ సమితి చైర్మన్ శ్రీమతి బండారు జయ సభ్యులు శ్రీమతి పి. రుద్రమదేవి,శివరాజు,మల్లేశం,డిఆర్డిఏ పిడి నాగిరెడ్డి, డిప్యూటీ డిఎంహెచ్ఓ యశోద,ఉపాధి కల్పన అధికారి పిడి సాహితి,జిల్లా క్రీడల యువజన అధికారి పిడి ధనుంజయులు,జిల్లా విద్యాశాఖ అధికారి పిడి సత్యనారాయణ , జిల్లా పంచాయతీ అధికారి పిడి సునంద, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు,ఐసిడిఎస్ సిడిపిఓ శైలజ,స్వరాజ్యం,సమీరా,ఐసిడిఎస్ సూపర్వైజర్ యశోద, చైల్డ్ హెల్ప్ లైన్ జిల్లా కో –ఆర్డినేటర్ దశరథ, స్నేహ్ జిల్లా కో %–%ఆర్డినేటర్ సోమయ్య, ఆపరేషన్ స్మైల్ 3 బృందాలు,డి సి పి యూ సిబ్బంది మరియు మహిళా సాధికారత బృందం జిల్లా మహిళా కో ఆర్డినేటర్ హర్ష,జెండర్ స్పెషలిస్ట్ భార్గవి ,సుమలత,పుష్ప పాల్గొన్నారు

## రేషన్ కార్డుల సర్వే పరిశీలన జిల్లా కలెక్టర్



తెలంగాణ పత్రిక,నల్గొండ జనవరి 17:రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న నూతన రేషన్ కార్డుల జారీలో భాగంగా నిర్వహిస్తున్న సర్వే కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సర్వే బృందాలను ఆదేశించారు. శుక్రవారం ఆమె నల్గొండ జిల్లా, దేవరకొండ రెవెన్యూ డివిజన్ పరిధిలోని కొండమల్లేపల్లి ,గుమ్మడవెల్లి గ్రామపంచాయతీలలో నూతన రేషన్ కార్డుల జారీ కై నిర్వహిస్తున్న సర్వే ప్రక్రియను పరిశీలించారు.రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తుల జాబితా ఆధారంగా దరఖాస్తుదారుల ఆదాయం, ఆర్థిక పరిస్థితి, కుటుంబ వివరాలు, తదితర అన్ని విషయాలను పరిగణలోకి తీసుకొని అర్హులను రేషన్ కార్డులకు ఎంపిక చేయాలని ,జాబితాను గ్రామసభలో ఆమోదం తీసుకుని పంపించాలని ఆదేశించారు .ఎట్టి పరిస్థితులలో అనర్హులు రేషన్ కార్డులకు ఎంపిక కావద్దని ఆమె తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలన పూర్తి చేయాలని, అలాగే నెల 21 నుండి 24 వరకు నిర్వహించే గ్రామ సభలలో అర్హుల జాబితాను చదివి వినిపించి ఆమోదం తీసుకొని పంపించాలని చెప్పారు.దేవరకొండ ఆర్డిఓ వై.రమణారెడ్డి, తహసిల్దార్ ,తదితరులు జిల్లా కలెక్టర్ వెంట ఉన్నారు.

## పరీక్ష కేంద్రానికి విద్యార్థులు ఒక గంట ముందే చేరుకోవాలి

**- మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్**



దుబ్బాక ప్రతినిధి, జనవరి17(తెలంగాణ పత్రిక):దుబ్బాక, మిరుదొడ్డి మండలం లలో శనివారం జవహర్‌నవోదయ విద్యాలయ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు, పరీక్ష కేంద్రానికి ఒక గంట ముందే చేరుకోవాలి అని శ్రవారం దుబ్బాక మండల విద్యాధికారి జోగు ప్రభుదాస్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 5వ తరగతి చదువుతున్న విద్యార్థులు 6వ తరగతిలో ప్రవేశం కొరకు శనివారం దుబ్బాక మండల కేంద్రంలో ఉన్న వివేకానంద విద్యాలయంలో 144 మంది విద్యార్థులు, మిరుదొడ్డి మండల కేంద్రంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 134 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారని, ఉదయం 11:30 నుంచి మధ్యాహ్నం 1:30 వరకు ఆయన తెలిపారు.పరీక్ష ప్రశాంత నిర్వహణకు పోలీసు బందోబస్తు, వైద్య సదుపాయము, త్రాగునీరు, కరెంటు, ఫ్యాన్లు, మూత్రశాలలు, సౌకర్యాలను కల్పించామని అన్నారు.విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ప్రశాంతమైన వాతావరణంలో పరీక్షను రాయాలన్నారు.

## సంస్కృతి సంప్రదాయాలతో పాటు పర్యావరణాన్ని కాపాడుకుందాం - కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి.




హైదరాబాద్ జనవరి 17,తెలంగాణ పత్రిక : కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ మరియు సిసిఆర్టి/డిఆర్సి లు సంయుక్తంగా నిర్వహిస్తున్న మూడు రోజుల జాతీయ విద్యా సదస్సు ఎర్త్ అండ్ కల్చర్ భూమి మరియు సంస్కృతి అనే అంశం మీద రెండవ రోజు కార్యక్రమం ఈరోజు శ్రీమతి లీలా లక్ష్మారెడ్డి అధ్యక్షతన జరిగింది. అధ్యక్షురాలు మాట్లాడుతూ ఈరోజుల్లో రెక్కెస్ట్ పర్యావరణ పరిరక్షణ మానవత విలువలు చాలా అవసరమని, సమాజము, దేశము, ప్రపంచము శాంతియుతంగా ఉండాలంటే ఉపాధ్యాయులు, విద్యార్థులు సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని సూచించారు. ఎర్త్ కు సంబంధించి ఫారెస్ట్ వాక్ వ్యాల్యూ వాచ్ యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం కార్యక్రమాలు ఎన్విరాన్మెంట్ సైంటిస్ట్ డాక్టర్ సాయి భాస్కర్ రెడ్డి డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి నిర్వహించారు. తెలంగాణ సంస్కృతిలో భాగంగా పేరిణి నృత్యం అలరించిన రాజేష్ , లాస్య నృత్యం పెరుమండ్ల వేణుగోపాల్ నాట్యాచార్యులు బోనాల పండుగ మరియు నృత్యము కత్తి స్వరూప రాణి గార్ల బృందము చేత నిర్వహించబడినది. సిజిఆర్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ కే లక్ష్మారెడ్డి మరియు కార్యక్రమ నిర్వాహకులు సిసిఆర్టి డిఆర్సీల గన్నారం ప్రభాకర్ పంజా రాజమల్లు వెంకటేశ్వరరావు నాగరాజు లు సిజిఆర్ కార్యాలయ సిబ్బంది అనుదీప్, నగేష్ లు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఉద్యమకారుల పాదయాత్రను విజయవంతం చేయాలి

కేసముద్రం (ప్రతినిధి, జనవరి 17( తెలంగాణ పత్రిక)ఈ నెల 19 వ తేదీన అనంతరం దేవస్థానం నుండి మహబూబాబాద్ అమరవీరుల స్మారక స్థూపం వరకు తెలంగాణ ఉద్యమకారుల పాదయాత్ర ఉంటుందని, ఉద్యమకారులందరు పాల్గొని విజయవంతం చేయాలని ఉద్యమకారుల ఫోరం కేసముద్రం మండల అధ్యక్షులు చాగంటి కిషన్ మనవి చేశారు. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమకారుల పాదయాత్ర మరియు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర సాధనకై పోరాడిన ఉద్యమకారులు పెద్ద ఎత్తున కదలి వచ్చి పాదయాత్రను ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. గత ఎన్నికలలో తెలంగాణ ఉద్యమకారులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీలను వెంటనే నెరవేర్చాలని, ప్రతి ఉద్యమకారున్ని గుర్తించి ప్రస్తుతం ఇస్తున్న ఇందిరమ్మ ఇండ్లలో మరియు ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ప్రతి పథకంలో ఉద్యమకారులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, నెలకు 25 వేల ఫించన్, నివాస స్థలం ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం మండల కార్య నిర్వాహక అధ్యక్షులు మాంకాల కట్టమల్లు, ప్రధాన కార్యదర్శి షేక్ ఖాదర్, కోశాధికారి దామరకొండ ప్రవీణ్ కుమార్ గౌరవ సలహాదారులు గుగులోతు దస్రు నాయక్, గుంజపొడుగు కొమ్మన్న, మోడెం రవీందర్ గౌడ్, భట్టు శ్రీను, ఎస్.అశోక్ స్టాలిన్ ఉపాధ్యక్షులు కొలిపాక వెంకన్న, గంధసిరి సోమన్న, మోడెం వెంకటేశ్వర్లు, మండ భాస్కర్, కార్యదర్శులు దండు శ్రీనివాస్, చందా గోపి, శివారపు శ్రీధర్, తరాల సంపత్, కూన భద్రాద్రి పాల్గొన్నారు.

## గూడూరు నెక్కొండ రోడ్డు మరమ్మత్తు చేపట్టాలి



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 17. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా ఆర్ అండ్ బి ఉపకార్య నిర్వాహక అధికారిని, తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం ఉపాధ్యక్షులు కందికె సుమన్ కలిసి, గూడూరు నుండి నెక్కొండ వరకు గల, 20 కిలో మీటర్ లా రహదారిలో ప్రతిరోజు వాహనాలకు యాక్సిడెంట్లు జరుగుతున్నాయి. ప్రయాణికులు ప్రయాణించే సమయంలో ప్రాణాన్ని గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణాలు చేస్తున్నారు. ఈ ఆర్ అండ్ బి. రహదారిలో రోడ్డు గుంతల మయమైంది. తక్షణమే మరమ్మత్తులు చేయించాలని, దట్టమైన పొదలను తొలగించాలని, మూలమలుపుల వద్ద సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువ సంఘం మండల కార్యదర్శి హెచ్. శ్రీను పాల్గొన్నారు.

## వినాయక్ నగర్‌లోని రిలయన్స్ మాల్‌లో ఈరోజు అవగాహన కార్యక్రమం..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 17 ఏసీపీ నారాయణ సర్, ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఎస్ఐ చంద్రమోహన్, సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహించారు 50 మంది రిలయన్స్ సిబ్బంది పాల్గొన్నారు. అంశం – ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవ్, రాంగ్ సైడ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్ మొదలైనవి...

## ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 17:డ్రంకెన్ డ్రైవ్ లో పట్టుబడిన 5 గురు వ్యక్తులకు జైలు శిక్షా మరియు 19 మందికి జరిమానా ఈ రోజు తేదీ 17.01.2025 నాడు మద్యం తాగి వాహనాలు నడిపినటువంటి 24 మందికి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి.ప్రసాద్ సార్ కౌన్సిలింగ్ నిర్వహించిన అనంతరం సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ నూర్ జాన్ మేడం ముందర హాజరుపరచగా 19 మందికి రూపాయలు జరిమా 43500 /- జరిమానా విధించి, 1. గేనే సునీల్ తండ్రి శ్రావణ్ నివాసము గాజులపేట్ అను వ్యక్తికి ఒకరోజు జైలు శిక్ష 2. కాదా సి వినోద్ తండ్రి మల్లయ్య నివాసము ఎల్లమ్మ గుట్ట 3. బి ప్రవీణ్ తండ్రి కాంతయ్య నివాసము దుబ్బ 4. రామ్ రెడ్డి తండ్రి రాజయ్య నివాసం గంగస్థాన్ 5) గోలి కార్ దినేష్ తండ్రి హరిలాల్ నివాసము నాగారం అను వ్యక్తులకు రెండు రోజుల జైలు శిక్ష విధించడం అయినది. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

## రైతులకు పట్టాలు పంపిణీ చేయాలని వినతి పత్రం అందజేత

పోతంగల్ తెలంగాణ పత్రిక జనవరి 17: చేతన్ నగర్ గ్రామ రైతులు మండలంలోని తాహసిల్దార్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ భూముల పట్టాలు అందజేయాలని చేత నగర్ గ్రామ రైతులు తహసిల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. గతంలో 2008 లో ప్రభుత్వం 90 మంది వ్యవసాయ భూములు లేని రైతులను గుర్తించి ప్రతి ఒక్కరికి 17 గుంటల భూమిని పంపిణీ చేశారు. సుమారు 50 మందికి పట్టాలను అందజేశారని మిగతా వారికి అందజేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న రైతు భరోసా రైతుబంధు పథకాలను భూమి పై రుణాలు వంటివి నోచుకోలేక పోతున్నమన్నారు . ప్రభుత్వం తరుపున పట్టాలు పంపిణీ చేయని రైతులను గుర్తించి వెంటనే గు పట్టాలు అందజేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకుడు మక్కయ్య, సునీల్, సాయిలు గంగుబాయి, కవిత, నాగులు రైతులు తదితరులు ఉన్నారు.



## గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి...
## ఎస్ పి నేతృత్వంలో మెగా మెడికల్ క్యాంపు పోస్టర్ ఆవిష్కరణ



మహబూబాబాద్ (ప్రతినిధి, జనవరి 17( తెలంగాణ పత్రిక)మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐ.పి.ఎస్ నేతృత్వంలో ఈ నెల 19వ తేదీ ఉదయం 9:00 లకు గంగారం మండలం బాలికల ఆశ్రమ పాఠశాల నందు గిరిజన ప్రాంతాల ప్రజలకు అత్యుత్తమ మెరుగైన వైద్య సేవలు అందించటకై నిర్వహించనున్న మెగా మెడికల్ క్యాంప్ సంబంధిచిన పోస్టర్‌ను శుక్రవారం మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యా లయంలో ఎస్పీ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ...19.01.2025. ఆదివారం రోజున గంగారం మండలంలోని గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలయందు మెగా మెడికల్ క్యాంప్ ఏర్పర్చి అనుభవగ్యులైన గుండె, కంటి, చెవి ముక్కు చర్మ మరియు వైద్యనిపుణులచే వైద్యం మరియు మందులు అందించడం జరిగితుంది అన్నారు. గంగారం, కొత్తగూడ, గూడూరు మరియు పరిసర ప్రాంత ప్రజలందరు సద్వినియోగం చేసుకోగలరు అని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ డీఎస్పీ తిరుపతి, గూడూరు సీఐ బాబురావు, టౌన్ సీఐ దేవేందర్, రూరల్ సీఐ సర్వయ్య, బయ్యారం సీఐ రవి, మరిపెడ సీఐ రాజకుమార్ అధికారులు పాల్గొన్నారు.

## సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం లొ పాల్గొన్న ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు



రాజేంద్రనగర్, జనవరి 17, తెలంగాణ పత్రిక.. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు . ఈ సమావేశానికి కొత్తగూడెం శాసనసభ సభ్యుడు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనం నేని సాంబశివరావు పాల్గొన్నారు.సభలో పార్టీ కార్యకలాపాలు, గ్రామీణ సమస్యలు, ప్రజా ఉద్యమాలు, ప్రభుత్వ విధానాలపై చర్చ జరిగింది. ఈ సమావేశంలో సాంబశివరావు మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం సాధించడమే మన లక్ష్యమని, పార్టీ నేతలు, కార్యకర్తలు నిరంతరం ప్రజల సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయం సాధించడంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు అభిమానులు కీలక పాత్ర పోషించారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## విలేఖరి అశోక్ ను పరామర్శించిన మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతిరెడ్డి



చిగురుమామిడి,జనవరి17 (తెలంగాణ పత్రిక):కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల తెలంగాణ పత్రిక విలేఖరి ఎనగందుల అశోక్ తండ్రి మల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబ సభ్యులను హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా మల్లయ్య మృతికి గల కారణాలను వారి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకుని వారిని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ శ్రీమూర్తి రమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు పూదరి వేణుగోపాల్ గౌడ్,చిగురుమామిడి మండల విలేకరులు రమేష్,శ్రీనివాస్ లు ఉన్నారు.

## వాహనదారులు హెల్మెంట్ తప్పు క ధరించాలి
### హుజూర్ నగర్ ఎస్ ఐ ముత్తయ్య



నర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 17:వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని హుజూర్ నగర్ ఎస్ఐ ముత్తయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలోని ఇందిరా సెంటర్లో ద్విచక్ర వాహనదారులకు రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కల్పించారు. వాహనదారులు విధిగా నిబంధనలు పాటించాలని లేనిచో జరిమానాలు విధిస్తామన్నారు. వాహనదారులు ప్రయాణంలో హెల్మెట్ ధరించడంతో ప్రాణాపాయం నుంచి బయటప డవ్వని వివరించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## రైతుభరోసా బృందాలు సర్వే తహశీల్దార్ కాంబ్లే గంగాధర్

కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 17.మండలంలోని పలు గ్రామాల్లో గురువారం నుండి రైతు భరోసా బృందాలు సర్వే నిర్వహిస్తున్నాయి. ఈ సర్వేను కోటగిరి తహసీల్దార్ గంగాధర్ పరిశీలించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ... సాగుచేస్తున్న ప్రతి ఎకరానికి రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం సాగులో లేని భూమి నిర్ధారణ కొరకు రైతుభరోసా టీమ్‌లని ఏర్పాటు చేసిందని తెలిపారు. కోటగిరి మండలంలో ఆర్ఐ సయ్యద్ హుసేన్, డిటీ శ్రీనివాస్‌లతో రెండు బృందాలను ఏర్పాటు చేసి ఒక్కో టీమ్ రోజుకు రెండు గ్రామాల్లో సాగులేని భూములు సర్వే చేస్తుందని చెప్పారు. గురువారం నాడు గన్నారం,బర్ధీపూర్,లింగాపూర్,యాద్గార్‌పూర్,వల్లభాపూర్ గ్రామాల్లో సర్వే పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ భూముల్లో నాలా కన్వర్షన్ చేయకుండా ఇండ్లు కట్టుకున్న భూములు, లే అవుట్‌లు చేసి ప్లాట్లు చేసిన భూములను, ఇతర కారణాలతో సాగులో లేని భూములను పరిశీలించి నమోదు చేసుకుంటున్నట్లు తెలిపారు.సాగులో లేని రెవెన్యూ భూములను గుర్తించి కలెక్టర్ ద్వారా ప్రభుత్వానికి నివేదిక ఇస్తామని చెప్పారు. కేవలం సాగులో ఉన్న భూములకే రైతు భరోసా ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమౌతున్నట్లు ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో ఏఈవోలు గౌస్,సందీప్, రికార్డ్ అసిస్టెంట్ హైమద్,భీమ్‌రావు ,శ్రీధర్,నవీన్,గోపి,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# జర్నలిస్టు ల సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమిస్తాం
## సూర్యాపేట జిల్లా కేంద్రంలో పక్కా జర్నలిస్టు భవన్ ఏర్పాటు చేయాలి



సూర్యాపేట జిల్లా తెలంగాణ పత్రిక జనవరి 17:
టిఎస్ జెఎ ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి దీక్షకు మద్దతు ఇచ్చి మాట్లాడిన పలువురు సీనియర్ పాత్రికేయులు జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించే వరకు తాము ఉద్యమాలను విడతలవారిగా కొనసాగిస్తామని పోరాటాల పురిటిగడ్డ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జర్నలిస్టు భవనం ఏర్పాటు ప్రక్రియ వెంటనే చేపట్టాలని, సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన పలువురు సీనియర్ జర్నలిస్టు లు తెలిపారు.
తెలంగాణ స్టేట్ జర్నలిస్టు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక వాణిజ్య భవన్ సెంటర్ లో నిర్వహించిన శాంతిదీక్ష కార్యక్రమానికి మద్దతు ఇచ్చి సంఘీభావం ప్రకటించిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు లో జర్నలిస్టులు కీలక పాత్ర పోషించిన సంగతి పాలకులు మరచిపోవద్దని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు ఉ చితంగా సేవ చేస్తున్న జర్నలిస్టు లను విస్మరించి పాలకులు మాత్రం లబ్ది పొందుతున్నారని అన్నారు. జర్నలిస్టు లకు కనీస వేతనాలు, కొత్త వారికి అక్రిడేషన్ లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టులు అందరికి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఇంటి స్థలాలు ఇచ్చి, పక్కా ఇల్లు నిర్మాణం చేపట్టి ఇవ్వాలని తెలిపారు. జర్నలిస్టు భవనాలు లేకపోవడం వలన ప్రస్తుతం జర్నలిస్టులు రోడ్ల మీద గడిపే దయనీయమైన పరిస్థితి దాపురించిందని అన్నారు. అన్ని ప్రైవేటు ఆసుపత్రులలో చెల్లుబాటు అయ్యే విధంగా జర్నలిస్టులకు హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా తాము ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. యూనియన్ లకు అతీతంగా జర్నలిస్టుల సమస్యలపై రాష్ట్ర వ్యాప్తంగా పోరాటం చేపడతామని అన్నారు. తమ పిలుపును అందుకుని యూనియన్ లకు అతీతంగా వచ్చి శాంతి దీక్షకు మద్దతు ఇచ్చిన జర్నలిస్టులు అందరికి అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కందుకూరి యాదగిరి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు గుండా శ్రీనివాస్ గుప్త, బంటు కృష్ణ, బూపతి రాములు, వేణుమాధవ్,పి. సైదిరెడ్డి, తొలిదశ ఉద్యమకారులు బొమ్మిడి లక్ష్మినారాయణ,బచ్చు పురుషో త్తం, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, కొండా శ్రీనివాస్, మల్లికార్జున్, పల్లె మణిబాబు, కొండ్లె క్రిష్ణయ్య, జలగం మల్లేష్,గట్టు అశోక్, క్యాన్సూస్ రిపోర్టర్ శ్రీనివాస్, ఉయ్యాల నర్సయ్య, మామిడి రవి దేవరగట్ల సతీష్, మామిడి శ్రవణ్, జహీర్, వాసా చంద్రశేఖర్, సోమా సుమన్,పాషా, పడిసిరి వెంకట్, వల్లాస్ శంకర్, అహ్మద్ లతో పాటు అసోసియేషన్ రాష్ట్ర నాయకులు మహ్మద్ గౌసుద్దిన్, దుర్గం బాలు, చిరంజీవి, వెంకట్, సాయి కృష్ణ , మధుసూధన్ , శ్రీకాంత్, పాల్గొన్నారు

## పోలీసు సీజ్ చేసిన 483 కేజీల
# గంజాయి బూడిద చేశాం

- జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో ప్రభుత్వ, కోర్టు ఉత్తర్వుల ప్రకారం నిర్వీర్యం
- పర్యావరణ రక్షణ, ప్రజా ఆరోగ్యానికి హాని కలగకుండా జాగ్రత్తలు తీసుకున్నాం
- నాగర్జున సిమెంట్ ఫ్యాక్టరీ నందు గల కిల్లన్ అనే అత్యాధునిక సాధనంతో బూడిద చేశాం
- సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్, ఎస్పి సూర్యాపేట



తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 17:44 కేసుల్లో స్వాధీనం చేసుకున్న 1 కోటి 20 లక్షల విలువగల 483 కేజీ గంజాయిని ప్రభుత్వ, కోర్టు ఉత్తర్వుల మేరకు జిల్లా ఎస్పీ సన్ ప్రీత్ సింగ్ ఆదేశాల మేరకు జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో నాగర్జున సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం సిబ్బంది సహాయంతో ప్రభుత్వ సాక్షుల సమక్షంలో ఫ్యాక్టరీకి చెందిన 1000 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత కలిగిన కిల్లన్ అనే అత్యాధునిక సాధనంతో గంజాయిని నిర్వీర్యం చేసి బూడిద చేయడం జరిగినది అని డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ తెలిపినారు. ఈ ప్రక్రియకు పూర్తిస్థాయి భద్రత, రక్షణ చర్యలు తీసుకుని నిభందనలు పాటిస్తూ పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హానికలగకుండ జాగ్రత్తలు తీసుకోవడం జరిగినది అని అన్నారు. అత్యంత భద్రత గల ప్రదేశం అయినందున ఇతరులను అనుమతించలేదు అన్నారు. ప్రజల ఆరోగ్యానికి, సామాజిక భద్రతకు భంగం కలగవద్దు అనే ఉద్దేశ్యంతో నిర్వీర్యం చేశామని తెలిపినారు. ఈ గంజాయిని జిల్లా లో గత సంవత్సర కాలంలో 15 పోలీస్ స్టేషన్ ల పరిధిలో 44 కేసుల్లో సీజ్ చేశామని తెలిపినారు.డ్రగ్స్ నివారణ అందరి సామాజిక బాధ్యత. డ్రగ్స్, గంజాయి వినియోగించడం వల్ల యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారు. డ్రగ్స్ రవాణా, వినియోగం నేరం అని ఎస్పి అన్నారు. గంజాయి నివారణ లో జిల్లా పోలీసు కృషి చేస్తుంది అన్నారు. డ్రగ్స్ అమ్మకం, రవాణా, వినియోగంకు సంభందించి పోలీసులకు, డయల్ 100 కు సమాచారం ఇవ్వాలి అన్నారు. డగ్స్, గంజాయి వియోగించే వారిని, వ్యాపారం చేసే వారిని గుర్తించి కౌన్సిలింగ్ ఇస్తున్నామని తెలిపినారు. తల్లిదండ్రులు పిల్లల అలవాట్లను గమనిస్తూ చెడు వ్యసనాలకు లోనవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ చైర్మన్ జిల్లా ఎస్పి సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ అధనపు ఎస్పి నాగేశ్వరరావు కమిటీ సభ్యులు సూర్యాపేట డివిజన్ డి.ఎస్.పి రవి, కోదాడ డివిజన్ డి.ఎస్.పి శ్రీధర్ రెడ్డి, మరియు డిసిఆర్బి డి.ఎస్.పి మట్టయ్య, హుజూర్నగర్ సీఐ చరమంద రాజు, ఎస్సై యాకూబ్, పంచులు పంచాయితీ సెక్రెటరీ లు ఎస్.కె సలీం, మామిడి స్వామి, నాగార్జున ఫ్యాక్టరీ సిబ్బంది పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో సర్వేతీరు పరిశీలించిన కలెక్టర్



సిద్దిపేట జిల్లా (ప్రతినిధి, జనవరి 17 (తెలంగాణ పత్రిక): జిల్లాలోని చిన్నకోడూరు మండలం రామునిపట్ల, నారాయణ రావు పేట మండలం గుర్రాలగొంది గ్రామాలలో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లపై జరుగున్న ఫీల్డ్ వెరిఫికేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి శుక్రవారం క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఫీల్డ్ లో జరుగుతున్న సర్వే వివరాలను ఫీల్డ్ లో సిబ్బందికి ఎదురవుతున్న సమస్యలను గూర్చి ఆరా తీశారు. సర్వేను ఉద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూరైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల ఫీల్డ్ వెరిఫికేషన్, డ్రాఫ్ట్ వివరాలను తయారు చేసుకునే ప్రక్రియ ఈ నెల 16 నుండి 20వరకు పూర్తి చేస్తాం. 21నుండి 24వరకు జిల్లా వ్యాప్తంగా గ్రామసభలు, మున్సిపాలిటీలో వార్డు సభలు ఏర్పాటు చేసి ఈ ఫీల్డ్ వెరిఫికేషన్ డ్రాఫ్ట్ లిస్ట్ గూర్చి అందరి సమక్షంలో కుప్తంగా చర్చించిన తర్వాత పథకాలకు అసలైన లబ్దిదారులు ఎవరెవరు వారి యొక్క అర్హతలు ఎంటి అనే విషయాలను గూర్చి ఒక నివేదిక తయారుచేసి రాష్ట్ర స్థాయికి బదిలి చేస్తామని తెలిపారు. అలాగే ఈనెల 21నుండి 25వరకు ఫీల్డ్ వెరిఫికేషన్ లో చేసిన డేటా మొత్తం కంప్యూటరీకరణ కూడా చేయడం జరుగుతుంది. 26తేదిన అందరి సమక్షంలో లబ్దిదారులకు పత్రాల పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అర్హులైన ఏ ఒక్కరి పేరు కూడా మిస్ కాకుండా జిల్లా అధికారులు, సూపర్వైజరి ఆదికారులు క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు సర్వే వివరాలను తెలుసుకుంటు అసలైన లబ్దిదారులకే ప్రభుత్వ పథకాలు అందేలా అధికార యంత్రాంగం పని చేస్తుందని తెలిపారు. కలెక్టర్ వెంట ఆర్డిఓ సదానందం, ఆయా మండల ఎంపిడిఓలు, ప్రత్యేక అధికారులు సిబ్బంది తదితరులు హాజరయ్యారు.

## బస్తీ దవఖాన స్టాఫ్ నర్స్ గా బాధ్యతలు స్వీకరించిన గుండు సునీత



సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 17 సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు మగ్దుంనగర్ బస్తీ దవఖాన నందు నర్సింగ్ ఆఫీసర్ లేక పేషెంట్లు ఇబ్బందిపడుతు ఉండటంతో పౌరసరఫరాల మరియు నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి ని రిక్వెస్ట్ చేయగా మంత్రి ఆదేశాల మేరకు గుండు సునీత ని స్టాఫ్ నర్స్ గా బస్తీ దవఖాన నందు నియమించటం జరిగినది. శుక్రవారం ఆమె నర్సింగ్ ఆఫీసర్ గా బాధ్యతలు తీసుకోవడం జరిగింది బస్తీ దవఖాన మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అష్రఫ్ 12వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వెలిదండ వీరారెడ్డి గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపు దాసు కృష్ణ గౌడ్ మైనారిటీ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ సైదా అటెండర్ సురేష్ పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో వీరా రెడ్డి మాట్లాడుతూ మద్దుగ్ నగర్ మరియు ఎర్రగట్టు ప్రజలకు వైద్యం మరింత అందుబాటులోకి వచ్చిందని ఈ యొక్క అవకాశాన్ని మగ్దుంనగర్ పరిసర ప్రాంతాల ప్రజలు వినియోగించుకోవాలని తెలియజేశారు మంత్రి నలమాద ఉత్తంకుమార్ రెడ్డి కి బస్తీ దవఖాన అభివృద్ధిలో తోడ్పాటు ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేశారు.

## విమార్ట్ లో నిర్వాహకులు లక్కీడ్రా ఏర్పాటు చేయడం అభినందనీయం
### మున్సిపల్ చైర్మన్ఎన్సీ రాజమౌళి గుప్త



గజ్వేల్ నియోజకవర్గం (ప్రతినిధి, జనవరి 17, (తెలంగాణ పత్రిక): సంక్రాంతి పండగ సందర్భంగా గజ్వేల్ పట్టణ పరిసర ప్రాంత ప్రజల సౌకర్యార్థం కోసం విమార్ట్ లో నిర్వాహకులు లక్కీడ్రా ఏర్పాటు చేయడం అభినందనీయమని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి గుప్తా పేర్కొన్నారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా విమార్ట్ నిర్వాహకులు ప్రజల ఆదరాభిమానాలను చూరగొనే అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. సంక్రాంతి పండగ సందర్భంగా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని విమార్ట్ లో లక్కీ డ్రా కార్యక్రమాన్ని నిర్వాహకులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్సీ రాజమౌళి గుప్తా శుక్రవారం హాజరై లక్కీడ్రా ద్వారా మూడు చిట్టీలను తీశారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదటి బహుమతిగా కరుణాకర్ రెడ్డికి సాంసంగ్ ఫ్రిడ్జ్, రెండవ బహుమతిగా అయిల మాధవ వేణుకు మైక్రో ఓవెన్, మూడవ బహుమతిగా వర్దల్ కు చెందిన సరితకు టిఫిన్ క్యారేజ్ రావడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ గజ్వేల్ ప్రాంతంలో ప్రజలకు అందుబాటు ధరలో అన్ని రకాల వస్తువులు తక్కువ ధరకు అందిస్తూ నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలను కల్పిస్తున్న విమార్ట్ యజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. ప్రతి పండుగ సందర్భంగా ఇలాంటి పథకాన్ని వినియోగదారులకు అందుబాటులోకి తెస్తే అటు వినియోగదారులకు ఇటు విమార్ట్ యాజమాన్యానికి పేర్కొన్నారు.

# లక్ష డబ్బులు వేల గొంతుకల సన్నాహక సమావేశానికి విచ్చేసిన మన్య శ్రీ మందకృష్ణ మాదిగ

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు ఘన స్వాగతం పలికారు



కొత్తగూడెం ఆర్ సి జనవరి 17 (తెలంగాణ పత్రిక ) భద్రాద్రి కొత్తగూడెం పాలవంచ మండలం కేంద్రంలోని,లారీ అసోసియేషన్ బిల్డింగ్ లో లక్ష డబ్బులు వెయ్యి గొంతు గల సన్నాహాగా సమావేశానికి విచ్చేసిన శ్రీ మందకృష్ణ మాది గా కి స్వాగతం పలికిన జిల్లా ప్రజలు. ఫిబ్రవరి 7 తారీఖున హైదరాబాదు నడిబొడ్డున లక్ష డబ్బులు వేల గొంతుకల నినాదంతో ఏ బి సి డి వర్గీకరణ సాధనకై మరో ఉద్యమానికి శ్రీకారం చుట్టిన. మందా కృష్ణ మాదిగ కి స్వాగతం పలికేందుకు,అన్ని రాష్ట్రాల నుంచి స్వాగతం పలికేందుకు,అన్ని రాష్ట్రాల నుంచి స్వాగతం పలికేందుకు అన్ని రాష్ట్రాల నుంచి జనాల్ని మమేకం చేసేందుకు, ఇవాళ భద్రాద్రి కొత్తగూడెం పాల్వంచలో వేలాది మందిగా తరలివచ్చినారు, ఈ సభను ఉద్దేశించి కృష్ణ మాదిగ మాట్లాడుతూ, ఏబీసీడీ వర్గీకరణ చేస్తే మాలలకు జరిగే నష్టాన్ని వారు తెలియపరచాలని, ఒక మాదిగ జాతి లబ్ధి పొందుతుందా లేకపోతే 58 కులాలు లబ్ధి పొందుతాయని అని కృష్ణ మాదిగ అభిప్రాయపడ్డారు,ఏ రోజు కూడా కృష్ణ మాది గా ఒక మాదిగ జాతి గురించి కాదు సబ్బండ వర్గాల గురించి కూడా పోరాటం చేస్తున్నారు,అదే ఒక మాదిగ జాతి గురించి పోరాటం చేస్తే ఏనా డో వర్గీకరణ పాలాలు పొందేవాళ్ళు కానీ ఆనాడు కానీ ఈనాడు కానీ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వర్గాలను కలుపుకొని,ఎస్సీ వర్గీకరణ సాధించుకోవడానికి పెరుగని పోరాటం చేస్తున్నాము,ఆ పోరాట ఫలితంగానే లక్ష డబ్బులు వేల గొంతుకుల నినాదంతో రేవంత్ రెడ్డి దిగివచ్చే విధంగా కార్యచరణ రూపొందించారు,కానీ ఇవాళ రాష్ట్రంలో మాల సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలు అడ్డుపడటం చాలా బాధాకరం,ఈ రాష్ట్రంలో మూడు పదవులు పొందుతున్న ఒక్క వివేక కుటుంబంలోని మూడు పదవులు పొందుతున్నారు,అలాంటి కుటుంబం ఇయాల రోడ్డు ఎక్కి అడ్డుపడటం చాలా విచారకరం, ఈ తెలంగాణ రాష్ట్రాల్లో ఈ మాల సోదరులకు తగు బుద్ధి చెప్పే విధంగా ఎమ్మార్పీఎస్ పని చేస్తుందని,ఈ సభ ముఖంగా తెలియజేస్తున్నాము,మా మిత్రులైన వంటి మాల సోదరులకు నేను ఒకటే అడుగుతున్నాను ఎస్సీ వర్గీకరణ అయితే మీకు నష్టమేంది అని రండి బహిరంగ చర్చకు రండి మాట్లాడుకుందాం అన్నదమ్ములుగా ఉందాం కానీ ఇలా అడ్డుపడటం మంచిది కాదు,రేపు జరగబోయే లక్ష డబ్బులు వెయ్యి వేల గొంతుకల కార్యక్రమం చూసే మీకే అర్థమవుతుంది,ఇకనైనా మీరు దిగివచ్చి వర్గీకరణ సహకరించాలని కోరుకుంటున్నారు, ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ గౌరవ అధ్యక్షులు కొత్తపెల్లి సోమయ్య మాదిగ,మరియు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి జిల్లా కన్వీనర్ నల్లగట్ల వెంకన్న మాదిగ, ఎమ్మార్పీఏ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల శీను మాదిగ, చెంగల గురునాథం మాదిగ,దాసరి సారధి మాదిగ, పుల్లూరు కుమార్ మాదిగ, మొగిలి మాదిగ కొప్పుల రమేష్ మాదిగ డప్పు కళాకారుడు డప్పు కుమారు మాదిగ,సిద్ధులు హుస్సేన్ మాదిగ,సిద్ధల రవి మాదిగ,తదితరులు పాల్గొని ఈ ఒక సభను విజయవంతం చేసినారు.

# మహా పాదయాత్ర వాల్ పోస్టర్లు ఆవిష్కరణ



**పోతంగల్ తెలంగాణ పత్రిక జనవరి 17**. పోతంగల్ మండలంలోని సుంకిని గ్రామంలో సద్గురు సిద్ధి లింగప్ప మహారాజ్ ఆధ్వర్యంలో సుంకిని నుండి కొలనుపాక వరకు చేపడుతున్న మహా పాదయాత్ర వాల్ పోస్టులను ఆవిష్కరించారు ఈ కార్యక్రమం సందర్భంగా సిద్ధి లింగప్ప మహారాజ్ మాట్లాడుతూ...
మార్చ్ నెల 3వ తేది నుండి 12 వరకు పాదయాత్ర చేయడం జరుగుతుందన్నారు. ఈ మహా పాదయాత్రకు చుట్టుపక్క గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మాధవరావు నాగేష్ పటేల్ నాగనాథ్ సంపత్ హనుమంతు గంగాధర్ వీరేశం నాగభూషణం రాజు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నేరెళ్ల ,పెద్ద లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ



**తంగళ్ళపల్లి, జనవరి 17,(తెలంగాణ పత్రిక)** రాజన్న సిరిసిల్ల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత నేరెళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును, పెద్ద లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ ఆకస్మిక తనిఖీ హాజరు పట్టికను పరిశీలించి సకాలంలో విధులను నిర్వర్తించాలని ఈ సందర్భంగా వైద్యాధికారులకు సూచించినారు. కేంద్ర ఆరోగ్య పథకాలను సమీక్షించి సకాలంలో లక్ష్యాలు సాధించాలని దిశా నిర్దేశం చేసినారు. నూతనంగా ప్రారంభించబడిన పెద్ద లింగాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను తనిఖీ చేసి ఆరోగ్య సేవల , ఆరోగ్య కార్యక్రమాలపై సమీక్షించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శరణ్య, డాక్టర్ ప్రేమ్ కుమార్, రమణ ప్రసాద్, రాజ్ కుమార్ పాల్గొన్నారు.

# జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబలైజేషన్ కార్యక్రమం ప్రారంభం

### పోలీస్ శాఖలో విధులను నిర్వర్తించే ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వాన్ని కలిగి ఉండాలి డిఎస్పీ రెహామాన్.





భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి జనవరి 17 (తెలంగాణ పత్రిక):కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని హేమచంద్రాపురం నందు గల జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో జిల్లా ఏఆర్ సిబ్బందికి మొబైలైజేషన్ పరేడ్ కార్యక్రమం ప్రారంభమయ్యింది.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ పాల్గొన్నారు.ఈ రోజు నుండి 15 రోజుల పాటు జరిగే
ఈ మొబలైజెషన్ కార్యక్రమంలో పోలీసు శాఖలో కాలానుగుణంగా అనుసరిస్తున్న శిక్షణను ఏఆర్ సిబ్బందికి అందించనున్నారు.పోలీసు శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ మానసికంగా,శారీరకంగా దృఢత్వం కలిగి ఉన్నప్పుడే బాధ్యతాయతమైన విధులను క్రమశిక్షణతో నిర్వర్తించగలుగుతారని డిఎస్పీ రెహమాన్ ఈ సందర్బంగా అన్నారు.పోలీస్ శాఖలో క్రమశిక్షణ అనేది చాలా కీలకమని అందుకు అనుగుణంగా అందరూ భాధ్యతగా పనిచేయాలని తెలిపారు.రిఫ్రెష్ కోర్స్ లాంటి మొబలైజేషన్ ఆర్మడ్ రిజర్వ్ సిబ్బందికి చాలా కీలకమని అన్నారు.
శిక్షణా కాలంలో నేర్చుకున్న అంశాలను మర్చిపోకుండా ఉండటంతో పాటు శారీరకంగా దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కూడా లభిస్తుందని తెలిపారు.పదిహేను రోజుల పాటు ఉత్సాహంగా పాల్గొని గతంలో శిక్షణలో పొందిన మెళుకువలను నివృత్తి చేసుకుంటూ ఇండోర్,ఔట్డోర్,ఫైరింగ్ ప్రాక్టీస్ లో ఉత్తమ ప్రతిభ చూపాలన్నారు.నిరంతరం విధులలో ఉండే పోలీసు అధికారులు,సిబ్బందికి వ్యక్తిగత,కుటుంబపరమైన,శాఖాపరమైన సమస్యలను పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటామని వివరించారు.ఈ శిక్షణాకాలంలో ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పీ సత్యనారాయణ,అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు,ఎంటిఓ సుధాకర్,హొంగార్డ్స్ ఆర్ఐ నరసింహారావు,వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు మరియు ఇతర అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# మీ ఒక్కొక్క రక్తపు బొట్టు, ప్రాణాపాయంలో ఉన్న వారికి కొత్త జీవితాన్నిస్తుంది

### -డి ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు



**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 17**సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ పట్టణం విజయ మల్టీ స్పెషల్ హాస్పిటల్ నందు గర్భసంచి ఆపరేషన్ నిమిత్తం నాగవెల్లి అంజమ్మ అనే మహిళకు ఓ నెగిటివ్ రక్తం అవసరం కాగా వారు దగ్గుపాటి బాబురావును చరవాణిలో సంప్రదించగా, స్పందించి వెంటనే రక్తదాతను కోదాడతిరుమల బ్లడ్ బ్యాంకుకు పంపించి అత్యంత అరుదుగా లభించే ఓ నెగటివ్ రక్తం ఇప్పించడం జరిగింది. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు డిఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావుకు, రక్తదాత తిరుపతికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# శంషాబాద్ లొ నకిలీ ఇన్సూరెన్స్ తయారు చేస్తున్న ముఠా అరెస్ట్

**రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 17, తెలంగాణ పత్రిక**..రంగారెడ్డి జిల్లా శంషాబాద్ ఆర్జీఐఏ పోలీస్ స్టేషన్ పరిధిలో నకిలీ ఇన్సూరెన్స్ తయారు చేస్తున్న ముఠాను గుర్తించి ఎస్ఓటి పోలీసులు అరెస్ట్ చేసారు.నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలను సృష్టించి జనాలను మోసం చేస్తున్న 14 మంది ముఠా సభ్యులను శంషాబాద్ స్పెషల్ ఆపరేషన్ టీం గుర్తించి14 మందిలో ముగ్గురు నిందితులను ఎస్వోటీ పోలీసులు అరెస్టు చేశారు.నిందితుల వద్ద దొరికిన నకిలీ రిలయన్స్, టాటా ఏఐజి ఇన్సూరెన్స్ పత్రాలతో పాటు సెల్ఫోన్ లు, కంప్యూటర్లను స్వాధీనం చేసుకున్నారు.నిందితులు నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలను ఎలా తయారు చేస్తున్నారనే దర్యాప్తును పోలీసులు ప్రారంభించారు.

# తలారి మల్లేష్ కు శుభాకాంక్షలు తెలిపిన జూర్కి రమేష్,నర్సింహా

**రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 17,తెలంగాణ పత్రిక**..రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గ ప్రమాణస్వీకారం చేసిన తలారి మల్లేష్ కు శంషాబాద్ మండలం పిల్లోని గూడ గ్రామానికి చెందిన జుర్కి రమేష్, నరసింహ పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ తలారి మల్లేష్ మాట్లాడుతూ తనకిచ్చిన ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మార్కెట్ ను అభివృద్ధి చేసి రైతులకు మేలు జరిగేలా కృషి చేస్తానని తెలిపారు.

# గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసిన తలారి మల్లేష్



రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 17, తెలంగాణ పత్రిక.. గుడిమల్కాపూర్ వ్యవసాయమార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకార మహోత్సవంలో తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గుడిమల్కాపూర్ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గాప్రమాణ స్వీకారం చేసినతలారి మల్లేష్ ముదిరాజ్‌ను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో భాగంగా వైస్ చైర్మెన్, డైరెక్టర్ నూతన పాలక వర్గానికిఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుభాకాంక్షలు తెలియజే శారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి. ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకరయ్య, వాకింటి శ్రీహరి, కాలే యాదయ్య, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు , రైతులు పాల్గొన్నారు,

# బాధ్యత తీసుకోండి...బాగు చేయండి



అనంతపురం:కరవు జిల్లాలో 1.45 లక్షల ఎకరాలకు సాగునీరు, 10 లక్షల మందికి తాగునీరు అందించే తుంగభద్ర ఎగువ కాలువ (హెచ్చెల్సీ) ఆధునికీకరణ పనులను గత వైకాపా ప్రభుత్వం అటకెక్కించింది. ఐదేళ్లలో కనీసం తాత్కాలిక మరమ్మతులూ చేయించలేదు. డిస్ట్రిబ్యూటరీలు, పంట కాలువల్లో కంపచెట్లు పెరిగి నీరు చివరి ఆయకట్టుకు అందని పరిస్థితి నెలకొంది. ప్రధాన కాలువ ఎక్కడికక్కడ గండ్లుపడి బలహీనంగా మారింది. ఫలితంగా తుంగభద్ర నీరు 2,600 క్యూసెక్కులకు గాను 1,800 క్యూసెక్కులే తీసుకుంటున్నారు. తెదేపా కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆధునికీకరణ పనులపై రైతుల్లో మళ్లీ ఆశలు చిగురించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం నుంచి నిధులు రాబట్టి వేగంగా ఆధునికీకరణ పనులు చేపట్టాల్సిన బాధ్యత కూటమి ప్రజాప్రతినిధులపై ఉంది. ఇప్పుడు ప్రయత్నాలు మొదలుపెట్టి వచ్చే వేసవిలో పనులు జరిపించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. గడిచిన ఐదేళ్లలో నిర్వహణ లేకపోవడంతో ప్రధాన కాలువలపై ఉన్న వంతెనలు చాలావరకు కూలిపోయాయి. అక్కడక్కడ గండ్లు పడి కట్ట బలహీనంగా తయారైంది. తూములు ధ్వంసమయ్యాయి.ప్రధాన కాలువపై అత్యవసరంగా చేపట్టాల్సిన 11 పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించారు. రాష్ట్ర ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు ఆయా పనులపై జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతో చర్చలు జరిపారు. ఈక్రమంలో రూ.35 కోట్లు విలువైన పనులకు జలవనరుల శాఖ అనుమతులు మంజూరు చేసింది. టెండర్లు ఖరారు చేసి వచ్చే ఏడాది జనవరి నుంచి పనులు మొదలుపెట్టే అవకాశం ఉంది. రూ.35 కోట్లతో కణేకల్లు చెరువు 3వ తూము, పీఏబీఆర్, ఎంపీఆర్ డ్యాంలకు సంబంధించిన రెగ్యులేటర్లు, అండర్ టన్నెళ్లు, 5 వంతెనలు, 15 కిలోమీటర్ల మేర లైనింగ్ పనులు చేపట్టనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యవసరంగా చేపట్టాల్సిన పనులకు మాత్రమే అనుమతులు ఇచ్చింది. ఆధునికీకరణకు శాశ్వతప్రాతిపదికన పనులు పూర్తి చేస్తేనే ఆయకట్టు రైతులకు పూర్తిస్థాయిలో న్యాయం జరుగుతుంది. ఈ నేపథ్యంలో కూటమి ప్రజాప్రతినిధులు ఆ దిశగా చొరవ చూపాల్సి ఉంది. 2007లో రూ.463 కోట్ల అంచనాతో ఆధునికీకరణ పనులు మొదలయ్యాయి. ఆరు ప్యాకేజీలుగా విభజించి 2019 నాటికి 67 శాతం పూర్తి చేశారు. ధరలు పెరగడంతో మిగిలిన పనులు పూర్తిచేయడానికి అవసరమని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. అత్యవసరంగా చేపట్టాల్సిన పనులపై దృష్టి సారించాం. టెండరు ప్రక్రియ పూర్తయ్యాక వేగంగా పనులు జరిగేలా చొరవ చూపుతాం. ఆరు ప్యాకేజీల పరిధిలో ఆధునికీకరణ పనులకు సంబంధించి అంచనాలు రూపొందించే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ప్రభుత్వం నుంచి ఆమోదం తీసుకుని వీలైనంత వేగంగా పనులు మొదలుపెడతాం. ప్రధాన కాలువను పటిష్ఠం చేసి ఆయకట్టులోని ప్రతి ఎకరాకు నీరిచ్చే బాధ్యత తీసుకుంటాం.

# టే మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ...




నూగూర్ వెంకటాపురం,జనవరి 17 (తెలంగాణ పత్రిక)వెంకటాపురం మండల తహసీల్దార్ లక్మిరాజయ్య,సర్కిల్ ఇన్స్పెక్టర్ బండారి కుమార్ చేతుల మీదుగా టీ మీడియా క్యాలెండర్ ఆవిష్కరణ చెయ్యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.నిజాలు నిగ్గుదిసి నిర్భయంగా రాయడంలో టీ మీడియా దిన పత్రిక ముందున్నదని,ప్రజల తరుపున ప్రశ్నించే గొంతుక అవుతుందని కొనియాడారు.అనతి కాలంలో నే అత్యంత ప్రజాదరణ పొందండం వెనుక పట్టుదల కృషి ఉందని అన్నారు.పెద్ద పత్రిక సరసన చోటు సంపాదించిన ఘనత టీ మీడియా కె దక్కుతుందని అన్నారు. యాజమాన్యం సహా సాపేతం గా ప్రకటించుకోవడం అనితర సాధ్యం అని అన్నారు.అట్టడుగు వర్గాల ప్రజల సమస్యలు ప్రచురిస్తూ పత్రిక రంగంలో ప్రత్యేకత చోటు సాదించుకుందని అన్నారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో టీ మిడీయ ప్రతినిధి మొర్రం రాజేష్,మీడియా బృందం వాసం నాగరాజు,నారాయణ, ఇర్ప మురళీ,చిరంజీవి,ఆదివాసీ నాయకులు కొర్స నరసింహమూర్తి ఉన్నారు.

# పల్లె చిత్రం.. మారుతోంది



సూళ్లూరుపేట:జిల్లాలోని 34 మండలాల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం కింద సీసీ రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించింది. ఈ మేరకు జిల్లాలో రూ.3,907.10 లక్షలతో 911 పనులు చేపట్టారు. ఈనెల 14 నుంచి 20 తేదీల మధ్య ప్రతి పంచాయతీలో పల్లె పండగ పేరుతో భూమిపూజ చేశారు. అనంతరం పనులు పట్టాలెక్కిస్తుండటంతో గ్రామాల్లోని వీధులు చాలావరకు సీసీ రోడ్లుగా రూపుదిద్దుకుంటున్నాయి. పనులన్నింటినీ సంక్రాంతిలోగా పూర్తిచేయాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఇప్పటికే ఆదేశించారు. పర్యవేక్షణ బాధ్యత పంచాయతీరాజ్ ఇంజినీర్లకు అప్పగించారు. గుత్తేదారులు సంబంధిత ఎంపీడీవోల వద్ద ఎంవోయూ చేసుకోవాల్సి ఉంది. పనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసింది. నాణ్యత నియంత్రణ విభాగం అధికారులు క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టి, పరిశీలించనున్నారు. ఎప్పుడూలేని విధంగా ఈదఫా ఉపాధిహామీ పథకం చీఫ్ విజిలెన్సు ఆఫీసర్‌గా ఏఎస్పీ స్థాయి అధికారిని నియమించారు.

# బిజెపి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులాచారి గారి పత్రిక ప్రకటన

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 17**నిజామాబాద్ పసుపు రైతుల నాలుగు దశాబ్దాల కల సంక్రాంతి పండుగ రోజున భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ , కేంద్రమంత్రి పియూష్ గోయల్ , పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి పసుపు బోర్డు, పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని నిజామాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగింది.ప్రారంభోత్సవ కార్యక్రమంలో వేదిక పైన అధికారులు, ప్రజాప్రతినిధులు తప్ప ఎవరూ కూడా మా పార్టీ కార్యకర్తలు వేదిక పైన కూర్చోలేదు. మొన్నటికి మొన్న ఎడపల్లి మండలంలో అధికారిక కార్యక్రమంలో మీ పార్టీ కార్యకర్తలు వేదిక పైన కూర్చోవడం జరిగింది. మీరు మా గురించి మాట్లాడడం సిగ్గుచేటు.పసుపు బోర్డులో తుమ్మల నాగేశ్వరరావు పాత్ర ఏంటిదో ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలుపగలరు.పసుపు బోర్డు గురించి కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందని చెప్తున్న భూపతి రెడ్డి రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పసుపు బోర్డు ఎందుకు తీసుకురాలేదని మేము ప్రశ్నిస్తా ఉన్నాం.మంచిప్ప మాసాని ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారమే నిర్మాణం చేపడుతాము అని ఎన్నికల హామీ ఇవ్వడం జరిగింది. అలాగే రూరల్ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది గెలిచి సంవత్సరమైనా ఇంతవరకు ఇచ్చిన హామీ ఒకటి కూడా నెరవేర్చలేదు.ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో వేదిక పైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను ఎలా కూర్చుండబెడతారూ.కాంగ్రెస్ పార్టీ జిల్లాలో ఇతర పార్టీ ఎమ్మెల్యేల గురించి పోస్టర్లు అతికించడం జరిగింది. అలాంటి పోస్టర్లు పెట్టాలంటే మొదటగా మీ గురించే పెట్టవలసి వస్తుంది ఎందుకంటే మీకు ఓట్లు వేసి గెలిపించినటువంటి గడ్కోల్ గ్రామంలో వాగుపై బ్రిడ్జి నిర్మాణం ఆగిపోయింది. మా ఎమ్మెల్యే కనిపిస్తలేడు అని ప్రజలందరూ అనుకుంటున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్, రామగుండం, వరంగల్, కొత్తగూడెం వంటి ప్రాంతాల్లో కొత్త ఎయిర్పోర్టు నిర్మించనున్నట్లు ప్రకటించినప్పటికీ, జక్రాన్పల్లి ఎయిర్పోర్ట్ మీరు ఎందుకు మాట్లాడడం లేదు.అధికారుల్లోకి వచ్చి సంవత్సరమైనా ఇప్పటివరకు తెలంగాణ యూనివర్సిటీకి ఒక రూపాయి కూడా కేటాయించలేదు. ఒకసారి తెలంగాణ యూనివర్సిటీకి వెళ్లి అక్కడ ఉన్నటువంటి వసతులను చూడండి ఎమ్మెల్యే భూపతిరెడ్డి భూపతి రెడ్డి మీరు గెలిచి సంవత్సరం అయిపోయింది మీ హనీమూన్ ఇక ముగించుకొండి. మీరు ఇచ్చిన హామీలను ఇకనైనా అమలు చేయండి, లేదంటే మీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నంఎన్నికలలో మీరు బాజిరెడ్డి, బాజిరెడ్డి మిమ్మల్ని తిట్టుకున్నట్లు ఎప్పుడు నేను అలా మాట్లాడలేదు. మీ ఇద్దరిలాగా ఎన్నికలలో ఒక రూపాయి పంచకుండా ఒక లిక్కర్ పంచకుండా ప్రజల ఆశీర్వాద బలంతో 50వేల పైగా ఓట్లు రావడం జరిగింది.మీరు గెలిచి సంవత్సరకాలం పూర్తయిన ఒక అభివృద్ధి కార్యక్రమం లేదు. నియోజకవర్గ అభివృద్ధికి, నూతన ప్రాజెక్టులకు నిధుల సాంక్షన్ లేవు, సాగునీరు అందించలేదు. మంచిప్ప రైతులకు, ప్రజలకు ఇచ్చినటువంటి హామీ హామీలు చేయలేదు. ప్రోటోకాల్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకే గానీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు గానీ లేదని మేము హెచ్చరిస్తున్నాంపసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మమ్మల్ని పిలువలేదని అడుగుతున్న భూపతి రెడ్డి ఏ



హెూదా ఉందని షబ్బీర్ అలీ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో, వినయ్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గంలో, సునీల్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గంలో అధికారిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు.భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం గల పార్టీ ఎప్పుడు కూడా ప్రోటోకాల్ విషయంలో భారతీయ జనతా పార్టీ తప్పుడు నిర్ణయాలు తీసుకోదు.కేంద్ర ప్రభుత్వం నిధులతో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు భారతీయ జనతా పార్టీ నుంచి ఎంపీ గెలిచిన శ్రీ అరవింద్ ధర్మపురి పిలవకుండా మీరు ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఎలా చేశారు.జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ఎంపీలుగా పనిచేసిన మండవ వెంకటేశ్వరరావు , సుదర్శన్ రెడ్డి , పోచారం శ్రీనివాస్ రెడ్డి , డి సత్యనారాయణ , సురేష్ రెడ్డి ఇలాంటి నాయకులు పసుపు బోర్డు సాధించలేనిది నేడు అరవింద్ ధర్మపురి ఒక్కరే పసుపు బోర్డు సాధించడం జరిగింది. ఆ యొక్క పసుపు బోర్డుకు పసుపు పండించే పసుపు రైతు పల్లె గంగారెడ్డి ని మొట్టమొదటి చైర్మన్ చేయడం జరిగింది.ఈ జిల్లాకు ఏమి చేయలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తే దారి పొడవునా ఫ్లెక్సీలు పెట్టి శాలువాళ్ళతో సన్మానం చేస్తారు కదా భూపతి రెడ్డి , ఎన్నో దశాబ్దాల కలయినటువంటి పసుపు బోర్డును ఏర్పాటు చేసినందుకు ధర్మపురి అరవింద్ కి మొట్టమొదటి చైర్మన్గా మన జిల్లా వ్యక్తి పల్లె గంగారెడ్డి సన్మానం చేసి అభినందించే దమ్ముందా మీకు..బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారు కవిత ఎంపీగా ఉన్నప్పుడు లెటర్లు ఇవ్వడం వలన పసుపు బోర్డు ఏర్పాటు అయింది అని వీళ్ళ మాటలు వింటుంటే పసుపు రైతులు, జిల్లా ప్రజలు నవ్వుకుంటున్నారు. పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో ఉండి పసుపు బోర్డు ఏర్పాటు చేయడం చేతకాలేదు అని.వర్చువల్ గా జరిగినటువంటి పసుపు బోర్డు కార్యక్రమం కేవలం మన నిజామాబాద్ లోనే కాదు దేశంలో దాదాపు 12 ప్రాంతాలలో వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది.మీరు ఎమ్మెల్యే గెలిచి సంవత్సరకాలం పూర్తి అవుతుంది కదా భూపతి రెడ్డి ఈ సంవత్సరం కాలంలో మీరు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి మీరు తీసుకొచ్చిన ఫండ్ గురించి శ్వేత పత్రం విడుదల చేయండి లేని పక్షంలో వచ్చేనెల ఒకటో తేదీన మీపైన మేము చార్జెస్ విడుదల చేస్తాం.

# జై కార్మిక !తెలంగాణ ఫెడరేషన్ ఆఫ్ ట్రేడ్ యూనియన్

**జై జై కార్మిక !!టి.జి.భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కమిటీ, పట్టణ కమిటీ**
**జిల్లా అధ్యక్షులు : బండారి (కల్లెడి) గంగాధర్,**
**సెల్ : 9396422399**

రిలే నిరాహర దీక్షలు 17వ 2025శ్రీయుత గౌరవనీయులైన ప్రెస్ క్లబ్ నిజామాబాద్ గారికి,విషయం:- తేది: 28-01-2025 నుండి 30-01-2025 వరకు అనగా 3 రోజులు ధర్నా చౌక్ వద్ద మూడు రోజుల రిలే నిరాహార దీక్షలు చేపట్టుటకు నిర్ణయించడం జరిగింది. కావున ఇట్టి దీక్షలకు అనుమతి కోరుతూ తమరికి విన్నవించుట గురించి.ఆర్యా!ఈ రోజు జిల్లా భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో టిఎఫియూ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు బండారి కల్లెడ గంగాధర్, జిల్లా కమిటీ మరియు పట్టణ కమిటి అధ్యక్షులు బాబురావు షిండే, గృహ నిర్మాణ సంఘం నుండి ఆవిర్భవించిన 14 రంగాల కార్మిక సంఘం అధ్యక్ష, కార్యదర్శులు గృహ నిర్మాణ సంఘం అధ్యక్షులు పి.వేణు, సెక్రటరీ ఎస్.కె. హారీఫ్, కోశాధికారి రామాంజనేయులు ఈ రోజు తేది: 28-01-2025 నుండి 30-01-2025 వరకు ధర్నా చౌక్ వద్ద ఉదయం 11.00 గం?ల నుండి సాయంత్రం 5.00 గంఎల వరకు ఈ యొక్కరిలే నిరాహార దీక్షలను చేపట్టడం జరుగుతుంది. ఈ యొక్క దీక్షలకు అన్ని రకాల నాయకులు, అధికారులు, ప్రజలు సహకరించాలని, 14 రంగాల కార్మికులు అనగా గుంతలు తవ్వే నుండి రంగులు వేసే కార్మికుల వరకు సమస్యల మీద రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గడుస్తున్నాగానీ, గతంలో ఇచ్చినటువంటి సంక్షేమ పథకాలు నత్తనడక నడుస్తూ ఇప్పటికీ మా యొక్క కార్మికుల గురించి ఎన్నో రకాల సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెడతామని హామీలు ఇచ్చినప్పటికీ, గత రెండు సంవత్సరాల క్రితం జరిగిన జోడో యాత్రలో గౌరవనీయులైన రాహుల్ గాంధీ. ప్రస్తుత ముఖ్యమంత్రి వర్యులు భవన నిర్మాణ రంగాల కార్మికులను అన్ని రకాలుగా ఆదుకు ఆదుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది. కాబట్టి ఇంతవరకు ఎటువంటి హామీలు నెరవేర్చలేదు కాబట్టి నిజామాబాద్ నుండే ఇటువంటి నిరాహార దీక్షలు ప్రారంభించడం జరుగుతోంది.ఈ నిరాహార దీక్షకు ముఖ్య డిమాండ్లు ఏమనగా ఈ యొక్క 14 రంగాలకు చెందిన కార్మికులకు లేబర్ ఇన్సురెన్స్ కార్డులు 60 ?? వయో పరిమితితో పరిమితం కాకుండా కార్మికుడు జీవించినంత కాలం కార్డు వర్తించాలని. అంతేకాకుండా ప్రతి కార్మికునికి నెలకు రూ.5,000/- ల పెన్షన్ ఇవ్వడంతో పాటు ఈఎస్ఈ ఆసుపత్రి సౌకర్యాలు కల్పించాలని, కార్మికుల పిల్లలకు కేజీ టూ పీజీ వరకు ఉచిత విద్యను అందించాలని, ప్రతి జిల్లాలో భవన నిర్మాణ కార్మికుల కొరకు ప్రత్యేక కాలనీ ఏర్పాటు చేసి ఇళ్లు లేని కార్మకులకు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని, ప్రస్తుతం అందిస్తున్న పథకాలను రెట్టింపు చేసి అందించాలని బిఎస్ఆర్ఎస్, పీఎఫియూ ఆధ్వర్యంలో ఈ యొక్క డిమాండ్లను ఈ రిలే నిరాహార దీక్ష ద్వారా కోరడం జరుగుతోంది.ఈ రిలే నిరాహార దీక్షకు గ్రామ, మండల




స్థాయిల నుండి మరియు పట్టణ 60డివిజన్లలో ఉన్నటువంటి 14 రంగాల కార్మికుల యొక్క నిరాహార దీక్షకు యాజమానులు, బిల్డర్లు, మాల్-మెటిరియల్ సరఫరా చేసే వారు. అందరూ కలిసి సహకరించాలని ఈ యొక్క కార్యక్రమానికి కార్మికులతో పాటు కార్మిక సంఘాల నాయకులు, అధ్యక్షులు, కార్యదర్శులు, మహిళ కార్మికులు, కార్మికులు ఈ యొక్కరిలే నిరాహార దీక్షను విజయవంతం చేయాలనిజిల్లా కమిటీ, పట్టణ కమిటీ కోరడం జరగుతుంది. ఈ రాష్ట పానిప్రెసిడెంట్ ఇవను పెంచలమేస్త్రిసంఘం-%ూతీ%అఖర్ ముజీబ్ ఖాన్చట్టపరవైనజి%ౣ%. మీరు ప్రకాశించారు చేయండి%వీ=%పావతీనాథ్కిసంతుష్నోల్వెడ్, జిల్లా అధ్యక్షులు బండారి (కల్లెడి) గంగాధర్,పసల్లయ్యజిపట్టణ అధ్యక్షులు బాబురావు షిండే నిజామాబాద్.

## అంతర్జాతీయ కరాటే పోటీలకు నిర్మల్ జిల్లా క్రీడాకారుల ఎంపిక




**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 17:-** జపాన్ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాదులో ఈనెల 18 నుండి22 వరకు నిర్వహించే అంతర్జాతీయ కరాటే ఛాంపియన్షిప్ పోటీలకు జిల్లా నుండి అమ్ముల భూషణ్, సుకన్య, అభిషేక్, ఎస్.కె అమన్, ఇర్ఫాన్ ఎంపికైనట్లు జపాన్ కరాటే అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు తేజేంద్ర సింగ్ భాటియా, జిల్లా అధ్యక్షులు శ్రీకాంత్ తెలిపారు. ఈ పోటీలకు ఆరు దేశాల నుండి విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నట్లు తెలిపారు.

# మద్దతు ధరకే కందులు అమ్ముకోవాలి


**- రూ. 7,550 మద్దతు ధరతో ప్రభుత్వం కందుల కొనుగోలు చేస్తుంది**
**- రవాణా, బీసీ సంక్షేమ శాఖమంత్రి పొన్నం ప్రభాకర్**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 17 (తెలంగాణ పత్రిక): రైతులు కందులను మద్దతు ధరకు అమ్ముకోవాలని రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.ం శుక్రవారం నాఫెడ్ / టిజి మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రైతుల సౌలభ్యం కోసమే సిద్దిపేట మార్కెట్ లో కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభ చేసుకున్నామని చెప్పారు. కందులను రూ. 7,550 మద్దతు ధరతో ప్రభుత్వం కందుల కొనుగోలు చేస్తుందన్నారు. రైతులు కందులను మద్దతు ధరకు అమ్ముకోవాలని..గతంలో వడ్లు , పత్తి ,సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు సమర్థవంతంగా చేశాం అని చెప్పారు. వడ్ల కొనుగోలు చేసిన 48 గంటలలో సర్దార్ రైతుకు పేమెంట్ చేయడం జరిగిందన్నారు. సన్న వడ్ల కు 500 బోనస్ ఇచ్చామనని... జనవరి 26 నుండి వ్యవసాయ యోగ్యమైన భూములు రైతు భరోసా ఇస్తున్నాం.. రైతు భరోసా 12 వేలకు పెంచాం..భూమిలేని ఉపాధి కూలీలకు 12 వేలు ఇస్తున్నామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల సర్వే జరుగుతుందని.,ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు పారదర్శకంగా జరుగుతుంది. రాష్ట్రంలోన ప్రతి నియోజకవర్గానికి 3500 ఇళ్లు ఇస్తున్నామన్నారు. గత 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు లేవు.. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త రేషన్ కార్డులు పంపిణీ చేస్తుందని తెలిపారు. పేర్ల మార్పిడి చేసుకోవాలనుకునే వారు చేసుకోవచ్చునని.. రైతు భరోసా కింద గతంలో ఉన్న దానిని 12 వేలకు పెంచాలమని..2 లక్షల వరకు రైతు రుణమాఫీ చేశాం..రై ముందుతు సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. త్వరలోనే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు ఇక్కడ పర్యటించి అయిల్ ఫాం సాగు పై రైతులకు అవగాహన కల్పిస్తారుని చెప్పారు. కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి, అడిషనల్ కలెక్టర్ అబ్దుల్ హమీద్, ఆర్డీవో సదానందం, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ లింగమూర్తి, జిల్లా మార్కెటింగ్ అధికారి నాగరాజు ,సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ సెక్రటరీ వెంకటయ్య ఇతర అధికారులు, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో రంగారెడ్డి జిల్లా సిపిఐ కార్యవర్గ సమావేశం

**-ఎమ్మెల్యే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావును సన్మానించిన సిపిఎం నాయకులు నర్రగిరి యాదగిరి**

**తెలంగాణ పత్రిక /రంగా రెడ్డి జిల్లా బ్యూరో** శంషాబాద్లోని ఓపు హెూటల్లో సిపిఐ జిల్లా కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించబడింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం శాసనసభ్యుడు మరియు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కోణంనేని సాంబశివరావు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో శంషాబాద్ మండల కార్యదర్శి నర్రగిరి, జిల్లా కార్యవర్గ సభ్యుడు రాచమల్ల యాదగిరి, మండల బీసీ నాయకుడు బాలయ్య తదితరులు పాల్గొన్నారు. సాంబశివరావు ని సభ సందర్భంగా ఘనంగా సన్మానించడం జరిగింది.సమావేశంలో సిపిఐ పార్టీ కార్యక్రమాలు, భవిష్యత్తు




కార్యచరణపై చర్చ జరగడంతో పాటు స్థానిక సమస్యలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టడం జరిగింది.

# ఒకే చెట్టుకు భార్యాభర్తల ఉరివేసుకొని ఆత్మహత్య

**విషయం తెలుసుకున్న స్థానిక ప్రజల కంటతడి**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 17:-** నిత్యం సమస్యలతో యుద్ధం చేస్తూ మనిషి జీవితం సగం సమస్యల మధ్య చిక్కుకుపోయి ఉంటున్న రోజులు ఇవి మరికొన్నిచోట్ల అయిన వారే కాదనుకుంటున్న దృశ్యాలు కళ్ళముందు కదలాడుతున్న అయినప్పటికీ ఏమాత్రం ధైర్యం కోల్పోకుండా తమ జీవితాన్ని కొనసాగించే వ్యక్తులు చాలామంది కనిపిస్తుంటారు. కానీ ఈ ఘటన మాత్రం ప్రతి ఒక్కరికి కంటతడి పెట్టేలా ఇద్దరు భార్యాభర్తలు ఒకే చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు అంటే వారికి ఉన్న సమస్యలు కారణమా లేక ఇంకేమైనా ఉండొచ్చా.. అనే కోణంలో అక్కడి ప్రజలు మాట్లాడుకుంటున్నారు. ఏదేమైనప్పటికీ అలా ఆత్మహత్యకు పాల్పడి ప్రాణాలు తీసుకోవడం సరికాదనే అంశాన్ని సైతం పలువురు ప్రస్తావిస్తున్నారు. నిర్మల్ జిల్లా దిలావర్పూర్ మండలం కాల్వ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ సమీపంలోని అటవీ ప్రాంతంలో



శుక్రవారం భార్యా భర్తలు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. ఈ దారుణ ఘటనకు సంబంధించిన సమాచారం అందిన వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతులు సారంగాపూర్ మండలం చించోలి గ్రామానికి చెందినవారని గుర్తించారు. వారు ఇద్దరూ ఒకే చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నారు. సమాచారం అందిన వెంటనే స్థానిక ఎస్సై సందీప్ కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామన్నారు. ఆత్మహత్యకు గల కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# రోడ్డు ప్రమాదంలో ఒక్కరికి గాయాలు





**గరిడేపల్లి,జనవరి 17(తెలంగాణ పత్రిక):**రోడ్డు ప్రమాదంలో ఒక్కరికి గాయలైన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామానికి చెందిన మురలీదర్ కి సాయి శ్రీనివాస హెూటల్ ముందు స్కూటీపై ఆగి ఉండగా లారీ ఢీ కొట్టగా గాయాలయ్యాయి. అనంతరం 108 అంబులెన్స్ లో హాస్పిటల్ కి తరలించారు. ఇదే ప్రధాన రహదారి నుండి మండల కేంద్రంలోకి ప్రధాన క్రాసింగ్ పాయింట్ కావటంతో రోడ్డు వెడల్పు రెండు వైపులా సమానంగా తీయకపోవటంతో లారీలు,స్కూల్ బస్సులు చాలా ఇబ్బందిగా టర్న్ కావడం వల్ల ప్రమాదాలు నిత్యం జరుగుతున్నాయని ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా ఈ సమస్యను తీర్చాలని వాహనదారులు కోరుతున్నారు.

# అనంతపల్లి బంధం చెరువులో ఆరు క్వింటాళ్ల చేపలు మృతి

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,17)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామంలోని బంధం చెరువులో ఆరు క్వింటాల్ల చేపలు మృతి చెందాయి. స్థానికుల చెప్పిన ప్రకారం.. శుక్రవారం ఉదయం బంధం చెరువులో చేపలు పడుదామని మత్స్యకారులు వెళ్లేసరికి దాదాపు 6 క్వింటాళ్ల చేపలు చనిపోవడంతో మత్స్యకారులు ఆందోళన చెందారు.నీళ్లలో ఏదైనా కలపడంతో చనిపోయినట్టు అనుమానం వ్యక్తం చేశారు. అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని చేపలను పరీక్షల నిమిత్తం తీసుకెళ్లారు. ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని మత్స్యకారులు కోరారు.



# పురుగుల మందు తాగి యువకుడి మృతి

**వెంకటాపురం (తెలంగాణ పత్రిక ) జనవరి 17**పురుగుల మందు తాగి యువకుడి మృతి చెందిన ఘటన శుక్రవారం మండలంలో చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబీకుల వివరాల ప్రకారం.వెంకటాపురం మండలంలోని శివాలయం వీధి చెందిన పానేం నవ సందీప్(20) అనే యువకుడు తన వ్యక్తి గత కారణంగా పురుగుల మందు త్రాగి మృతి చెందారు.ఈ క్రమంలో బుధవారం రాత్రి తన ఇంటి నుండి తల్లిదండ్రులకు తెలియకుండా క్రిమి సంహారిణి సేవించాడు.ఇది గమనించిన కుటుంబసభ్యులు వెంటనే మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్ళారు.పరిస్థితి విషమించడంతో వరంగల్ ఏంజీఎం తరలించాగా మృతి చెందాడు. పురుగుల మందు సేవించి ఆత్మహత్యకు పాల్పడినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరపుతున్నట్లు ఎస్సై కొప్పుల తిరుపతి రావు తెలిపారు ,



# క్రమశిక్షణతో విధులు నిర్వహించాలి

## - ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్

**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 17 (తెలంగాణ పత్రిక):**విధి నిర్వహణలో క్రమశిక్షణ చాలా అత్యంత ప్రాముఖ్యమని ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో వృద్ధులు నిర్వహించాలని ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు అన్నారు. పెద్ద కోదూరు గ్రామ శివారులో ఉన్న సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో ఏఆర్ అధికారులు సిబ్బంది మరియు హోంగార్డ్స్ కు సోషల్ మీడియా, ఆన్లైన్ బెట్టింగ్, ఆన్లైన్ గేమ్స్ తదితర అంశాల గురించి ఏఆర్ అడిషనల్ డీసీపీలు రామచంద్రరావు, సుభాష్ చంద్రబోస్, సిద్దిపేట సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసిపి శ్రీనివాస్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏ ఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం ఇంట్రాక్టివ్ సెషన్ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎంతో కష్టపడితే తప్ప ఈ రోజుల్లో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించడం చాలా కష్టమని... కష్టపడి సాధించుకున్న ఉద్యోగానికి సార్ధకత చేకూరే విధంగా క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. డిపార్ట్మెంట్లో క్రమశిక్షణ చాలా ముఖ్యమని తెలిపారు. ఆన్లైన్ గేమ్స్ ఆన్లైన్ బెట్టింగ్ ఆడి కుటుంబాన్ని రోడ్డున పడవేయొద్దని సూచించారు. డబ్బులు పోయిన తర్వాత మనిషి శారీరకంగా మానసికంగా కృంగిపోయి ఏం చేస్తున్నాడో విచక్షణ జ్ఞానం కోల్పోతాడని తెలిపారు. సెల్ఫోన్ ఉపయోగం చాలా ముఖ్యం సెల్ఫోన్ ను మంచి గురించి వినియోగించుకోవాలని సూచించారు. మనిషి స్వీయ నియంత్రణ కోల్పో వద్దని తెలిపారు, మన పైన మన భార్య పిల్లలు తల్లిదండ్రులు ఆధారపడి జీవిస్తున్నారు వారిని దృష్టిలో పెట్టుకుని విధులు నిర్వహించాలని తెలిపారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తే డిపార్ట్మెంట్లో తప్పక గుర్తింపు ఉంటుందని తెలిపారు. క్రమశిక్షణ తప్పిన వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. విధి నిర్వహణలో ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ పాటించాలన్నారు. తల్లిదండ్రులను కుటుంబాన్ని విధి నిర్వహణను సమానంగా చూసుకొని బ్యాలెన్స్ జీవితం గడపాలన్నారు. మనం మన కుటుంబం మన పిల్లలు సంతోషంగా జీవించడం చాలా ముఖ్యమన్నారు. మానవ జీవితంలో నలుగురు మెచ్చుకునేలా జీవించాలని, ఉద్యోగం సాధించడానికి ఎంతో కష్టపడి చిన్నప్పటినుండి చదువుకొని ఎంతో కష్టపడితే తప్ప ఈ ఉద్యోగం రాదన్నారు. ఎన్నో పరీక్షలలో నెగ్గిన తర్వాత ఉద్యోగం సాధించిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసన్నారు. శిక్షణా కాలంలో మనసు శరీరం మైండ్ ఏకం చేసి మనకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. పోలీస్ డిపార్ట్మెంట్లో క్రమశిక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. విధినిర్వహణలో కానీ జీవితంలో కానీ క్రమశిక్షణ తప్పితే జీవితం ఎలా మారుతుందో సమాజంలో ఎన్నో ఉదాహరణలు ఉన్నాయన్నారు. క్రమశిక్షణకు మారుపేరుగా పోలీస్ డిపార్ట్మెంట్ నిలుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ రోల్ మోడల్ గా నలుగురికి ఆదర్శంగా జీవించాలని సూచించారు. తల్లిదండ్రులను భార్య పిల్లలను గురువులను ఎప్పుడూ ప్రేమించాలన్నారు. టెక్నాలజీ మంచి గురించి వినియోగించుకోవాలని తెలిపారు. మంచి చెడులు మన మనసుపై ఆధారపడి ఉంటాయని మనసును నిలకడగా ఉంచుకొని మంచి వైపు ప్రయాణించి నలుగురిలో ఆదర్శంగా ఉండాలని సూచించారు. జీవితం విలువ డబ్బు విలువ ప్రతి ఒక్కరికి తెలిసి ఉండాలన్నారు. టెక్నాలజీ మంచి గురించి వాడుకోవాలన్నారు. చిన్నప్పటి నుండి అందరూ కష్టపడి చదివి ఉద్యోగం సాధించుకున్నామని గుర్తెరిగి ముందుకు సాగాలన్నారు. ఉద్యోగం రాకముందు మన జీవించిన జీవితం మనం కష్టపడ్డ ప్రతిక్షణం రోజుకు ఒకసారి ఆలోచించుకోవాలన్నారు. విధి నిర్వహణను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. ఈ రోజుల్లో ఒక్క సెల్ ఫోన్ నెంబర్ తో మనిషి యొక్క జాతకం మొత్తం బయటపడుతుందన్నారు. సెల్ఫోన్ ద్వారా ఏం చేస్తున్నాడు ఏం చూస్తున్నాడు ఎలా ప్రవర్తిస్తున్నాడు... ప్రయాణిస్తుందన్న విషయాలు వెంటనే తెలుసుకోవచ్చన్నారు. టెక్నాలజీ తో స్కిల్ డెవలప్మెంట్ చేసుకొని బాగా చదువుకుని ఉన్నత ఉద్యోగాలు సాధించే దిశగా ప్రయాణించాలని సూచించారు. పిల్లలను కష్టపడి చదివించి ఐఏఎస్ లు ఐపీఎస్ లు సాధించిన వారు ఉన్నారన్నారు, ఆస్ట్రేలియా అమెరికా ఇతర దేశాలలో ఎంతోమంది కానిస్టేబుల్ కొడుకులు కూతుర్లు ఉద్యోగాలు చేస్తున్నారని తెలిపారు. అందరం ఒక కుటుంబం లాగా విధి నిర్వహించి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని సూచించారు. పిల్లలను ఉన్నతంగా చదివించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. విధి నిర్వహణలో ఎలాంటి సమస్యలు ఉన్నా ఉన్నత అధికారులకు వెంటనే తెలియపరచాలని సూచించారు. ఆవేశంతో అనాలోచిత నిర్ణయాలు తీసుకోవద్దని జీవితాలు పాడు చేసుకోవద్దని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహిస్తున్న అధికారులకు సిబ్బందికి అవార్డులు రివార్డులు అందజేస్తామని తెలిపినారు. పోలీస్ ఉద్యోగ రిత్యా ఒత్తిడి వుంటుంది కాబట్టి ఆరోగ్యంగా ఉండడానికి సిబ్బంది ప్రతిరోజూ రన్నింగ్, వాకింగ్, యోగా, సైక్లింగ్ చేయాలని సూచించారు. సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఏసిపి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈజీ మనీకి అలవాటు పడవద్దని సూచించారు, ఏదైనా కస్టమర్ కేర్ నెంబర్ గురించి కానీ వివరాల గురించి కానీ గూగుల్లోసెర్చ్ చేయవద్దని తెలిపారు. క్రెడిట్ కార్డు ఆధార్ కార్డ్ అప్డేట్ గురించి వచ్చే లింకులను ఓపెన్ చేయవద్దని సూచించారు. బ్యాంకు అవసరాల గురించి నేరుగా బ్యాంకుకు వెళ్లి సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఆధార్ అప్డేట్ ఉంటే ఆధార్ కేంద్రాలకు వెళ్లాలని తెలిపారు. ఆన్లైన్ గేమ్స్ ఆన్లైన్ బెట్టింగ్ సెల్ ఫోన్లో డౌన్లోడ్ చేసుకుని ఆడుతూ డబ్బులు పోగొట్టుకొని జీవితాలు నాశనం చేసుకోవద్దని తెలిపారు. ఈరోజుల్లో చాలామంది యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు చివరకు ఇన్వెస్టిగేషన్లో తేలింది ఏందంటే ఆన్లైన్ బెట్టింగ్ గేమ్స్ ఆడటం వల్ల



డబ్బులు పోగొట్టుకొని ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలుస్తుంది. ఆన్లైన్ బెట్టింగ్ ఆన్లైన్ గేమ్స్ ద్వారా డబ్బులు పోయినప్పుడు మానసికంగా శారీరకంగా చాలా మనోవేదనకు గురై ఏం చేస్తున్నామో ఎవరికీ అర్థం కాని పరిస్థితుల్లో ఉంటుందని అందువల్ల వాటి తెరువు వెళ్లవద్దని తెలిపారు. ఈజీ డబ్బులకు అలవాటు పడవద్దని సూచించారు. ఆన్లైన్లో చూసే యాడ్స్ బెట్టింగ్ గేమ్స్ లో డబ్బులు పెట్టి మోసపోయి ఆత్మహత్యలు చేసుకుంటున్నారు చాలామంది ఉన్నారని తెలిపారు. మన డిపార్ట్మెంట్లో కూడా సైబర్ క్రైమ్ లో డబ్బులు పోగొట్టుకున్న వారు ఉన్నారని తెలిపారు. డెబిట్ కార్డ్, క్రెడిట్ కార్డ్, ఆధార్, ఎప్పుడు ఆన్లైన్లో అప్డేట్ చేసుకోవద్దని నేరుగా బ్యాంకులకు ఆధార్ కేంద్రాలకు వెళ్లి చేసుకోవాలని సూచించారు. ఉచితంగా డబ్బులు ఎప్పుడూ ఎవ్వరు కూడా ఇవ్వరు అనే విషయాన్ని గుర్తుతెరిగి నడుచుకోవాలని తెలిపారు. ఒక్క ఫోన్ నెంబర్ తో మీరు ఏం చేస్తున్నారు? ఏ గేమ్స్ ఆడుతున్నారు ఎక్కడికి వెళుచున్నారు మొత్తం తెలుసుకోవచ్చని సూచించారు. క్రమశిక్షణతో విధులు నిర్వహించి డిపార్ట్మెంట్ కు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్,రిజర్వ్ ఇన్స్పెక్టర్లు పూర్ణ చందర్, ధరణి కుమార్, రాజేష్, కార్తీక్, ఆర్ఎస్ఐలు ఏఆర్ సిబ్బంది, హోంగార్డులు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు శ్రీ దినేష్ పటేల్ కులాచారి గారి పత్రిక ప్రకటన

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 17**నిజామాబాద్ పసుపు రైతుల నాలుగు దశాబ్దాల కల సంక్రాంతి పండుగ రోజున భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ , కేంద్రమంత్రి పియూష్ గోయల్ , పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి పసుపు బోర్డు, పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని నిజామాబాద్ లో ఏర్పాటు చేయడం జరిగింది.ప్రారంభోత్సవ కార్యక్రమంలో వేదిక పైన అధికారులు, ప్రజాప్రతినిధులు తప్ప ఎవరూ కూడా మా పార్టీ కార్యకర్తలు వేదిక పైన కూర్చోలేదు. మొన్నటికి మొన్న ఎడపల్లి మండలంలో అధికారిక కార్యక్రమంలో మీ పార్టీ కార్యకర్తలు వేదిక పైన కూర్చోవడం జరిగింది. మీరు మా గురించి మాట్లాడడం సిగ్గుచేటు.పసుపు బోర్డులో తుమ్మల నాగేశ్వరరావు పాత్ర ఏంటిదో ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలుపగలరు.పసుపు బోర్డు గురించి కాంగ్రెస్ పార్టీ పోరాటం చేసిందని చెప్తున్న భూపతి రెడ్డి రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పసుపు బోర్డు ఎందుకు తీసుకురాలేదని మేము ప్రశ్నిస్తా ఉన్నాం.మంచిప్ప మాసాని ప్రాజెక్టు పాత డిజైన్ ప్రకారమే నిర్మాణం చేపడుతాము అని ఎన్నికల హామీ ఇవ్వడం జరిగింది. అలాగే రూరల్ నియోజకవర్గంలో లక్ష ఎకరాలకు సాగునీరు ఇస్తామని హామీ ఇవ్వడం జరిగింది గెలిచి సంవత్సరమైనా ఇంతవరకు ఇచ్చిన హామీ ఒకటి కూడా నెరవేర్చలేదు.ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలలో వేదిక పైన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులను ఎలా కూర్చుండబెడతారూ.కాంగ్రెస్ పార్టీ జిల్లాలో ఇతర పార్టీ ఎమ్మెల్యేల గురించి పోస్టర్లు అతికించడం జరిగింది. అలాంటి పోస్టర్లు పెట్టాలంటే మొదటగా మీ గురించే పెట్టవలసి వస్తుంది ఎందుకంటే మీకు ఓట్లు వేసి గెలిపించినటువంటి గడ్కోల్ గ్రామంలో వాగుపై బ్రిడ్జు నిర్మాణం ఆగిపోయింది. మా ఎమ్మెల్యే కనిపిస్తలేడు అని ప్రజలందరూ అనుకుంటున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదిలాబాద్, రామగుండం, వరంగల్, కొత్తగూడెం వంటి ప్రాంతాల్లో కొత్త ఎయిర్పోర్టు నిర్మించనున్నట్లు ప్రకటించినప్పటికీ, జక్రాన్పల్లి ఎయిర్పోర్ట్ మీరు ఎందుకు మాట్లాడడం లేదు.అధికారుల్లోకి వచ్చి సంవత్సరమైనా ఇప్పటివరకు తెలంగాణ యూనివర్సిటీకి ఒక రూపాయి కూడా కేటాయించలేదు. ఒకసారి తెలంగాణ యూనివర్సిటీకి వెళ్లి అక్కడ ఉన్నటువంటి వసతులను చూడండి ఎమ్మెల్యే భూపతిరెడ్డి భూపతి రెడ్డి మీరు గెలిచి సంవత్సరం అయిపోయింది మీ హనీమూన్ ఇక ముగించుకొండి. మీరు ఇచ్చిన హామీలను ఇకనైనా అమలు చేయండి, లేదంటే మీ వైఫల్యాలను ఎండగడుతూ ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరిస్తున్నంఎన్నికలలో మీరు బాజిరెడ్డి, బాజిరెడ్డి మిమ్మల్ని తిట్టుకున్నట్లు ఎప్పుడు నేను అలా మాట్లాడలేదు. మీ ఇద్దరిలాగా ఎన్నికలలో ఒక రూపాయి పంచకుండా ఒక లిక్కర్ పంచకుండా ప్రజల ఆశీర్వాద బలంతో 50వేల పైగా ఓట్లు రావడం జరిగింది.మీరు గెలిచి సంవత్సరకాలం పూర్తయిన ఒక అభివృద్ధి కార్యక్రమం లేదు. నియోజకవర్గ అభివృద్ధికి, నూతన ప్రాజెక్టులకు నిధుల సాంక్షన్ లేవు, సాగునీరు అందించలేదు. మంచిప్ప రైతులకు, ప్రజలకు ఇచ్చినటువంటి హామీ హామీలు చేయలేదు.ప్రోటోకాల్ గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ పార్టీకే గానీ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలకు గానీ లేదని మేము హెచ్చరిస్తున్నాంపసుపు బోర్డు ప్రారంభోత్సవ కార్యక్రమానికి మమ్మల్ని పిలువలేదని అడుగుతున్న భూపతి రెడ్డి ఏ హోదా ఉందని షబ్బీర్ అలీ నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో, వినయ్ రెడ్డి ఆర్మూర్ నియోజకవర్గంలో, సునీల్ రెడ్డి బాల్కొండ నియోజకవర్గంలో అధికారిక కార్యక్రమంలో పాల్గొంటున్నారు.భారతీయ జనతా పార్టీ సిద్ధాంతం గల పార్టీ ఎప్పుడు కూడా ప్రోటోకాల్ విషయంలో భారతీయ జనతా పార్టీ తప్పుడు నిర్ణయాలు తీసుకోదు.కేంద్ర ప్రభుత్వం నిధులతో చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాలకు భారతీయ జనతా పార్టీ నుంచి ఎంపీ గెలిచిన శ్రీ అరవింద్ ధర్మపురి పిలవకుండా మీరు ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఎలా చేశారు.జిల్లాలో ఎన్నో ఏళ్లుగా ఎమ్మెల్యేలుగా మంత్రులుగా ఎంపీలుగా పనిచేసిన మండవ వెంకటేశ్వరరావు , సుదర్శన్ రెడ్డి , పోచారం శ్రీనివాస్ రెడ్డి , డి సత్యనారాయణ , సురేష్ రెడ్డి ఇలాంటి నాయకులు పసుపు బోర్డు సాధించలేనిది నేడు అరవింద్ ధర్మపురి ఒక్కరే పసుపు బోర్డు సాధించడం జరిగింది. ఆ యొక్క పసుపు బోర్డుకు పసుపు పండించే పసుపు రైతు పల్లె గంగారెడ్డి ని మొట్టమొదటి చైర్మన్ చేయడం జరిగింది.ఈ జిల్లాకు ఏమి చేయలేని కాంగ్రెస్ పార్టీ నాయకులు వస్తే దారి పొడవునా ఫ్లెక్సీలు పెట్టి శాలువాళ్ళతో సన్మానం చేస్తారు కదా భూపతి రెడ్డి , ఎన్నో దశాబ్దాల కలయినటువంటి పసుపు బోర్డును ఏర్పాటు చేసినందుకు ధర్మపురి అరవింద్ కి మొట్టమొదటి చైర్మన్గా మన జిల్లా వ్యక్తి పల్లె గంగారెడ్డి సన్మానం చేసి అభినందించే దమ్ముందా మీకు..బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాట్లాడుతున్నారు కవిత ఎంపీగా ఉన్నప్పుడు లెటర్లు ఇవ్వడం వలన పసుపు బోర్డు ఏర్పాటు అయింది అని వీళ్ళ మాటలు వింటుంటే పసుపు రైతులు, జిల్లా ప్రజలు నవ్వుకుంటున్నారు. పది సంవత్సరాలు రాష్ట్రంలో అధికారంలో ఉండి పసుపు బోర్డు ఏర్పాటు చేయడం చేతకాలేదు అని.వర్చువల్ గా జరిగినటువంటి పసుపు బోర్డు కార్యక్రమం కేవలం మన నిజామాబాద్ లోనే కాదు దేశంలో దాదాపు 12 ప్రాంతాలలో వర్చువల్ గా ప్రారంభించడం జరిగింది.మీరు ఎమ్మెల్యే గెలిచి సంవత్సరకాలం పూర్తి అవుతుంది కదా భూపతి రెడ్డి ఈ సంవత్సరం కాలంలో మీరు చేసినటువంటి అభివృద్ధి కార్యక్రమాల గురించి మీరు తీసుకొచ్చిన ఫండ్ గురించి శ్వేత పత్రం విడుదల చేయండి లేని పక్షంలో వచ్చేనెల ఒకటో తేదీన మీపైన మేము చార్జెస్ విడుదల చేస్తాం.

# సిద్దిపేట జిల్లా ను చార్మినార్ జోన్ లో కలపాలి...

## -తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ యూనియన్ సిద్దిపేట జిల్లా నాయకుల విజ్ఞప్తిమంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం సమర్పించిన టిఎన్జీవో సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కోమండ్ల విక్రం రెడ్డి

**నంగునూరు/సిద్దిపేట, జనవరి 17 (తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లాను చార్మినార్ జోన్ లో కలపాలని టీఎన్జీవో సిద్దిపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గ్యాదరి పరమేశ్వర్, కోమండ్ల విక్రమ్ రెడ్డి కోరారు. శుక్రవారం సిద్దిపేటలో తెలంగాణ రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ కు వారు వినతి పత్రం అందజేశారు. మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందిస్తూ ఈ విషయంలో పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని, రాష్ట్రముఖ్యమంత్రి గారిదృష్టికి తీకెళ్తామని తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గ్యాదరి పరమేశ్వర్ కార్యదర్శి కోమండ్ల విక్రం రెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లాలోని సంగారెడ్డి జిల్లా చార్మినార్ జోన్ లో, మెదక్ సిద్దిపేట జిల్లాలను రాజన్న సిరిసిల్ల జోన్ లో కలపడం వల్ల ఉద్యోగులు పదోన్నతులతో పాటు, చాలా విషయాలలో నష్టపోయారని వాపోయారు. ఈ విషయమై 317 జీవో పై వేసిన ఉప సంఘంలో సభ్యులైన మంత్రి పొన్నం ప్రభాకర్ గారికి వినతి పత్రం సమర్పించడం జరిగిందనీ, దీనికి మంత్రి గారు సానుకూలంగా స్పందించడంతో పాటు ఉప సంఘంలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని చెప్పారని తెలిపారు.



మార్పులు చేర్పుల విషయంలో రాష్ట్రపతి దగ్గరికి పంపడం జరుగుతుందని, సాధ్యాలపై చర్చించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని తెలియజేశారన్నారు. . దీని వల్ల నిరుద్యోగులకు మంచి అవకాశాలు ఉంటాయని, హైదరాబాద్ కు అతి సమీపంలో ఉన్న సిద్దిపేట జిల్లాను రాజన్న సిరిసిల్ల జోన్ లో కలపడం ఏరకంగా సహేతుకం కాదని అన్నారు. మల్టిజోన్ లో ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు ఉద్యోగులు వెళ్లాల్సి వస్తుందని చెప్పారు. చార్మినార్ జోన్ లో కలపడం ద్వారా ఉద్యోగులకు నిరుద్యోగులకు ఎంతో ఉపయోగ కలుగుతుందని తెలిపారు. దీని మీద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని కోరామన్నారు. విషయంలో సానుకూలంగా స్పందించిన మంత్రికి టీఎన్జీవోస్ సిద్దిపేట జిల్లా పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో సహ అధ్యక్షుడు నిమ్మ సురేందర్ రెడ్డి, కోశాధికారి అశ్వక్ అహ్మద్, సిద్దిపేట యూనిట్ అధ్యక్షులు మఠం శశిధర్, కార్యదర్శి పోతుల సత్యనారాయణ, కలెక్టరేట్ యూనిట్ అధ్యక్షులు ఎన్ ఎం నగేశ్, కార్యదర్శి సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ప్రకటించిన తపస్

**నంగునూరు/ సిద్దిపేట, జనవరి 17 (తెలంగాణ పత్రిక):**రాష్ట్రంలో త్వరలో జరగబోయే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి బీజేపీ బలపరిచిని ముగ్గురు అభ్యర్థులకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) మద్దతు ప్రకటించింది. శుక్రవారం హయత్ నగర్ లో తపస్ రాష్ట్ర కమిటి, జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులతో రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి హన్మంతరావు, నవాత్ సురేష్ లు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి మల్క కొమరయ్య, ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్ , మెదక్ , ఆదిలాబాద్ పట్టభద్రుల నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సి.అంజిరెడ్డి, ఉమ్మడి వరంగల్, ఖమ్మం,నల్గొండ, ఉపాధ్యాయ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సరోత్తం రెడ్డి తపస్ సమావేశానికి హాజరై ఈ ఎన్నికల్లో తమకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశానికి బీజేపీ ఎమ్మెల్సీ ఏవీఎన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తనను ఎమ్మెల్సీగా గెలిపించి ఉపాధ్యాయుల సమస్యలపై చట్టసభలో మాట్లాడేలా చేయడంలో తపస్ కీలక పాత్ర పోషించిందని



గుర్తు చేశారు. ఇప్పుడు బీజేపీ బలపరిచిన ముగ్గురు ఎమ్మెల్సీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కమిటీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులతో మాట్లాడి సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ సమావేశం లో అభ్యర్థులు మల్క కొమరయ్య, సీ. అంజిరెడ్డి, పులి సరోత్తం రెడ్డి, ఏబీఆర్ఎస్ఎం ప్రతినిధులు లక్ష్మణ్ జీ, విష్ణువర్ధన్ రెడ్డి, వెంకట్రావు, రాష్ట్ర పదాధికారులు నరేందర్ రావు, పాపిరెడ్డి, రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శులు బండి రమేష్, తెల్కలపల్లి పెంటయ్య, రామకృష్ణ రెడ్డి లు పాల్గొన్నారు.

# భద్రాచలం రామయ్య నిన్ను నమ్మిన వారికి నిన్ను కొలిచిన వారికి సుఖము సంతోషం అదృష్టం కలుగు

## ఎల్ 21 లిఫ్టు మాజీ చైర్మన్ మిర్యాల భిక్యమయ్య



**తెలంగాణ పత్రిక,నల్లగొండ జనవరి 17:**భద్రాచలం రామయ్య నిన్ను నమ్మిన వారికి నిన్ను కొలిచిన వారికి సుఖము సంతోషం అదృష్టం కలుగును. భద్రాచలం గోదావరి బ్రిడ్జి ఉన్నది ఆ బ్రిడ్జి మీద సీతారాముని కళ్యాణం సందర్భంగా ఆ కొట్టు ఒక యువకుడు నడుపుతున్నాడు అదేవిధంగా కొంత దూరంలో కారా కొట్టు పెట్టుకున్నాడు కారా కొట్టులో స్వీట్ లేదు స్వీట్ కొట్టులో కారాలేదు కొట్టు అబ్బాయి తల్లిదండ్రులు పిల్లగానికి లంచ్ భోజనం ఇస్తుంటారు పిల్లగానికి లంచ్ భోజనం ఇస్తుంటారు కారా కొట్టు లో ఒక అమ్మాయి వ్యాపారం చేస్తుంటాది వారికి లంచ్ ఇస్తుంటారు కొద్దిరోజుల తర్వాత అబ్బాయి పెండ్లికి పెండ్లి ఈడికి వస్తాడు తల్లిదండ్రులు ఆలోచించి అబ్బాయి చేయించాలని నిర్ణయించుకున్నారు అనుకోకుండా అబ్బాయిని వారు చూసి అమ్మాయిని వీరు చూసి మంచి రోజున మాట్లాడుకొని పెళ్లి చేసుకుందామని నిర్ణయించుకున్నారు పెండ్లి జరిగింది కొత్త దంపతులు గోదావరి బ్రిడ్జి పైన బుల్లెట్ సాంగులు వేసుకుంటూ ఎంజాయ్ చేస్తుంటారు వారి తల్లిదండ్రులకు కారా కొట్టు వాళ్లకు స్వీట్లు పుష్కలం అయ్యాయి స్వీట్లు కొట్టు వారికి కారా పుష్కలమయ్యాయి వీళ్ళిద్దరికీ సంక్రాంతి పండుగకు ఎన్ని విధముగా తిని బండరాలు ఉంటాయో వీళ్లకు పుష్కలంగా దొరికాయి రాముల వారి దయ వల్ల భద్రాచలం గుడి ప్రాంగణంలో పుణ్యా స్థలము అమ్మాయి ఎక్కడి నుంచి వచ్చిందో అబ్బాయి ఎక్కడి నుంచి వచ్చాడో రాములవారు వీళ్లకు భద్రాచలం గుడి దేవాలయంలో పెండ్లి జరిగింది ఇంత అదృష్టం ఇంకా ఏం కావాలి భగవంతుడు దయ ఉంటే ఎక్కడ ఉన్నా ఆ మూడు ముళ్ళ బంధం సక్సెస్ అయింది జై భారత్ మాత జై తెలంగాణ జై భద్రాచలం రామయ్య.

# ఉమ్మడి అదిలాబాద్ జిల్లాస్థాయి కార్యాచరణ ప్రణాళిక - సమీక్షా సమావేశం

## అభివృద్ధి కార్యక్రమాల అమలు తీరుపై చర్చ- బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 17:–** నిర్మల్ జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ఉమ్మడి అదిలాబాద్ జిల్లా స్థాయి కార్యాచరణ ప్రణాళిక – సమీక్షా సమావేశంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి దనసరి సీతక్క అధ్యక్షతన నిర్వహించిన ఈ సమావేశంలో పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. ముఖ్యంగా రైతు భరోసా, కొత్త రేషన్ కార్డుల జారీ, ఇందిరమ్మ ఇండ్లు తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, ఎమ్మెల్యేలు పాయల్ శంకర్, రామారావు పటేల్, అనిల్ జాదవ్, ఎమ్మెల్సీ దండే విఠల్, మున్సిపల్ చైర్మన్ గంధ్రత్ ఈశ్వర్, అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్,




తో పాటు జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కోటగిరిలో నేడు ఎన్టీఆర్ 29వ. వర్ధంతి

**కోటగిరి తెలంగాణ పత్రిక జనవరి 17** .కోటగిరి మండల కేంద్రంలోని మీర్జాపూర్ క్యాంప్ ఎన్టీఆర్ చౌరస్తా వద్ద తారక రామారావు 29వ వర్ధంతిని ఘనంగా నిర్వహిస్తున్నామని ఎన్టీఆర్ అభిమాన సంఘ నిర్వాకులు తెలిపారు. ఎన్టీఆర్ విగ్రహం వద్ద 10 గంటలకు ఆయన విగ్రహానికి నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ అభిమానులు మండల కేంద్ర నాయకులు గ్రామ ప్రజలు పాల్గొనాలని మిర్జాపూర్ కాలనీ ఎన్టీఆర్ సంఘ నిర్వాహకులు తెలిపారు.



# భైంసా బస్టాండ్ లో వారిదే హవా-ప్రయాణికుల జేబులకి చిల్లులు

## ఎం.ఆర్.పి ధరకంటే ఎక్కువగా అమ్ముతున్నా అధికారులకి పట్టడం లేదు
## ఇదేంటని ప్రశ్నిస్తే అక్కడ మనకు కనీసం నీళ్లు కూడా దొరకవు









**నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 17:-** ప్రయాణికులకి ప్రతి ఆర్టీసీ బస్టాండులో జేబులకి చిల్లులు పడేలా బస్టాండ్ ఆవరణంలో ఏర్పాటు చేసుకున్న చిన్నపాటి దుకాణాలు, క్యాంటీన్లలో నిర్దేశించిన ధరలకంటే ఎక్కువ ఎంఆర్పి ధరలకు అమ్మితే అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకొనబడతాయి. అని రాసి పెట్టినప్పటికీ దుకాణదారులు మాత్రం మమ్మల్ని ఆపే వారెవరు, అడిగే వారెవరు, అనే విధంగా ప్రవర్తిస్తున్నారు. నిజానికి బస్టాండ్ ప్రాంతంలో ఏర్పాటు చేసుకున్న దుకాణ సముదాయాల్లో ప్రయాణికుల కొరకై బిస్కెట్ ప్యాకెట్ నుండి చాక్లెట్ వరకు, వాటర్ పాకెట్ నుండి వాటర్ బాటిల్ వరకు ఎంఆర్పి ధరకు మించి అమ్మితే అలాంటి వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని ఆర్టీసీ అధికారులు చెబుతుంటారు కానీ అలాంటి దాఖలాలు కనిపించినట్లు ఏ బస్టాండ్ లోను కనిపించడం లేదు వారు చెప్పినంత డబ్బులు ఇస్తే తప్ప ఒక చంటి పిల్లాడికి బిస్కెట్ ప్యాకెట్ కొనిపలేని పరిస్థితి ఒక వాటర్ బాటిల్ పై ఐదు రూపాయలు బిస్కెట్ ప్యాకెట్ పై ఐదు రూపాయలు చివరికి నీళ్ల ప్యాకెట్ సైతం రెండు రూపాయల పైనే అమ్ముతున్నారు అని అంటే అధికారుల తనిఖీలు ఎలా ఉంటున్నాయో అర్థం చేసుకోవచ్చు. అచ్చం అలాంటిదే భైంసా ఆర్టీసీ బస్టాండ్ లో ఉన్న కూల్ అండ్ ఫ్రెష్ అనే దుకాణంలో సాయంత్రం ఆ ప్రయాణికుడు బిస్కెట్ ప్యాకెట్ తీసుకుందామని వెళ్తే 40 రూపాయలు విలువ ఉన్నటువంటి ఏకంగా 50 రూపాయలకి అమ్మేసిన సందర్భం తిరిగి ఐదు రూపాయలు ఇచ్చాడు అయినప్పటికీ అక్కడ ఉన్నటువంటి విలువ 45 రూపాయలు మాత్రమే అయినా కూడా మరో ఐదు రూపాయలు అదనంగా వసూలు చేశాడు. నిజానికి ఎంఆర్పి ధరల కంటే ఎక్కువ ధరకి అమ్మకూడదు కానీ అలాంటి దాఖలాలు అక్కడ కనిపించడం లేదు కదా.. అధికారుల పరిశీలనలు బస్టాండులో ఉన్న దుకాణ సముదాయాల్లో ప్రయాణికులు కొనుక్కునే వాటికి అసలు ఎంత వసూలు చేస్తున్నారో అధికారులకి ఎంత మాత్రం తెలియకపోవడం శోచనీయం. శుక్రవారం రాత్రి భైంసా బస్టాండ్లో తను చెప్పిన తనకు తీసుకుంటే తీసుకోండి లేదంటే పెట్టేయండి. అని దురుసుగా మాట్లాడడమే కాకుండా ఐదు రూపాయలు ఎక్కువ తీసుకుని ప్రయాణికుల జేబులకి చిల్లులుపెడుతున్న ఇలాంటి దుకాణదారులపై ఆర్టీసి అధికారులు చర్యలు తీసుకుంటారా లేదా అన్నది వేచి చూడాలి.

# క్రీడాకారులకు పోలీస్ క్రీడారుల క్రీడా ప్రదర్శన స్ఫూర్తిగా నిలవాలి

## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




**హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 17( తెలంగాణ పత్రిక)**విధి నిర్వహణలో ఎన్ని ఒత్తిళ్లు వున్న క్రీడల్లో రాణిస్తున్న పోలీసులు ఇతర క్రీడాకారులకు పోలీస్ క్రీడాకారుల క్రీడా ప్రదర్శన స్ఫూర్తిగా నిలవాలని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ మూడవ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025ను వరంగల్ పోలీస్ కమిషనర్ శుక్రవారం ప్రారంభించారు. నేటి నుండి మూడు రోజుల పాటు హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరుగుతున్న ఈ పోలీస్ క్రీడల్లో తొలి రోజు ప్రారంభోత్సవ కార్యక్రమానికి వరంగల్ పోలీస్ కమిషనర్ ముఖ్య అతిథిగా హాజరయి క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్బంగా పోలీస్ క్రీడాకారులు నిర్వహించిన మార్చ్‌ఫాస్ట్ ను నిర్వహించగా, క్రీడలు నిర్వహిస్తున్న మైదానంలో పోలీస్ కమిషనర్ క్రీడా జెండాను ఎగురవేయడంతో పాటు, ఆకాశంలోకి పావురాలను, బెలూన్లను ఎగుర వేయగా పోలీస్ క్రీడాకారులు తీసుకవచ్చిన క్రీడా జ్యోతిని పోలీస్ కమిషనర్‌కు అందజేసారు. ఈ క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా పురుషుల, మహిళలకు ఏర్పాటు చేసిన ఎనిమిది వందల మీటర్ల పరుగు పోటీలతో, వాలీబాల్ క్రీడలను వరంగల్ పోలీస్ కమిషనర్ ప్రారంభించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.. ముందుగా ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్న క్రీడాకారులతో పాటు, క్రీడల నిర్వహణా అధికారులను పోలీస్ కమిషనర్ అభినందనలు తెలుపుతూ మూడు రోజుల పాటు నిర్వహించే ఈ క్రీడల్లో వరంగల్ పోలీస్ కమిషనరేట్ కు సంబంధించిన మూడు జోన్లతోపాటు మొత్తం ఆరు జట్లు 12 క్రీడాంశాల్లో పోలీస్ క్రీడాకారులు పోటీ పడుతారని ఈ క్రీడల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు త్వరలో జరిగే రాష్ట్రస్థాయి క్రీడల్లో పాల్గోనాల్సి వుంటుందని. క్రీడల్లో గెలుపు ఓటములు ముఖ్యం కాదని, మీరు క్రీడల్లో ప్రతిభ కనబరిచారో ముఖ్యమని ఈ క్రీడల ద్వారా మీ శరీరక దారుఢ్యం పెరగడంతో పాటు, పని ఒత్తిళ్లను అధిగమించి ఆరోగ్యంగా వుంటారని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమములో డిసిపిలు రవీందర్, రాజమహేంద్రనాయక్, అదనపు డిసిపిలు రవి, సురేష్‌కుమార్, జనగామ ఏఎస్పి పండరి చేతన్ నితిన్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఆర్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, ఎస్.ఐ లతో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఈ క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కిట్స్ వరంగల్ సి యస్ ఈ విభాగపు అసిస్టెంట్ ప్రొఫెసర్ నాగనూరి రాజేందర్ కి డాక్టరేట్



**హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 17(తెలంగాణ పత్రిక)**వరంగల్‌లోని కాకతీయ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ %d% సైన్స్ (కిట్స్‌డబ్ల్యు), ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెస ర్ గా పనిచేస్తున్న నాగనూరి రాజేందర్‌కు పిహెచ్‌డి డిగ్రీ సాధించారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్శిటీ నుండి పిహెచ్‌డి డిగ్రీని పొందారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి తెలిపారు. విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో, కిట్స్ వరంగల్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి ఈ సందర్బంగా మాట్లాడుతూ నాగనూరి రాజేందర్ పిహెచ్‌డి పరిశోధనా థీసిస్‌ను తన పిహెచ్‌డి థీసిస్‌ను "యెన్ ఎఫెక్టివ్ అడాప్టివ్ గ్రాన్యులర్ స్టాటిస్టికల్ మెథడ్ అండ్ సెమాంటిక్ లీనియర్ ఆల్జీబ్రాయిక్ బేస్డ్ డైమెన్షియాలిటీ రిడక్షన్ మెథడ్ ఫర్ హై డైమెన్షనల్ డేటా" అనే అంశంపై సమర్పించారని తెలిపారు. అతను హైదరాబాద్, సిబిఐటి, లోని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ విభాగం, ప్రొఫెసర్ ఎం. వేణుగోపాల చారి యొక్క సమర్థ పర్యవేక్షణలో తన పరిశోధన ను విజయ వంతంగా కొనసాగించారు.అతని పరిశోధన పని శాటిలైట్ ఇమేజెస్ వర్గీకరణ, వార్తల డేటా వర్గీకరణ, లార్జ్ లాంగ్వేజ్ మోడల్ డేటా వర్గీకరణకు వర్తిస్తుంది. ఈ విశేషమైన పరిశోధనలు డేటా వినియోగానికి సంబంధించిన ప్రమాదాన్ని తగ్గించడానికి అత్యంత లక్ష్యంగా ఉంది అని సగర్వంగా తెలిపారు. పరిశోధనా ప్రయాణంలో ప్రఖ్యాత అంతర్జాతీయ పత్రికలలో 2 సాంకేతిక పత్రాలను ప్రచురించారు. ఈ సందర్బంగా ఫార్మర్ రాజ్య సభ ఎం.పి., కిట్స్ వరంగల్ చైర్మన్, కెప్టెన్ వి. లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి. నారాయణ రెడ్డి అండ్ ఫార్మర్ హుస్నాబాద్ యం యల్ ఏ %d% కిట్స్ వరంగల్ అదనపు కార్యదర్శి వొడితల సతీష్ కుమార్ %d% ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె. అశోక రెడ్డి సంయుక్తంగా కంప్యూటర్ టెక్నాలజీ పరిశోధన రంగంలో సమాజానికి అవసరమైన పరిశోధనలు చేస్తున్నందుకు నాగనూరి రాజేందర్‌ని శుభాకాంక్షలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యం కోమల్ రెడ్డి, ప్రొఫెసర్ మరియు హెడ్, డిపార్ట్మెంట్ ఆఫ్ ఐటి, ప్రొ సెంథిల్ మురుగన్, వివిధ విభాగాల డీన్ లు అండ్ విభాగాధిపతులు. కెమిస్ట్రీ అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ డి. ప్రభాకరా చారి, డిపార్ట్మెంట్ ఆఫ్ ఐటి, అసోసియేట్ ప్రొఫెసర్, డాక్టర్ బి. కిరణ్ కుమార్, అధ్యాపకులు మరియు సిబ్బంది పిహెచ్‌డి నీ పొందడం పట్ల నాగనూరి రాజేందర్ ను అభినందించి శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలు పంచుకున్నారు.

# 24న జరగబోయే సర్దార్ సర్వాయి పాపన్న కల్లు గీత కార్మిక సంఘ సమావేశానికి తరలిరండి గౌడ సోదరులారా

## - తుంగతుర్తి నియోజకవర్గ : షేక్ జానీ.

**తెలంగాణ పత్రిక:జనవరి 17.**సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశాన్ని విజయవంతం చేద్దాంజై గౌడ. జై జై గౌడఅదే మా ఆహ్వానంకప్పల రవికుమార్ గౌడ్(పరిటాల)సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో శ్రీ రేణుక ఎల్లమ్మ టెంపుల్ పక్కన ఫంక్షన్ హాల్ నందు ఈనెల 24వ తేదీన శుక్రవారం రోజున సర్దార్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సమావేశం జరుగుతుంది కావున రాష్ట్రవ్యాప్తంగా ఉన్న గౌడ సోదరులు అన్ని సంఘాలకు సంబంధించిన గౌడ సోదరులు లక్షలాదిగా తరలిరావాలని యాదాద్రి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) పత్రికా ప్రకటనలు తెలిపినారు ఈ కార్యక్రమానికి యాదాద్రి జిల్లా అధ్యక్షులు నల్గొండ జిల్లా అధ్యక్షులు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జనగం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు మహిళా అధ్యక్షులు విద్యేయుచుంన్నారు యూత్ అధ్యక్షులు పూర్తి రాష్ట్రస్థాయి కమిటీ సభ్యులు సమావేశానికి హాజరు అవుతున్నారు మనందరం కార్మికుల కోసం ఈ పోరాటం చేస్తున్నాము ఎన్ని సంఘాలు ఉన్నా కార్మికుల కోసం ముందుండి పోరాటం చేసే సంఘానికి మద్దతు ఇవ్వాలని అన్ని సంఘాలు చేసేది కూడా కులం కోసం మాత్రమే అందరూ ఒకరికి ఒకరు సహకరించుకోవాలి అదేవిధంగా అన్ని జిల్లాల అన్ని మండలాల కమిటీలు వేసుకొని కార్యవర్గాన్ని ముందుకు నడపాలని ఈ మీటింగ్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల) అధ్యక్షతన జరుగుతున్నది ప్రధాన కార్యదర్శి గుండాల యాదయ్య గౌడ్ ఉపాధ్యక్షులు గంగాపురం యాదయ్య గౌడ్ మొరిగాని శ్రీను గౌడ్ ఆధ్వర్యంలో నడుస్తుంది యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల మల్లేష్ గౌడ్ వీరి ఆధ్వర్యంలో అధ్యక్షతన జరుగుతున్న కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా జనగాం రవీందర్ గౌడ్ నల్గొండ జిల్లా అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి మారగోని రమేష్ గౌడ్ అధ్యక్షులు నకిరేకల్ నియోజకవర్గ అధ్యక్షులు కొంపల్లి శ్రీనివాస్ గౌడ్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కాసుల సత్యనారాయణ గౌడ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు వెంకన్న గౌడ్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ నాగరాజ్ గౌడ్ మహిళా అధ్యక్షురాలు సూర్యాపేట జిల్లా గిలకత్తుల నాగమణి గౌడ్ ప్రధాన కార్యదర్శి నవ్య గౌరవ అధ్యక్షురాలు సూర్యాపేట జిల్లా అంజవ్వ యూత్ ప్రెసిడెంట్ పులుసు నరహరి జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ రాష్ట్ర సాంస్కృతిక చైర్మన్ గిల కత్తుల రమేష్ గౌడ్ మహేష్ గౌడ్ వినయ్ గౌడ్ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి వడ్లకొండ వెంకన్న గౌడ్. ప్రధాన కార్యదర్శి సాయిబాబాగౌడ్ తుంగతుర్తి అధ్యక్షులు బింకి రాజశేఖర్ గౌడ్ మరియు శాలిగౌరారం కార్యవర్గ సభ్యులు పూర్తిస్థాయిలో హాజరవుతున్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనేసి కోరుతూ మీ కప్పల రవికుమార్ గౌడ్ (పరిటాల)

# సైబర్ నేరగాళ్ల పట్ల జాగ్రత్త...!!

## ఎస్సై మురళీధర్ రాజ్



**కేసముద్రం ప్రతినిధి, జనవరి 17( తెలంగాణ పత్రిక)**మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో శుక్రవారం సైబర్ నేరాల పట్ల అలాగే వాహనదారులకు రోడ్డు భద్రతపై స్థానిక ఎస్సై మురళీధర్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. నేడు సమాజంలో నేరాలు హద్దు మీరు పోతున్నాయని అలాంటివేరగాళ్ల పట్ల ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు యువత జాగ్రత్త వహించాలని మొబైల్ ఫోన్ ద్వారా ఎక్కువ సైబర్ క్రైమ్ నేరాలకు గురి అవుతున్నారని తెలిపారు. ఎవరైనా ఫోన్ చేసి ఆధార్ నెంబర్ అడిగిన పాన్ కార్డ్ మరియు బ్యాంకు వివరాలు అపరిచితులు అడిగితే ఎలాంటి సమాచారం ఇవ్వవద్దని తెలిపారు. ప్రయాణాలు చేసేటప్పుడు ఇంటికితాళాలు నాణ్యత గల తాళాలు వేసుకోవాలని అలాగే ఇరుగుపొరుగు వారికి సమాచారం అంది ఇవ్వాలని ఇంట్లో విలువైన బంగారం తగదు దాచి పెట్టరాదని దొంగలకు తాళాలు ఇవ్వవద్దని తెలిపారు.ముఖ్యంగా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురికాకుండా హెల్మెట్ ధరించాలని మద్యం సేవించి వాహనాలు నడపరాదని మితిమీరిన వేగం పనికిరాదని వాహనదారులు సరైన జాగ్రత్తలు పాటించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మరియు పోలీసులు పాల్గొన్నారు.

# మైనవారిగూడెం గ్రామ ప్రజలు ఆర్థిక సహాయం అందజేత



**తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 17:**మిర్యాలగూడ తక్కెలపాడు గ్రామపంచాయతీ పరిధిలోగల మైనవారి గూడెం కు యాభై సంవత్సరాల క్రితం ఆంధ్రా నుంచి వలస వచ్చిన గట్టే బోయిన శ్రీనివాస్ కుటుంబం మైన వారి గూడెంలో స్థిరపడి అందరితో కలిసిమెలిసి ఉంటూ జీవనం సాగిస్తూ ఉండేవారు. అకస్మాత్తుగా కాలం వారిపై శాపంగా మారి కుటుంబ పెద్దని కోల్పోయి,తన ఇద్దరి కుమారులు క్యాన్సర్ బారినపడి మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న మైనవారిగూడెం గ్రామ పెద్దలు,ప్రజలు ప్రభుత్వ ప్రైవేటు ఉద్యోగులు మరియు వ్యవసాయదారులు అందరూ కలిసి తమ వంతు సహాయం చేయాలని మైనవారికి గూడెం పెద్దలు నిర్ణయించారు.గట్టె బోయిన శ్రీనివాస్ తల్లి లక్ష్మీదేవమ్మ అత్యంత పేదరికం అనుభవిస్తూ కేవలం ప్రభుత్వం ఇచ్చే పెన్షన్ పై జీవనం సాగిస్తుండడంతో మన మైన వారి గూడెం ప్రజలు అందరూ కలిసి 35700 రూపాయలు మల్లేపల్లి లక్ష్మణ్ అడ్వకేట్ ఆధ్వర్యంలో సేకరించారు. అందులో కొంత భాగం 15.700 రూపాయలు లక్ష్మీదేవమ్మకు మిగతా 20 వేల రూపాయలు శ్రీనివాస్ కుటుంబానికి శుక్రవారం అందజేశారు.ఇట్టి ఆర్థిక సహాయం చేసిన వారందరికీ ఆ భగవంతుడు ఆయు రారోగ్యాలు, ఐశ్వర్యాలు ఇవ్వాలని భగవంతుని ప్రార్థిస్తున్నామని గ్రామ సభ్యులు కోరుతూ, మున్ముందు ఇదేవిధంగా వెనుకబడిన కుటుంబాలకి సహాయపడాలని గ్రామ ప్రజలను,మైనవారిగూడెం మిత్ర బృందం కోరారు.ఇట్టి కార్యక్రమంలో సహకరించిన గ్రామ ప్రజలకు మైనం జానకి రాములు,మల్లేపల్లి భాస్కర్, మేడిశెట్టి శ్రీనివాస్,మున్నా, సైదులు,మట్టపల్లి సైదులు మరియు మల్లేపల్లి శోభన్ బాబు,మర్ర సతీష్ మల్లేపల్లి లక్ష్మణ్ (అడ్వకేట్)తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం

## -ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి



**ఇబ్రహీంపట్నం జనవరి 17 (తెలంగాణ పత్రిక):-**అర్హులైన ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తాం అని ఇబ్రహీంపట్నం అభివృద్ధి ప్రధాత,శాసనసభ్యులు మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.శుక్రవారం ఇబ్రహీంపట్నం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ మోడల్ ఇంటి నిర్మాణానికి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన నియోజకవర్గంలో అర్హులైన ప్రతీ పేద వారికి ఇళ్ళు ఇందిరమ్మ ఇల్లు ఇచ్చే బాధ్యత తనదని మొదటి విడతగా 3500 ఇళ్లను నిర్మించి ప్రతీ గ్రామంలో నిజమైన పేద వారిని గుర్తించి ఇల్లు అందిస్తామని అన్నారు.నియోజకవర్గం మొత్తం 20 వేల ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి పేదలకు అందించే బాధ్యత తమదన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను పూర్తి స్థాయిలో ప్రజలకు అందిస్తామన్నారు.ఈ యొక్క కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్లు,మార్కెట్ కమిటీ చైర్మన్లు,కౌన్సిలర్లు,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు,జిల్లా నాయకులు,ప్రభుత్వ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆవిరేణి కుంటా తండాలో నీటి యద్దడి

## బోరింగు వద్ద నీళ్ళు తీసుకెళుతున్న మహిళలు,వృద్ధులు





**తెలంగాణ పత్రిక హుజూర్ నగర్ నియోజక ఇన్చార్జి జనవరి 17**మఠంపల్లి మండలం ఆవిరేణి కుంట తండాలో నీటి ఎద్దడితో ప్రజలు సతమతమవుతున్నారని ఆ తండా వాసి ధరావత్ యలమందయ్య ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్ భగీరథ తో గ్రామములో నీళ్లు ఒక బజారుకు వచ్చి మరొక బజారుకు అనగా ఆంజనేయస్వామి టెంపుల్ సమీపంలో ఉన్న బజారుకు మాత్రం రోజుల తరబడి నీళ్లు రాక ప్రజలు నానా ఇబ్బందులకు గురవుతున్నారని పలుమార్లు గ్రామ కార్యదర్శి స్పెషల్ ఆఫీసర్ కు చెప్పిన పట్టించుకోవడంలేదని ఉదయం ఇంట్లో పని చేసుకుని మహిళలు పక్క గ్రామాలకు కూలికి వెళదామంటే నీళ్ళు రాక బోరింగుల వద్దకు వెళ్లి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి దాపురించిందని ఎప్పుడూ ఒకసారి చేతి పంపు నీటిని వాడటం వల్ల గ్రామంలోని చిన్న పిల్లలు వృద్ధులకు రోగాల బారిన పడే అవకాశం ఉందని గ్రామపంచాయతీ సిబ్బంది అందరికీ సమానంగా నీళ్లు వచ్చేలా చూడకపోవడంవల్ల చాలా వరకు నీరు వృధాగా వెళ్ళిపోతుందని కొన్ని బజార్లకు వచ్చి కొన్ని వాటికి రాకపోవడం వల్ల సమస్య తలెత్తుతుందని అధికారులు వెంటనే స్పందించి నీటి ఎద్దడిని తీర్చాలని ఇలానే అధికారులు స్పందించకపోతే గ్రామపంచాయతీ ముందర మహిళలతో ధర్నాకు దిగుతామని ఇకనైనా అధికారులు వెంటనే స్పందించి నీటి సమస్యను తీర్చాలని అధికారులను కోరుతున్నారు.

# వాలీబాల్ టోర్నమెంట్ విజేత ఇటిక్యాల్



**మల్లాపూర్ జనవరి 17 2025 తెలంగాణ పత్రిక** మల్లాపూర్ మండలంలోని వి వి రాపేట గ్రామంలో రాయికల్, మల్లాపూర్ మండల స్థాయి టోర్నమెంట్ లో. స్థానిక ప్రైమరీ స్కూల్ గ్రౌండ్లో సర్పంగం సార్ స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో రెండు మండల స్థాయి అండర్ 17 వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో ఇటిక్యాల జట్టు మొదటి స్థానంలో గెలుపొందగా రెండో స్థానంలో మల్లాపూర్ టీం గెలిచింది, గెలిచిన క్రీడాకారులకు నగదు బహుమతి మరియు కప్పులు అందజేశారు ఈ కార్యక్రమంలో క్రీడాకారులు, క్రీడాభిమానులు మరియు వివిధ గ్రామాలకు చెందిన యువకులు, స్థానిక నాయకులు పలువురు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.